శ్రీ సీతామనోవల్లభాయ నమః.

భక్తనారదీయము

(నారద మునీంద్రుని దివ్యచరిత్రము)


★

గ్రంథకర్త:

హరికథా రచనావిశారద, హరికథా సుధాకర,

సంగీతసాహిత్య కళానిధి

కేతవరపు రామకృష్ణశాస్త్రి,



పబ్లిషర్సు:

వేంకట్రామ అండ్ కో.,

హెడ్డాఫీసు:- విజయవాడ.

నవంబరు, 1951.

 [వెల రు. 2—8—0.

ఓం నమః పరమాత్మనే.

ధర్మస్య జయోఽస్తు

అధర్మస్య నాశోఽస్తు

ప్రాణిషు సద్భావనాఽస్తు

విశ్వస్య కల్యాణ మస్తు.

హరహర మహాదేవ !

శ్రీరామ జయరామ జయ జయ రామ.

తొలి పలుకు

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

ఈ భక్తనారదీయ గ్రంథకర్త శ్రీ కేతవరపు రామకృష్ణశాస్త్రిగారు. వీరు మచిలీపట్టణ వాస్తవ్యులు. నా చదువు, నా కొన్ని ఉద్యోగాలు బందరులోనే జరిగినవి. నాకు నలుబదియేండ్లు వచ్చువఱకు నేను బందరు వాస్తవ్యుఁడను. కనుక శ్రీ శాస్త్రిగారికి నాకు మిక్కిలి పరిచయమును స్నేహము ప్రేమయుఁగలవు. వీరి వంశము సంగీతసాహిత్యముల రెంటియందును ప్రసిద్ధమైనది. వీరికిని రెండింటియందును సామర్థ్యము కలదు. సాహిత్యము శాస్త్రబద్ధమైనను మాదృశుల కొందరియందు సంగీతము శాస్త్రబద్ధము కాదు. కాని శ్రీ శాస్త్రిగారియం దదియును శాస్త్రబద్ధమే. ఇంక వీరి కవితారచన ధారాశుద్ధి కలది. వీరు సహజముగా భక్తిభావము కలవారు. ఆ భక్తిభావము పక్వమై చివరకీ 'భక్తనారదీయము'గా వెలువడినది. నారదుఁడు మహాభక్తుఁడు. ఆయనకు సంబంధించిన కథ వీరి యీ కావ్యముగా నిర్మించిరి. నారదుఁడుకూడ మాయకు లోఁబడిన వాఁడే యన్నర్థము ప్రవచించు కథలున్నవి. వానికి బ్రహ్మయొక్క శాపము మూలహేతువుగా నిందున్నది. బ్రహ్మశాపమునకును మూలప్రకృతికిని అభేదప్రతిపత్తిగాఁ గల్పనము. నిజమున కంతియే కావచ్చును. ఇది వ్యాఖ్యానలో విశేష ప్రతిపత్తివిషయము. ఈ గ్రంథమునందలి శైలి యొదుదుడుకులు లేనిది. కథాస్వరూపము ప్రధానముగాఁ బాఠకునకు నందిచ్చు రచనయిట్లుండును. సామాన్య భాషాజ్ఞానము కలవారికైనను దీనియందలి సాదులు సువ్యక్తములు. ఈ గ్రంథము శ్రీరామచంద్రాంకితము. ఇట్టి భక్తిభావ పరిపూర్ణమైన గ్రంథము మరి యింకెవరి కంకితము కాఁగలదు? నేల యెంత యొడ్డగిడమైనను భక్తియు సనాతనభావములు సృష్టియందుమాసిపోవు. కల్యవసానమందైనఁ బోని యీ సనాతనభావము అయిదువేలు పై చిలుకు నాటికే, మాసిపోవునా? శ్రీ శాస్త్రిగారివంటి విద్వత్కవులు పైఁ జెప్పిన భావమ్ము వక్కాణులు. శ్రీ శాస్త్రిగారికి బరమేశ్వరుఁడు చిరాయురారోగ్యైశ్వర్యములం బ్రసాదించుఁగాక.

—విశ్వనాథ సత్యనారాయణ.

శ్రీ భాష్యాయ నమః శ్రీ గురుభ్యో నమః

సమీక్ష

కవితిలక, కవితా విశారద, విద్వాన్,

శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారు.

భక్త నారదీయ మను గ్రంథమును రచియించినవారు "హరికథా రచనా విశారద, హరికథా సుధాకర, సంగీత సాహిత్య కళానిధి" అను బిరుదులు వహించిన బ్రహ్మశ్రీ కేతవరపు రామకృష్ణ శాస్త్రిగారు. వీరిది పండిత వంశము. వీరి తండ్రిగారైన శ్రీ లక్ష్మీనరసింహ శాస్త్రి గారు మహాపండితులు, బ్రహ్మజ్ఞాన సంపన్నులని వినికిడి. శ్రీ శాస్త్రి గారు భక్తనారదీయములో నుదహరించిన కొన్ని పద్యములు వచనముల లోని వేదాంత భావములను జదువగా వీరికీ సంస్కారము వంశపారం పర్య క్రమముగ వచ్చినదేగాని క్రొత్తగఁ దెచ్చుకొన్నదికాదు. అను భావము స్ఫురింపక మానదు.

లోకములో కవిత్వమందే ప్రఖ్యాతిఁగాంచినవారు కొందరు. పాండిత్య కవిత్వముల యందు పేరుగడించినవారు కొందరు, సంగీత కవిత్వములు రెండింటియం దీయనకుఁ బ్రజ్ఞ గలిగియుండుట విశేషము. ఆంధ్ర సంస్కృతములందేగాక హిందీ, బెంగాలి భాషలయందుఁగూడ వీరికి మంచి పరిచయము కలదు.

వీరినవలలు, నాటకములు, కథలు, చరిత్రములు, హరికథలు, సంస్కృతాంధ్ర హిందీభాషలలోని వస్తువు నాధారముగఁ దీసికొని రచియింపఁ బడినవి. నిరంజనోపాఖ్యాన మను హరికథ వీరి హరికథలయొక్క సారమని చెప్పవచ్చును. వీరినవలలలో 'కోహినూరు' నవలారచనయొక్క సారము, వీరు రచియించిన ప్రహ్లాద, మార్కండేయ, మీరాబాయి మున్నగు నాటకము లన్నియును సుప్రసిద్ధ నటులద్వారా రంగస్థలముల యందుఁ బ్రదర్శింపఁబడి జనానుమోదములకుఁ బాత్రములైనవి. కావ్యములలో భక్త నారదీయము మంచి పాకమునఁ బడినదని చెప్పవచ్చును.

కథానాయకుఁడైన నారదుఁడు తపస్వికాపుర నైమిశారణ్య వర్ణనతో కథారంభము. శౌనకాదిమునులు సూతిని నారదచరిత్ర యడుగుదురు. అతఁ డారంభించి చెప్పును. బ్రహ్మకు మానసపుత్రుఁడుగా నారదుఁడు సనకాదిమునులతో వసిష్ఠాదులతో జన్మించును.

గీ॥ ప్రజ లనావృష్టిచే బాధ ♦ పడెడువేళ
నితఁడు జన్మింప సంపూర్ణ ♦ వృష్టి కలిగెఁ
గాన జలమొసంగినయట్టి ♦ కారణమున
నారదుఁడని బాలకునకు ♦ నామమిడిరి.

గీ॥ అనుదినంబును దనతోడ ♦ నాడుకొనెడి
బాలులకు హరినామ త ♦ త్వంబుఁ దెలిపి
జ్ఞానవృద్ధి నొసంగఁగఁ ♦ జాలియుంట
నారదుఁడని బాలకునకు ♦ నామమిడిరి.

ఆ॥ వె॥ నలున గళమునుండి ♦ నరులు జన్మించుట
వలన బ్రహ్మ కంఠ ♦ భాగమునకు
నరదమను విచిత్ర ♦ నామంబుకలిగెను
నరద భవుఁడుకాన ♦ నారదుండు.

(తృతీ— 74, 75, 79 ప)

ఈ పైరీతుల నారద నామము కలిగినట్లు కవి వర్ణించిరి. సనకాదులు నల్వురును ముక్తసంగులైరి. పులస్త్య, వసిష్ఠ, నారదాదులం గాంచి బ్రహ్మ వారిచే సృష్టిచేయింప సంకల్పించి వారిని గేస్తులఁ గమ్మని పలుక నారదుఁడు మాత్రము స్త్రీగేహాదులపై దుర్వ్యామోహమును జెంది నరకమునఁ బడఁజాలననియును, తపము నొనర్ప నెలవిమ్మని వేడ బ్రహ్మ యలిగి గేస్తువగుట కేవగించిన నీవు గంధర్వకులమునఁ బుట్టి పెక్కు రూపవతులకు భర్తవు కమ్మని శపించెను. నారదుఁడు కవచమాలికా స్తోత్ర మంత్రాదులు నీకుర్విని గలుగకుండుఁగాక యని ప్రతిశాపమిచ్చెను. బ్రహ్మశాపమున నారదుఁ డుపబర్హణుఁడై

జన్మించి బాల్యమాది హరిభక్తి కలవాఁడై వసిష్ఠుని దగ్గర సాంగవేదములను అరువదినాల్గు కళలను ధనుర్వేదమును శాస్త్రములను నేర్చెను.

బ్రహ్మ యొకనాఁడు దేవసభకు నుపబర్హణుని గానము వినుటకై పిలువఁబంచి పాడించెను. ఉపబర్హణుని గాన ప్రదర్శన నెపమున గ్రంథకర్త తనకుఁగల సంగీత పాండిత్యమును ఈ క్రింది పద్యములలోఁ జక్కఁగ వర్ణించెను. ఉ॥ వీణనుమీటి తంత్రులను ... ...

సీ॥ రహినిముప్పదియాఱు•రాగము లమ్రధ్యమ ... ...

ద్వితీ - 86-87 పద్యములు.

సభ్యులు గాయకుఁడుగూడ హరిగుణకీర్తనామృత లహరిలోఁ మునిఁగి తన్మయులైరి. గోపికావిరహ గీత గానముచేయు సమయమున నుపబర్హణునకుఁ దాళగతి దప్పగా బ్రహ్మ యుపబర్హణుని గంధర్వ శరీరమును త్యాగమొనర్చి దాసీపుత్త్రుఁడవు కమ్మని మఱల శాపమిచ్చెను. ఉపబర్హణుఁడు సమాధినిష్ఠుఁడై ప్రాణములఁ బాయఁగా ప్రథమ భార్యయగు మాలావతి దుఃఖార్తయై పతిమరణమునకుఁ గారణులైన దేవతలపై యలిగి పతివ్రత గావున బ్రహ్మను ద్దేశించి "పద్మభవ! వినుమిదె పుత్త్రశాప కారణమునఁ బుడమిలోఁ బూజ్యతం గోలుపోతివి. నేను నీ యధికారంబు నేలఁగూల్తు" నని శపింప నిశ్చయించెను. ఆమె యింకేమి శపించునో యను భయమున బ్రహ్మ విష్ణు మహేశ్వరులామెయున్న కడకేగి యుపబర్హణునికి మఱికొంత కాల మాయువు నొసంగిరి.

బ్రహ్మ శాపప్రకారము మూఁడవ జన్మమున వృషలీ గర్భమున జనించి బాల్యమాది విష్ణుభక్తుల సాంగత్యమున హరిభక్తి కలిగి సాధుసేవఁ జేయుచుండెను. వారు నతని ననుగ్రహించి సదుపదేశము చేసిరి. భక్తిపరవశుఁడగు నారదుని వర్ణించిన పద్యములను జదివినచోఁ కవియొక్క హృదయగతభక్తి భావము వెల్లడియగును.

సీ॥ శ్రీనాథనామ జపానందమాధురీ పరవశుఁడై మేనుమఱచువాని

(తృతీ. 95 ప.)

సీ॥ నిజదేహ సుందర శిల్పాగరిష్ఠుఁడై ... ... (తృతీ. 108 ప.)

సీ॥ నా కృష్ణదేవుఁడు నను బ్రోవ రాడేల... ... (తృతీ. 104 ప.)

బాలకుఁడు తరువాత తపస్సుఁజేసి తనువుఁ దొఱఁగి తిరిగి బ్రహ్మకు నందనుఁడై జన్మించెను. మరల బ్రహ్మ నారదుని సృష్టికార్యమునకై ప్రోత్సహించెను గాని యీ తడవ నారదుఁడు ఆత్మసంకల్పమును పితామహునకు నివేదించి యతని నంగీకరింపఁజేసి *కృష్ణమంత్రము నర్థించెఁగాని బ్రహ్మ యతనిని కైలాసమున కనిపి శివునిచే నుపదేశము చేయించును.

శివుఁడు నారదునకు భక్తితత్త్వము, భక్తలక్షణము, ప్రేమ స్వరూపము, గురుమహిమ మొదలగువానిని దెలియఁజెప్పెను. గిరిశుఁడు తనకు బోధించిన భక్తివిధముల ధరలో వ్యాప్తమగుటకై నారదుఁడు సూత్రముల రచియించెను. వానినే నారద భక్తిసూత్రము లందురు. చివరసూత్రమగు "య ఇదం నారదప్రోక్తం శివానుశాసితం సప్రేష్టం లభతే" అనునదియే యీ యభిప్రాయమునకుఁ బరమ ప్రమాణము. మఱియుఁ ద్వితీయాధ్యాయము 105 వ సంఖ్యగల వచనమున యోగ సంప్రదాయము వివరింపఁ బడినది.

షష్ఠాశ్వాసమున బాలభక్తుల మువ్వుర చరిత్రలు కలవు. ప్రహ్లాద ధ్రువ, మార్కండేయులు. ఈ షష్ఠాశ్వాసము మాత్రము విడిగా ముద్రించిన కళాశాలా విద్యార్థులకుఁ బఠనీయ గ్రంథముగా నుండఁదగు నని నా యభిప్రాయము. 280 పద్యములు మాత్రమే కలవు. శైలి సరళము, ద్రాక్షాపాక మగుటచే సులభగ్రాహ్యము. ఆ యా సంద ర్భానుసారముగ రసములు చక్కఁగఁ బొందింపఁబడినవి. దిక్ప్రదర్శనముగ నుదహరించెదను.

కరుణారసమునకు

సీ॥ నిడుదవన్నెఱివేణి ♦ ముడి వీడి ప్రేలాడ
జడగట్టుచున్న కే ♦ శములదాని

ద్వితీయ— 146 పద్యము

శా॥ ఓనాథా! రసికాగ్రగణ్య ... ... ద్వితీ — 110 ప. చూ.

ఉ॥ నీదు మనోహరాకృతిని ... ... ద్వితీ — 112 ప. చూ.

శృంగార రసమునకు

సీ॥ చారు చందన వన ♦ స్థలములలో ... ద్వితీ - 78 ప- చూ.

గంగా ప్రవాహ వర్ణనము

చ॥ అటఁజని కాంచెనారదుఁ డనంత ... తృతీ - 113 ప- చూ.

తపోవన వర్ణనము

చ॥ కనులను గాంచె నారదుఁడు. గండక భల్లుక ... తృతీ-111 ప-చూ.

నవవిధ భక్తులు

క॥ స్మరణము కీర్తన శ్రవణము ... ... షష్ఠా - 54 ప- చూ.

దుర్గా స్తవము

శా॥ శ్రీ సంధానములై మహామహిమచే ... షష్ఠా - 192 ప- చూ.

అంత్యానుప్రాస

ఉ॥ బాలక! భక్తిమార్గపరి ♦ పాలక ... తృతీ - 96 ప- చూ.

ఉ॥ ధాతవు సర్వనిర్ణయ వి ♦ ధాతవు ... ప్రథ - 92 ప- చూ.

ఈవిధముగ శైలి యంతయు ధారాశుద్ధి వహమై యలరారుచున్నది. కొన్నిఘట్టములయందు స్తోత్ర సందర్భములలో,

సీ॥ మార్తండకోటిస ♦ మప్రభాభాసిత ... ద్వితీ - 188 ప- చూ.

సీ॥ దేవ నీవేకాళ్ళ ♦ తిన్నొల్లుచును భవ ... షష్ఠా - 189 -ప, చూ.

మొదలగు పద్యములు చదివినప్పుడు పోతన్నగారి భాగవతములోని ఘట్టములు జ్ఞప్తికి వచ్చును. శ్రీరామోపాసకుఁడై కృతికన్యను రామార్పణ మొనర్చిన యీకవి శ్రీరామపాద సేవాధురంధరుఁడై సహజపాండితీ మండితుండగు బమ్మెర పోతరాజుగారి మూర్తిని రచనను లక్ష్యమం దిడుకొనుట చాల సహజమే.

చివర కొకమాట. కవి యీ కావ్యమును మార్కండేయోపాఖ్యానముతో ముగించుచు

గీ॥ తరణి చంద్రాదు లున్నంతవరకు ... ... షష్ఠా - 271 ప- చూ.

క॥ తల్లులు ధాత్రి స్థమతమ ... ... షష్ఠా - 272 ప- చూ.

అను పద్యములను వ్రాయుటవలన నీకావ్యముగూడ మార్కండేయుని వలెనే శ్రీరామానుగ్రహమువలన నాచంద్రతారార్కముగ నుండఁగలదను భావము స్ఫురింపుచున్నది.

ఇట్టి భక్తి రసపూరితమైన కావ్యరచన మొనర్చి లోకులకు పరమార్థఫలము నందిచ్చిన కవియైన శ్రీ కేతవరపు రామకృష్ణ శాస్త్రిగారు శ్రీనివాసుని యనుగ్రహమునకుఁ బాత్రులై యాయురారోగ్య ఐశ్వర్యాదులు కలిగి విలసిల్లుచు నితోఽధికముగ నిట్టి భక్తికావ్యములను నిర్మించి తాము కృతార్థులై జనులను కృతార్థులనుగా నొనర్తురని నానమ్మకము.

ఆశీస్సు

ఆర్యావృత్తము — శ్రీమత్త్రిలింగవిద్యాపీఠకృపాదత్తపతిరికానుభద్రా
శ్రీరామకృష్ణసుధియే సిధయే జ్ఞానస్యగానవైఖర్యాః॥

క॥ సంగీతము సాహిత్యం, బంగీకృతిగలిన సంగి • యులకుట నిన్నున్
సంగీత సాహితీనిధి, వింగానగు రామకృష్ణ! • పృథ్విన్ బలుకన్.

ధ్రువకోకిల॥ సరసిజాత దళాక్షుపాద ల• సద్విశేష సుభక్తియుఁ
సరసులెన్నఁగనైన పాండితిఁ • జక్కనైన కవిత్వముఁ
కరమొసంగెడి గానమాధురి • గల్గి శౌరిని దెల్పుటల్
హరికథా రచనావిశారదుఁ • డన్న పేర్తగు నీ కిలన్.

శా॥ రామాఖ్యన్ హరిశౌరి సామ్యమును దెల్పన్ కృష్ణనామంబు లీ
లా మాధుర్యము గానవైఖరియు హేలన్ గేళికా నృత్యము
ద్దామ ప్రక్రియఁ జూపు శ్రీహరికథా • ధన్యత్వముం జెందు నీ
కో మాన్యా! తగు రామకృష్ణ సుధ సం • జ్ఞోదార భావంబిలన్.

క॥ ధన్యుఁడవు నారదీయమ
నన్యంబుగ వ్రాసి పోత • నాఖ్యుని వలె స
న్మాన్యులు మెచ్చఁగ నీ కృతి
కన్యన్ రఘువరున కొసఁగి • కంటివి ఖ్యాతిన్.

విజయవాడ, 27-10-1951.

కొంపెల్లనపల్లి కనకాంబ.
శ్రీ తిరుమల శ్రీనివాస త్రిలింగ మహావిద్యాపీఠము.

శ్రీ దుర్గామల్లేశ్వరాభ్యాం నమః.

ప్ర శం స.

సంగీతసాహిత్య కళానిధి,

శ్రీ కేతవరపు రామకృష్ణశాస్త్రిగారు

వీరిని రమారమి నాలుగు సంవత్సరములనుండియు నేనెఱుంగుదును. వీరు విద్వత్కవి గురువరేణ్యులు. వీరు రచియించిన కొన్ని గ్రంథములు నేను చూచినాను. అన్నింటిలోను శ్రీ భక్తనారదీయము మిక్కిలి రసవత్తరమగు గ్రంథము. ఇది నేను నామూలాగ్రము చదివి రసమనుభ వించి యెంతయును సమ్మదము నొందినాను. నారదుండు మహామహానుభావుండును మహాత్ముండును నగు గురుశిరోమణి. ఇంతటి గురుశిరోమణి "నభూతో నభవిష్యతి" అనుటలో సంశయ మించుకయు నుండదు. చంద్రునిలోని మచ్చరీతిని వీనియందును "కలహాశనుండను" నొక మచ్చ నాపాదనమును జేసియున్నది లోకము, ఆ లోపమును నివారణ మును జేయుటకే "శ్రీ భక్తనారదీయము" వెలువడినది యని నాయొక్క యభిప్రాయము. నారదుండు చేయు ప్రబోధము నిర్వచ నీయము, గర్భములోని శిశువునకు శ్రీ ప్రహ్లాదునకును, పసిబాలుండగు శ్రీ ధ్రువునకును నారదప్రబోధము మిక్కిలి మహోదయము కలిగించిన సంగతియును జగమంతయును దెలిసికొనిన విషయమే.

ఈ కవి గురువరుండు మిక్కిలి సమర్థుండు. వీరి రచన మిక్కిలి సామరస్యము కలది. పండితపామరుల నెల్లరను మహానందమున నోల లాడించును. సామాన్యముగాఁ బండితులయందుఁ గల యుత్తమ గుణములు వీరియందు మూర్తీభవించినవి. సరస్వతీకుచములు అగు సంగీతసాహిత్యముల రెంటియందలి చనుఁబాలు సమముగాఁ ద్రావి సరస్వతీతాదాత్మ్యము నందియున్న జాణ. వీరు మిక్కిలి ప్రశంసనీయులు. ప్రతి క్షణమును వీరు వీరి సదుద్దేశములను పండిత పామరలోకమునకు అందిచ్చుటకే ప్రయత్నించుచుందురు. "ద్విపహస్తము ద్విజహస్తము ఊరకయుండదను" నట్లు వీరి చేయి యేదియో సత్కవిత్వమును వ్రాయుచునే యుండును. ఈభక్తనారదము నందు స్వభావసిద్ధముగా వ్రాయఁబడిన రచనయే యంతటను గోచ

రించుచుండును. ఏయే స్థానములందు ఆలోచనచేసి శ్లేషించి వ్రాసినపద్యమే వీరి యీ గ్రంథమునందుఁ గానరాదు. నవవిధరసములు కరుణము అద్భుతహాసము. వీరు వ్రాసిన దీనియందలి పద్యములు నిరూపించి చూపుటకు వనితయును నిందుమించు నానావిధముగా రసమును విస్ఫురింపఁ జేయుచున్నయవి గాన్యయే యున్నయవి. కావున ఈవిషయము తెలుసుకొనుటకై పాఠకలోకమునే కోరుచుంటిని.

సాధారణముగా నామములనుబట్టియే స్వాభావిక ముండుననుట సమంజసము. శ్రీరామకృష్ణ నామము మిక్కిలి ప్రశంసనీయము. లీలయును మాయయును గుణ్ణీకుగుటయును వన్నెగాంచినది. వీరి చేతన గుణవాశేష్యులు గనుకనే ప్రపంచమునకుఁ దెల్లముగు రీతిని మిక్కిలి రసవంతముగాఁ బ్రబోధించియున్నారు. ఇది చూచి వీరిని లోకము గౌరవించుటకు మిక్కిలి ప్రార్థించుచున్నాను.

ఈ గ్రంథమును శ్రీ శ్రీ వేంకట్రామ అండ్ కో వారు ముద్రించి "తమ విశ్వవిద్యాప్రదాత, విశ్వమహోదాత" మొదలగు బిరుదములను సార్థకపరచుకొనిరి.

సీ॥ సంగీత సాహిత్య సత్కళానిధియంచుఁ
బ్రఖ్యాతి నంతయుఁ బడసియుంట
పసిబాలురకుఁ బెద్దవారల కనువుగా
బోధించు గురుతను బొందియుంట
సజ్జనానంద సత్కవితాధిక్య
బుధు లను విఖ్యాతిఁ బూనియుంట
ప్రభులకుఁ బ్రజలకు బరితోషమొనరించు
రచనలు బొనరించి ప్రబలియుంట

గీ॥ శ్రీశ కేతవరపు రామకృష్ణశాస్త్రి
సద్గురుఁడు తారకంబయి జగమునందుఁ
బేరుగాంచుత సత్కవి ధీరుఁడనుచు
సర్వసంపదల్ వీనిని సాకుఁ గాక.

విజయవాడ
6-11-1951

విద్వాన్, శతావధాని;
భమిడిపాటి అయ్యప్ప శాస్త్రి.

పండితాభిప్రాయములు

జగద్విఖ్యాత యశులు, ఆంధ్రులకు చిరపరిచితులు, సింహతలాట గండపెండేరాది
బిరుదాంకితులు శ్రీ తిరుపతి వేంకటకవులలో శేషులైన
శతావధాని చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, దయతో వ్రాసి యొసంగినది.

శ్రీమత్పరదేవతాయై నమః

భక్తనారదీయము

దీనిని శ్రీ కేతవరపు రామకృష్ణశాస్త్రిగారు సంస్కృతములో నున్న నారద చరిత్రమునకును, నారద భక్తిసూత్రములకును తెలుగుగా రచియించిరి. ధారాళమైన శైలిలో శ్రోత్రపేయముగ హృద్యముగా ననవద్యముగా నడచినది.

అనువాదమైనను స్వతంత్రరచనవలె నుండుటయేగాక సర్వ సులభమగు కదళీపాకముగను ద్రాక్షాపాకముగను నడచినది.

ఈయనది పండిత వంశము, తండ్రి తాతలే కాదు. సోదరులు కూడ నెల్లరును పండితులు. ఈయన రచన సర్వదా శ్లాఘ్యమై యున్నది. గ్రంథకర్త ముఖతః నేను దీనిని విని పరమానంద భరితుండ నైతిని. భక్తజనుల కుపయోగించు నిట్టి యుత్కృష్ట గ్రంథమును రచియించిన యీ గ్రంథకర్తకు శ్రీమహావిష్ణువు సర్వశ్రేయములు సంఘటించుగాక.

విజయవాడ, 18–11–46.

శతావధాని వేంకటశాస్త్రి.
క్షీరసాగర.

సంగీత సాహిత్య, వేదాంత, భాష్య, భాగవతపారాయణ, వాగ్గేయకార రత్న
బ్రహ్మశ్రీ చూరి నాగభూషణముగారు
కరుణతో నొసంగిన

ఆశీస్సు

శ్లో॥ శ్రీవత్స లక్ష్మాంకిత చారువక్షః ।
సీతాంగనాధిష్ఠిత వామభాగః ।
చిన్ముద్రయాభాత కరాంగుళీయః ।
త్వాం రామకృష్ణం పరిపాలయేచ్చిరమ్ ।

తే॥ గీ॥ కేతవరపు వంశాంబుధి ♦ శీతభాను !
రామకృష్ణాఖ్య ! విద్వాంస ♦ రామభక్తి
పూరితాత్మక వ్రాసితి ♦ ప్రాప్య మగ్ర
భక్తనారద చరితంబు ♦ పావనంబు.

తే॥ గీ॥ సంస్కృతాంధ్రాది సాహితీ ♦ శాస్త్రమతివి
గీతనాటకగాన ని ♦ ష్ణాతుఁడగుదు
గద్య పద్యాది కవితాన ♦ వద్యకావ్య
రచయితవు రామకృష్ణాఖ్య ! ♦ రమ్యచరిత !

ఉ॥ నీ జనకుండు పండితుఁడ ♦ నీనాఁడు లక్ష్మీనృసింహశాస్త్రి, య
వ్యాజ మనస్వి భూసురకు ♦ లాగ్రణి నూని వరిష్ఠ కల్పుఁడా
భూజనమాన్య గర్భమునఁ ♦ బుట్టి కవిద్గణ చరిత్రుఁడౌచు నీ
రాజ సదస్సు సత్కృతి వ ♦ నూన పరిష్కృతిఁ బొందితీ ! కృతీ !

ఉ॥ చిన్నతనంపు నా సఖులు ♦ చేబ్రోలు పాపయగారు నోత్తముం
డన్నలినార్భ కాన్వయుని ♦ యన్నగు వేంకటరత్న పండితుం
డన్నగసింహాలం దనర ♦ జాంకుపదంబులు పట్టి గాన మం
దెన్నఁ గఁగన్న శిష్యవగుఁ ♦ డీవు సుసత్కృతిఁ బొందు టర్హమా.

తే॥ గీ॥ కోహినూరన్న నవల నీ ♦ సాహితీప్రి
మేయశక్తిచే మాన్య క ♦ న్నించి వెలుఁగు
పార్వతీపరిణయ ముఖ ♦ పద్యగద్య
కేయకృతులు నీ ఖ్యాతిచిర ♦ స్థాయి సేయు.

తే॥ గీ॥ రామకృష్ణాఖ్య నీకోట ♦ రామవగము
చేసినాఁడవు కబ్బంబు ♦ చిత్తమలరఁ
గృతినొసంగుచుఁ గృష్ణ భ ♦ క్తి ప్రధాన
మైన నారద చరితంబు ♦ యశము గనుమ.

తే॥ గీ॥ నారదీయంబు చదివి యు ♦ న్నాఁడ దోష
లక్షణైశయము స్థాలిపు ♦ లాకముగను
గాని దోషంబు లెరదును ♦ గానరావు
పూర్వకవు లేగు లెర్వ్వాఁ ♦ బోవు కతన.

తే॥ గీ॥ యతులు ప్రాసలు సుగమంబు • లై తనర్చఁ
జేతముప్పొంగఁ జేయు సంగీతి పోల్కి
ధారయున్ శైలి సమాజోత్కర్ష • దాయినియై
రీతులంబొంది యో రామకృష్ణ • సుకవి!

తే॥ గీ॥ గానకవితాది సంస్కృతుల్ • గడించి నిలిచి
హరికథలు వ్రాసి కబ్బంబు • లెన్నొ వ్రాసి
యశము ధనమును బిరుదంబు • లందికొనుచు
జయముఁ గాంచెదు రామకృష్ణ ! సుకవి !

చ॥ వయసునఁ బాండితీగరిమ • భాసమాన ప్రాభవ మొప్ప నీకు
స్వాయముగ దైవమంచుఁ దల•ఁచి సమస్త ప్రజాసమూహముల్
నియతిఁ జరించి దీవనలు • నిత్తురటంచు గ్రహించి రామకృ
ష్ణ ! యశము స్వాయురున్నతులు • శాశ్వతముగ్ గడింతువా సుకవీ.

ఆ॥ వె॥ రామభక్తి గదుర • వ్రాసితి పీఠాఖ్య
మరల ! యంచు నూరి•వరులు పొగడ
దాన రాముఁ డెపుడు డ•నూన మంత్రార్థంబు
తో నొసంగు నీ క•తుల యశంబు.

తే॥ గీ॥ భక్తనారదీయాఖ్య ప్ర•బంధ మద్ది
పండితాఢ్యులు కూడ ప్ర•శాస్తులలను
జదివి మెప్పొందువాఁడ వా • చంద్రతార
మై వెలయుఁగాత మభిలష•తార్థగతుల.

తే॥ గీ॥ రామకృష్ణులు తత్ప్రతి • నామధేయు
లౌట గిరిజామహేశు ల•త్యంత భక్తి
భావ్యులౌట నీ కిత్తురు • భాగ్యభోగ
సంపదల్ ప్రియ మధికంబు • శతముమించి.

ఓమ్ తత్సత్. సర్వమంగళాని భవంతు

ఇట్లు, వయోవృద్ధ
హరి నాగభూషణము.

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన నాదెళ్ల మేధా దక్షిణామూర్తిశాస్త్రిగారు
పంపిన పద్యత్రయము

శ్రీ మేధా దక్షిణామూర్తయే నమః

ఆశీస్సు

మ॥ అదనా? కాదిది, యోగిమోక్షనిధిఁ జే◆యన్ గర్భసంతాన మొ
ప్పను, వైరాగ్యము జ్ఞానముల్ప్రమిఁ దరిం◆పంగోరిన మున్వల్ల నా
రద మార్గోదిత భక్తిదర్శన చల◆త్ప్రజ్ఞానమున్ గూర్పఁ గీ
ర్తిద మాంధ్రంబు, శివానుశాసన, మొన◆ర్చెన్ రామకృష్ణుం డిలన్

చ॥ అవిరళకీర్తి మున్గుగని ◆ యాశ్రిత వర్గమునందుఁ జేయు కే
తనరవు వంశదీపకుఁ డి◆తండు రచించిన నారదీయమున్
జవిగొని మోదమందిచ్చి తే◆సంస్కృతి ముఖ్య మహంప సర్వమున్
శివసిడి పోత నాగ్యనము ◆ జేరిక తీరిక తెత్తఁ గాంచితిన్.

ఉ॥ ఏ మహిరాన్వయోద్భవుని ◆ గోలుబడి జగ ముల్లసిల్లె, నే
తామరసాక్షు పాదమున ◆ ధన్యతఁగాంచె సహల్య, యట్టి ప్ర
త్యక్ష మహాత్ము జానకి ని◆భీముఖునిన్ హనుమంతుఁ బ్రోచు శ్రీ
రాముఁడు నారదీయకృతి ◆ రంజిల నేలుత సుస్థిరంబుగన్.

బందరు, 20—12—46. ఇట్లు, నాదెళ్ల మేధాదక్షిణామూర్తి శాస్త్రి.

మచిలీపట్టణం హిందూకాలేజీ హైస్కూలు సహోపాధ్యాయులును తెలుఁగు పండితులు నగు
బ్ర. శ్రీ. అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు వ్రాసిపంపినవి.

శా॥ అబ్రాహ్మణ్యము హెచ్చి, భవ్యకవితా ◆ వ్యాసక్తి క్షీణించి, యే
దో ప్రద్యుల్లడుపంగ నేరిచిన యీ ◆ దుర్భాగ్యుల న్సత్కవి
త్వాభాశిన్ స్నపనించి నారద రమా ◆ స్యంబుల్ ప్రసాదించినా
రబ్రంబౌనటు రామకృష్ణ కవి చం ◆ ద్రా! మీ కివే మన్నతుల్.

శా॥ ఓయయ్యా! భవదీయ సత్కృతికి నే ◆ యూరో, మరేమాన్యమో,
వేయన్నూటపదాఱులో, యథమ మ ◆ ర్పింపంగ నా; కాని నా
యీయుద్యోగము మీదిచొక్కటియె సు◆మ్మీ, దానఁబద్దెంబులన్
నాయుత్సాహము వెల్లడింతు బహుళ ◆ జ్ఞా! స్వీకరింపంగదే!

బందరు. ది, 23—12—46. అద్దేపల్లి లక్ష్మణస్వామి హైందవోన్నత పాఠశాల.

ఓమ్ నమః పరమాత్మనే

రసజ్ఞులును కోవిదులు నగు పాఠకులకు

మనవి

శ్లో॥ శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం,
ఆజానుబాహు మరవింద దళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి.

శ్లో॥ నవజలధరవర్ణం – చంపకోద్భాసికర్ణం
వికసిత నళినాస్యం – విస్ఫురన్మందహాస్యం
కనకరుచిదుకూలం – చారుబర్హావచూడం
కమపి నిఖలసారం – నౌమి గోపీకుమారం.

శ్లో॥ గద్యానుబంధ రస మిశ్రిత పద్యసూక్తిః
హృద్యా హి వాద్యకలయా కలితేవ గీతిః.

అని చంపూ రామాయణ గ్రంథకర్త వ్రాసి యున్నాడు. ఇట్లనుటలో సందేహము లేదు. యోజించినకొలంది గీతవాద్య ప్రసారిత మైన గానమునకును గద్య పద్యాత్మకమైన కావ్యమునకును చాల సన్నిహిత సంబంధ బాంధవ్యములను నిర్మించి యుపమానోపమేయ భావములచేనా కంఠింటి నొక్క శ్లోకమున గూర్చినందుకు పూర్వకవుల సత్పూర్ణ రసానుభూతియు సంగీతసాహిత్యములయందు వారికిగల పరిమాణ జ్ఞానమును తేటపడుటయే కాదు, హృదయంగమముకూడ నైనది. ఆత్మోద్ధరణమునకే నాటక నవలా యక్షగానాది గ్రంథరచన కంటె తోడునర్చినను సంతృప్తి కలుగమిఁ జంపూ ప్రబంధ నిర్మాణ సంకల్ప మనుసరించినది.

ఏకపరీక్ష ; అభ్యుదయరచనా మహోద్యానావరణము చేసి యున్న బత్తికోరిణది పెద్దుచునుండి రచయితలను గ్రంథవిక్రేతలను దూషించిజలను

గావించి యభ్యుదయము జేయించినది, చేయించుచున్నది. ఈ బంధురా మార్గముల సమ్మంథకాలములో గి సనాతనమైన మహోన్నతమైనదియు నన్న కింకి వ్యాపకమునందు యథేచ్ఛాసంచారము జేయుదొడంగినది. భావకవు లందరు నవీనరచనా విధానముల గ్రంథములను దయారొనర్చి కవితా వనితానగసీమ నలంకృతమొనర్చి నవ్యసాహిత్య ప్రియులనానందింపజేసి వారి సంఘర్షణ సానుభూతిని సమార్జన నొనర్చుచున్న యీ దినము లలో గ్రాంథిక భాషను అనగా ప్రాచీనాంధ్ర సాహిత్యమునకు ప్రసక్తి చాలవఱకు గ్రంథించినది. వ్యావహారిక భాషలో గావ్యమును సృష్టించుట మనదృష్టిమునకు వ్యతిరేకము. కేవల మసంగతము. అందువలన గొన్ని దినములు యోజించి "కుదుచుటయును కాదు, కుదువకుండుట కాదు, సలిలభక్షణంబు సమ్మతంబు" అనునట్లు పాఠకలోకమునకు సులభముగా గ్రాహ్యము కాదగిన భాషాసౌలభ్యములో గావ్యపాద నిర్మాణము నకు బూనుటను సిద్ధించితిని.

ఇందలి యితివృత్తము నారదముని చరిత్రము. ఇంతకు ముందు కృతికర్తయైన శ్రీరామచంద్ర సంకల్పానుసారముగ నాచే సమకూర్పం బడిన "ప్రేమ భక్తి దర్శనమే" (సుధాలహరి యను పేరుగల నారద కృతభక్తి సూత్రముల గ్రంథవ్యాఖ్యానము) ఈ కావ్యరచనకు మూల కారణము. సూత్రకారుడగు నారద దేవర్షి గుంటున్న దివ్యచరిత్రము తెలుగున గావ్యరూపమున నాంధ్రలోకమున కర్పింపవలయునన్న యుత్సాహమే నా యీ గ్రంథరచనకు ప్రేరకమైనది. ఇందలి పంచమాశ్వాస పర్యంతము కల కథయంతయును, బ్రహ్మవైవర్త పురాణాంతర్గతము. సమయానుగుణ్యముగ సంగ్రహింపబడినది. షష్ఠా శ్వాసములోని కథలు జగత్కల్యాణ కాంక్షియై నారదమునీంద్రు డొనర్చిన కార్యక్రమమునకును బరమ శివానుశాసనమగు భక్తి తత్త్వ వ్యాప్తికిని దిఙ్మాత్రసూచకములు. శారదావతారమైన కాళిదాసకవి యంతవాడు "ప్రాంశులభ్యే ఫలే లోభా దుద్బాహురివవామనః । తితీర్షు

దుస్తరం మోహో దుఃఖ ఫేనాంస్మిన్ సాగరం" అని వ్రాయఁగా శ్రీమన్నారాయణాంశావతారమూర్తియైన, భక్తిమార్గ ప్రథమాచార్యుఁడైన నారద మహాముని చరిత్రను గావ్యముగ లిఖించుటకు నను బూనిన యల్పజ్ఞునికి శక్తికి మించిన కార్యమని నే నెఱుంగక పోలేను. అయినను శ్రీరామ చంద్రుని సంకల్ప ముత్సాహరూపముగ నాలోఁ బ్రవేశించి ముందునకుఁ ద్రోయుచుండ నేను వెనుకకడుగిడఁజాలక పోతిని. శ్రీరామకరుణయే దీనిం బూర్తిచేయించినది. స్వర్ణాభరణ మందమునఁ బసి పోని యసమగ్రత కారణముగాఁ గొఱవడినను బంగారమగుట విలువయుండును. దీనిపోనిరీతి భగవద్భక్తుని చరిత్రము, భగవన్మహిమను గూర్చి వ్రాయఁబడిన యీ గ్రంథము నావంటి ప్రాథమికుని మూలమున రచనాకౌశలమున వెనుకఁ బడినను మీకందరికిని ప్రీతిపాత్రమై శ్రీరామానుగ్రహపాత్ర మగు ననియే నా నమ్మకము.

కావ్యము సమాప్తమై వర్షపంచకమైనను దైవ సంకల్పము దూరమగుటయే గ్రంథ ముద్రణమున కింత కాలవిలంబన మగుటకుఁ గారణము. ఇందు 88 వ పేజీవఱకును గల భాగమును కృతి సమర్పణ కాలమున సుహృద్వరు లొసంగిన ధన సహాయమున ముద్రింపఁజేయఁ గలిగితిని. తదుపరి కార్యక్రమమున కాధార భూతు లదృశ్యులగుటచేఁ గొంతకాలము నిరీక్షించవలసి వచ్చినది. ఒకనాడు ఏలాపురి (ఏలూరు) వాస్తవ్యులును భాషా పోషకులును వేంకటరామ యవరు ముద్రణాలయ సర్వాధికారులగు మ. రా. రా. శ్రీ ఉరుల వేంకటరాయ పంతులుగారిని దర్శించి జరిగిన విషయమును విన్నవింప శ్రీ వారు వెంటనే తక్కిన భాగమంతయు నచ్చువేయించి యిత్తుమని వాగ్దానమును జేసిరి. వెంటనే విజయవాడలోని తమ ప్రధాన కార్యాలయాధ్యక్షుల పేర జాబువ్రాయ వా రాకార్యమును శీఘ్రకాలములోనే పూర్తిచేయించి శ్రీ రామానుగ్రహ పాత్రులైరి.

ఇవ్విధముగ గ్రంథముద్రణమును బరిసమాప్తి నందించిన శ్రీ వేంకటరాయ పంతులుగారికి నా వందనములు. కృతిసమర్పణ కాల

మున గ్రంథముద్రణకై యథాశక్తి ధనసహాయమొసగిన నా మిత్ర మండలికిని కృతజ్ఞతాపూర్వకాశీస్సులు. నా యీ కావ్యమునకుఁ దొలిపలుకు వ్రాసియిచ్చిన "కవిసమ్రాట్ బ్రహ్మశ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికిని సమీక్షను వ్రాసి యనుగ్రహించిన కవితిలక, కవితా విశారద, విద్వాన్, కాంచనపల్లి కనకాంబగారికిని, తమ సదభిప్రాయములను బ్రసాదించిన పండిత కవిరత్నములకును నా హృదయపూర్వకాభినందనములు.

గ్రంథాంతమం దీయఁబడిన సవరణ పత్త్రమునందు, జాలవరకు తప్పుల నేరి యుదహరించితిమి. ఇంకను మిగిలియుండినచో వానిని ద్వితీయ ముద్రణమున సవరించుకొనఁగలను. అట్టి భాగ్యము మీ యందరి యనుగ్రహమువలనఁగదా లభింపవలయును.

ఈకావ్యము గోలోక వృత్తాంతముతోఁ బ్రారంభమై మార్కండేయ చరిత్రతోఁ బూర్తిచేయఁబడి యుండుటఁ జేసి శైవ, వైష్ణవ భేద రహితమని పాఠకులు గ్రహింపఁగలరు. తత్కారణమున నియ్యది సర్వజనాదరణీయ మగుట నిర్వివాదాంశము. కావున రసజ్ఞులైన పాఠకులందరు దీనిని శ్రద్ధతోఁ బఠించి నీరక్షీర విభాగ చాతురీ ధురీణతగల పరమహంసలవలె గుణగ్రహణ మొనర్చి దోషములను నా కెఱింగించిన వానిని సవరించుకొందునని ప్రార్థించుచుంటిని.

విజయవాడ,
గవర్నరుపేట.

ఇట్లు భక్తజనవిధేయుఁడు,
కేతవరపు రామకృష్ణశాస్త్రి.

కృతిసమర్పణ కాలమున నీగ్రంథ కావ్యమునకై
ధనమునిచ్చిన యుదారులు

	రూ. అ. పై
శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారు, విజయవాడ	25-0-0
మ రా శ్రీ ఆదూరి చలపతిరావుగారు, మచిలీపట్నం	25-0-0
బ్రహ్మశ్రీ కోట వేంకటాచలంగారు, విజయవాడ	25-0-0
శ్రీయుత కురుకూరి స్వారాజ్యంగారు, విజయవాడ	25-0-0
బ్రహ్మశ్రీ డాక్టరు వి. వి. రామజోగులుగారు, విజయవాడ	10 0-0
మ రా శ్రీ చిట్టూరి నరసింహంగారు, మచిలీపట్నం	15-0-0
మ రా శ్రీ మోటమర్రి లక్ష్మీనారాయణగారు, మచిలీపట్నం	15-0-0
బ్రహ్మశ్రీ పిల్లుట్ల భావనారాయణగారు, తెనాలి	25-0-0
బ్రహ్మశ్రీ జంధ్యాల కృష్ణమూర్తిగారు, మచిలీపట్నం	15-0-0
	180-0-0

మిగిలిన ద్రవ్యమంతయు నాంధ్రభాషాపోషకు లగుదగు మ. రా. శ్రీ. ఈదర వేంకటరావు పంతులుగారు దయతో గ్రంథ ముద్రణమును బూర్తిచేయించి యిచ్చుట మూలముగా సమకూడినది.

ఇట్లు విధేయుఁడు,

గ్రంథకర్త.

భాషాపోషకులైన, శ్రీయుత ఎనుగు వేంకటరామస్వామిగారికిఁ గృతికర్త యొసఁగిన—

ఆశీస్సులు.

సీ॥ ఆంధ్రదేశీయులఁ ♦ జాంధ్రసాహిత్యంబు
  పోషింప నుద్యుక్తిఁ ♦ బురిచె నెవఁడు?
కవులను బండితో♦త్తములను సాహ్వానించి
  యొసఁగి యాకృతులఁ బూ♦జించె నెవఁడు?
జన్మప్రభృతి సాధు ♦ సాంగత్యమహిమచే
  సద్భక్తిఁ దత్పరత ♦ జెందె నెవఁడు?
ఆశ్రితజనపంక్తి ♦ బాధాదిభూతముల్
  తప్పఁ బాపి యలరించె నెవఁడు?

ఆ॥వె॥ అర్థిజనులఁ గాచు ♦ సదయుని పుణ్యునిఁ గా
  ఈదరాన్వవాయ ♦ హేమకగిరిని
  విమలు నమలయశుని ♦ వేంకటరామార్యు
  భువిని గాచు రామ ♦ భూవిభుండు.

ఉ॥ పంకజనేత్రుఁ డార్తజన ♦ బంధువు దానవశాత్రవుండు శేషప
ర్యంకమునన్ వసించి భువ♦నావళి సాకెడి దేవదేవుఁ డా
వేంకటశైలనాథుఁ డతి ♦ ప్రీతి నొసంగి చిరాయు రున్నతుల్
వేంకటరాయవర్యున క♦భీష్టశుభప్రదుఁడై చెలంగుతన్.

ఉ॥ రాజులు లేరు నేఁడు కవి♦రాజవినిర్మితకావ్యకన్యకా
రాజిని గాంచి మెచ్చి ధన♦రాసు లొసంగఁగ వేంకటార్య! యో
రాజితకీర్తిసాంద్ర! కవి♦రాట్పరిపాలకుఁ డన్న పేరు నీ
కే జగతిన్ లభించె నిది ♦ యెంతటిపుణ్యతపఃఫలంబొకో!

క॥ నారదముని సుచరిత్రము
  గారవమున ముద్రణంబుఁ ♦ గావించిన ని
  మ్మా రామవిభుఁడు రఘుకుల
  వీరుఁడు కృపఁ బ్రోచు నెపుడు ♦ వేంకటరాయా!

సీ॥ విమలుఁ డాత్మజుఁడైన ♦ వేంకట రామయ్య
యుండఁగా మీ పక్క ♦ నమరియుండ
ఉద్యోగి బృందంబు ♦ లుత్సాహమున మీ రొ
సంగెడి యాజ్ఞల ♦ సల్పుచుండ
అభినవ చాణక్యుఁ ♦ డనఁదగు పాలుట్ల
ఫాలాంకయాఖ్యుండు ♦ పరికించుచుండ
అఖిల పండితు లుపా♦ధ్యాయులు కవులు మీ
భాషాభిమానమున ♦ వ్యాప్తిఁజేయ

తే॥ గీ॥ సకల భాగ్యంబులను రామ♦చంద్రుఁ డొసఁగ
నాయువును నిధి యారోగ్య ♦ మర్కుఁడీయ
శంభుఁ డైశ్వర్యమీయఁగ ♦ సంతసమున
వెలయుమా ! పురి నీదర ♦ వేంకటార్య !

—♦ కృతిపతికొక విజ్ఞాపనము ♦—

గీ॥ శ్రీ ధరాత్మజా మానస ♦ శీతకిరణ !
రఘుకులాంబుధిచంద్ర ! వి♦రాధభంగ !
సకలదానవ దుష్టశా♦సన విభంగ !
పరమపావన ! వినుము నా ♦ ప్రార్థనమును.

ఉ॥ ఆర్తుఁడనై భవత్పదము ♦ లంటి వచించుచునుంటి దేవ ! నీ
కీర్తిని పాడుచుంటిఁ దమ♦కించుచునుంటి భవత్కృపాప్తికై
కీర్తన వ్రాయుచుంటి నిను ♦ గేయసుమంబులఁ బూజసేయు , నో
యార్తజనావనా ! రఘుకు♦లాన్వయ భూషణ ! లోకపావనా !

ఉ॥ ఏమనువాఁడనో ? యినకు♦లేశ్వర ! నాదగు మానసంబు నో
హో మహనీయ ! నీదు పద♦యుగ్మముపై నిడనెంచి యత్నమే
మేమియొనర్చినన్ హృదయ ♦ మెంతయుఁ జంచలమౌటయత్నమో
రామ ! ఫలింపలే దిఁక స్థి♦రత్వమొసంగి యనుగ్రహింపవే !

ఉ॥ చేత మహాంచలంబుగను • జేయుచునుంటి [illegible] దేవ! నా
చేతలు నిష్ఫలంబగుట • [illegible] నీమని నీయుపాగ్రహాం
బూతకనుంటి శ్రీగణేశ • [illegible] స్వామి! నానానుమహానసంబునే
నోతిని నీదుభక్తియును • నూటను గట్టిన బావిపీతి!

ఉ॥ ఈ [illegible] భోగినై • నీయంగని [illegible] లం
దీయగజాల నో యినకులాగ్రణి! నీకు ధనోపచారముల్
తీయని పుష్పపల్లవల గంధముచుం బద్దెములుట్టి రాము! నీ
కీయగజాలనా యని గణింతునటంచును భూరిభక్తి రాఘవా!

చ॥ ధరణిసుతామనోహర! సుధామయ దివ్యశరీర! పాపసం
హార! ఖరదూషణాది దనుజాస్యాయ ఘోరమదాపహార! శ్రీ
ధర! నవరత్నహార! వర • తాపసలోక మనోవిహార! నీ
కరుణకుఁ బాత్రమై వలయుఁ • గాఁగను మయ్య మదీయకావ్యకృతిన్.

ఉ॥ రామ! గుణాభిరామ! సుర • రాజవిరోధివిరామ! ఖండనో
ద్దామ! పవిత్రనామ! గుణ • ధామ! శుభాస్పద! నీలవారిద
శ్యామ! నిదేహరాజతన • యామృదుపాదయుగాంబుజ దివ్యధామ! శ్రీ
రామ! మదీయకావ్యముఁ గరంబు కృపన్గొనవేడెదన్ ప్రభూ!

సీ॥ లోకకల్యాణునకుఁ గుబేరుఁడఁగాను నీతత్త్వ
మెఱుఁగ గౌశికముని • శ్వరుఁడఁగాను
నీదివ్యమహాత్మ్య • మాదశరథపుత్త్రి!
వర్ణింపఁ గుంభ సంభవుఁడఁగాను,
నీ దాస్య మొనరించి • నీ నామము న్పాడ
ధన్యుఁడౌ వాయునందనుఁడఁ గాను
నీ కావ్యమున్వ్రాసి • నిత్యకీర్తిఁ గడింప
వరముని వల్మీక • భవుఁడఁ గాను

గీ॥ సైన్యమీయఁగఁ గని కుతే•శ్రీయుఁడేఁ గాదా
అనుచు నిసుఁగూర్చి త్యాగ రా•జాదిభక్తు
లే పలుకుచుండ రామ! నే• నెంతవాఁడ?
బరమగోప్యమౌ నీకు నే• త్యాగముఁ దెలియు.

సీ॥ తన తనూజను నీకు • ధర్మపత్నిగఁ జేసి
యంబురాశి కృతార్థుఁ•డయ్యె మున్ను
జనకుఁడు సీత నీ • సహధర్మచారిణి
యనుచు నీకిచ్చి ధ•న్యాత్ముఁడయ్యె
తన కుమారిని రుక్మి•ణిని భీష్మకుఁడు నీకు
జాయగా నొనరించి • సఫలుఁడయ్యె
ప్రేమ భక్తిస్వరూ•పిణి యైన సుతను స
త్రాజిత్తు నీకిచ్చి • దాతయయ్యె
గీ॥ వారు బిడ్డల నీకర • పద్మములకు
నప్పగించిరి కాని నా•కట్టి శక్తి
లేమి నీ కావ్యకన్యక • నో మహాత్మ!
నీ పదములపై నుంచితి • నీరజాక్ష!
ఆస్థతో గ్రహింపఁగదె! క•ల్యాణరామ!

ఇట్లు, భవదీయ భృత్యానుభృత్య పాద రేణువు
గురుభక్తజన సేవాపరాయణుఁడు,
కృ తి క ర్త.





[illegible]

[illegible]

కేతవరపు రామకృష్ణశాస్త్రి.

విషయసూచిక

పేజీ.

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

తృ తీ యా శ్వా స ము

చ తు ర్థా శ్వా స ము

పంచమాశ్వాసము

షష్ఠాశ్వాసము

ఓం

శ్రీరామచంద్రాయ నమః

భక్తి నారదీయము

ప్రథమాశ్వాసము

.... ఇష్టదేవతాస్తుతి ....

కం॥ శ్రీరాముల చరణాబ్జం
బారాధనకుల్యగిరి • తను మతినోను
నారదసమా సమానేత్రి
గరగ నందే సదాను • గణను సమానితు॥

ఉ॥ శ్రీ మిథిలాపురంబునను • సీత వివాహము సాగెనంబునన్
భూమిసురుల్ ధరాధిపులు • భూమిని ... నీ
రామహితాగమంబున మను • రంబున సూత్రము ... శ్రీపుం
భామునకు రామమూర్తి వర • దాయకుండని మమ్ము సన్నుతా

శా॥ శ్రీరాజిల్ల మణిప్రభాపటలిచే • విన్నాణ పుణ్యాన్వయన్
సారంగీకుల సక్తి చేసమునకు • ... సంతానన్
సింహాసీన మురస్థిరాశ్రితుల • సంధానా శ్రీకృష్ణ చిం
తారంజిల్లిపుర సుమమ్ముల స్వగత సం • పూరింపు నంద్యాయుడు॥ ౨

మ॥ ప్రమథవ్రాతగణ భాగ్యలక్ష్మి రా • జమాన భాగంబున
పరిమళయుక్తిని నొప్ప వందితులు • రాజిల్లు దిక్పాల
ధరిమ ... చేయు కేసరము పూర్ణ • గణరాయ కష్టంబు నే
విమలస్వాంతుడు తీర్చి నశ్వరము • శ్రీసన్నుతుం గాచుతన్॥

కం॥ శ్రీగౌరీ ప్రియనందను
వాగీశాద్యఖిల దేవ • వందిత చరణున్
నాగాభరణుని వరసుతు
బాగగు ... కొలుతు • నుల్లసితోనన్॥ ౩

ఉ॥ అంబకు ముగ్ధచంద్రధర త్రిజగంబులకున్ శరణమ్ము దేవికిన్ నారా
లంబకు యోగినీగణ విలాసవిహారిణికిన్ బరాంబకున్
న్యంబుజమాన కంధరకు గౌరికి మాతృకలేపి స్వర్ణస
గ్రాంబకు లోకమాతకు సుపావని కానిక విధానముబ్బఁగన్॥ 6

చ॥ సిరుల నొసంగు దేవి సన సీరుహలోచన మాత దివ్యసుం
దరి మరుఁగన్నతల్లి వరదాయిని భక్తులఁ బ్రోచు మమ్మగాం
దిర సురసేవితాంఘ్రియుగ సింహగసుధ్వనిమాన లక్ష్మి మా
దురితగణంబుల న్దొలఁగఁ ద్రోసి కృప న్గరుణించి కాచుతన్॥ 7

గీ॥ వటతరు సమీపవాసియై పరమమునుల
కైన సనకాదులకుఁ దన జ్ఞానముద్రఁ
జూపి సకలసందేహములను విచ్చి
దక్షిణామూర్తి దేవునిఁ దలఁచి కొలుతు॥ 8

గీ॥ పలుకుల వెలంది శారద వనజాస్య
వనజభవు రాణి వల్లకీపాణి వాణి
నాదు జిహ్వాగ్రమున నిల్చి నవ్యమధుర
చిత్రవాగ్ఝరిన్ బ్రవహింపఁ జేయుఁగాత॥ 9

గీ॥ శ్రీరఘూత్తమ పదయుగ సేవకుండు
సకల కార్యార్థసిద్ధి నొసంగువాఁడు
కేశకుల దీపకుండు సుగ్రీవసఖుఁడు
వాయుతనయున కొనరింతు వందనములు॥ 10

గీ॥ ముందు వాల్మీకికిన్ వ్యాస ముఖ్యులకును
నంజలి ఘటించి కాళిదాసాద్యులైన
సంస్కృత కవీశ్వరుల నెల్ల సన్నుతించి
వందనశతంబు లర్పింతు భక్తిఁ జేతు॥ 11

గీ॥ పిదప వాగనుశాసను•వినుతిచేసి
తిక్కయజ్వను భోగనా•థి కవివరుల
పద్మ...ఖరుల గలగచి• ప్రస్తుతించి
యుగంధ్రి ...త్రాణ...•...॥ 12

కం॥ దోసిలియొగ్గక నుగాను
నీసన్నిధి ... గ్రహింప•విసుచుచు ...
దోసము...న్నడి కుకవులు
...కి సతతము సంతసముస•...॥ 13

——సారవంశవము——

సీ॥ శ్రీశివ పంచాక్షరీ•...
కగురాజ్యో...
...
...
...
...
వేదాంత శాస్త్ర ప్రసిద్ధ తత్త్వమున్
...
...
మూర్తి కీర్తి ...
...సిద్ధ...
యంజలుల విడుచుందు సంతోషంబు...॥ 14

గీ॥ వసుధ బోలిన సహనస్వ•భావ పరమ
సాధ్వి సతతదయామయి •సద్వ్రతిని
మాతృదేవత వేంకమాం•బకును భక్తి
వందనశతంబులను సమ•ర్పణ మొనర్తు॥ 15

మ॥ కరమాహ్లాదము [illegible]
గురు [illegible]
స్వగము [illegible]
మరి కీర్తి గొల్చుచుము [illegible]

సీ॥ సతతము గీర్వాణ • సాహిత్యశయము నాటి
[illegible]
జీవితమంతయు [illegible]
[illegible]
ఎంతటి పండితుం • [illegible]
[illegible]
అల్ప సంతుష్టితో • [illegible]
[illegible]

చవకరతము [illegible]
ధరాత్మసుష్టిం గాంచిన [illegible]
పాణినీయ సూత్ర ధ్యానము [illegible]
పుణ్యమూర్తి సీతారామ • బుధుని గొలుతు॥ [illegible]

సీ॥ అమలమై వెన్నెల • వెలుగులు గిలదు వి
ద్యావాదము • జేసి • తనరినారు
తంబుర గొని • పాడ • తుంబురు నారదు
లాయన్న ఘన కీర్తి • నందినారు
[illegible] విశిష్ట విశేషములచే రాగాల
బరులు దనంబులను గా • పాడినారు
[illegible] సన్నము పెట్టి • వెంటనె తిప్పుచు
శిష్యవర్గమును జో • పించినారు

సల్లని జ్ఞానవేత్త లెంపగగినారు
ఋషులు చేబ్రోలు వంశానఁ బుట్టినట్టి
వరచరితులు వేంకటరత్న • సామగారు
గురుల కిదుడు వందనపరం • పరలు నపుడు॥ 13

గీ|| కొలంది దినములలో దృగ్గత • గురుగృహమ్ము
శక్తినొసంగిన యుత్తమ ప్ర • జ్ఞానమునకు
పరమపావను నాశీర్య • వంశదాసు
బూదరాజాత్మజ కవివరేణ్య • నాగముఖుండను॥ 14

— జన్మభూమి సంస్మరణము —

సీ|| గంగా సరస్వతుల్ • గోదావరి మున్నగు
పుణ్య నదుల కెల్లఁ • బుట్టినిల్లు
పరిష్కాంద నారద • పరమ భక్త వరుల
గోవులుగాఁ గన్న • నివసించగిన
వాల్మీకి కుంభసం • భవ వసిష్ఠాదులౌ
మునిచంద్రులం గన్న • వినుతమహిమ
జానకి ద్రౌపది • సావిత్రి మొదలగు
సాధ్వీమణుల గన్న • జన్మభూమి
అమిత శూరరత్నంబుల • కాటపట్టు
సకల శాస్త్రపరిజ్ఞాన • సాగరంబు
దివ్య మాణిక్య సుప్రభా • దీపితంబు
భారతక్షేత్ర మాతకు • వందనములు॥ 15

సీ|| గౌతమీ కృష్ణాది • ఘన పుణ్యస్రోతస్వి
నుల చేత నెల్లి • ఫలదయద్యో
పాడి పంటలనిచ్చి • బహు జీవరాసుల
కౌగిట మేపారి • రయునఁగుచుండ

వీరాగ్రణీకని • మా [illegible] యుగ్ర
సమరంబుచే నిరసించి • యాసాంగ [illegible]
పోతన్న గోపన్న • మొదలగు భక్తుల
సత్కవుల కెల్ల • జన్మభూమి
కళల నెలవయి యుపాధిజనా • వళుల కెల్ల :
గీర్తనీయుఁడై మలఁ జేసి • కర్ణకన్న
యాఖల విద్యాసమేత ప్ర • త్యేకమాగ
అంధ్రమాతకు నాదు జో • హారులిడుదు 21
సీ॥ భాగీరథీ తుంగ • భద్రాది పుణ్యన
దీజలంబుల మన • తృష్ణఁ దీర్చి
ఆహారమునకు ధా • న్యాది వస్తువులను
సమకూర్చి మనలర • క్షణముఁ జేసి
కులలేని దివ్యౌష • ధుల ప్రభావంబున
వ్యాధి సంఘంబులం • బారఁద్రోలి
పక్షిస్వనంబునం • బవ్వళింపఁగఁ జేసి
గీతస్వనంబున • మేల్కొల్పి
మన సుఖంబునకై సర్వ • మార్గములను
బ్రోవుఁజేసి యుంచిన జన్మ • భూమి యన్న
ధరణిలోపల మనకన్న • తల్లికన్న
మాన్యయగుట నొసంగెద న • మస్కృతులను. 22
వ॥ ఇవ్విధంబున విఘ్నదేవతావందనంబును గురువందనంబును భారతదేశ మాతృనమస్కృతియును జన్మభూమి సంస్మరణంబును గావించి ముఖ్యమైన నా కావ్యరచనంబు నా సర్వంబయిన [illegible] నిర్విఘ్నంబునకై ప్రార్థించుచుండ మద్బాల్యమిత్రుం [illegible]తెంచి మదీయ ప్రయత్నంబును గ్రహించి దీనినవ్వ [illegible] భక్తవరా! యని సంబోధించి యిట్లనియె.

సీ॥ వ్రాసియుంటివి గదా ♦ సత్కవిశ్రేష్ఠ [illegible]
తెలుగున సుప్రసిద్ధ ♦ [illegible]
విరచించితివి గదా ♦ [illegible]
[illegible] ♦ [illegible]
లిఖియించితివి గదా ♦ [illegible]
ద్వ్యర్థి కావ్యమ్ములు ♦ [illegible]
అందించితివి గదా ♦ యుక్త భావములను
[illegible] ♦ [illegible]
వ్రాసితివి గద సంగీత ♦ [illegible]
బాలికాలికి సుపదముగ ♦ [illegible]
వ్యక్తి విమల [illegible] నిపుణున ♦ [illegible]
పరమభక్తుని చరితంబు ♦ వ్రాయుమనెను॥ 24
గీ॥ జగతి నరులు తరింపంగ ♦ సాధనంబు
భక్తి [illegible] ♦ భక్తవరుని
చరితమును గావ్యముగ వ్రాయు ♦ సంతసమున
[illegible] ♦ [illegible]॥ 25
కం॥ నారదముని సూత్రంబుల
నారద చరితమును తెలుగు ♦ న వ్రాసి [illegible]
[illegible] మునితిమునానకు
శ్రీరాముని కంకితంబుఁ ♦ జేయుము [illegible] 26
వ॥ సంస్కృతాంధ్రభాషలయం దఖండపాండిత్యసంపాదించిన పండిత చూడామణియును లక్ష్మీనృసింహ మనీషికి దనూభవుండై [illegible] మాన విద్యాసంపన్నులగు శివరామ సీతారామ బుధేంద్రులకును నిరంతర తత్త్వ విచారణాయత్త చిత్తులైన మనోహర కథారచనా ధురీణులైన వెంకటరత్నమాంబా రామలక్ష్మమ్మలకు [illegible] తమ్ముండనై హరికథా గానప్రవచన చాతురీ ధురీణుండనై [illegible]

వారి నగరాంతర్గత సుప్రసిద్ధ శ్రీ[illegible] విద్యా పీఠసంచాలకుల సమక్షమున బంగారు [illegible] పాటకృ రచనా విశారదయని యు సంగీత సాహిత్య [illegible] యనియు హరి కథాసుధాకరయనియు బిరుదము నందిన శ్రీ[illegible] భాగ్యము సులభము. కావున ఆరంభింపుమని ప్రోత్సహించుటయు మిత్రు యాచితిని శిరసావహించి వ్రాసితిని [illegible] నుకూలాద వృత్తాంతంబును వ్రాయ కుతూహలుండనై

షష్ఠ్యంతములు

కం॥ శ్రీకరునకు నార్యనుతసు
ధాకరునకు వాంఛితార్థ • దాయకునకు సు
శ్లోకునకు దానవాన్వయ
భీకరునకుఁ బార్వతీశ • వినుతాకృతికిన్॥ ౧౮

కం॥ ధీరునకుఁ బయోనిధి గం
భీరున కిక్ష్వాకువంశ • వీరునకు శుభా
కారునకు మానిహృదయవి
హారునకును దివ్యమంగ • ళాకారునకున్॥ ౧౯

కం॥ రామునకు సకల సద్గుణ
ధామునకును రఘుకులావ • తంసునకుఁ బరం
ధామునకుఁ బరమ పావన
నామునకును సకలలోక • నవ్యాకృతికిన్॥ ౨౦

కం॥ దండితదనుజేంద్రునకా
ఖండల వినుతునకు సకల • కళ్యాణునకు
ద్దండపరాక్రమశాలికి
ఖండపరశు భీమకార్ముక • విభంగునకున్॥ 21

కం॥ సరసిజదళలోచనునకు
దరహాసితాస్యునకు సుగుణ ♦ ధామునకు దివా
కర కులదీపకునకు దా
శరథికి నిజదాసహృదయ ♦ సంచారునకున్॥ 32

గీ॥ అంకితంబుగ రచియింప ♦ నాత్మ నెంచి
నట్టి నారద సుచరిత్ర ♦ మనెడి గద్య
పద్యయుక్తమౌ చంపూ ప్ర♦బంధమునకు
నింపుగూర్చు కథాక్రమ ♦ మెట్టులనిన॥ 33

— కథారంభము —

సీ॥ తక్కోలహింతాల ♦ తాలరసాలామ్ర
సర్జాంసహాజాత ♦ సంయుతంబు
సురమార్గ చుంబిత ♦ పరిభాగ సంయుక్త
పర్వతశ్రేణీ వి ♦ భాసితంబు
కరివృక శార్దూల ♦ గండకీ పంచాస్య
ఘోరకానన సత్త్వ ♦ పూరితంబు
శారికా కీర మ♦యూర పరభృతకాది
మధుర నినాద స♦మన్వితంబు
విమల తాపసాశ్రమ పరి ♦ వేష్టితంబు
స్వచ్ఛ వనపూరకాసార ♦ పరివృతంబు
సంతతవ్యాధ సంచార ♦ సంయుతంబు
మౌని నిలయంబు నైమిశ ♦ కాననంబు॥ 34

గీ॥ అవ్వనంబునఁ గల శౌన ♦ కాదిమునులు
లఖిల శాస్త్ర పురాణేతి ♦ హాసవిదుని
వ్యాస శిష్యుని పౌరాణి ♦ కాగ్రగణ్యు
సూతుఁగాంచి ప్రశ్నించిరి ♦ జోతఁజేసి॥ 35

ఉ॥ వింటిమి పెక్కుధర్మముల ♦ విష్ణుచరిత్రల నీ ముఖంబునన్
వింటిమి సచ్చరిత్రములఁ బ♦విత్ర చరిత్రలమైన్న నీని న
న్నింటిని మించు నారదము♦నీంద్ర చరిత్ర వినంగ వేడ్కతో
నుంటిమి కావున న్దెలుపు♦మా కథ నిత్తఱి పండితాగ్రణీ॥ 36

ఉ॥ నావుడు సౌతి యుల్లసిలి ♦ నారదుఁడున్నని రీతి సత్కథన్
పావనులార తెల్పెద శు♦భప్రదమియ్యది భక్తితో వినం
గావలె విష్ణుభక్తుల గు♦ణంబులు గాథలు తత్ప్రభావముల్
భూవలయంబున న్బరమ ♦ పూజ్యములై విలసిల్లుచుండెడిన్. 37

ఆ॥ వె॥ సర్వ పాపహరము ♦ సకల మంగళదంబు
నిత్యముక్తిదంబు ♦ నిర్మలంబు
సారతరము భక్త ♦ నారదచరితంబు
వినుడి మానులార ♦ విశదముగను॥ 38

— గోలోక వృత్తాంతము —

ఆ॥ వె॥ శ్రీకరమగు సత్య ♦ వైకుంఠ కైలాస
లోకదూరమై వె♦లుంగుచుండు
కోటి సూర్యకాంతి ♦ గోలోకమొక్కటి
మునిగణముల కెల్లఁ ♦ బూజ్యమగుచు॥ 39

కం॥ ఆలోకమునకుఁ బ్రభువై
నీలోత్పలదళ విశాల ♦ నేత్రుఁడు కరుణా
శీలుఁడు బ్రహ్మమయుఁడు రా
ధా లోలుఁడు కృష్ణుఁడు పర♦తత్త్వ మనఁదగున్॥ 40

సీ॥ హరిహరులే పరా♦త్పరు వామదక్షిణ
పార్శ్వభాగముల ను♦ద్భవముఁ గనిరి
బ్రహ్మ యెవ్వని నాభి ♦ పద్మజుఁడయ్యె ధ
ర్ముఁ డెవని శ్రీ వక్ష♦మున జనించె

మూలదేవి యెవ్వాని ♦ మనమునుండి వెడలె
వాణి జనించె నె♦వ్వాని ముఖమున
ప్రకృతి దుర్గాంబ యూ♦శ్వరి యుద్భవించె నే
శుద్ధ నేత్రమ్ములకు ♦ బుద్ధినలన
వరుణుండెవ్వాని నే(త్రం)బు ♦ వలననెగలిగె
మనసిజుండెవనికి హృదయ ♦ జనితుండయ్యె
నెవండు విశ్వాధివాసి యూరా ♦ కృష్ణవిభుండు
పావనుండు దివ్యగోలోక ♦ పాలకుండు॥ 41

గీ॥ ఆ మహాత్ముండు నిజరస ♦ నాగ్రజనిత
మైనకళ్యాణి సావిత్రి ♦ యనువధూటి
నబ్జయోనికి భార్యగ ♦ నప్పగించి
హితము వెలయించు పలుకుల ♦ నిట్లులనియె॥ 42

గీ॥ తొలుత సృష్టికార్యమొనర్ప♦వలయుగాన
నీవధూమణి న్సతిగా గ్ర♦హించి వత్స!
దివ్యవర్ష సహస్రము ♦ దీక్షతపముం
జేసి శాశ్వతపరిపూర్ణ ♦ సిద్ధిగాంచి॥ 43

కం॥ తదనంతరంబు సృష్టికి
మొదలిడుమని పల్కె మంత్ర ♦ మును మూలను దా
ముదమున నీయంగం జతు
ర్వదనుండు వానిని గ్రహించి ♦ పనిగొనియె వడిగా॥ 44

— శ్రీకృష్ణుని పనుపున బ్రహ్మతపస్సుంజేసి
సృష్టికార్యమున కుపక్రమించుట —

గీ॥ వేయిదివ్యాబ్దములవిధి ♦ విష్ణుంగూర్చి
పరమభక్తిని దీక్షత ♦ పం బొనర్చి

యాశ్రితములగు నగముల ♦ నల్లఁజేసె
విశ్వసృష్టి కార్యము సఖి ♦ చెప్ప నంగ॥ 45

కం॥ మధుకైటభ మేదస్సునఁ
విధి పృథివిని దెలుపె సృష్టిఁ ♦ జేయంగాన గ్రసి
బదపడి తరుపర్వతముల
నదులనదీనాధుల నో ♦ నర్చను సృష్టిన్॥ 46

క॥ సప్తకుల పర్వతంబుల
సప్తద్వీపముల సప్త♦సాగర సమితిన్
సప్తోప ద్వీపమ్ములఁ
దృప్తిని సృజియించె బ్రహ్మ ♦ దేవుఁడు పిదపన్॥ 47

గీ॥ మేరుశృంగాగ్రకంబుల ♦ సారసభవుఁ
డష్ట లోకపాలకుల వి ♦ హారమునకు
మహిత నిరుపమ శృంగార ♦ మయములైన
యష్టపురముల నిర్మించె ♦ నతిచతురత॥ 48

వ. ఇవ్విధంబున నసంఖ్యాకములగు పర్వతంబులను నగర గ్రామంబులను నుత్తరోత్తర ద్విగుణీకృత లక్షయోజన విస్తీర్ణంబుకల లవణేక్షుసురాసర్పి దధిక్షీరజలార్ణవంబులను సప్తసముద్రములను జంబూ ప్లక్ష కుశ క్రౌంచ శాక శాల్మలీ పుష్కరంబులను సప్త ద్వీపంబులను నతలవితల సుతలతలాతల రసాతల మహాతల పాతాళంబులను సప్తాధోలోకంబులను భూలోక భువర్లోక సువర్లోక మహాలోక జనలోక తపోలోక సత్యలోకంబులను సప్తోర్ధ్వలోకంబులను మేరు మూలమున ననంతుని నగరంబును శిఖరోపరిభాగమున జరామరణ భయవర్జితంబగు స్వకీయ సత్యలోకంబును తదూర్ధ్వభాగంబున ధృవలోకంబును నవ వర్షములుకల బ్రహ్మాండ కటాహమును నిర్మించినవాఁడై నిర్జీవముగనున్న యచ్చోటఁ బ్రాణికోటిని సృజింప నిశ్చయించి. 49

కం॥ నేను నెంటినుణ్ణ సాని
తిని నెలింగూడి తినము • తేదము నా శా
మినియుండు నిల్ప సేమం
తిని గన్నిమూఁదానిప్ప నూరు • దివ్యాబ్దంబుల్. 50

గీతమాలిక॥

వేదములునాల్గు యోగత • ర్కాది వివిధ
శాస్త్రచయమును యుగచతు • ష్టయమును నిగ
మాంగ షట్కమున్ ముప్పది • యారు దివ్య
రాగములఁ దాళముల వత్స • రాయనర్తు
మాసపక్షములను తిథి • వాసరములఁ
గళలఁ బవలు రాత్రుల యో•గకరణముల
బ్రాహ్మపాద్మ వారాహ క • ల్పత్రయమును
కాలపురుషుని షట్కృత్తి • కలను నెల్ల
వ్యాధులను జనుర్వ్యాధమాలో • పరిశయములను
మృత్యుకన్యను బ్రసవించి • మించు నేడ్క
నామె వారికి దనదు స్త•న్యం బొసంగి
యాత్మపతికి సహాయురా•లై చెలంగె॥ 51

గీ॥ అపుడు వనజోద్భవుండు కడు • వాఙ్గమంది
యాత్మ సంకల్పమున సన•కాదిముని చ
తుష్టయమును సృజించి సం•తుష్టిమీఱ
వారల నొనర్చె వేద వి•శారదులుగ॥ 52

చ॥ తనయులు నల్వురీగతిని • దండ్రికడ న్నిగమాగమంబులన్
ఘనతరశాస్త్ర చింతనల • గాఢ తపోబల దివ్యసంపదన్
మనములరన్ గ్రహించి పర•మార్థపదంబునఁ బారదృశ్వులై
జనకునకున్ బ్రమోదము నొ•సంగఁగఁ జాలిరి యోగసిద్ధులై॥

గీ॥ సనకుఁడు సనందనుఁడు సనా ♦ తనుఁడు నల స
నత్సుజాతుఁడనఁగ నీ త ♦ నయుల నల్వు
రను బ్రజాపతి సృష్టించి ♦ తనివిఁ జెంది
పరమ సంతోషమును బొంది ♦ పలికె నిట్టుల॥ 54

గీతమాలిక॥

తనయులార ! నా యానతిఁ ♦ దలనుదాల్చి
ప్రజల సృష్టించు కార్యభా ♦ రము వహింప
వలయునని పెక్కు విధములఁ ♦ బలికెఁగాని
వారి భావమ్ములు ప్రవృత్తి ♦ పథమునందుఁ
జేరక నివృత్తి మార్గము ♦ జేరుచుంటఁ
దెలిసికొని వారి నల్వుర ♦ నళినభవుఁడు
ముక్తసంగుల గావించి ♦ మోక్షపథముఁ
జేర్చి కర్తవ్యమా ప్రజా ♦ సృష్టికొఱకు॥ 55

కం॥ పదునొక్కసుతులఁ దేజో
వదనుల సృజియించి వారి ♦ వలనం జేయిం
చెద నింక సృష్టియని నె
మ్మది సంకల్పించెఁ దా కు ♦ మారులు కలుగన్॥ 56

వ॥ అట్లుసంకల్పించుటయే తడవుగ నా పితామహుని వామకర్ణమునుండి పులస్త్యుండును దక్షిణకర్ణమునుండి పులహుండును దక్షిణనేత్రమునుండి యత్రియు వామనేత్రమునుండి క్రతువును ముఖమునుండి యంగిరసుండును వామపార్శ్వమునుండి భృగువును దక్షిణపార్శ్వమునుండి దక్షుండును ఛాయవలనఁ గర్దముండును స్కంధమునుండి మరీచియు జిహ్వాగ్రమునుండి వసిష్ఠుండును గంఠమునుండి నారదుండును మున్నగు కొమరులాయా ప్రదేశములనుండి ప్రాదుర్భవింపఁ బరమేష్ఠియా తనయులనందఱను॥ 75

గీ॥ వేదవేదాంగ సర్వశా ♦ స్త్రవిద విద్య
లను విపులముగ బోధించి ♦ మునిజనాగ్ర
ములగు యోగసిద్ధుల నెల్లఁ ♦ గెలువఁజేసి
ఘన తపోనిష్ఠ కలవారిఁ ♦ గా నొనర్చె॥ 58

చ॥ జనకుని శిక్షచే సుతులు ♦ శాస్త్రవిశారదులై శమాది స
ద్గుణ సముపేతులై పరమ ♦ కోవిదులై నిగమజ్ఞులై మహా
ముని నుతియోగ్యులై సతత ♦ భూరి తపోబలభాసితాంగులై
తనరిరి పుణ్యమూర్తులయి ♦ తత్త్వవిదగ్రణులై మహాత్ములై॥

గీ॥ అతులసంప్రాప్త సుజ్ఞాను ♦ లైన యట్టి
తనయులనుగాంచి తృప్తుఁడై ♦ తమ్మిచూలి
నిజహృదయగత సంకల్ప ♦ నియతిఁ బల్కె
వారిఁగేస్తులఁగమ్మని ♦ పలికెనపుడు॥ 60

— నారదుఁడు బ్రహ్మదేవునిచే శపింపబడుట —

గీ॥ నారదుఁడు కాక తక్కిన ♦ వారలెల్ల
జనకవాక్యంబులను శిరం ♦ బున ధరించి
సమ్మతించిరి పితృవాక్య ♦ సరణిని విని
వారిజోద్భవుతో ననె ♦ నారదుండు॥ 61

కం॥ జనకా! తగునా శ్రేయస్కుల
సనకాదుల విడిచి దార ♦ సంగ్రహణంబున్
గొనుమని యాజ్ఞాపించెద
వనఘా! యిటులనఁగ నీకు ♦ న్యాయంబగునే॥ 62

కం॥ ఐహికములగు దురూహా
పోహాలకును జిక్కి పరమ ♦ మూఢుఁడనై స్త్రీ
గేహాదులపై దుర్వ్యా
మోహంబును జెంది నరక ♦ మునఁ బడఁజాలన్॥ 63

శా॥ శ్రీనారాయణ పాదపద్మయుగ సం♦సేవానుసంస్థాపిత స్వ
ధ్యానాసక్తుఁడవైన తపోనియతి | బ్ర♦హ్మిష్ఠ బ్రహ్మను సంధానని
త్యానందంబును బొందఁగోరు నను నీ♦వత్యుగ్రత | కుగ్రాంపష్ట
నానా లౌకిక వాసనాప్రాదములో ♦ నస్రగోయఁగాఁ జూచెదే॥

గీ॥ ఇట్టి విపరీతబుద్ధి నీ♦కేల కలిగె
సుతుల సద్గతిఁ బంపఁగ ♦ జూనువార
లుందురే కాని కుగిలమూ ♦ మహాత్మమూలి
కలను ముంచెడి తండ్రులు ♦ కానరారు॥ 65

గీ॥ విషమమై విషాధికమైన ♦ వివిధవిషయ
వాసనామయ ఘోర భ♦వంబునందుఁ
దనయునిం బడఁద్రోసెడి ♦ తండ్రి కోటి
కల్పములకైన నిష్కృతిఁ ♦ గాంచఁగలఁడె॥ 66

గీ॥ సర్వమెఱిఁగిన వాఁడవీ ♦ సరణిఁ బలుక
నే మనం గలవాఁడ నే ♦ నో మహాత్మ !
సారతరని వృత్తిపథమున్ ♦ గోరుచిత్త
వృత్తి యేరీతిఁ జేరుఁ బ్ర♦వృత్తిపథము॥ 67

చ॥ పరముని బూరుషోత్తముని♦బావను నాత్మమయున్ గృపానిధిన్
నిరుపము భక్తవత్సలుని ♦ నిర్మలునార్తశరణ్యు నీశ్వరున్
బరమపదప్రదు న్విడిచి ♦ నాశనహేతువులై చెలంగు దు
ర్భరవిషయాదుల న్దనదు♦ స్వాంతము నిల్పెడి మూఢుఁడుండునే॥

శా॥ పీయూషాధికమైన శ్రీహరిపద ♦ ప్రేమానిధిన్వీడి యీ
న్యాయంబా విషయాది వాసనలకు ♦ న్బాల్యైనచో భీకరా
పాయంబు న్దలపోయలేమి వడి దీ♦పంబున్ ఫలభ్రాంతిచే
డాయంబోవుడు కీటకంబుగతి కాం♦డా ! తుల్యభావంబునన్॥ 69

కం॥ పలుకకు లిఁకేటికి నీదగు
తలఁపును విడనాడి నాకుఁ ♦ దపము నొసర్పన్
నెలవీయుము పోయెద నని
పలుకఁగ నారదుఁడు బ్రహ్మ ♦ బహుళకోపమునన్॥ 70

గీ॥ కంపితాంగుఁడై భయదర ♦ క్తముఖుఁడగుచుఁ
దన కెదురు వల్కియుండిన ♦ తనయుఁ గాంచి
సతత చలితాధరుండయి ♦ జ్వలితజాత
వేదతుల్యుఁడై పల్కెనా ♦ వేశమునను॥ 71

క॥ పితృవాక్యముఁ బాలించుట
సుతులకు వరధర్మమనెడి ♦ సూక్తి నెఱుఁగనే
మతి చెదరెనేమొ నీకీ
గతి సాహసమున వచింపఁ ♦ గనఁగిది పౌరా॥ 72

గీ॥ సృష్టికార్యము నెఱవేర్చు ♦ టీశ్వరాజ్ఞ
యగుటచే మన కర్తవ్య ♦ మాయె నిప్పు
డట్టి పరమేశ్వరోద్దిష్ట ♦ మైన నాదు
ముదల కెదురాడిన ఫలంబుఁ ♦ బొందుమింక॥ 73

ఆ॥ వె॥ గేస్తువగుట కేవ ♦ గించిన నీవు గం
ధర్వ కులమునందుఁ ♦ దగ జనించి
చక్కఁదూపవతుల ♦ ప్రేమంపు భర్తవై
కామకేళిఁదేలఁ ♦ గలవు మఱియు॥ 74

సీ॥ స్థిరయౌవనంబునఁ ♦ జెలఁగెడి కామిను
లేఁబదిమందికి ♦ విభుఁడవయి
కామశాస్త్రంబున ♦ ఘన పండితుండవై
శృంగారశాస్త్ర ప్ర ♦ సంగివగుచు

కాంతాజనంబులోఁ ♦ గామినీ సేవలఁ
పంచిన మునిసేవ ♦ ర్వమును మాని
వైష్ణవోత్తముఁడనై ♦ గాన విద్యావిశా
రదుఁడనై బ్రహ్మచర్య ♦ పదవినంది
మహిని నుపబర్హణుఁడను నా♦మమును దాల్చి
శాంతమధుర వాగ్భూషుఁడనై ♦ సతులలోన
లక్షయుగ దివ్య వర్షము ♦ లరిగెనరిగి
సంచరించుచుఁ దిరిగి మ ♦ చ్చాపమునను॥ 75

కం॥ దాసీ కుమారకుఁడనై
దాసుఁడనై వైష్ణవులకు ♦ దత్పదసేవా
భ్యాసమునఁ దదుచ్ఛిష్ట
గ్రాసాదనమునను భక్తి ♦ కలుగును దాసకా॥ 76

గీ॥ పరమభక్త రత్నంబనై ♦ వసుధలోన
సతత హరికీర్తనామృతా ♦ స్వాదనమున
సంతసించుచుఁ దదుపరి ♦ జన్మమందుఁ
బొందఁగలుదువయ్య మ ♦ త్పుత్రపదవి॥ 77

—* నారదుఁడు బ్రహ్మను దిరిగి శపించుట *—

కం॥ అనుచు శపించిన చతురా
ననుఁ గని బద్ధాంజలియయి ♦ నారదుఁడనె నో
జనకా! మానుము కోపం
బనిమిత్తంబుగ శపింప ♦ నౌనే నన్నున్॥ 78

గీ॥ ధర్మపథముఁ ద్యజించిన ♦ తనయుఁడెంత
పండితుండైన దండనా♦ర్హుండుగాని
తపసియౌ సుతుపైనఁ గ్రో♦ధమువహించి
శాపమీయంగఁ జెల్లునే ♦ జలజగర్భ!॥ 79

ఆ॥ వె॥ విష్ణుభక్తి లేని • పృథ్వీసురుఁడు బ్రహ్మ
పుత్రుఁడైన నేమి • పుడమిలోన
శ్వానసూకరాది • జంతుజాలముకన్న
నధముఁడని వచింతు • రార్యవరులు॥ 80

కం॥ ఏయే యోనులఁ బుట్టినఁ
దోయజదళనేత్ర భక్తి • తోడుత నన్నుఁ
బాయకయుండెడి సద్వర
మీయవె నా కదియచాలు • నీ జగమందున్॥ 81

చ॥ హరిచరణద్వయంబు నన • యంబు భజించుచుఁ బూర్వజాతి సం
స్మరణము కల్గి భక్తియను • మార్గము సంచరియించు ప్రాణి సూ
కరముగఁ బుట్టెఁగాక తన • కర్మఫలంబగు దైవ సీనచేఁ
బరమపదంబుఁ జెందదె భ • వంబుల నంటక నిత్యయుక్తుడై॥ 82

గీ॥ వైష్ణవాదుల దివ్యసం • స్పర్శనమునఁ
బరమపావనతం గన్న • భారతోర్వి
విమల గోవిందపాదార • విందభక్తి
సుధను గ్రోలుచు నాత్మ వి • శుద్ధిఁగాంచు॥ 83

గీ॥ వైష్ణవాగ్రేసరుల తను • స్పర్శనంది
సర్వతీర్థము లుత్తమలోన • సంక్రమించు
పాపచిత్తుల పాపము • ల్బాపుకొనుచు
దుష్టులనుగూడ నతి పవి • త్రుల నొనర్చు॥ 84

గీ॥ దైవ మంత్రోపదేశ మా • త్రమున నరులు
పూర్వ పరకోటి సంఖ్యాక • పురుషవరుల
తోడ భవపాశముక్తులై • దుర్లభమగు
పుణ్య గోలోకవాసమున్ • బొందగలరు॥ 85

చ॥ గురుతర ఘోరపూర్వ భవ • కోటి కృతంబగు పాపసంఘముల్
నరు లల్లదైవనామ భజ • నంబున మంత్రజపాదుల న్దపో

నిరతిని సంహరించి కడు ♦ నిష్ఠసులగుచు నిత్యశుద్ధులై
పరమపదంబు నందెదరు ♦ భక్తి పథంబునఁ బారదృశ్వులై ॥ 86

గీ॥ ఎవఁడు సుతదార శిష్యబాం♦ధవ సహచర
పరిచరుల నెల్ల శ్రీకృష్ణ ♦ భక్తిపరులఁ
జేయునో యీ మహాత్ముండు ♦ స్థిరతరముగ
సద్గతిం జేరఁగల్గును ♦ సత్యమిదియ॥ 87

ఆ॥ వె॥ తన్ను నమ్మియున్న ♦ తనయుల శిష్యుల
నెవఁడు దుష్పథముల ♦ కీడ్చివేయు
నట్టి వారలకు భ♦యంకర నరకంబు
లుండు నినశశాంక♦లుండు వఱకు॥ 88

గీ॥ భవమరణ శోక తాప వి♦ధ్వంసక మగు
కృష్ణభక్తి నీ లేనివాఁ♦డెట్టి తండ్రి?
దేవదేవుని బరమాత్ము ♦ దివ్యపదవి
నిచ్చు జ్ఞానమీ లేని వాఁ♦ డెట్టి తండ్రి॥ 89

కం॥ అపరాధి గౌరవమును ని
రపరాధి యవజ్ఞ నెచట ♦ నందునొ యచటన్
విపరీతంబగు క్షామము
నపహరణము వ్యాధి చెలఁగు ♦ నతిభీకరముల్॥ 90

కం॥ ఏ దోసం బెఱుఁగని నా
కో దేవా! శాపమిచ్చి యుంటివి వినుమా
నాదగు ప్రతిశాపంబును
వేధా! నీ విఁక ననుభవింపఁగ వలయున్॥ 91

ఉ॥ ధాతవు సర్వనిర్ణయ వి♦ధాతవు నేతవు ధర్మశాస్త్ర సం
ధాతవు నీవు నా యెడల ♦ ధర్మముఁ దప్పి యొసంగినావు ని
ర్హేతుక శాపము న్మరల ♦ నిచ్చెద నేఁ బ్రతిశాప మియ్యదే
భూతలమందు నీవిఁక న♦పూజ్యత నందుము మూఁడు కల్పముల్॥

గీ॥ కనచమాలికా స్తోత్ర సం♦ఘటితమంత్ర
ముండ దీక మీఁద నీ పేర ♦ సుర్విలోన
యజ్ఞముల వ్రతములను స్మా♦ర్తాది కర్మ
లందు మాత్రముకల్గు నీ ♦ కగ్రపూజ॥ 93

గీ॥ మూఁడుకల్పము లేనాఁడు ♦ పూర్తియగునో
యపుడు శాపము దీరంపఁబడు ♦ యఖిలలోక
పూజ్యతను గాంతు వింక నీఁ ♦ బోవుచుంటి
వనుభవింపఁగఁ బ్రారబ్ధ ♦ మును జగాన॥ 94

కం॥ అని పల్కి చనెను నారద
ముని విధి శాపానుభవముఁ ♦ బొందుటకై మిం
చినపనికి విచారింపుచుఁ
దన తొందరపాటుఁ దలచి ♦ ధాతయు వగచెన్॥ 95

— ఆశ్వాసాంతము —

కుమారలలిత—
సరోజదళనేత్రా! సురేశనుతిపాత్రా!!
పురారినుతనామా! సురారిగణభీమా! 96

గద్య

ఇది శ్రీరామచంద్ర వరప్రసాదలబ్ధకవితా భాగధేయ
కేతవరంపువంశపయఃపారావారరాకాసుధాకర కాశ్యపస
గోత్రోద్భవ లక్ష్మీనృసింహగురుపుత్త్ర
రామకృష్ణ నామధేయ ప్రణీతంబైన
భక్తనారదీయమునందలి
ప్రథమాశ్వాసము.

—o—

భక్తనారదీయము

ద్వితీయాశ్వాసము

కం॥ శ్రీరాఘవ! రవితేజా!
నారాయణ! దేవదేవ! ♦ నారదవినుతా!
ధీరా! దశరథనందన
కారుణ్యము వెలయుమమ్ముఁ ♦ గావుమురామా॥ 1

వ॥ దేవా! అవధరింపుము. 2

గీ॥ శౌనకుఁడు సౌతిఁ గాంచి యో ♦ మౌనవర్య!
తండ్రిచే శపింపఁబడిన ♦ తాపసియగు
నారదుండెట్లు గంధర్వ ♦ నాథుఁడయ్యె
తెలుపు మన నాతఁ డాకథ ♦ పలికె నిటుల॥ 3

గీ॥ నారదుఁడు కాక తక్కిన ♦ వారలెల్ల
తండ్రి యాజ్ఞావిధాన ము♦న్దలనుదాల్చి
దారలన్గ్రహియించి సం ♦ సారులగుచుఁ
దనివిఁ జెందిరి తగిన సం♦తతినిగాంచి॥ 4

చ॥ జనకుఁడు క్రుద్ధుఁడై తన కొ♦సంగిన శాపమె కారణంబుగా
తనయుఁడు నారదుండు పరి ♦ తాపభరంబునఁ బోయి వీడి యా
తనువును దేవయోనులకు ♦ దైవవశంబునఁ బుట్టఁ బుత్త్రుఁడై
వినుఁడిదె మౌనులార! విని ♦ పించెదనాకథ నప్రమత్తులై॥ 5

— గంధర్వరాజు సంతతికొఱకు శివునిగూర్చి తపంబుఁజేయుట —

కం॥ శర్వుని భక్తుండగు గం
ధర్వ విభుఁడు కలఁడొకండు ♦ ధర్మోన్నతుఁడై
సర్వైశ్వర్య యుతుండై
గుర్వాజ్ఞా పాలనంబె ♦ కోరు మనుంజుఁడా॥ 6

గీ॥ ఎంత యైశ్వర్యముండిన ♦ నెంతభోగ
వైభవంబులు కల్గిన ♦ స్వాంతమందు
చింతయుండుట సహజమై ♦ చెలఁగుకతన
బాధపడుచుండె నతఁడొక ♦ వ్యాకులమున॥ 7

ఉ॥ సంతతి లేనివాఁడగుట ♦ సంతత శోకపరీత చిత్తుఁడై
కాంతనుజూచి యిట్లనియె ♦ కామిని! పుత్త్రిలు లేనిచింత నా
స్వాంతమునుంగలంచెడిని ♦ బట్టిజనింప విధంబుఁజూపవె దా
వంతయు నేఁటికింగతిని ♦ భాగ్య విహీనుల మైతిమక్కటా॥ 8

సీ॥ ముద్దుమాటలచేత ♦ మురిపెంబుఁ గూర్చెడి
కొమరుఁడులేని యీ ♦ కూటమేల
పూర్ణచంద్రునిబోలు ♦ మోముతో వెలయు కు
మారుఁడులేని సంసార మేల
తల్లిదండ్రులయొక్క ♦ దైన్యంబుఁ బోగొట్టు
తనయులు లేకున్న ♦ ధనము లేల
కరములాడించుచుఁ ♦ గడుమోదము న్గూర్చు
కసుగందు లేని సౌఖ్యంబు లేల
ఎట్టి దుఃఖము లల్గిన ♦ యెడను నైన
సుతుని కొమరారు ముఖమును ♦ జూచినయెడఁ
జింతలన్నియుఁ దొలఁగును ♦ చిత్తమునకు
సుతునిబోలు పదార్థ మీ ♦ క్షితినిగలదె॥ 9

గీ॥ అట్టి భాగ్యమునకు నోచ ♦ నైతి నాబలు !
పుత్త్రిగాత్ర పరిష్వంగ ♦ భూరిసుఖముఁ
బొందఁజాలని తనువేల ♦ భోగ మేల
బాలుఁ గాంచని జీవిత ♦ మేల మనకు॥ 10

మ॥ అని చింతించెడి యాత్మనాథుఁ గని యా ♦ యబ్జాస్య కేలొగ్గి చెప్పె యో
యనఘా ! చింతిల నేమి కల్గు ? భవదీ ♦ యాచార్యవర్యవ్యసి
ష్ఠుని ప్రార్థించినఁ బుత్త్రిలాభ విధము ♦ న్సూచింపఁ జేయుంచుఁ బ
ల్కిన గంధర్వవిభుండు భార్యకరము ♦ న్గీలించి తానిట్లనున్॥ 11

గీ॥ ఉవిద ! సమయోచితమగు నీ ♦ యుక్తి వలనఁ
గార్యసాధనము లభించుఁ ♦ గాన నటులె
చేయుద ననుచు నపుడు వ ♦ సిష్ఠమౌని
కడకుఁ బోయెనతఁడు పుత్త్రి ♦ కాముఁడగుచు॥ 12

ఉ॥ మానివరేణ్యుఁ గన్గొని న ♦ మస్కృతి సల్పి నతోత్తమాంగుఁడై
మానుఁడు కల్గుమార్గమును ♦ జూపవె యో మునినాథ! యంచుఁ దా
దీనతతో వచింప గురు ♦ దేవుఁడు పల్కె బిరాన వత్స ! నీ
మానసమందుఁ జింతిలుట ♦ మాని హితోక్తుల నాలకింపుమా॥

కం॥ శంకరభక్తుఁడ వీగతి
శంకింపఁగ నేల నీకు ♦ సర్వేశుఁడె నీ
సంకల్పంబులఁ దీర్చును
సంకటహారణుం డతండు ♦ సౌజన్యనిధీ॥ 14

గీ॥ ద్వాదశాక్షరశైవమం ♦ త్రంబు కలదు
దాని గ్రహియించి పార్వతీ ♦ జానిఁ గూర్చి
తపము సల్పు మయ్యంచు గం ♦ ధర్వ విభున
కపుడె మంత్రోపదేశము ♦ స్థపనిచేయ॥ 15

మ॥ కర పూజామోదమునన్ గ్రహించి యచ్యుతా ♦ గంధస్త్వ [illegible] పు
ష్కరతీర్థంబున [illegible] ♦ [illegible] దేశంబునన్
సారమంత్రంబు జపించుచున్ [illegible] ♦ [illegible] సంధానమున్
స్థిరచిత్తంబున సూర్యునస్తమయముగా చే ♦ [illegible]॥ 16

— పరమేశ్వరుఁడు గంధర్వునకుఁ బ్రత్యక్షుఁడై వరము లొసఁగుట —

గీ॥ అతని తపమునకును మెచ్చి ♦ యాదిదేవుఁ
డమృతకరకళాళి శంభుఁడు ♦ దక్షవిభుండు
కాలకాలుఁడు భక్తజనకం ♦ గాధగుండు
వరమశివుఁడు పుండరీక ♦ సదనుఁడు [illegible]॥ 17

సీ॥ సున్నంపు [illegible] వెలసిన ♦ [illegible]
భస్మాంగరాగ [illegible] ♦ [illegible]
ఘన జటాబద్ధ [illegible] ♦ గంగాంబుపూరితోడ
వ్యాఘ్రచర్మ [illegible] ♦ [illegible]
కరమున విలసిల్లు ♦ పరశుపాశము తోడ
డమరుక [illegible] ♦ [illegible]
కంఠమునంగల ♦ గరళ చిహ్నము తోడ
భుజగ కంకణముల ♦ భుజములతోడ

బాలచంద్ర శేఖరాంచిత ♦ ఫాల [illegible]
పుష్పసుస్నాత పాదప ♦ ద్రుమముల వాఁడు
శంకరుఁడు సంతసమున సా ♦ క్షాత్కరించె
ప్రేమమీరఁగ గంధర్వ ♦ విభుని యెదుట॥ 18

వ॥ విశ్వరూపుండును దివ్యతేజోవిభాసితుండును స్ఫటిక సంకాశుండును సర్వాభరణధారియుఁ దపోఫలప్రదాతయుఁ బ్రసన్నాస్యుండును త్రినేత్రుండును నాగ యజ్ఞోపవీతుండును భక్తానుగ్రహాకారకుండును శరణాగతభక్త సర్వసంపత్ప్రదాతయు శూల పట్టిసాద్యాయుధ

ధారియు మృగశృంగజయుంచునవ గోపీసుతాద్య శ్రీశైలమందు
నగు శివుఁడు వృషభవాహనుండు శ్రీకాళహస్తీశుఁడు బ్రోచుగాత ॥ 19

గీ॥ తనువు పులకింప బాష్పము ♦ లురుల జార
పరమ సంతోష విభవము ♦ బ్రబలుచుండ
పార్వతీశుని పదముల ♦ బ్రణతి సలిపి
భక్తిమీఱంగ నిటు సంస్తు ♦ వంబొనర్తు ॥ 20

సీ॥ సకల లోకావళి ♦ సంహార కారణ!
పావనాకార! శివ ♦ భవ్యం నమోస్తు
పరిపాలితాఖిల ♦ భక్తలోక! విరాజ
వందిత రూప! తు ♦ భ్యం నమోస్తు
జ్ఞానాంకతోషిత ♦ సనకసనందన!
భక్తార్తిభంగ! తు ♦ భ్యం నమోస్తు
బ్రహ్మాది సురవంద్య! ♦ పార్వతీవనిత
వామాంకభాగ! తు ♦ భ్యం నమోస్తు
ప్రమథగణ పరిసేవిత! ♦ భక్తవినుత!
పావన మునిమానస పద్మ ♦ పరమభృంగ!
రజతశైల నివాస వి ♦ రాజితాంగ!
వందితాఖిలలోక! తు ♦ భ్యం నమోస్తు॥ 21

సీ॥ ఏసామి నయనాగ్ని ♦ కించువిల్తుఁడు కాలి
పూర్ణాహుతిగఁ జేరఁ ♦ బోయినాఁడొ
ఏదేవు క్రోధాగ్ని ♦ కా దుష్టదానవ
దళము నిశ్శేషమై ♦ దగ్ధమయ్యె
నామహాదేవున ♦ కెసఁగు భూషణములై
ఫణిరాజవంశంబు ♦ పరమభక్తి
నే మహామహిమాఢ్యు ♦ వామభాగంబున
గౌరీమహాదేవి ♦ కూరుచుండు

పూజితులగు నీ భక్తుల ♦ పూజ్యులుగా
[illegible] ♦ [illegible]
[illegible] మోహనా! [illegible]! ♦ [illegible]!
[illegible] ♦ [illegible]॥ 22

కం॥ అని ప్రార్థించి [illegible]
[illegible] ♦ భూ [illegible]
[illegible]! [illegible]
[illegible] ♦ [illegible]మనంగన్॥ 23

మ॥ హరి [illegible] ♦ [illegible]
పరమానందమున [illegible] యనెన్ ♦ [illegible]! [illegible] (శ్రీ)
హరిభక్తుండగు [illegible] ♦ [illegible]
దరహాసాననుఁ [illegible] ♦ [illegible]॥ 24

గీ॥ [illegible] ప్రసాద ♦ [illegible]
వరముఁ గోర కృష్ణార్పితము ♦ [illegible]
అన్యవరముల నీపింక ♦ [illegible]
సదియు [illegible] ♦ [illegible] 25

కం॥ హరియందనపనికి దృఢమౌ
స్థిరమగు భక్తియును లక్ష్మ్య ♦ సిద్ధి కలుగునా
పురుషుండు విలాసంబుగ
విరచింపఁగ శక్తుఁడగును ♦ విశ్వమ్ము నసి॥ 26

గీ॥ తరమె విష్ణుభక్తుల నన్న ♦ సురలకైన
తనకులమ్మున మాతామ ♦ హాలునికులమున
నూటుతరముల వారి కు ♦ ద్ధారకులయి
శాశ్వతమగు గోలోకము ♦ సంగుదుండ్రు॥ 27

గీ॥ హరిని సేవించి తనిమ్రగ ♦ స్వామిని గాంచి
పరమ పావనుఁ డైన యయ్యా ♦ భక్తివశుఁడౌ
కోటి జన్మసంచిత పాప ♦ కోటి నెల్ల
ఖండిత మొనర్చి పుణ్యాల ♦ కనుము పొందు॥ 28

గీ॥ ఎంతకాలము చిత్తమున ♦ కృష్ణవిభుని
శ్రీకరాకార లగ్నంబు ♦ కాకయుండు
నంతకాలము నరులు భూ ♦ భోగ్యమాన
ధన సుఖాదుల ప్రేమాగ్ర ♦ దగిలియుండ్రు॥ 29

కం॥ హరిఁ జింతించెడు భక్తుఁడు
కరమున శ్రీకృష్ణభక్తి ♦ కరవాలంబున్
ధరియించి సమరాలంబున
నరగణ దుష్కృతముల ♦ నరకుచునుండున్॥ 30

గీ॥ ఏ మహాత్ముని పుత్రులీ ♦ యిలను బరమ
వైష్ణవాగ్రేసరులగుచుఁ ♦ బరఁగుచుంద్రు
వారలందఱు తమ పూర్వ ♦ వంశకోటి
నుద్ధరించుచు గోలోక ♦ మొసఁగఁగలరు॥ 31

చ॥ అరయఁగ వైష్ణవాగ్రణుల ♦ సత్సమముఁ బొంట్లకుఁ గూడఁ బొందఁ శ్రీ
హరి పదభక్తి దుర్లభమె ♦ యాటను నీదగు వాంఛఁ దీర్ప దు
స్తరమగుఁ గాన వేకొక ప్ర ♦ శస్తవరంబును గోరుకొమ్ము స
త్వరముగ సంశయింపకుము ♦ తప్పక యిచ్చెద నీకు స్వామినీ॥ 32

గీ॥ క్షితిని హరిభక్తియె నెడి సం ♦ చితధనమ్ము
నందఁగారాదు మముబోంట్ల ♦ కైనఁ గాన
కృష్ణ పదభక్తుఁడౌ సుతు ♦ నీయఁజాల
నితర వరమెద్దియైన నే ♦ నిత్తు నీకు॥ 33

గీ॥ జ్ఞానమో యమరత్వమో ♦ సర్వసిద్ధి
యో మహేంద్రత్వమో మహా ♦ యోగసిద్ధి
యో నిరంతర బ్రహ్మత్వ ♦ మో త్వదీయ
వాంఛితార్థం బదెద్దియో ♦ పలుకుము మునీంద్ర॥ 34

వ॥ అనిపలికిన చంద్రశేఖరుని వాక్యముల నాలించి గంధర్వ నాథుండు
విస్మితవదనుండై దోసిలియొగ్గి యిట్లనియె. 35

గీ॥ ఎవ్వఁడు కనుమూయ బ్రహ్మత్వ ♦ మొల్లనంగ
సమసి పోఁగలదో యట్టి ♦ శాశ్వతమగు
బ్రహ్మపదవి నాశ్రీహరి ♦ భక్తుఁడెప్పుడు
నాసపడఁడు తలఁపఁగా ♦ నో సనాథ!॥ 36

చ॥ ప్రవిమలభక్తిఁ గృష్ణపద ♦ పంకజముల్భజియించునట్టి భ
క్తవరుఁడు దైవసేవలను ♦ దన్మయుఁడై పరమార్థకాంక్షియై
భువిఁగల భోగభాగ్యముల ♦ భోగసుఖాదుల వైభవోన్నతిన్
దవులక నామగానమునఁ ♦ దాఁగనుచుండును నిత్యతృప్తుఁడై॥ 37

గీ॥ కృష్ణసంకీర్తనానంద ♦ హ్లాదయుక్తుఁడైన
భక్తవర్యుఁడు విషయాస ♦ వలఁ ద్యజించి
యిల చతుర్విధ ముక్తుల ♦ నెన్నఁదలఁపఁ
డాత్మకృత కర్మఫలముల ♦ హరికి నొసఁగి॥ 38

గీ॥ అరయ నింద్రత్వ మమరత్వ ♦ మాదిసకల
సిద్ధు లస్థిరములగుచు ♦ క్షీణభావ
యుక్తము లగుటచే హరి ♦ భక్తులకవి
వాంఛనీయము లెట్లగునె ♦ వరమపురుష!॥ 39

కం॥ దానన భక్తులు కలయం
దైవను జాగ్రత్తనైన ♦ హరిసేవలనే
మానసమున వాంఛింతురు
కాని తదితరముల నెపుడు ♦ కాంక్షింపరొగిన్॥ 40

ఉ॥ కావున నీ పవిత్రపద ♦ [illegible]
మా[illegible] ♦ [illegible]
దేవ! [illegible]! [illegible]! ♦ [illegible]!
గీవర! [illegible] ♦ [illegible]॥ 41

గీ॥ చివర కోర మాట [illegible] ♦ [illegible]
మేను [illegible] ♦ [illegible]
శిరము ఖండించి [illegible] ♦ [illegible]
నర్పణ మొనర్తు [illegible] ♦ యుంగా [illegible]॥ 42

కం॥ అని పలియుం చెడి గంధ
ర్వుని గని చిఱునగవు వెలయ ♦ భూతేశుం డి
ట్లను నీ దృఢసంకల్పం
బును మెచ్చితి నీయభీష్ట ♦ ములుసిద్ధించున్॥ 43

ఉ॥ నీదగు నిశ్చయం బెఱుఁగ ♦ జేసిటు పల్కితిఁ గల్గె సంతతా
మోదము కృష్ణభక్తుఁడగు ♦ పుత్రుని జ్ఞానిని సుందరాంగుఁడన్
వేదవిదు స్సకలాకుశలు ♦ వీనుని సద్గురుభక్తు వల్లకీ
వాదన తత్త్వవేత్తయగు ♦ వాని నొసంగితి సంతసింపుమీ॥ 44

గీ॥ అనుచు వరమిచ్చి శంకరుం ♦ డరిగెఁ దనదు
భవనమునకు నామోదిత ♦ స్వాంతుఁడగుచు
స్వగృహమున కేగి గంధర్వ ♦ పతి యుదంత
మెల్ల నుత్సాహమున భార్య ♦ కెఱుకపఱచె॥ 45

కం॥ గిరిజానాథుని వరమున
వరపుత్త్రుఁడు పుట్టఁగల్గు ♦ భాగ్యంబునకై
తరుణియుఁ బరివారంబులు
నిరుపమ సంతోషమున ము ♦ నింగినయుంతన్॥ 46

ఆ॥ వె॥ అంతలో వసంత ♦ మరుదేర విశ్వంబు
దివ్య కాంతి నొందఁ ♦ దేజరిల్లె
చిత్రగతులఁ దనరెఁ ♦ దెలిసిని త్ప్యబూన
పడఁతుల హృదయములు ♦ పల్లవించె॥ 47

కం॥ అతులిత మహాదాకరస్థు
సతతము కిసలయ ప్రసూన ♦ సంఘగతంబై
ఋతురాజరాజ వసంతము
సరసులకు సరసులకు విలాస ♦ భావము సంగన్॥ 48

చ॥ తరువులు పల్లవింపఁగ ల ♦ తల్ప్రసవింపఁగఁ బున్నకాంతిచే
సరములు నిండఁ గామినులు ♦ సంతత మారుతపాళి గ్గఁ గుండఁగాఁ
బరభృతము ప్రసాలతను ♦ పల్లవ ఖాదికులై కుసంగాయనన్
బరమ ముదావహంబగుచు ♦ భాసిలె మందవసంత ముర్వరన్ 49

వ॥ ప్రకృతిశోభ కాకరమైన యవ్వసంతకాలమున॥ 50

గీ॥ ప్రభువు గంధర్వరాజు భూ ♦ ర్యాద్వితీయుఁ
డగుచు గంధమాదన గిరి ♦ యందుఁ గల్గు
తనదు శృంగార మందిర ♦ ముకకుఁ జనియె
సపరివారుఁడై ప్రముదిత స్వాంతుఁడగుచు॥ 51

మ॥ అల శృంగార వనాంతరస్థలమునం ♦ దాపుష్పపర్యంకమం
దు, లతాంగి స్వన ప్రేయసి స్సగచి సం ♦ తోషంబున స్వాగలిం
తలుఁ బెక్కుల ముద్దుగంచి పసమో ♦ త్సాహంబు రెట్టింపఁగాఁ
గళల న్నుల్లసము పమాను కేళిఁ గలిపి ♦ గంధర్వుఁ డత్యంతమున్॥ 52

గీ॥ కొంతకాల మీరీతిగ ♦ గాంతతోడఁ
గంతుకేళిని దేలఁగఁ ♦ గాంతకపుడు
పరశివానుగ్రహమున గ ♦ ర్భంబు నిలువ
నెలలు తొమ్మిది కడచెనా ♦ నెలఁత కపుడు॥ 53

— శ్రీబాలకృష్ణ జననము —

కం॥ నవమున నుదయించెను శ్రీ
దవనారాయణుఁ డిట్టి నిలను ♦ సుందరునిఁగ నా
నవనీలోత్పల లోచను
నవలావణ్యుఁడగు సుతుని ♦ నంగసుతానున్॥ 54

గీ॥ పరమ తేజోమయుండైన ♦ పుత్రునింపు
జననమందిన వార్తను ♦ విని నయుంచి
బంధు మిత్రాది సహచర ♦ వర్గమెల్ల
ఘనతరానంద భాగ్యము ♦ గాంచిన ప్రుడు॥ 55

గీ॥ బ్రహ్మచేఁ గాక్షి శపియింపఁ ♦ బడినయట్టి
నారదుండే గంధర్వుని ♦ నారియందు
శంకరుని కృపఁ గోముసుద్దై ♦ జననమందెఁ
గర్మగతి దాటఁగలవారు ♦ కలరె జగతి॥ 56

మ॥ ధనధాన్యంబుల ధేనురాశి నొసఁగె ♦ ధాత్రీసుర శ్రేణికిన్
ఘనరత్నాభరణాది వస్తుతతి దా ♦ నంబిచ్చి దివ్యాన్న భ
జనము ల్పెట్టెను సేవకావళికి ను ♦ త్సాహంబునో ప్రత్యహం
బును నీరీతిగ వెల్లడించెదన దా ♦ పుత్రోత్సవానందమున్॥ 57

కం॥ తపసియగు గురువసిష్ఠుం
డపుడయ్యెడ కరుగుదెంచి ♦ యర్భకుఁగని తా
నపరిమితానందముతో
నుపబర్హణుఁ డనెడి నామ ♦ ముంచిలిఖించెన్॥ 58

గీ॥ అరయు నధికార్థ ముపశబ్ద ♦ మగుటఁ బూజ్య
వాచక మగుట బర్హణ ♦ పదము ధరణి
నధికపూజ్యుఁ డీతండను ♦ నర్థమిచ్చు
పదము నుపబర్హణాఖ్యను ♦ వ్రాసె మౌని॥ 59

కం॥ సితపక్షబాలచంద్రుని
గతి నుపబర్హణుఁడు జనులు ♦ గనఁ బ్రవృద్ధిన్
సన్నుతిలను గాంచి పదా
ర్థతతిన్ గడచి బాల్యమునటఁ ♦ జేసె నుపనయమ్ ॥ 60

కం॥ క్రమముగవిద్యాసంస్కా
రముఁ గాంచెను గురువసిష్ఠ ♦ ప్రాజ్ఞ్యతఁ గడున్
విమలమతియగుచు నామ్నా
యములను శాస్త్రాదివిద్య ♦ లన్నియుఁ జదివెన్ 61

సీ॥ సాంగవేదముల స్వ ♦ రాగ్రయుక్తంబుగ
నతిశ్రద్ధ నధ్య ♦ యన మొనర్చె
శాస్త్రపంక్తుల ♦ సారాంశముల నెల్ల
భక్తిమీఱఁ దెలిసెఁ ♦ బహుసరణుల
అరువది నాల్గు వి ♦ ద్యలయందు నిపుణుఁడై
యసమానమైన వి ♦ ఖ్యాతిఁ గాంచె
గానశాస్త్రంబునఁ ♦ గౌశలంబు గడించి
వల్లకీవాదనఁ ♦ బటుతఁ గాంచె

నేత్రియయ్యె ధనుర్వేద ♦ విద్యయందు
దీక్షతోడ మహాస్త్రోప ♦ దేశమందె
నీవిధంబుగ విద్యల ♦ నెల్ల నేర్చి
గురువరానందమును సమ ♦ కూర్చె నతఁడు॥ 62

— ఉపబర్హణుఁడు తపంబు సల్పుచుండ గంధర్వకాంతల యాగమనము —

ఉ॥ పదునారబ్దము లేగ నిస్తులపు నా ♦ బాలుండు విద్యార్థియై
సదయుండైన వసిష్ఠుఁడాయుపదే ♦ శంబిచ్చె నంతన శుభ
ప్రదమై శ్రీహరి సత్కృపాఫలము సం ♦ ప్రాప్తంబుగాఁ జేసి మో
క్షదమై యొప్పెడి మంత్రరాజమును దా ♦ గారుణ్యభావంబునన్ ॥63

ఆ॥ వె॥ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] 64

గీ॥ దీర్ఘకాల మిట్లతిసని ♦ దీవ్రతపము
చేసి హరియను గ్రహము నా ♦ ర్జించి సకల
వరములను బొంది దివ్య ప్ర ♦ భావమున నె
గాంత కల్గిన కృష్ణభ ♦ క్తులను జగతి॥ 65

గీ॥ అంత నొకనాఁడు గండకీ ♦ ప్రాంతమందుఁ
దపము సల్పుచు నున్నట్టి ♦ తపసి నొకని
తరుణు లేఁబదిమంది గం ♦ ధర్వకాంత
లట కరుగుదెంచి యతని ది ♦ వ్యాకృతిఁగని॥ 66

గీ॥ తనువు లెల్లను పులకింప ♦ మనము లెల్ల
మన్మథాయత్త మగుచును ♦ ముదముఁ జెంద
నా జగన్మోహనాంగుని ♦ యతివ లెల్ల
దనివి తీఱఁగ వీక్షించి ♦ తలఁచి రిట్టుల 67

సీ॥ ఈ మనోహరు ముద్దు ♦ మోముఁ జూడఁగ లేని
వాలుకన్నుల వైభ ♦ వంబ దేల
కమనీయరూపుని ♦ కౌఁగలింపఁగ లేని
కరములు గల్గిన ♦ ఘనత యేల
మోహనాకారుని ♦ మోవి యానఁగ లేని
యధరోష్ఠమున్న భా ♦ గ్యంబ దేల
నవమన్మథుని భాష ♦ ణంబులు విన లేని
కర్ణయుగ్మంబున్న ♦ కలిమి యేల

మనసు తీరగఁ జేతని ♦ ననసి మదన
కదనమునఁ దేల లేని యట్టి ♦ కాయమేల
నని నచించుచు నుపబర్హ ♦ ణుఁడు సురూప
వైభవముఁ గాంచి గంధర్వ ♦ వసతి కేఁగె॥ 68

గీ॥ చిత్రజోద్రేక సంగతిఁ ♦ జిత్తములను
నతఁడు శూద్రుఁడఁ దలఁచి ♦ నారసి మునీశ్వ
తపము సల్పుచు యోగాగ్నిఁ ♦ దమ తనువులఁ
ద్యాగ మొనరించి గతిసిళ్ళ ♦ తాత్మలగుచు॥ 69

— గంధర్వకాంతలు మరణించి చిత్రఘనునకుఁ బుత్రికలై జనించుట —

కం॥ తనువులను బాసి చిత్రఘ
నునకుఁ దనుజాతలగుచుఁ ♦ దొయ్యలులంతస్
జననమునందిరి యుపబ
ర్హణునిఁ బ్రాణేశ్వరునిగ ♦ గ్రహించుటకై॥ 70

వ॥ అట్లు గంధర్వకాంత లేబదమందియుఁ దనుత్యాగంబొనర్చి చిత్ర
రఘునకుఁ దనయలై జనించి శశికళల మాడ్కి దినదినాభివృద్ధి
నందుచుఁ గ్రమముగ 71

చ॥ తనయలు బాల్యకాలమును ♦ దాఁటి యనంగుఁ రాణివోలె యౌ
వనదశలోఁ బదంబడిరి ♦ ప్రాప్తమనోహర దివ్యసుందరీ
మణులయి విద్యలందు ఘన ♦ మానమహాప్రతిభన్ గణించుచున్॥
జనకున కెంతయో ముదము ♦ సంగఁగఁ జాలిరి వారల త్తటిన్॥ 72

కం॥ వారలలో మాలావతి
భూరి కళాసిలయ జ్యేష్ఠ ♦ పుత్రిక సారా
చార సురూపసమన్విత
యై రమణీలోకరత్న ♦ మన నొప్పారెన్॥ 73

సీ॥ పూర్వార్జితంబైన పుణ్యాతి ♦ [illegible]
గతేము నా[illegible] ♦ గి న్నెలప్పు[illegible]
జనకుండు [illegible] ♦ [illegible]
పెళ్లి [illegible] ♦ [illegible] 74

క॥ తన యనుమా[illegible]
తనయుల [illegible] ♦ తడు[illegible]
తసి గళమున [illegible]
మున వగసాలల నుసిచిగ ♦ మొదము ప్పొరగ॥ 75

మ॥ సుముహూర్త[illegible] ♦ [illegible]
త్రిమణిసా సుందరరూప [illegible] ♦ ప్రాగల్భ్యాసి [illegible]
కమలానాథ పవిత్రనామ భజనం ♦ నందు న్న[illegible]రత్నముసు
భ్రమదా[illegible]కమనోజ్ఞ చిత్రరథక ♦ న్యల్ని త్యసంతృప్తితోన॥ 76

— ఉపబర్హణుండు భార్యలతో విహరించుట —

శా॥ ఆశాంతప్రథిత ప్రభావయుత ది ♦ వ్యానంద మొప్పారఁ బం
చాశత్పత్నులఁ బెండ్లియాడి యతఁడు ♦ త్సాహంబునన్ ప్రేమతో
నా కంపాంగులఁ దాఁ గరంచెను విహా ♦ రారామ కుంజంబులన్
కేశాకర్షణ చుంబనాది మదన ♦ క్రీడా విశేషంబులన్॥ 77

సీ॥ చారుచందన వన ♦ స్థలములలో మనో
హరపుష్పవాటికాం ♦ తరములందుఁ
జంద్రకాంతోత్పల ♦ సౌధరాజములలోఁ
దత హంసతూలికా ♦ తల్పములను
దివ్యవనాంతర ♦ స్థిత కుంజములలోనఁ
బుణ్య నదీతీర ♦ భూములందుఁ
బ్రకృతివిచిత్ర సం ♦ భరిత శైలోపరి
సంస్థిత తరువర ♦ చ్ఛాయలందు

గంధమాదన సన్నిధిని ♦ గ్రంథులయందు
బహ్వలంగారాడి గూర్చను ♦ చిత్తగించు
సరసమోహ్యప్రేమ సంగీతమ ♦ భరితుడగుచు
భోగసంపదల గుణముల ♦ సొంపులందె॥ 78

గీ॥ ఇట్టుల నుపబర్హణుండు నా ♦ మెచ్చులోడి
మానసుల్లక్ష్మితో దివ్యభు ♦ వనుల సౌఖ్యము
లీలల గ్రోలియాడుచుఁ ♦ గాలమునఁ
గాన లేదయ్యె నతఁడింతి ♦ కామియుండై॥ 79

కం॥ ఏలెను తన రాజ్యంబును
బాలకుఁ బాలెనెలు సంతో ♦ సంగును బొందిన
లోలప్పులలోఁ గానము
నేలెను మన్మథసురరాజ్య ♦ మింతోలు మెచ్చన॥ 80

వ॥ ఉపబర్హణుం డావిధంబుగ గంధర్వరాజ్యరమారామాలోకనుండై కామోప
భోగంబులఁ దేలియాడుచుండ 81

— చతురాననుం డుపబర్హణుని పిలుచనంపుట —

మ॥ అమితానందముతో విరించి యుత్సాహ ♦ దాక్షిణ్యలోకంబునం
దు మును శ్రీవగణంబులున్న సభకాం ♦ తున్నత్యంబుతోఁ బిల్వబం
చె మహోత్సవ సమాగమ దివ్యపద సం ♦ సేవాసమాసక్తుఁ గా
న మయుండై నుపబర్హణాఖ్య వరశి ♦ రోవాదనానందుసిన్॥ 82

కం॥ చతురాననుఁ డనుపున నా
చతురుఁడు గంధర్వవిభుఁడు ♦ చనె రంభసముదాయ
శతధృతి సభాస్థలమునకు
హితమతితోఁ దనవిమాన ♦ మెక్కి విరాజన్॥ 83

కం॥ వచ్చినవానికి గానవి
ద్యిచ్చి సుజ్ఞానినిఁ జేసి ♦ యిష్టసిద్ధునిను జేసి
వచ్చితి [illegible] వ[illegible]!
యిచ్చట నొక్కింత పాడు ♦ మింపొసగంగన్॥ 84

గీ॥ అమలచరిత! నీగానము ♦ నాలకింపఁ
గోరియున్నార లిచ్చట ♦ గానలోల
మునులు సురవరు లానంద ♦ మునఁ జెలంగఁ
బాడుమా యన్న నాతండు ♦ వల్లె యనియె॥ 85

ఉ॥ వీణనుమీటి తంత్రులను ♦ వేడ్కనొయి సరిచేసి తచ్ఛ్రుతి
స్థానములన్ గ్రమంబరసి ♦ శాస్త్రవిధి న్గమనించుచున్ స్వర
జ్ఞానముతోడఁ దానలయ ♦ జాతులఁ జూపుచుఁ గృష్ణలీలలన్
గానము జేసెఁ దన్మయతఁ ♦ గాంచఁగ సభ్యులు మోదమగ్నులై 86

సీ॥ రహిని ముప్పది దరాలు ♦ రాగముల్ మధ్యమ
స్వరభేదయుక్తమై ♦ పరఁగువాని
దశవిధ గమకము ♦ ల్వైశదం బొనర్చుచుఁ
బ్రస్తారవిధమును ♦ విస్తరించి
గ్రామమండలమున ♦ గాంధార మధ్యమ
స్వరములపై నిల్పు ♦ సరణిఁ జూపి
సతాళాదులౌ సప్త ♦ తాళ భేదంబుల
గతుల మార్గముల తోడఁ ♦ గానఁ జేసి

రాగముల కాలము లెఱింగి ♦ రక్తి మీఱ
శ్రుతివిభేదము ల్గమనించి ♦ చూపి యతఁడు
కృష్ణలీలామయంబులౌ ♦ కీర్తనములఁ
బాడె సభలోన నాయువ ♦ బ్రహ్మణుండు 87

గీ॥ గానవాసి[illegible] ♦ [illegible]
గోట ఘు[illegible] ♦ [illegible]
కదల[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] 88

చ॥ పరవ[illegible] యతి[illegible] ♦ [illegible]ంతము కృ[illegible] [illegible] శ్రీ
హరిగుణ కీ[illegible] ♦ [illegible] (బనహా[illegible]యు న
త్తత నటనున్న సభ్యులకు ♦ తన్మ[illegible] [illegible]
మఱచి దేహాభావమా[illegible] ♦ ము[illegible] [illegible] పీఠిందమున॥ 89

శా॥ రాగాలాపన [illegible] ♦ [illegible]
శ్రీగో[illegible] ♦ [illegible] కృ[illegible]
లాగానం[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]ముస [illegible] ॥90

— [illegible] —

గీ॥ సరభ[illegible] ♦ [illegible]
గానమున [illegible] ♦ [illegible]
దాళభంగము [illegible] ♦ [illegible]
యు[illegible]డగు [illegible] ♦ [illegible]డగుదు॥ 91

శా॥ సంగీతం[illegible]ను నే[illegible] ♦ [illegible] లేదా యీ
భంగి [illegible]ము[illegible] పాడఁగ [illegible] ♦ [illegible]
యంగీ[illegible] దేవ[illegible] ♦ [illegible] వే
దాంగం [illegible] సీ[illegible] ♦ యంధత్వమునొందిరో॥ 92

గీ॥ తాళగతిఁ [illegible] ♦ ధర్మమ నడి
శాస్త్రనియమం [illegible] ♦ జనుసుఁ[illegible]
గానమునఁ దాళగతి నీవు ♦ [illegible]కుంట
నాదు [illegible] గానము[illegible] ♦ ధర్మరాజ!॥ 93

కం॥ రాగాగ్రేసరుఁడై యు[illegible]
భోగములను విడనాడుచు ♦ [illegible]
యోగ గంభీర శరీరము
త్యాగంబొనరించి [illegible] ♦ [illegible] ౹ 94

కం॥ తనయుఁడవగుటను [illegible]
జనముల ప్రాణాలు దివ్య ♦ సౌగత్యమునన్
ఘనతగ సేవా సుగ్రతి
మును భక్తిని నర్చనట్టి ♦ పుణ్యఫలమునని 95

గీ॥ భక్తుఁడవగుటఁ గడుపరి ♦ భవమునందు
మహోన్నతత్వముఁ గని లోక ♦ మాన్యుఁడవయి
భక్తిశాస్త్రమం దాచార్య ♦ పదవినంది
దేవమునిపై త్రిలోకము ♦ లిరుగఁ గలవు॥ 96

గీ॥ అని నలువ శాపమీయ మ ♦ హాత్ముఁడైన
భక్తవరుఁడైన యా యువ ♦ బ్రహ్మణుండు
మారువల్క-క తలయొగ్గి ♦ ధీరుడైన
సదయుల హృదయ సమాన మి ♦ ట్టిదియ కాదె॥ 97

గీ॥ కష్టసుఖములు నరులకుఁ ♦ గలుగుచుండు
టవని సహజంబె కాని పు ♦ ణ్యాత్ములకిల
ఘోరతర కష్టములు నమ ♦ కూడు నప్పుడె
వారిమహిమలు ఘనతయుఁ ♦ బ్రకటమగును॥ 98

గీ॥ పంచపాది
అవ్విధంబున శపియించి ♦ యబ్జభవుఁడు
చనెను సభ వీడి శారదా ♦ సదనమునకు
దుర్భర సభావరాభవ ♦ దుఃఖమునకుఁ
దాళఁజాలక పయనమై ♦ తనవిహార
వనమునకుఁ బోయె నాయువ ♦ బ్రహ్మణుండు॥ 99

— • ఉపబర్హణుండు యోగమార్గమునఁ దన శరీరమును వదలుట • —

గీ॥ కమలజుండన్న శాపవా • క్యములు తనదు
స్వాంతమును వహ్నికీలల • వలె దహింపఁ
దనువు విడనాడ మదినెంచెఁ • దాళఁగలఁడె
మానవంతుఁడో వాఁడవ • మానసరణి. 100

కం॥ మరణమునకు నిశ్చితుఁడై
పరిశుద్ధ స్థలముఁ జేరి • పరమేశ్వర మం
దిరమున కెదురుగ నొకచోఁ
బఱచెను దర్భలను త్యక్త • వాసనుఁ డగుచున్. 101

కం॥ ధనభోగ రాజ్యములపై
వనితలపై దగిలియున్న • వాంఛలనెల్లన్
మనమునఁ జేరఁగ నీయక
తనలక్ష్యము కృష్ణునందె • ధారణఁజేసెన్. 102

గీ॥ అంబువులఁబట్టి యాచమ • నంబొనర్చి
మోహదూరుఁడై నష్టసం • దేహుఁడగుచు
కృష్ణసంకీర్తనానంద • హృదయమొనయఁ
దన్మయుండై సమీపించె • దర్భశయ్య. 103

సీ॥ వామహస్తంబున • వల్లకినిం బూని
కుడిచేత జపమాలఁ • గుదురఁజేసి
చిత్తపద్మంబున • శ్రీకృష్ణ కమనీయ
మంగళాకృతి నమ • రంగఁజేసి
ప్రాగుత్తమాంగుఁడై • పశ్చిమచరణుఁడై
పావనదర్భలఁ • బవ్వళించి
వేదాంత చోదిత • విజ్ఞానసారమై
పరగెడి శ్రీకృష్ణ • వర్ణములను

గీ॥ భక్తిఁ బతినమ్మి నగ్గృహమునఁ ♦ బరగు యోగి
పగిదిఁ బ్రాగ్జన్మ సిద్ధి యో ♦ వాయువులను
బంధనము జేసి హంసయోగ ♦ పదమునను
నించి నిర్వికల్ప సమాధి ♦ నిష్ఠఁ జెందె. 104

వ॥ మహా యోగవిద్యా విశారదుండగు నయ్యోగి యథా
విధిగఁ బ్రాణాయామంబును బట్టి వాయువును బంధించి దృగ్దృష్టి
మును త్రికూటస్థానమున నిలువఁబట్టి హంసను మూలాధారచక్రము
నుండి క్రమక్రమముగ స్వాధిష్ఠాన మణిపూరక విశుద్ధ అనాహత
ఆజ్ఞేయ సహస్రారములను షట్చక్రములను ఇడా, పింగళా,
సుషుమ్నా, మేఘా, ప్రాణధారిణీ, సద్విజ్ఞాన ప్రదా, మనస్సంయమినీ,
విశుద్ధా, నిరుద్ధా, వాయుసంచారిణీ, తేజశ్శుష్కకరీ, బలపుష్టికరీ, బుద్ధి
సంచారిణీ, జ్ఞానజృంభణకారిణీ, సర్వప్రాణహారిణీ, పునర్జీవనకారిణీ
విదిత షోడశ నాడులను దాటించి మనస్సుతోఁ గూడిన యోగ
రంధ్రమును గుహను జేర్చి ముహూర్తకాల మాత్మానుసంధాన
మును జేయు. 105

గీ॥ తత్క్షణంబున బ్రహ్మరం ♦ ధ్రంబువగులఁ
దెబరిల్లుచు నాతని ♦ దివ్యహంస
స్థూలదేహము విడనాడి ♦ శుద్ధమైన
యా పరబ్రహ్మలో నైక్య ♦ మందెనపుడు. 106

—♦ గంధర్వ పత్నుల విలాపము ♦—

గీ॥ (పంచపాది!).

అటుల నా యుపబర్హణుం ♦ డస్తమించి
నట్టి దుర్వార్త నతని భా ♦ ర్యాగణంబు
బంధుబృందము ల్పరివార ♦ వర్గమెల్ల
రాలకించి దుర్భరవిచా ♦ రాగ్నిదగ్ధు
లగుచు గొల్లున నేడ్చిరి ♦ వగలఁబొగిలి. 107

ఆ॥ వె॥ అతని భార్యలప్పుడు • పతి మృతదేహమున్
జూచి పొరలివచ్చు • శోకమునకుఁ
దాళలేక భర్త్రు • తనువు నాశ్లేషించి
కనుపు వగల నేడ్వఁ • దొడఁగిరంత. 108

గీ॥ పట్టమహిషి మాలావతి • పతికళేబ
రంబు నొడిఁ జేర్చి యుచ్ఛ్వాసనంబుగనుచుఁ
బరమశోకాహతాత్మయై • భర్త నెంచి
పెక్కుభంగులఁ దా విల • పింపఁదొడఁగె. 109

శా॥ ఓ నాథా ! రసికాగ్రగణ్యా ! రమణా ! • యో మన్మథాకార ! యో
నానాశాస్త్రకళానిధాన ! వరసు • జ్ఞా ! నా మానసానంద ! యో
శ్రీనారాయణ పాదపద్మయుగ సం • సేవాసమాసక్త ! మ
మ్మా నాఁడీగతి వీడిపోవఁదగునా ! • యెట్లోర్తుమీ దుఃఖమున్. 110

ఉ॥ నాఁడు వసంతకాలమున • నాయక ! చక్కని పూలతోఁటలో
నీడల మమ్ముఁ జేర్చుకొని • నీవొనరించిన యా విలాసపుం
గ్రీడల మోహలీలలను • ప్రేముడినించు ప్రసంగవైఖరిన్
నేఁడిటు మామది స్మరువ • నేర్తుమె? తెల్పవె యో మనోహరా!.

ఉ॥ నీదు మనోహరాకృతిని • నీదు సుధామయ వాక్యజాలముం
నీదు విహారవైభవము • నీదు కళాకుశలత్వ మెన్నఁగా
రాదిఁక నేమి సేయుదుము • ప్రాతఫలంబిటులయ్యె దైవమా!
యేదియు దిక్కుమాకు జగ • దీశ్వర ! యెయ్యది త్రోవ తెల్పవే.

ఆ॥ వె॥ పరమ దారుణంబు • బాంధవ మరణంబు
అంతకన్న హెచ్చు • వంతనిచ్చుఁ
బితరుల మరణంబు • భేదించు హృదయముం
భర్తృమరణమిలను • బడఁతులకును. 113

కం॥ మరణముగాంచెటు నిల భయం
కరమా వనితామణులకుఁ • గాంతునిమృతి గ
త్వరమా సంకటమింకేనే
రరయంగాలేదు నీర • జాస్యల కిలలోన.

గీ॥ శయన భోజన పానము • జ్ఞనక్రియలను
బతిమరణదుఃఖ మత్యంత • భయదమగుచుఁ
బ్రతిదినంబును నూతన • త్వము వహించి
పడఁతులను దుఃఖదావాగ్ని • పాలొనర్చు.

గీ॥ ఇంతు లెద్దాన్నైన స • హింపఁగలరు
కాని ప్రాణేశు మరణ దుః • ఖంబు నెపుడు
సైఁపఁజాలరే! యీ పరి • తాపభార
మెటుల భరియింతుమయ్య! ప్రా • ణేశ! నేఁడు.

సీ॥ మానాథునకు జీవ • దానంబొసంగరే?
పావనులార! ది • క్పాలులార!
మామనోహరు నిచ్చి • మమ్ము రక్షింపరే?
వాసవవినుత! వా • ణీశనాథ!
మావిభు బ్రదికించి • మమ్ముఁగాపాడరే?
హైమవతీశ! వి • శ్వాధివాస!
మా ప్రాణనాథుని • మాకీయఁగా రావె?
మంగళాకార! ర • మాసమేత!

గీ॥ మాపతి సజీవుఁగావించి • మాకొసంగి
మా సుమంగలీత్వము సదా • మనుపరమ్మ!
మా సరస్వతీ పార్వతీ • మాతలార!
కృపఁ దలిర్పఁగఁ బతిభిక్ష • నీయరారె?.

—◆ మాలావతీ శాప ప్రియత్నము ◆—

గీ॥ ఇటుల దుఃఖార్తయై యెలుఁ ◆ గెత్తి యేడ్చి
ధరణి మూర్ఛిల్లి మరికొంత ◆ తడవునకును
తెప్పరిలి ప్రాణనాథుని ◆ దేహముఁ దన
వక్షమునఁ జేర్చి పలికెఁ గో ◆ పంబుగదుర. 118

గీ. వినుఁడి మునులార ! స్వర్లోక ◆ గణములార !
మోక్షదాతలౌ హరి శివ ◆ మూర్తులార !
అఖిలధర్మాత్ములార ! మీ ◆ రందరిపుడు
ధర్మనిర్ణయమును జేయఁ ◆ దరలిరారె ! 119

గీ॥ గానమును వినఁగోరి మా ◆ ప్రాణనాథు
సభకుఁ బిలిపించి పాడించి ◆ శాప మొసఁగి
సాగనంపు టెఱుంగరే ◆ సాహసించి
ధాత చేసిన కార్యంబు ◆ ధర్మమగునె ? 120

గీ॥ మహిత కృష్ణలీలాగాన ◆ మగ్నచిత్తుఁ
డగుట నాపతి తాళంబు ◆ నరయుపట్ల
లోప మొనరించినంతనే ◆ కోపమూని
శాప మీయఁదగునె? యబ్జ ◆ సంభవునకు. 121

గీ॥ ఇంత స్వల్పలోపంబున ◆ కీవిధమున
దారుణముగ శపించుట ◆ తగునె విధికి ?
దేవతలకైన నేరము ◆ లేవె ? తప్పు
లేనివారల నెటనైనఁ ◆ గాననగునె?. 122

ఆ॥ వె॥ కృష్ణ దివ్యనామ ◆ కీర్తనాసక్తుఁడా
పావనునకుఁ గలదె ◆ పాపమెన్న?
నట్టి పుణ్యమూర్తి ◆ కిట్టి శాపమొసఁగ
బ్రహ్మదేవుఁ డెట్టి ◆ పాపమతియొ? 123

కం॥ అక్రూరతే దండ్రికెల్లం
బక్రూరియై లేను మాటి • పనుపించెను మా
కక్రూర లేదిఁక మాసిభుం
డాక్రూఁడె కానలకు నీయుఁ • డోసురలారా! 124

సీ॥ గాంభీర్యమునను సా • గరసమానుండు శ్రీ
హరిభక్తిలోన నా • రదసముండు
భాసించుపట్లను • భాస్కర తుల్యుండు
పరిశుద్ధతను హవ్య • వాహనుండు
చల్లదనంబునఁ • జంద్రుఁబోలినవాఁడు
సౌందర్యమున సుమ • శరసముండు
భోగవైభవములఁ • బురుహూతసామ్యుండు
కావ్యపాఠంబునఁ • గవిసముండు
గీ॥ బుద్ధియందు బృహస్పతిం • బోలువాఁడు
తపమునను గార్తికేయుని • దాటువాఁడు
బ్రహ్మతుల్యుఁడు ధర్మాచ • రణమునందు
నిట్టి మాపతి జీవంబు • లీయరారె ! 125

శా॥ ఓనారాయణ! యోరమేశ్వర! హరీ! యోనిర్వికల్పప్రభూ!
నానారూప! చరాచరాత్మక! శివా • నాథా! మహేశా! శివా!
జ్ఞానానందమయా! మదీయ పతిభి • క్షన్ బెట్టరాకేని మీ
రీనాఁడేను ప్రతిజ్ఞఁజేసెద వినుం • డీ! నావచోవైఖరిన్. 126

గీ॥ పద్మభవ! వినుమిదె నాదు • వాక్యములను
పుత్త్రశాపకారణముగఁ • బుడమిలోనఁ
బూజ్యతను గోలుపోతివి • ప్రాడుశపించి
నేను నీ యధికారంబు • నేలఁగొల్తు. 127

చ॥ యముఁడ! త్వదీయశక్తిని ల • యంబొనరించెద శాపమిచ్చి వి
శ్వమును గలంతు శంకగని • జ్ఞానవిహీను నొనర్తు ధర్మస
త్యములను దేవలోకమును • నిగ్రహముం జేసెద నాదు భర్తృజీ
వముల నొసంగితున్న సరె • భక్తిమెయిన్ రచ్చెద సృష్టినంతయున్. 128

గీ॥ అని వచింపుచు దుఃఖవి • గ్రాత్మ యగుట
కనుయుగమునుండి విస్ఫులిం • గములు వ్రాల
భర్తృ మృతదేహమును పైన • నెత్తుకొనుచుఁ
జేరె శపియింపఁ గౌశికీ • తీరమునకు. 129

— బ్రహ్మదేవుఁడు దేవతలతో శ్రీహరిం జూడవచ్చుట —

శా॥ ఈ వృత్తాంతము జ్ఞానదృష్టిఁ గని వా • ణీశుండు భీతాత్ముఁడై
దేవేంద్రాది సమస్త దేవతలతో • దేవర్షి బృందంబుతో
శ్రీవత్సాంకుని క్షీరవార్ధిశయనున్ • సేవింపఁగా వచ్చి రా
జీవాక్షున్ వినుతించి రా సురవరుల్ • చేమోడ్పు సంధించుచున్. 130

సీ॥ సత్యనిత్యాకార! • శరణాగతత్రాణ
దీక్షాపరాయణ! • దేవదేవ!
ప్రకృతి భిన్నుఁడవయి • పరగుచుండు మహాత్మ!
చిద్రూపమునను భా • సిల్లువాఁడ!
జ్ఞానప్రదాతవై • దీనావనుఁడవై స
దానందమూర్తివై • యమరువాఁడ!
భువనంబులెల్లను • బొజ్జలోఁ గలవాఁడ
భక్తులకష్టము • లాపువాఁడ

గీ॥ జ్ఞాతవై నేతవై జగ • త్త్రాతవగుచు
విశ్వనిర్మాణ పాలన • విలయములకుఁ
గారణుఁడవైన నీపద • కంజములకు
వందనము లిత్తు మోవట • పత్రశయన! 131

గీ॥ చిత్రరథపుత్రి కపు సాధ్వి • రత్రి సాధ్వి
భర్తృ మరణాకారణమునఁ • బగముకోప
పూరితాత్మనై శపియింప • నగాని మమ్ముఁ
గరుణ రక్షింపుమయ్య! శ్రీ • కమలనయన! 132

వ॥ అని ప్రార్థింపుచు ముకుళిత కరాంజలులై జగద్రక్షణ పరాయణుం
డగు జనార్దనుని యెదుట సాష్టాంగ నమస్కరించి పతివ్రతాతిలకము. ను మాలా
వతి యొసంగనున్న శాపమువలన విశ్వమునకుఁ గలుగ నున్న ప్రళ
యంబును వివరింప నంచి యిట్లనిరి. 133

కం॥ వారిజభవుఁ డపుడిట్లనె
వారిజదళనేత్రుఁ గాంచి • పంకజనాభా!
దూరంబాయెను పూజ్యత
నారదశాపమున నాఁడె • నాకిఁక నేఁడో. 134

గీ॥ నీవొసంగిన యధికార • నియతికూడ
తొలఁగిపోయెడి కాలంబు • కలుగనుండె
సాధ్వియైన మాలావతి • శాపమునను
కాన నాకింకఁ గర్తవ్య • మానతిమ్ము. 135

కం॥ తదుపరి ధర్ముండిట్లనె
సదయాత్మా! ధర్మదహన • సమయమువచ్చెన్
మదవతి శాపవశంబున
మదిచెదరెను తెలుపఁగదవె • మార్గంబేమో. 136

కం॥ కాలుండిట్లనె దేవా!
కాలునియధికారపదవి • కడలింబడు దు
ష్కాలము సమీపమాయెను
మాలావతివలన నిపుడు • మాహృదయేశా! 137

వ॥ గిరిజానాథుఁడు విష్ణుఁగాంచి యిటుప • ల్కె- స్వామి! మునీన్ద్రువు పు ష్కరతీర్థంబున నాకొసంగిన మహా • జ్ఞానంబు మాలావతీ గురుశాపంబున లుప్తమయ్యెనుగదా! • గోలోకనాథా! భవ చ్చరణాబ్జంబుల నమ్మినాను జగిదీ • శా! కృష్ణ! రక్షింపవే. 138

గీ॥ దేవతాబృంద మిట్లనె • దేవదేవ!
భువనజాలము విలయమ్మై • పోయెనేని
శ్రితభుజులకింక సవనభా • గంబులెల్ల
క్షీణమైపోవ? లోకేశ! • శ్రీరమేశ! 139

—• విష్ణుమూర్తి బ్రహ్మాదులనుఁ గర్తవ్యముఁ దెలుపుట•—

చ॥ సురగణ మెల్లరీగతిని • శోకభరంబున విన్నవింప నా
హరిపలికెన్ ప్రసన్నవద • నాంబుజుఁడై విధిఁగాంచి ధాత్రిలోఁ
బరమపతివ్రతామణి ప్ర • భావము నాపఁగఁజాలు శక్తియె
వ్వరికిని గల్గ దీజగతి • వారికిఁ బోలిక వారలేసుమా. 140

ఉ॥ తొందరపాటుఁజెందుటతి • దుఃఖకరంబను టెంచకీగతిన్
మందుఁడవై కుమారకుని • మాన్యుని నారదుని న్శపించు టే
కొందలపాటు నేఁడు సమ • కూడుటకుఁగారణమయ్యెఁగానమీ
రందరుఁబోయి యామె హృద • యంబునుచల్లఁగఁజేయు టొప్పగున్.

వ॥ ఎట్లయిన నమ్మాలావతిని సమాధానపరచి యుపబర్హుని సజీవుం జేయకున్న లోకహాని వాటిల్లును. కావున మీరందరును యథా స్థానంబులకుఁబొండు. నేను మీయభీష్టంబును దీర్తునని పల్కి- దేవ గణంబులను బంపి వారిలో శివ విధి యము సత్య ధర్మదేవతలను సన్నిధికిం బిలిచి వారితోనిట్లనియె. 142

గీ॥ మీరలిప్పుడు కౌశికీ • తీరమునకు
వెడలిపొం డేను బ్రాహ్మణ • వేషమునను
వచ్చి నెఱవేర్చుచుండెద మీ • వాంఛితమును
ధాతృ యమ సత్య శంకర • ధర్ములార! 143

ఆ॥ వె॥ అనినుతించి విరాట • స్వస్వరూపాలోకనకై
యున్న దేవతకుఁ జూపె • నన్నరూపము
విష్ణువేషగుచు బయలు • వెడలె నవ్యరూపక
భక్తగణములను • ప్రీతినంద్యాని. 144

ఆ॥ వె॥ కనిరి వారలంత • కౌశికీదివ్యన
దీతటమ్ముఁ జేరి • స్నాతయగుచుఁ
బతిశరీరము నొడిఁ • బట్టి విశ్వముఁ శ
పింపఁ బూనియున్న • నెలఁతనపుడు. 145

సీ॥ నిడుద వెన్నెలవేణి • ముడి వీడి వ్రేలాడి
జడఁగట్టుచున్న కే • శములదాని
నేటినీటను స్నాత • యౌటచే నొడలంటి
కాన్పించు దివ్యాంశు • కంబుదాని
దీపించుచున్న పా • తివ్రత్య తేజమా
యన వెల్గుచున్న దే • హంబుదాని
భువనంబులను మాడ్చి • బూదిసేయఁగ శాప
మీయఁగ మదిలోన • నెంచుదాని

గీ॥ పతిశరీరంబు నొడిఁజేర్చి • వహ్నిఁజేర
నుద్యమించుచుఁజితిఁజేర్చి • యున్నదాని
నల పరాశక్తియో యన • వెలయుచున్న
దాని మాలావతిం గాంచి • దైత్యరిపులు. 146

గీ॥ సంభ్రమాశ్చర్య కంపిత • స్వాంతులగుచు
దరికిఁ బోలేక నిలిచిన • సురలఁ గాంచి
వెఱువకుఁ డటంచు వారల • వెఱపుఁదీర్చి
బ్రాహ్మణాకార విష్ణువ • ప్పడతిఁగాంచి. 147

—◆ శ్రీహరి మాలావతిని శాంతింపఁజేసి యుపబర్హణుని
జీవింపఁజేయుట ◆—

కం॥ శాంతింపుము సాధ్వీమణి!
సంతాపముఁ బొడిమి లోని ◆ సంతోషంబున్
శాంతింపఁ జేయు మిదె నీ
వంతం బొలఁగింప సురలు ◆ వచ్చిరి కనుమా! 148

గీ॥ అనివచించెడి నృపతికిఁ ◆ బ్రతిపలుకుల
నాలకించి మాలావతి ◆ యబ్బురపడి
వెనుకఁ గనుఁజూడ వర విప్ర ◆ వేషధారి
యైన తేజస్వి యొక్కఁడు ◆ కానుపింప. 149

ఆ॥ వె॥ విభ్రమంబుఁ జెంది ◆ వీక్షించుచుండఁగఁ
గపటవిప్రుఁ డపుడు ◆ కాంతఁ జూచి
వినఁగదమ్మ! నీకు ◆ విన్పింతు శుభమైన
మాటనొకటి హితము ◆ తేటఁబడఁగ. 150

ఉ॥ చింతిలకమ్మ భర్త మృతిఁ ◆ జెందెనుగా యని సంచితార్థ మా
వంతయుఁ బోదు ప్రాణి కను ◆ భావ్యము కాదయె ప్రాణనాథు వృ
త్తాంతము నీ వెఱుంగుము వ్య ◆ థాభరమానసవైతి వింక నీ
కాంతుని పూర్వవృత్తమును ◆ కాంతరో! తెల్పెద నాలకింపుమా.

గీ॥ పూర్వభవమున నితఁడొక ◆ మునివరుండు
బ్రహ్మమానససుతుఁడు నా ◆ రదుఁడు జనక
శాపమునను గంధర్వుఁడై ◆ జననమంది
మీకుఁ బ్రాణేశుఁడయ్యె నో ◆ మించుబోఁడి! 152

కం॥ వనిత! యితఁడుపరజన్మం
బున శూద్రీ పుత్త్రుఁడగుచు ◆ భూసురసేవన్
ఘనుఁడయి హరిపదసేవా
ధనుఁడై మరణించి మోక్ష ◆ ధామముఁ జెందున్. 153

కం॥ పదపడి బ్రహ్మసుతుండై
యుదయించిమహర్షులందు • నుత్తమ్ముఁడౌ నా
రద దేవర్షి యనంగా
ముదమునఁదిరుగాడుచుండు • ముల్లోకములన్ 154

గీ॥ తండ్రి యాజ్ఞావిధిని జన్మ దాల్చినట్టి
కార్యఫలిత మీరీతిగ • గర్భనరక
వాస రూపంబుగా నేఁడు • పరిణమించె
వసుధఁ బ్రారబ్ధ మనుభవిం • పంగవలదె? 155

గీ॥ కర్మ మనుభవింపక పోదు • కల్పకోటి
వత్సరంబుల కైనను • వసుధలోన
మంచిదైనను చెడుగైన • సంచితమ్ము
ననుభవింపనే వలయుఁ దథ్యంబుసుమ్మి, 156

గీ॥ విశ్వమునఁ బ్రాణికోట్ల జీవిత చరిత్ర
జనన మనియెడి నాంది ప్రస్తావనముల
మరణ మను నాటకాంతపు • భరతవాక్య
పఠనమును గూడియున్న రూపకముకాదె? 157

సీ॥ తన విశ్వనాటకమునకు సర్వేశుఁడే
పాత్రల నాడించు • సూత్రధారి
పాత్రలు మనము విశ్వము రంగ మంకముల్
పవలు రాత్రియనఁగఁ • బడుచునుండు
తెరలు రెండుండు వెల్తురు చీకటి యనఁగఁ
గర్మానుభవమును • ఘనచరితము
చిత్రగతులఁ బ్రద • ర్శింపఁగఁ బడుచుండు
ననుభవాంతమె జీవి • శాంతమగును

గీ॥ కష్టసుఖముల నాట్యరంగమున నెటుల
నటుఁ డభినయించి తన మది ♦ నెటుల కాని
యటుల వదలునో యారీతి ♦ మనసిలోన
మరువవలయును వానిని ♦ మనము పుత్రి! 158

ఆ॥ వె॥ వసుధలోన నరుఁడు ♦ ప్రారబ్ధ మనుభవిం
చుచును తా విచార ♦ శూన్యుఁడగుచుఁ
దనను తాను తెలిసి ♦ కొని సంచరించుటే
ప్రాజ్ఞ లక్షణ మను ♦ పలుకు వినవె! 159

ఆ॥ వె॥ పాంచభౌతికమగు ♦ భవన మీ దేహంబు
జీవుఁడీ తనువునఁ ♦ జేరియుండు
దేహ మెన్నఁడైన ♦ దాహ మగును కాని
జీవుఁడెన్నటికిని ♦ చెడనివాఁడు. 160

గీ॥ కావున వివేకవంతులు ♦ కష్టసుఖము
లందు బుద్ధిని జొరనీక ♦ యనవరతము
తత్త్వవేత్తలై దేహతా ♦ దాత్మ్యబుద్ధి
వదలి శాశ్వతానందంబుఁ ♦ బడయుచుండ్రు. 161

వ. కావున నోయమ్మా! భర్తృమరణ సంజనితమైన శోకరూపాజ్ఞాన మేఘం బావేశించి భవదీయ దివ్యజ్ఞాన భాస్కర తేజమును గప్పి పుచ్చుటంజేసి యథార్థమును గుర్తింపఁజాలకుంటివి. చనిపోయినదెవ్వరు? నీ భర్తృకళేబరమా? తదంతర్భూతుఁడగు జీవుఁడా? యని విచారించుకొనలేకపోతివి. నాళలీనమైననభము నాళవినాశనానంతర మనంతాకాశమునఁ గలసినట్లు దేహావృతుండగు జీవుండు శరీరత్యాగానంతరము పరమేశ్వరునిలోఁ గలయుచుండుటంజేసి జీవుని నిత్యునిగా గ్రహింపవలయును. మదీయ సామర్థ్యమువలన నీకిదె దివ్యమైన యాధ్యాత్మికదృష్టి నిచ్చుచుంటిని. దానివలన

నాశక్యమా బ్రహ్మోక్తమైన మునిస్తోత్రమును పలుకు మాలావతి భగవద్భక్తి దివ్యజ్ఞానవృష్టివలన నిజముగను గ్రహించి శోకరహితయై శాంతభావంబున నా స్వస్వరూపజనార్దనుని పాదారవిందములకు నమస్కరించి యిట్లనియె. 162

ఆ॥ వె॥ ఓమహానుభావ ! ♦ నీమహాభాగ్యచే
ధన్యురాలనైతి ♦ తండ్రి ! నిన్ను
బ్రాహ్మణుఁడవు కావు ♦ పరమాత్ముఁడవు నిజ
తెలఁగఁగలిగె నిజము ♦ పలుకుమయ్య! 163

—♦ విప్రవేషధారియగు శ్రీహరి మాలావతికిఁ దననిజరూపముం జూపుట ♦—

చ. మదవతి యిట్లు వేడుకొన ♦ మాధవుఁడంతట బ్రాహ్మణాకృతిన్
వదలి రమావధూలసిత ♦ వక్షముతోఁ గమనీయ నీల నీ
రద తనుకాంతితో శుభక ♦ రంబగు కుండలదీప్తితోఁ గృపా
నిధియగు భార్గవీధవుఁడు ♦ నీరజనాభుఁడు నిల్వ ముంగటన్. 164

గీ॥ కాంచి సంతోషబాష్పము ♦ లక్షులఁ గ్రాల
తనువు వివశత్వమందఁగ ♦ దగదిక మెప్పు
వనజనాభుని పదముల ♦ వ్రాలి పరమ
భక్తి వెలయఁగ నిటు సంస్త ♦ వం బొనర్చె. 165

సీ॥ ఏవేల్పు కనువిప్ప ♦ నెల్లబ్రహ్మాండముల్
జీవించి చరియించుఁ ♦ జిత్రగతిని
నేవిశ్వరూపుని ♦ యిచ్ఛావశంబున
భువనజాలంబులు ♦ పుట్టుచుండు
నేదివ్యరూపుని ♦ పాదారవిందంబు
భక్తలోకమునకుఁ ♦ బట్టుఁగొమ్మ
యేమహాత్ముని దివ్య ♦ నామ సంస్మరణంబు
దాసజనాభీష్ట ♦ దాయకంబు

గీ॥ మానినీజనము లీభువిని ♦ మానసమున
నిల్పి సేవించుచుందురో ♦ నియమమెలయ
నట్టినిను నాల్గుముఖముల ♦ యశంసింపఁగ !
మాని మానసమున నిల్ప ♦ మనసౌఖ్యంగ !. 166

మ॥ సరసీజేక్షణ! దేవదేవ! వరదా! ♦ శాంతస్వరూపా! నిరం
తరలోకత్రయపాలకా! దనుజహా ♦ రా! నిత్యసత్యవ్రతా!
తరమా నీదు మహాప్రభావము వచిం ♦ ప ధ్యానింపఁగా నాకు? నీ
చరణాబ్జంబుల నమ్మినాను జగదీ♦శా! దీనచింతామణీ. 167

మ॥ భువనంబుల్ సృజియింపఁగాఁ బెనుపఁగాఁ ♦ బోకార్పఁగాఁ గర్తవై
భవపాశంబులఁ ద్రుంచి భక్తులను గా ♦ పాడంగ యత్నింతువో
భవబ్రహ్మాది సురేంద్రవందిత పదా ♦ జగా! నీ శుభాకార మీ
యవనిన్ జూడఁగ నా మనంబునకు బ్ర♦హ్మానంద మో యీశ్వరా!

మ॥ సిరిపైఁ భారతిపైఁ దపోనిధులపైఁ ♦ సేవించు దాసాళిపైఁ
వరమానీంద్రులపైఁ మహామహులపైఁ ♦ భక్తాన్వయశ్రేణిపైఁ
బరమానుగ్రహ మొప్పఁ బంపు కృప నా ♦ పైఁ బంపవే "యన్యథా
శరణం నాస్తి" యటంచు నమ్మితి రమే ♦ శా! దీనచింతామణీ! 169

మ॥ అని యిటు ప్రార్థన ల్సలిపి ♦ యా సతి విష్ణుని గాంచి యో ప్రభూ!
వనితలు ప్రాణనాథు నెడఁ♦బాసి జగంబున నిల్వఁజాలరం
చని యెదు వాక్యమీ వెఱుఁగ ♦ వా? పురుషోత్తమ! స్వామిలేని జీ
వనము నిరర్థకంబగుట ♦ భర్తనొసంగుము మాకుఁ గేశవా! 170

గీ॥ నీవు పల్కిన యర్థంబు ♦ నిశ్చయంబు
సంతసమె కాని దేహము ♦ న్నంతవరకు
ప్రాణికోటికి దేహసం ♦ బంధములగు
ధర్మనియమంబులను దాటఁ ♦ దగునె? చెపుమ. 171

గీ॥ ఈ భవమున నా సంతోష మె ♦ ధీరుఁడగుచు
మాలతిని సజీవుని జేయు ♦ మహేశ !
కాని నాఁడు నా ప్రాణంబు ♦ గమల భవుఁడు
శిలాభన్మై పోవుటకె మీఁద ♦ సత్యము సుమి. 172

ఉ॥ ఈవిధి రూఢభావము వ ♦ హించి వచించినడి సాధ్వియైన మా
లావతి మోహముం గాంచి కమ ♦ లాపతి సంగతి తప్పు చిత్తముల్
భావజవైరి ధర్మయము ♦ పద్మభవాదులుఁ జేరిరిచ్చి యో
పావనులార ! మీరలుప ♦ బర్హణు జీవితి మీరయుఁగావలెన్. 173

గీ॥ ఇతఁడు పరిభవసంతప్త ♦ హృదయుఁడగుట
వ్యాకులితుఁడయి బలిమిని ♦ ప్రాణములను
వదలె రాజయోగబలంబు ♦ వలన నింక
దశశతాబ్దంబు లాయువు ♦ తనికిఁగలదు. 174

ఆ॥ వె॥ మీరలీ యకాల ♦ మృత్యువునందిన
భక్తవర్యున కుప ♦ బర్హణునకుఁ
ప్రాణదానమిచ్చి ♦ బ్రదికించి యీసాధ్వి
స్వాంతమునకు సంత ♦ సంబొసఁగుఁడు. 175

—♦ బ్రహ్మాదులు గంధర్వుని సజీవుని జేయుట – వేల్పుల వరప్రదానము ♦—

గీ॥ ఇన్నుఁ డిట్లని పల్కఁగ ♦ వేల్పుపెద్ద
కరమునంగల కుండికా ♦ కమలములను
మృతశరీరంబుపైఁ జల్ల ♦ నతని దేహ
మునను చైతన్యభావంబు ♦ జననమయ్యె. 176

కం॥ జ్ఞానానందుఁడు శంకరుఁ
డానందము నందుచు సద ♦ యారామయుఁడై సు
జ్ఞానము నొసఁగె నపుడు భగ
వానుఁడు లక్ష్మీధవుండు ♦ వాత్సల్యమునన్. 177

గీ॥ ధర్మవిజ్ఞాన మిచ్చెను ♦ దయసలిర్ప
జఠరదీప్తిని గల్గించె ♦ జాతవేదుఁ
డమిత రూపసంపద నాయ ♦ సంగుఁ డొసఁగె
బల పరాక్రమములనిచ్చె ♦ వాయుమూర్తి. 178

గీ॥ దీప్తిమంతుఁడు కలిగించె ♦ దృగ్బలమ్ము
భారతీదేవి యొసఁగెను ♦ వాగ్బలమ్ము
నిటుల గీర్వాణసందోహ ♦ మెల్ల సర్వ
సిద్ధులనొసంగి పరిపూర్ణుఁ ♦ జేసిరతని. 179

గీ॥ దేవతానుగ్రహ ప్రసా ♦ దితసమస్త
వాంఛితుండయి యాయువ ♦ బగ్నాణుండు
నిద్రనుండి లేచినరీతి ♦ నేత్రములను
నలుముకొని లేచి విస్మయా ♦ కులితుఁడగుచు. 180

కం॥ నడచిన వృత్తాంతము తన
పడఁతిముఖంబున నెఱింగి ♦ పరవశుఁడగుచున్
కడు భక్తి వెలయ నిలుచం
బడి మ్రొక్కెను బ్రహ్మవిష్ణు ♦ పరమేశులకున్. 181

గీ॥ తనివితీఱఁగ వీక్షించి ♦ తన్మయుఁడయి
వారి పావన పాదపం ♦ కేరుహముల
వ్రాలి సంతోష పులకిత ♦ స్వాంతుఁడగుచు
ప్రార్థన మొనర్చె నాతండు ♦ పరమభక్తి. 182

సీ॥ జగముల సృజియించి ♦ సంరక్షణమొనర్చి
పోకార్పఁజేయు త్రి ♦ మూర్తులార!
నమ్మినవారిఁ గ ♦ రమ్మనురక్తితో
వెన్నాడి రక్షించు ♦ వేల్పులార!

దీనాతిదీనుఁడౌ • నైన నన్ను ప్రేమఁ జూచి
జీవింపఁ జేసిన • శ్రీ జెజులారా !
ప్రార్థించువారిని • పరమాదరమ్మునను
జేపట్టు దివ్యస్వ•రూపులార!

గీ॥ నాఁడు నేరము లన్నించి • సాదగమునఁ
బోధించియున్నట్టి పుణ్యస్వ•రూపులార !
భారతీపార్వతీందిరా • భక్తులార !
మీకిదే వందనములు సు•శ్లోకులార! 183

గీ॥ అనుచుఁ బ్రార్థనసల్పి బ•ద్ధాంజలియయి
నిలువ నాతని ధర్మప•త్నీలలామ
సాధ్వి స్నాతయై ధౌతవ•స్త్రముధరించి
యా పరబ్రహ్మమూర్తి ని•ట్లని స్తుతించె. 184

ఉ॥ ఎవ్వఁడు బ్రహ్మయై జగము • లెల్ల సృజించును విష్ణుమూర్తియై
యెవ్వఁడు కాచుచుండు పర • మేశ్వరుఁడౌచు లయింపఁ జేయువా
డెవ్వఁడు సాక్షిరూపమున • నీ భువనావళిఁ జూచుచుండువాఁ
డెవ్వఁడు వాని విశ్వమయు • నీశ్వరు నాత్మఁదలంచి మ్రొక్కెదన్.

గీ॥ ముపురు మూర్తులఁ గన్నట్టి • మూలశక్తి
ప్రకృతి త్రిగుణాత్మిక జగదాం•బ లలితాంబ
యే మహాత్మునివలనఁ దా • సృష్టియయ్యె
నట్టి పరమేశ్వరుని హృద • యమునఁ గొలుతు. 186

కం॥ వరుఁడై వరేణ్యుఁడై సుర
వరధ్యాయ్యక్షుఁడై నతార్థి • పరమార్థదుఁడై
సురమునినుతుఁడై ప్రకృతికిఁ
బరుఁడై యుండెడి మహాత్మ • బ్రార్థింతు సదా. 187

సీ॥ మార్తాండకోటిస • మప్రభాభాసిత
మండలాకృతివీవు • మానివర్ణ్య
లాకృతిలేని ని • న్నాకారముగఁ జూచి
స్వేచ్ఛామయుఁడవని • చెప్పుచుందు
రఖిల లోకంబుల • కాధారుఁడవు కర్మ
ఫలదాయకుఁడవు శు • భప్రదుఁడవు
తేజోమయాత్మక • దివ్యరూపుఁడవు పా
రక్షవినాశ కా • రణుఁడవీవు

గీ॥ సచ్చిదానందమూర్తివి • సర్వబీజుఁ
డవు తపఃఫలప్రదుఁడవ • భవ్యుఁడవీవు
పీత కౌశేయవాస! గో • పీవిలాస!
సతతగోలోకవాస! ని • త్యప్రకాశ! 188

మ॥ తరమా? శేషునకైన నీదగు మహా • త్మ్యంబెన్నఁగా నెంతవా
న? రమానాయక! నీదు దివ్యగుణగా • నంబేను సల్పంగ నో
యరవిందానన! నీదయాగుణము నా • యందుంచి రక్షింపు నీ
చరణాబ్జంబులఁ గొల్చుచుండెదను కృ • ష్ణా! దీనచింతామణీ. 189

గీ॥ ఇటులఁ బ్రార్థింప సంతుష్ట • హృదయుఁడగుచుఁ
బద్మనాభుండు సతి! నీ • భర్తఁగూడి
చనుము పురికి శుభంబగు • ననుచుఁబలికి
యనిమిషులతోఁ దిరోహితుఁ • డయ్యెనపుడు. 190

గీ॥ సురలుదీవించిరి కురిసె • విరులవాన
దుందుభులుమ్రోగె నప్సరో • బృందమెల్ల
నాట్యములుసల్పె పాడె గం • ధర్వగణము
దేవలోక మానందాబ్ధిఁ • దేలెనపుడు. 191

—♦ ఉపబర్హణుండు భార్యలతోఁ గూడి సుఖించుట ♦—

కం॥ అంతట నుపబర్హణుఁ డ
త్యంత కుతూహలమునన్ను ♦ సుగుణము లొప్పన్
కాంతాసంఘంబును గొని
సంతసమునఁ బురినిఁ జేరి ♦ జనకునిఁ గాంచెన్. 192

గీ॥ తల్లిదండ్రుల పాదప ♦ ద్మముల కెఱఁగి
వారి దీవనములనంది ♦ బ్రాహ్మణులను
దివ్యభోజనాదులచేతఁ ♦ దృప్తిపఱచి
ధనములను రత్నరాసుల ♦ దానమొసఁగె. 193

గీ॥ ఉవిద మాలావతియు సమ ♦ యోచితముగఁ
బతిని బూజించి పాదసే ♦ వలనొనర్చి
తన సపత్నులతోడ మో ♦ దంబుగదుర
నఖిల కామోపభోగంబు ♦ లనుభవించె. 194

గీ॥ పత్నులంగూడి యా యుప ♦ బర్హణుండు
తనదు జీవితశేష మం ♦ తయువిచిత్ర
రతులఁ గ్రీడించెఁ గేళికా ♦ రామములను
భవనములయందు నిర్జన ♦ వనములందు. 195

కం॥ తనయుని వైభవమును గని
జనకుఁడు గంధర్వరాజు ♦ సంతృప్తుండై
యొనరించెఁ గ్రతువరంబుల
మునులెల్లరు మెచ్చ నిత్య ♦ మోదాత్ముండై. 196

గీ॥ కొడుకు కోడండ్రును బంధుగుల్ ♦ గొలుచుచుండ
విమలగుణశీల భార్యసే ♦ వించుచుండ
దానములు జపయజ్ఞాది ♦ ధర్మవిధుల
నాచరించి యుతెందియు స్వ ♦ తాస్థుడయ్యె. 197

గీ॥ మరణ మాసన్నమగుట నె ♦ మ్మది నెఱింగి
ధర్మపత్నితో జాహ్నవీ ♦ తటముఁజేరి
హరిని బ్రార్థించి తిగ్రవా ♦ హమున మునిఁగి
ప్రాణములఁ బాసి గోలోక ♦ వాసి యయ్యె. 198

కం॥ హరిభక్తుండౌ కొమరుని
హరిసేవాభాగ్యమునను ♦ హరికింబ్రియుఁడై
పరమ పదంబునకును జని
హరిపార్షదుఁడై వెలింగె ♦ నతిపుణ్యమునన్. 199

కం. జనకుని మృతదేహమునకుఁ
దనయుం డుపబర్హణుండు ♦ తగుసంస్కారం
బొనరించె ధర్మపద్ధతి
ధనదానంబులను విప్ర ♦ తతులకు దనిపెన్. 200

♦ ఉపబర్హణునినిర్యాణము ♦

గీ॥ వేయివర్షంబు లీరీతి ♦ వివిధగతుల
రాజ్యపై భోగములఁ దేలి ♦ బ్రహ్మశాప
మనుభవింపఁగ నిజదేహ ♦ మునుద్యజించె
జననమందఁగ వృషలికిఁ ♦ దనయుఁడగుచు. 201

కం. పతిమరణించిన వెంటనె
సతులెల్లరుఁ దమ మేనుల ♦ సంతోషముతో
నాలితనహాన కోసఁగి తాము
సద్గతిఁబొందిరి పుణ్యవతులు ♦ ధర్మఫలమునను. 202

ఆ॥ వె॥ మాన్య పట్టమహిషి ♦ మాలావతి గతించి
మరు భవంబునందు ♦ మనువువంశ
మందు సృంజయునకు ♦ నాత్మజయై పుట్టి
నారదుని వరింపఁ ♦ గోరుచుండె. 203

ఆశ్వాసాంతము — విద్యున్మాలా వృత్తము.

వైదేహీశా! ♦ భక్తాధారా! – వేదోద్ధారా! ♦ విశ్వాకారా!
నాదానందా! ♦ నానాకారా! – శ్రీదా! దేవా! ♦ సీతారామా. 204

గద్య॥ ఇది శ్రీరామచంద్ర వరప్రసాద లబ్ధకవితా భాగ
ధేయ కేతవరపువంశ పయః పారావార రాకా
సుధాకర లక్ష్మీ నరసింహాగురు పుత్ర శ్రీరామ
కృష్ణనామధేయ ప్రణీతంబైన
భక్తనారదీయ మను గద్య
పద్యాత్మక కావ్యంబు
నందు ద్వితీయా
శ్వాసము

శ్రీ రామచంద్రాయ నమః

భక్తనారదీయము

తృతీయాశ్వాసము

కం॥ శ్రీజానకీమనోహర !
రాజీవదళాక్ష ! భక్త ♦ రక్షణ ! కపిరా
ట్పూజితపదయుగ ! నిరుపమ
తేజా ! సుగుణాభిరామ ! ♦ దితిజవిరామా! 1

వ॥ దేవా ! అవధరింపుము. 2

గీ॥ శౌనకాది మహర్షులు ♦ సూతిఁగాంచి
నారదుం డుపబర్హణ ♦ నామకుఁడగు
దేవయోనియై జనియించి ♦ దివ్యభోగి
యగుచు మృతుఁడైన సకథ విన ♦ నాయెమాకు. 3

గీ॥ తదుపరి వృత్తాంతమువిన
హృదయమునకుఁ గోర్కెకలిగె ♦ నింపుఁదలిర్పన్
మృదుమధుర వచోవైఖరి
సదయాత్మ! తెలుపుమయ్య ♦ సాధువరేణ్యా ! 4

గీ॥ విప్రవీర్య కారణమున ♦ వృషలదార
గర్భమునఁ బుట్టినంటి వా ♦ కథను నేఁడు
వినఁ గుతూహల మయ్యెను ♦ విమలచరిత !
విస్తరింపఁగదయ్య మా ♦ వీనులలర. 5

ఆ॥ వె॥ అనుచుఁబల్కుచున్న ♦ మునిగణంబులఁగాంచి
యా మహానుభావుఁ ♦ డైన సూతి
సారవంతమైన ♦ నారదచరితంబు
పలుకఁదొడఁగె మధుర ♦ వచనములను. 6

—◆ ప్రమోహిని వృత్తాంతము ◆—

చ॥ కలఁడొక గోపసుతుండు గూర ◆ గన్యకుఁడు శ్రీహరినామచారుఁ డుం
దిలుఁడయి కాన్యకుబ్జమును ◆ దేశమునన్ బ్రియభాష్య ప్రశంసచున్
కులమున కెల్ల పెద్దయయి ◆ గోధనగర్వితుఁడై ధనాఢ్యుఁడై
వెలయుచునుండు సంతతము ◆ విష్ణుకథామృతపానమత్తుఁడై. 7

కం॥ ఆతనిభార్య కళావతి
భూతలమునఁ గల్గినట్టి ◆ పొలఁతులలోనన్
నీతిని ధర్మపథంబునఁ
బాతివ్రత్యమునఁ మిగులఁ ◆ బ్రస్తుతిఁగాంచెన్. 8

గీ॥ ప్రాణనాథుండు చిరరుజా ◆ గ్రస్తుఁడైన
కారణంబున సంతతిన్ ◆ గాంచలేక
వంధ్యయై వ్యాకులాత్మయై ◆ వగకుఁజిక్కి
కష్టమునఁ దనకాలము ◆ గడపుచుండె. 9

మ॥ తనతో నన్వయ మంతరించునను సం◆తాపంబునం జేరియసిన్
గని యాతండనె నిట్లుపుత్రికున కో ◆ కాంతా! గతుల్నా స్తియం
చను ధర్మోక్తి మదీయచిత్తమున క◆త్యంతంబు దుర్వార చిం
తను గల్గించెను కాన నొక్కవెరవో ◆ నారీమణీ! తెల్పెదన్. 10

గీ॥ వ్యాధి పీడితుఁడనగు నా ◆ వలన వంశ
వృద్ధి కలుగనేరదుకాన ◆ వెలఁది నీవు
తాపసోత్తము నొకని పా◆దములఁ గొల్చి
పుత్రఫలమును గాంచుమా ◆ పువ్వుఁబోఁడి. 11

గీ॥ నే ననుజ్ఞ నిచ్చుచునుంటిఁ ◆ గాన నీకుఁ
గలుగనేరదు శీలభం◆గంబు కలికి!
పోయి పరమపావనుఁడైన ◆ మునివరేణ్యు
నాశ్రయంబున సుతలాభ ◆ మందుమింక. 12

వ॥ అని తనకళత్రమునకు బోధించినంత 13

—♦ కళావతి పుత్రార్థినియై మున్యాశ్రమంబున కేగుట ♦—

కం॥ పతియానతిఁ బొంది కళా
వతి సయనంబై మృగేంద్ర ♦ భయదస్వన కం
పితమగు ఘోరారణ్యము
ద్రుతగతితోఁ జేరి వెదక ♦ దిశలన్నిటినిన్. 14

ఆ॥ వె॥ కాంచె నొక్కచోట ♦ ఘన తపోనిష్ఠుని
ప్రజ్వలించుచున్న ♦ బ్రహ్మతేజు
గరుడగమన నామ ♦ గాన వినోదుని
కశ్యపుఁడను మునిని ♦ గాంచి కలికి. 15

గీ॥ ఆ తపసి దివ్యరూపము ♦ నాత్మమెచ్చి
గ్రీష్మ మధ్యాహ్న మార్తండ ♦ కిరణసదృశ
తేజమున వెల్గు నతనిపై ♦ దృష్టినిల్పి
యంతికముఁజేర నసమర్థ ♦ యగుచు నిలువ. 16

గీ॥ ఆ మహామునీంద్రుండు ధ్యా ♦ నాంతమందు
నయనముల విప్పి యాచమ♦నంబొనర్చి
కదలి పోఁబోయి యంతలోఁ ♦ గట్టెదుటనె
నిలువఁబడియున్న దుర్మిళుని ♦ నెలఁతఁగాంచె. 17

సీ॥ సరసిజదళనేత్ర ♦ చారు చంపకవర్ణ
పీనపయోధర ♦ పీతవస్త్ర
సంపూర్ణ చంద్రాస్య ♦ స్వర్ణభూషణ భూషి
తాంగి లోలాక్షి బృ ♦ హన్నితంబ
హరిమధ్య సస్మిత ♦ విరిబోడి సుందరి
సిందూరతిలక భూ ♦ షితసుఫాల
స్మరశర పీడిత ♦ సౌందర్యజితరతి
సుమ కోమలశరీర ♦ శుద్ధచరిత

సీ॥ భక్తయో[illegible]చె [illegible] ◆ [illegible]
వాంఛితనే నట[illegible] సంఘ ◆ భక్త[illegible]
నిలువంబడి [illegible] ◆ నిర్మలాం[illegible]
మైన [illegible] ◆ [illegible]. 18

సీ॥ రమణి! యెవ్వతెవీవు? ని ◆ ర్జనవనమున
నిలిచియుండఁ గారణమేమి? ◆ జలజనయన!
పతియెవరు నీకు? నిటకేల ◆ వచ్చినావు?
నీదు తలఁపేమొ? దాఁచక ◆ నెలఁత! చెప్పుము. 19

చ॥ అని జడదారి తా నడిగి ◆ నంతఁ గళావతి యిట్లు పల్కె నో
యనఘ ! మహాత్మ ! నేను తన ◆ [illegible] బొంది పా
వన ! మిముఁ జేరితిన్ ప్రమదమున్ ◆ పత్నిని గోరిక నాత్మవాంఛితం
బును నెఱవేర్చి నాకొక సు ◆ పుత్త్రినొసంగి యనుగ్రహింపవే. 20

గీ॥ భావగర్భిత వాక్య మిా ◆ వరుసఁ బలుకు
కొమ్మ పలుకులువిని మౌని ◆ కోపగించి
కంపితాధరుఁడై కాంతఁ ◆ గాంచి పలికె
తగునె తపసితో నిటులాడ? ◆ తన్వి! నీకు. 21

—◆ కశ్యపముని కళావతికి ధర్మబోధఁ జేయుట ◆—

గీ॥ నీవిభుండు విరక్తితో ◆ నిను త్యజించె
గాన నీవతనికిఁ బరి ◆ త్యాజ్యవగుట
జరుగ దింకమిాఁద నాతఁడు ◆ తరుణిగ నిను
గైకొనంజాలఁ డిద్ది ని ◆ క్కంబు వినుము. 22

గీ॥ అవని నెవ్వాఁడు తనకు భో ◆ గార్థమైన
తరుణిఁ బరుల కీఁదలఁచు నా ◆ పరమమూర్ఖుఁ
డ్యాగమొనరించు లక్ష్మియుం ◆ ఆగమములు
నిగమములు చాటుచున్నవి ◆ నిశ్చితముగ. 23

గీ॥ బ్రాహ్మణుండయి జ్ఞానసు ♦ ద్భలత శూద్ర
కాంత నవ్వఁడు కూడు నా ♦ కల్మషుండు
భ్రష్టుఁడై పాపియగు కస్త్రి ♦ భాసుర్యుఁడగుచు
జగమునందుఁ జండాలుఁడై ♦ జన్మమందు. 24

గీ॥ యజ్ఞకార్యములందు సు ♦ రార్చనముల
నతిథిపూజల శ్రాద్ధకా ♦ ర్యములయందు
కలుగ దట్టివారల కథ ♦ కారమనుచు
కమలసంభవుఁడు వచించె ♦ ఖండితముగ. 25

గీ॥ పంచపాది.

వాఁడు స్వయముగ నరకాగ్నిఁ ♦ బడుటగాక
నాత్మసంతాన మాతామ ♦ హాన్వయమున
పదితరమ్ముల వరకు ను ♦ ద్భవముఁగనిన
పూర్వపరముల వారలఁ ♦ బుణ్యలోక
దూరులను జేసి నరకాగ్నిఁ ♦ ద్రోయుచుండు. 26

గీ॥ వాఁడు పితరులకిడిన త ♦ ర్పణ జలములు
పిండములు మూత్రమలములై ♦ వెలయుచుండుఁ
బూజ్యములగు సాలగ్రామ ♦ ముల స్పృశించి
యున్న మూఁడునా ళ్ళుపవాస ♦ ముండవలయు. 27

గీ॥ తమ్మసురాంగన న్మాద్రిందు ♦ కలసినఁ బదు
నల్గురిందు్రిల కాలంబు ♦ నరకమునను
గూలుటయెగాక నిర్వరఁ ♦ గాలుఁడు క్రిమి
భోజనం బను శిక్షను ♦ బొందఁజేయు. 28

చ॥ అని వచియించి నిల్చిన మ ♦ హాత్ముని గళ్యపుఁగాంచి పంకజా
సన కడుచింతనొందుచు మ ♦ నంబునఁ బొక్కుచుఁ గంపితాంగియై
మునిఁ గనుచుండ నావృమలి ♦ పుణ్యావశంబున మేవకాఖ్య చేఁ
దన రెడి యుష్ణనోంగన ప ♦ థంబునఁ బోవుచునుండ నత్తరిన్. 29

గీ॥ దివ్యభూషణ భూషిత ♦ దేహయగుచు
మార్గమునఁబోవు మేనకన్ ♦ మహాసి గాంచి
తన్మయుండయ్యె నామె పొం ♦ దిక్కెసుఁగని
పంచశరుబారిఁ దప్పిన ♦ వారెవరలగే? 30

చ॥ అతివ సురూపసంపదల ♦ నా మునిచంద్రుఁడు గాంచి యాత్మలో
నతిశయ పారవశ్యమును ♦ నందఁగ నాతని తేజ ముర్విపైఁ
బతనమునందు టాదుద్రిమిళ ♦ పత్నిగనుంగొని పత్రిపాత్రిలో
జతపడఁజేసి సంతస మె ♦ సంగ్రహించెను. కార్యసిద్ధికై. 31

గీ॥ ఆ మదవతి ఋతుస్నాత ♦ యగుట మదిని
దగినయదనని తలపోసి ♦ తపసి తేజ
మును గ్రహించి మహర్షికి ♦ మ్రొక్కెచనియె
నీశ్వరానుగ్రహం బన ♦ నిట్టిదికద. 32

గీ॥ దైవ సంకల్పవశమున ♦ తపసి తేజ
మా చకోరాక్షి కావేళ ♦ నద్భుతగతి
గర్భకారణమయ్యె జ♦గంబునందు
దైవకరుణఁ గల్గిన కొఱం ♦ తలుకలుగునె? 33

— ♦ కళావతి పతిసన్నిధిఁ జేరుట ♦ —

కం॥ తరుణి నిజభర్త్రు సన్నిధిఁ
ద్వరితగతిం జేరి మ్రొక్కి పరమముదమునన్
జరిగిన విషయముఁ దెలుపఁగఁ
బరమానందమును బొంది ♦ పతి యిట్లనియెన్. 34

చ॥ వనిత ! త్వదీయగర్భమున ♦ వైష్ణవ బ్రాహ్మణ వీర్య ముంట నీ
తనయుఁడు విష్ణుభక్తుఁడయి ♦ ధార్మికుఁడై హరిదాసదాసుఁడై
తనరెడిఁ గాన నీవుకడు ♦ ధన్యవుసుమ్ము సతీలలామ ! నీ
తనువు పవిత్రమై వెలయు ♦ తన్ హరిభక్తుని తల్లివౌటచే. 35

ఉ॥ ఎవ్వని తేజము న్వడసి ♦ యెవ్వతె గర్భమునందు నైష్ఠికుం
డివ్యసుజాతలంబున జ ♦ నించునొ? వారల పూర్వవంశజుల్
దన్వయి జన్మనొందిన సుర♦లంబుజసూను బరిపూర్ణమూర్తు లై
యవ్వనజాక్షునంతికము ♦ నంది సుఖంబొందు నిత్యముక్తు లై. 36

గీ॥ నాదు కోర్కెలీడేరగ ♦ నాటి కబల !
హార్యనుగ్రహ పాత్రుఁడ ♦ నైతిఁ గానఁ
ద్యాగ మొనరించి సంసార ♦ ధర్మములను
వనముఁ జేరుదునింకఁ ద ♦ పంబొనర్ప. 37

కం॥ దైవధ్యానముఁ జేయుచు
జీవితకాలమును బుచ్చఁ ♦ జేయఁ దలఁచితిన్
కావున నీవిటుపై నోక
పావన విహారలయమున ♦ బ్రతుకఁగ వలయున్. 38

చ॥ హరిపదభక్తుఁడై నెలయు ♦ నాత్మజుని న్దని పెంచి పుణ్యభూ
సుర వర పాదసేవల ని ♦ పుణునిగా నొనరించి భక్తిత
త్పరునిగఁ జేసి నీతనువుఁ ♦ ద్యాగమొనర్చి పవిత్రధామమై
పఱఁగెడి కృష్ణదివ్యపద ♦ భాగినివై నను జేరు టొప్పగున్. 39

గీ॥ తనదు సందేశ మీరీతిఁ ♦ దరుణికెఱుక
పఱచి దేవతార్చనమును ♦ భక్తి సలిపి
తర్పణంబులఁ బిత్రు దేవ ♦ తలకొసంగి
విరివిగ నొసంగె ధనరాశి ♦ విప్రతతికి. 40

ఉ॥ నాలుగులక్ష లశ్వముల ♦ నాగసమూహములన్ గృహంబుల
న్వేలకు వేలొసంగెను బ ♦ వి త్రిలఁ బూజ్యుల క్షీరయుక్తతా
నాలను సౌధపంక్తులను ♦ హారముల న్మణిభూషణాదులన్
జాలఁగ దానమిచ్చెను ప్ర ♦ సన్నమనంబున భూసురాళికిన్. 41

— ధర్మిష్ఠుని బదరికాశ్రమ ప్రయాణము —

గీ॥ తనదు సర్వస్వ మీరీతి • ధర్మమొసఁగి
సతత హరికీర్తనామృత • స్వాదనుఁడయి
త్యక్తసంగుఁడై యపుడె ప్ర • యాణమయ్యె
బదరికాశ్రమమునకుఁ ద • పంబొనర్ప. 42

గీ॥ మాసపర్యంత మచ్చట • మౌనియగుచు
సలిల మాత్రోపజీవియై • శాంతచిత్త
మునఁ దపముసల్పి నిజదేహ • మును త్యజించి
ముక్తుఁడై దివ్యగోలోక • మునకుఁ జనియె. 43

గీ॥ కలితపుణ్యుఁడై దివ్య లో • కంబుఁజేరి
శాశ్వతంబగు కృష్ణదా • స్యమునొనర్చి
భవమరణ విరహితుఁడయ్యె • భక్తకల్ప
తరువు హరిఁజేరు వారికిఁ • గొఱఁతకలదె? 44

కం॥ తనపతి మరణించిన వా
ర్తను విని దుఃఖార్తయగుచు • ధరణింబడి ఘో
రున విలపించి కలావతి
తనువును త్యాగంబొనర్పఁ • దలఁచుచునుండన్. 45

గీ॥ ప్రాంతమందుండి యామెవృత్తాంతమెల్ల
నరయుచుండిన పుణ్యభూసురుఁడొకండు
గాంచి దరిఁజేరి శాంత వాక్యములవలన
వనిత మరణింపఁ జను యత్నమును మరల్చె. 46

చ॥ పలికె హితోక్తు లీగతిని • బ్రాహ్మణుఁ డాసతిఁ గాంచి మానుమా
కలికిరో! నీదుయత్నమును; • గర్భమునంగలఁ డొక్క పుత్త్రుఁ డు
జ్జ్వలుఁడు రమేశభక్తుఁ డతి • శాంతుఁడు వానికిఁగా ధరిత్రిలో
నిలుపుము నీశరీరమును • నీరజలోచన! భద్రమయ్యెడిన్. 47

గీ॥ మాహాత్మ్యశాల్యవో నిన్ను నా ♦ మందిరమున
నుంచి రక్షింగమవాఁడ నో ♦ యువిద! వేరు
సందియమ్మును వీడి మ ♦ త్సదనమునకు
రమ్ము నమ్మి నా మాట ♦ నమ్మియిప్పుడు. 48

—♦ కళావతి విప్రగృహంబున నివసించుట ♦—

గీ॥ బ్రాహ్మణుండన్న యాదర ♦ వాక్యములను
తరుణి యాలించి తనదు క ♦ ర్తవ్యవిధని
మదిని దలపోసి యాతని ♦ మందిరమున
కరుగ సంగీకరింప న ♦ య్యవనిసురుడు. 49

కం॥ అమ్మా! నా వెనువెంట న
రమ్మా! యని తనదు మంది ♦ రమ్మున కామెన్
సమ్మదమునఁగొనిచని ప్రే
మమ్మునఁ బోషించుచుండె ♦ మానవికరుణన్. 50

గీ॥ గర్భవతియైన కతమునఁ ♦ గాంతతనువు
విష్ణుభక్తుని జననికిఁ ♦ బృథ్విలోనఁ
గలుగ మిటు కృశించుననుచుఁ ♦ దెలుపురీతిఁ
గార్శ్యమై పాలిపోయిన ♦ గతిఁజెలంగె. 51

ఆ॥ వె॥ జననమందఁబోవు ♦ తనయుని సత్వగు
ణంబునకు నిదర్శ ♦ నం బనంగ
సుదతి మేను లోధ్ర ♦ సూనంబురీతిని
శ్వేతకాంతిఁగూడ ♦ నెలసె నపుడు. 52

కం॥ వేవిళు లగుటన్ మృత్తిక
నా వెలఁది భుజించుచుండె ♦ నతిమోదముతో
భూవలయమెల్లెడలఁ "బృథి
వీ వా అన్న" మనుశ్రుతిని ♦ వెల్లడిసేయన్. 53

గీ॥ నెలలు నిండినకొలఁది యమ్మ ◆ గలికిమిన్న
యవయవంబులు గడుస్ఫుష్ట ◆ వంగె నెలుగఁ
బొల్పు సుతునకు హరిభక్తి ◆ స్ఫష్టమగుచు
దిశలవ్యాపించుననుమాట ◆ తేటపఱచఁగ. 54

కం॥ ధరణీసుర దంపతులా
తరుణికిఁ గోరిన పదార్థ ◆ తాంబూలము ఫలముల్
సురుచిరచిత్రాన్నములన్
సరసములగు భక్ష్యముల నొ ◆ సంగిరి ప్రీతిన్. 55

వ॥ ఇట్లాకలావతి పతిమరణదుఃఖాకులితయయ్యు నంతర్వత్నియగుట విప్రదంపతుల సాంత్వన వాక్యములవలన నోకించుక చిత్తశాంతిని గల్గించుకొని కలుగఁబోవుపుత్త్రుని యభ్యుదయమును గాంక్షించుచు సుకుమార కుమారముఖచంద్రదర్శనలాల సమ్మై సమయమున కెదురు చూచుచుండఁ గ్రమక్రమంబునఁ దొమ్మిది నెలలును గడచి పదవ మాసము ప్రవేశించిన కొలఁదిదినములకొకశుభలగ్నంబున. 56

—◆ కుమార జననము ◆—

చ॥ కొమరుని గాంచె నా కుసుమ ◆ కోమలి దివ్యమనోహరాంగునిన్
విమలుని బ్రహ్మతేజమున ◆ వెల్గుచునుండెడివాని సుందరు
న్గమలవిశాలలోచనుని ◆ గాంచనదేహుఁ గళావిభాసితు
న్సుమశర తుల్యరూపుని బ్ర ◆ సూతిగృహంబున విష్ణుభక్తునిన్. 57

గీ॥ వృషలి సుతుఁగన్న వార్తను ◆ వినినయంత
నిరుగుపొరుగున నివసించు ◆ తెరవలెల్ల
రతికుతుకమునఁ బురిటింటి ◆ కరుగుదెంచి
బ్రహ్మతేజోవిశాలుని ◆ బాలుగనిరి. 58

సీ॥ పద్మ చక్ర చిహ్నాంచిత ♦ పాదపద్ము
భాసురకపోలుని విశాల ♦ ఫాలుఁడైన
బాలకుని గాంచి యచ్చటి ♦ సడతులెల్లఁ
బరమ సంతోషవిభ్రమ ♦ స్వాంతలైరి. 59

గీ॥ స్తన్యవాంఛచేఁ గరములఁ ♦ జాచి తల్లి
వైపుఁజూచుచు నేడ్చునా ♦ పాపని గని
యమిత సంతోషమును జెంది ♦ రమణులెల్ల
రాత్మగృహములఁ జేర న ♦ య్యవనిసురుఁడు. 60

గీ॥ భార్యతోఁబోయి నవజాత ♦ బాలునిగని
పరమసంభ్రమ పూరిత ♦ స్వాంతుఁడగుచు
శిశువు శుభలక్షణంబులు ♦ చేతమునకు
విస్మయముఁగొల్పఁ గొనియాడె ♦ వేయిగతుల. 61

గీ॥ పాలుఁడా నిసుగును దన ♦ పట్టియనెడి
భావమువహించి పుత్త్రోత్స ♦ వంబు సలుప
బిడ్డఁడాయింట సితపక్ష ♦ విధునిమాడ్కి-
పెరుగుచుండెను విప్రుని ♦ ప్రేమకలిమి. 62

కం॥ కరుణామయుఁ డా ధరణీ
సురుఁ డా తేజోవిశాలు ♦ సుందరబాలున్
హరిభక్తుని బోషించెను
పరమోదారస్వభావ ♦ వైఖరియిదెయరా. 63

—♦ కు మా రు ని బా ల్య లీ ల ♦—

శా॥ పంచాబ్దంబుల బాలుఁడై క్రమముగాఁ ♦ బ్రాగ్జన్మవిజ్ఞానియై
సంచారం బొనరించువేళల నిశా ♦ సంధ్యాది కాలంబుల
న్గాంచెంబైనను ప్రాలుమాలక సదా ♦ గోవింద! నారాయణా!
యంచున్బల్కును త్యక్తలోకవిషయ ♦ వ్యాపారుఁడై సర్వదా. 64

కం॥ గతిజన్మ మం(త్రవిధా)న
స్మృతి [illegible] ♦ [illegible]
పతితము [illegible]
గతియని [illegible] నామ ♦ [illegible]. 65

సీ॥ శ్రీకృష్ణ గణనామ ♦ [illegible]
జపమాలిక గన్నని ♦ [illegible]
గోవింద ! కేశవ ! ♦ శ్రీవాసుదేవ ! యు
నారాయణా ! యని భజ ♦ [illegible]
కాలిగజ్జెలు గల్లు ♦ గల్లని మ్రోయఁగ
దన్మయుం డగుచు [illegible] ♦ [illegible]
నా పాలిదైవమ ! ♦ నన్ను బ్రోవర [illegible]
జాగేటికంచు [illegible] ♦ [illegible]

ఆ॥ వె॥ ఆడు నొక్కచోటఁ ♦ బాడు వేరొకచోటఁ
గృష్ణదివ్యనామ ♦ కీర్తనమునఁ
బులకితాంగుఁ డగుచు ♦ నెలుఁగెత్తి యేడ్చును
విష్ణుభక్తియనెడి ♦ వెఱ్ఱియెత్తి. 66

ఉ॥ ఎచ్చటనైన శ్రావ్యమగు ♦ కృష్ణకథా కథనంబు కల్గుచో
నచ్చటికేగి ♦ భోజన వి♦హారములైనను మాని భక్తిపం
పచ్చవడంగ నాదిలిను ♦ తారిచరిత్రల ♦ నాలకించియే
వచ్చునుగాని బాలకుఁడు ♦ వ్యర్థమొనర్పడు కాలమింతయున్. 67

గీ॥ వాసుదేవ పురాణ ప్ర♦వచనమెచట
జరుగుచుండునో యచ్చటి ♦ కరిగి బాలుఁ
డాస్థతో నిల్చి తత్కథ ♦ నాలకించు
నన్యములగు లౌకిక విష♦యముల మఱచి. 68

గీ॥ తోడిబాలురు ధూళిలోన • నాడుచుండ
ధూళి ధూసరుఁడైన యా • బాలసంఘ
ధూళితో బొమ్మనుంజేసి • తోయజాక్షుఁ
డని తలఁచి ధూళిపుష్పములఁ బూ • జన మొనర్చు. 69

గీ॥ నాయనుంగుకుమార ! రా • వోయి! బువ్వ
నారగింపుమా! యనితల్లి • చేరఁబిలువ
జనని ! తాళుము హరిపూజ • సల్పుచుంటిఁ
గొంచెమాగినచో వత్తు • నంచుఁ బలుకు. 70

వ॥ నారదచరిత్రంబు నిట్లు బోధించుచున్న యాసూతింగాంచి శ్రోత
లలో నగ్రగణ్యుఁడైన శౌనకుఁ డిట్లని ప్రశ్నించెను. 71

గీ॥ జనక తుల్యుఁడై నట్టి యా • బ్రాహ్మణుండు
వృషలి కొమరున కేమని • పేరుపెట్టె ?
నేమికతమున నతని కా • నామమిడెనొ ?
విస్తరింపఁగదయ్య యో • విబుధవర్య! 72

• నారద నామసార్థక్యము •

కం॥ అనఁగ విని సూతి యిట్లను
వినుఁడీ మునిచంద్రులార ! • విప్రుఁడు వృషలీ
తనయున కప్పుడు నారదుఁ
డని నామకరణ మొనర్చె • సతిమోదమునన్. 73

గీ॥ ప్రజ లనావృష్టిచే బాధ • పడెడువేళ
నితఁడు జన్మింప సంపూర్ణ • వృష్టికలిగెఁ
గాన జలమొసంగినయట్టి • కారణమున
నారదుఁడని బాలునకు • నామ మిడిరి. 74

గీ॥ అనుదినంబునుఁ దనతోటి • నారదుఁ గాంచి
బాలులకు హరినామము తె • లియంగఁ జెప్పి
జ్ఞానవృద్ధిని సంగఁగఁ • జాలియుండు
నారదుఁడని బాలకునకు • నామమిడిరి. 75

వ॥ ఇంతియకాక నింకను మునుపు కొన్ని నామములున్నవి. వాని
నాలకింపుడు. 76

కం॥ నారద నామాంతరుఁడగు
భూరి తపోబలుని కశ్య • పుని వీర్యమునన్
ధారుణి జన్మించుటచే
నారదుఁడని దివ్యమైన • నామము వ్రాసెన్. 77

గీ॥ బ్రహ్మవలన శాపంబును • బడసినట్టి
నారదుఁడె కశ్యపుని వీర్య • కారణమున
వృషలి కడుపునఁ బుట్టుటఁ • బృథ్విలోన
నారదుండను నన్వర్థ • నాముఁడయ్యె. 78

ఆ॥ వె॥ నలువ గళమునుండి • నరులు జన్మించుట
వలన బ్రహ్మ కంఠ • భాగమునకు
నరదమను విచిత్ర • నామంబుగలిగెను
నరదభవుఁడు కాన • నారదుండు. 79

వ॥ ఈరీతిని సార్థకంబగు నారదనామము నాబాలకునకుంచి
మహీసురుండు పెంచుచుండ. 80

గీ॥ బాలుఁడీరీతి బ్రాహ్మణ • భవమునందు
విప్రసకుఁ బుత్త్రతుల్యుఁడై • పెరుఁగుచుహరి
నామచింతనఁ దవిలి య • న్యంబు మరచి
యుండ నప్పాఱునింటికి • నొక్కనాడు. 81

—♦ మహామునుల యోగానుభవము - నారదుని సేవ ♦—

శా॥ ఆ విప్రాలయము ప్రాగ్గేహమ్ములందు మహాభాగ్యప్రాప్తిగాఁ దేజోమయులౌ
దేవారాధ్యులు తాపసుల్ గుణనిధుల్ ♦ వేదాంగవిద్యాధ్యుల్ రా
జీవాస్యుల్ గుణధాములు ముక్తులై ♦ శ్రీకృష్ణపాదాబ్జ సం
సేవాసక్తులు సల్పుచుండిరి సదా ♦ సర్వాత్మసంతుష్టులై. ౮౨

గీ॥ ఆ మహానుభావులఁ గని ♦ యునికి దేవుఁ
డతిముదంబున నెమ్మది ♦ యర్ఘ్యపాద్య
ములను సమకూర్చి మధుపర్క ♦ ముల నొసంగి
యతిథిసేవల నొనరించె ♦ నుత్సుకముల. ౮౩

ఉ॥ వారికిఁ గింకరుండుగ ♦ భక్తినొసంగ బహుప్రకారంబుల నా
పాటించుచు గోపికాసుతుల ♦ బంధు మునీశ్వర దివ్యపాద స
ద్వారతిఁబొంగి యంతట ♦ వాస్తవ బ్రాహ్మణ భక్తి శేషముని
దోరపు భక్తి గ్రక్కొనెను ♦ దోషహారింబగు తత్ప్రసాదమున. ౮౪

క॥ అది మొదలు దినదినంబును
ముదమలరఁగ శ్రీదేవుఁడు ♦ మునిజనములఁ దా
సదమలమతి సేవించెను
హృదయంబునఁ బ్రేమభక్తి ♦ లింపు దలిర్పన్. ౮౫

సీ॥ బ్రాహ్మ ముహూర్తానఁ ♦ బద్మదళాక్షు సం
స్మరణంబుతో లేచి ♦ మౌనివరుల
పాదపద్మములకుఁ ♦ బ్రణమిల్లి తత్పాద
సంవాహనంబును ♦ సలిపి పిదపఁ
గాల కృత్యములకై ♦ కావలసినయట్టి
వస్తువులను సమ ♦ ర్పణ మొనర్చి
స్నానముఁ జేసి వి ♦ సర్జించినట్టి పు
ట్టములను శుద్ధోద ♦ కముల నుదికి

గీ॥ యగ్నిహోత్ర కార్యములకు ◆ యుపయోగపడు
సమిధలను కుశలను వన ◆ ఫలములను
తెచ్చియిచ్చుచు సిగ్గు ◆ విడిచి
సేవలను సల్పె నామునీ ◆ శ్రేష్ఠులకును. 86

గీ॥ వారి కాహారముగ వన్య ◆ ఫలములను
కందమూలాదులను దెచ్చి ◆ కాన్క - నొసగు
శయన మొనరింప నొత్తుసి ◆ వారికొరకు
పరచియుంచును బాలుండు ◆ పరమభక్తి. 87

కం॥ వారల శ్రీ చరణామృత
మారఁగొనక ఫలమ్మైన ◆ భక్షింపంగా
గోరఁడు మానసమున న
హా హరీ! యాబాలు పూర్వ ◆ భాగ్యంబేమో! 88

గీ॥ వారి దయ నార్జనము సేయఁ ◆ బాటుపడుచు
శ్రద్ధతో వారొనర్చు ధ ◆ ర్మవిధులెల్లఁ
గనులఁగాంచుచు నామహా ◆ మునులొనర్చు
హరిగుణానుకీర్తనముల ◆ నాలకించు. 89

గీ॥ సాధు తాపస హరిగుణ ◆ శ్రవణమునను
హృదయమున నీశ్వరప్రేమ ◆ యుదయమగుట
నేకతంబునఁ గూర్చుండి ◆ కృష్ణరూప
మును మనంబునఁ దలపోయు ◆ ననవరతము. 90

గీ॥ అటుల రూపానుసంధాన ◆ మధికమైన
కొలఁది నానందవృద్ధియై ◆ గోకులేశ
నామ గానమునందుఁ ద ◆ న్మయతఁ గాంచి
భాగవత ధర్మనిష్ఠను ◆ బడయనెంచె. 91

గీ. ఈగతిని నాల్గునెల లాము ♦ నీశ్వరునకు
ననవరతి సేవలనుజేసి ♦ తనామనములఁ
పారిశుద్ధ్యమును గడించి ♦ పావనమగు
బ్రాహ్మణానుగ్రహమునకుఁ ♦ బాత్రుఁడయ్యె. 92

గీ॥ పాదసేవలచే నయ్యె ♦ బావనుండు
భుక్త శేషము భుజియించి ♦ భక్తుఁడయ్యె
దర్శనముఁజేసి చిత్తము ♦ దతినిగాంచె
నవనిలో సాధువుల సేవ ♦ వ్యర్థమగునె? 93

— ♦ మహాముని నారదునకు మంత్రోపదేశముఁ జేయుట ♦ —

గీ॥ ఒకదినంబున వారిలో ♦ నొకమహర్షి
భక్తితోఁ దమ్ముఁ సేవించు ♦ బాలుఁడైన
నారదునిగాంచి వాని గు ♦ ణముల కాత్మ
నలరి మంత్రదీక్ష నొసంగఁ ♦ బిలువఁబోయి. 94

సీ॥ శ్రీనాథ నామజ ♦ పానంద మాధురీ
పరవశుండై మేను ♦ మఱచువాని
కృష్ణ నామధ్యాన ♦ కీర్తనాఽమృతమున
సొక్కుచుఁ జిందులు ♦ ద్రొక్కువాని
పుడమిపై దిరుగాడ ♦ మొదలిడు టాదిగ
మదిలోన హరినిల్పి ♦ మనెడువాని
ప్రాకృత వస్తుజా ♦ లముకృష్ణరూప మం
చనియెంచి సంతృప్తి ♦ నందువాని

గీ॥ భక్తిలోమున్గి సర్వంబు ♦ వదలువాని
వినయ శాంత్యాది గుణముల ♦ వెలయువాని
నారదునిగాంచి తనదరిఁ ♦ జేరఁబిల్చి
కరము శిరమున నుంచి యీ ♦ గతివచించె. 95

ఉ॥ బాలక! భక్తిమార్గ మగి ◆ పాలన! [illegible]
చాలక! నీచరిత్రము వ్రి ◆ శాస్త్రము [illegible]
చాలఁగ మాకు సంతస మొ ◆ సంగెను [illegible]
బోలెడివాండ్రుకిల్ల డిఁక ◆ భూవలయంబున [illegible]! 96

ఆ॥ వె॥ మాకుఁ దెలిసె నోకు ◆ మార! నీపూర్వవృ
త్తాంతమెల్ల నీవు ◆ ధాత్రిజా
మున జనించినట్టి ◆ మునిని నారదుండవు
గోపికా కుమార ◆ కుండవు కావు. 97

గీ॥ నీదు సేవకు బదులుగ ◆ నీకుఁ గృష్ణ
మంత్రము నుపదేశించెద ◆ మనసులోన
దాని నత్యంతభక్తితో ◆ మాననకపుడు
జపమొనర్చిన కృష్ణద ◆ ర్శనము కలుగు. 98

గీ॥ అనివచించి యాబాలుని ◆ తనదు నంతి
కమునఁ గూర్చుండఁ జేసి త ◆ త్కర్ణములను
బరమపావనమైన యా ◆ వాసుదేవ
మంత్ర ముపదేశమొసఁగెఁ గు ◆ మారకునకు. 99

వ॥ పరమభక్తాగ్రేసర రత్నంబైన యాబాలకున కా మునిపుంగవుఁడు పరమానుగ్రహ వశంబున శ్రీకృష్ణమంత్రంబును న్యాస కవచ మాలా ధ్యానాద్యష్టాంగ యుక్తంబుగ నుపదేశించి దీనిని భక్తితో జపించిన శ్రీకృష్ణానుగ్రహము కలుగుననివచించి నారదునిబంపిన తదుపరి. 100

గీ॥ మాసములు నాల్గు కడచిన ◆ మరుదినమున
నామునీశ్వరు లచ్చ్యుతా ◆ యవనిసురుని
సదనమును వీడిపోయిరి ◆ సత్వరగతి
నిస్పృహుల కొక్క స్థిరమగు ◆ నెలవుకలదె? 101

కం॥ శ్రీకృష్ణ [illegible]
చే[illegible] ♦ [illegible]
[illegible]
[illegible] ♦ [illegible]. 102

సీ॥ నిజదేహ [illegible] ♦ [illegible]
యాపేక్షయు దంభసం♦గతుండుగాఁడు
[illegible] ♦ లఘు సద్గుణ జ్ఞాన
కర్మేంద్రియములకుఁ ♦ గట్టుపడఁడు
[illegible] ♦ దండగింపులకుఁ దా
నించుకైనను మది ♦ నీసుగొనఁడు
స్వాంతమ్మునం బుట్టి ♦ వాంఛలు గల్గిన
మనసును మరలించు ♦ కొనుచునుండు

గీ॥ విష్ణు సంబంధములు గాని ♦ వింతలెల్ల
మదిని ద్యక్తంబులని యెంచి ♦ వదలివేయు
సంస్తుతుల దూషణంబుల ♦ సమముఁ జేయు
పరమభక్తుండు గోపికా ♦ బాలకుండు. 103

సీ॥ నా కృష్ణదేవుండు ♦ నను బ్రోవరాడేల
నో యని విలపించు ♦ నొక్కచోట
కృష్ణనామధ్యాన ♦ కీర్తనానందుఁడై
సొక్కుచునుండు వే♦రొక్కచోట
తనకంటి కెపదా ♦ ర్థము కానవచ్చిన
హరిదృష్టి వీక్షించు ♦ నన్నిచోట్ల
శ్రీకృష్ణనిధి నాకుఁ ♦ జేతఁ జిక్కెనటంచు
గంతులువేయును ♦ సంతసమున

గీ॥ ఈవిధంబున సతి [illegible] ♦ [illegible]
తత్ప్రయత్నంబున [illegible] ♦ [illegible]
త్యక్త [illegible] ♦ [illegible]
డనిశము జపించు గురుమంత్రి ♦ మును మానసమున. 104

మ॥ మునిబోధించిన మంత్రరాజము [illegible] ♦ [illegible] నిరతే
క్షణ నామామృతసిక్తచిత్తయయి [illegible] ♦ [illegible]
ష్ణుని గానంబొనరించుచు [illegible] ♦ [illegible]
తని వీక్షించుచుఁ గాలము [illegible] ♦ [illegible]

గీ॥ రామరామ చిత్తమున ని♦రాగభావ
మధికమైనకొలఁది యర♦ణ్యమును జేర
నిశ్చయించియు వాత్సల్య♦నిలయుఁడైన
తల్లి నింగాంచి తనప్రియ♦తమ్ముల వదలి. 106

గీ॥ కడచుచుండ దినంబులి ♦ ట్లతని నొక్క-
రాత్రివేళఁ దన్మాత మా♦ర్గమున నడచి
పోవుచుండఁ గాలగతిని ♦ భుజగదష్ట
యై విసము తలకెక్క దే♦హంబు విడిచె. 107

గీ॥ విష్ణుభక్తుని తల్లియై ♦ వెలయు కతన
విష్ణుసేవకవర్గ మా ♦ వెలఁదిని గొని
సుందర విమానమునను గూ♦ర్చుండఁబెట్టి
పరమపావన వైకుంఠ ♦ పదవిఁ జేర్చె. 108

గీ॥ కన్నతల్లికి నంత్య సం♦స్కారములను
బూర్తిగావించి వైశంబ ♦ భూసురాను
మతిని గొని యుక్త బంధంబు ♦ బాసెననుచు
స్వాంతమున నెంచి వనిచేరఁ ♦ బయనమయ్యె. 109

కం॥ ఆ సద్వైరాగ్య ప్రాభవ్యుఁ
డానిధనముగ బంధములు ద్రెం • పఁ దలఁచి వనికేఁగెన్
తానేగఁ బయనమ్మై నగ
గానల్పఁ బల్లెలను గడచి • యతిశీఘ్రంబున్. 110

చ॥ కనులనుగాంచె నాతఁడటు • గండకి భల్లుక పుండరీక భీ
షణ కిటి సారమేయ శశ • శల్య వలీముఖ కృష్ణసార కా
ననమహిషీ తరక్షు వృక • నాగ భయంకర జంతుయుక్తమున్.
వనచర భిల్లలోక పరి • పాలిత ఘోర వనాంతరస్థలిన్. 111

వ॥ ఇవ్విధంబున దేవదారు, బదరీ, తాల, హింతాల, రసాల, వట, బిల్వ, కపిత్థ, జంబు, జంబీర, భల్లాత, కాస్లు, సిందువార, పిచుమంద, ఖర్జూర, వకుళ, పనస, నారికేళ, ప్రముఖ పల్లవిత కుసుమిత ఫలిత లలిత వనభూరుహ నివహాలంకృతంబగు కాననంబునఁ బ్రవేశించి నీలోత్పల, శతపత్త్రి, కాంచన, కల్హార, పరిమళ, మిళితంబులై మత్తమధుప సమూహ సంచార సముదంచితంబులై కలహంస, జలకుక్కుట, చక్రవాక, శకుంత, బలాహకాది, జలవిహంగ కోలాహల ప్రతిధ్వనితంబులై, ప్రవిమల వారిపూరితంబులైన సరోవరంబుల దాటుచు అంబరచుంబిత శిఖరవిలసిత మహోన్నతపర్వత పంక్తులను బెక్కింటి నారోహణావరోహణగతి నతిక్రమించుచు నిబిడాంధకార బంధురంబులై ప్రకృతియొక్క పరమాద్భుత సృష్టికౌశల్యంబునకుఁ బరమావధియైయున్న దరీగృహంబులనుతదంతర్గతమైయున్న యీశ్వర విలాసంబును గని యానందించుచు మహోన్నత శిఖర పతిత శిలా ఖండ సంఘట్టనైక జనిత మహానినాదసమన్వితంబులై పరమేశ్వర స్వరూప తాదాత్మ్యసిద్ధికై తత్పరంబునఁ బరువెత్తు మహాత్ముల యొక్క చిత్తంబులువోలెఁ బల్లములకై ప్రవహించుచుండెడి కొండ వాగులను వీక్షించుచు బంధురతమోమయంబులై యాతాయాత బహువిధ క్రూరజంతు సమూహసులంబులగుటచే భయదాయకంబులై

యరిమడ్వర్గఘ్రా[illegible] ము[illegible] [illegible]న మానవుల హృదయము[illegible] [illegible] [illegible] [illegible]వలె దుర్గమంబులై యున్న [illegible] [illegible] [illegible]నిండిరు గాను నీల[illegible] [illegible] [illegible] [illegible]కృతుల సల్పుచు [illegible]దండంబులు [illegible] [illegible] [illegible]లగ విరిచి పాఱవైచుచు నవయువతీ [illegible] [illegible]బులవలె విచ్చలవిడి సంచరించుచున్న [illegible] [illegible] [illegible]చి యులికిపడక ముందునను [illegible] [illegible] [illegible] వరాంశ భక్షణాసక్తిని గృహాంతరములనుండి [illegible] [illegible] కానన ప్రదేశమున నలుదెసల ప్రతి ధ్వని[illegible] [illegible]చుచుఁ బోవుచున్న సింగపుకొదమల [illegible] [illegible] [illegible]ఁ బొందక మాటులోఁ జిక్కుకొనిన శార్దూలంబులను [illegible] [illegible] ధరించి ధనుశ్శరాసనంబులతోఁ [illegible] [illegible] [illegible]బుతో శరీరమాత్రవిభవుండై పోవుచున్న [illegible] [illegible] తన్ను వీక్షించుచుఁ గొఱమెయిలను మనసింప [illegible]యుఁ గరి దంతానుకరణంబులగు నిట్టపండ్లను మిడ్డిగుడ్లను దేహంబునకు విపరీతలక్షణము నాపాదింప నిల్చుండియున్న కోయల[illegible] దృష్టినిడక పరిభ్రమించుచుఁ దరులఁగాంచక గిరుల లెక్కింపక మార్గాయాస పరిశ్రాంతుఁడుగాక మార్గమధ్యంబున దైవానుగ్రహమువలన లభ్యంబులగు ఫలాదులందిని కనఁబడిన కోనల నీరుఁ ద్రావుచు నిల్చినచోటనిలువక పిచ్చిమెత్తినవానివలె నుత్తరాభిముఖుఁడై చనిచని. 113

చ॥ అటఁ గనిగాంచె నారదుఁడ ♦ నంతమునీంద్రసురేశవంద్యమున్
పటుతర ఘోరదుష్కృత వి ♦ భంగము శ్రీహరిపాద పంకజ
స్ఫుటత్రిజగత్పవిత్రము వి ♦ శుద్ధతరంగ సమన్వితంబు ను
ద్భట పరమార్థదాయకము ♦ పావన గాంగఝరీ విలాసమున్. 118

గీ॥ కాంచి తద్వ్యాపినిని బలి • కింబులాడి
గ్రోవనడిచిన గిష్టంబు • గోలుగిపోనఁ
దళలంబులఁ గనుఁనుఁ • గనాపి ప్రాంతి
మునఁ జలంగడి యొగ్గెత్తి • మునుసుఁ జేసె. 114

గీ॥ స్వస్థచిత్తుఁడై యుస్వత్రా • నములు విడి
స్థాంతిమునఁ గృష్ణరూపమున • భావమందెల్ల
నిల్పిద త్తమైనట్టి యా • విష్ణుమంత్రి
మును జపింపసాగెనుతాను • మనమునందు. 115

గీ॥ ఆ మహాఘోరగహనమం • దాంతరమున
జాహ్నవీతీర సంస్థితా • శ్వత్థవృక్ష
మూలమునను కూర్చొనిన • మునువహించి
గరుడగమన సందర్శనా • కాంక్షియగుచు. 116

గీ॥ నేనదుగ్ధభక్ష్మైన యోగా • నిష్ఠపత్తి
మంత్రరాజము నిశ్చల • మానసమున
ధ్యానమొనరించెఁ ద్రికాల • మునితిభక్తి
నియమితాంగుడై నిశ్చల • నిష్ఠుఁడగుచు. 117

గీ॥ సామవేదోక్తమైసర్వ • శక్తిమంత
మై చెలఁగెడి యిరువదిరెం • డక్షరముల
విష్ణుమంత్రమునాతఁడు • వేయిదివ్య
వర్షములు కడునిష్ఠ జ • పంబొనర్చె. 118

సీ॥ కందమూలములు భ • క్షణచేసి కొన్నాళ్లు
పరమసంతృప్తి జ • పంబుసలిపె
వనఫలంబులనెల్లఁ గొనితెచ్చి కొన్నాళ్ళు
భక్షించి యతఁడు త • పంబుసలిపె

సర్గములోఁ గన్నిటిన్ ♦ భ[illegible]
[illegible] ♦ [illegible]
అన్నిటిఁ గ్రుడియించి ♦ మనసు[illegible]
[illegible] ♦ [illegible]

గీ॥ వాయుబంధనమున ♦ సమస్త నాళ్ళములు
సలిపి నారదుఁడిటుల స ♦ త్త్వగుణమాల
మున నిరాహారుఁడై [illegible] ♦ మూఁడునాఁడగుచుఁ
దపము సలుపఁగ నాతని ♦ ధ్యానదృష్టి. 119

ఆ॥ వె॥ కానుపించె కృష్ణుఁ ♦ డనుఁగను గోలోక
మపుడు నేత్రపర్వ ♦ మగుచు నెదుట
నారదుండు వేద ♦ సారమౌ శ్రీకృష్ణు
దివ్యమంగళాకృ ♦ తి సరిఁ గాంచె. 120

సీ॥ రత్నకుండల యుగ్మ ♦ రాజిత సుకపోలు
శాంతస్వరూపుని ♦ శాలవక్షు
బ్రహ్మవిష్ణుశివాది ♦ వందిత చరణాబ్జుఁ
గౌస్తుభాలంకారుఁ ♦ గమలనేత్రు
రాధికాకాంతుఁ బ ♦ రాత్పరు గోవిందు
శ్రితభక్తమందారు ♦ శ్రీవిహారు
చందనచర్చిత ♦ సర్వాంగుని ద్విబాహు
వేదాంతవేద్యుని ♦ విశ్వసాక్షి
గీ॥ నీశ్వరుని ననంతుని జగ ♦ దేకదక్షు
కోటికందర్పలావణ్య ♦ కోమలతర
దేహు సకలలీలాధాము ♦ దీప్యమాను
బర్హిపింఛావచూడుని ♦ బ్రహ్మమయుని
బాలకృష్ణుని గాంచె నా ♦ భక్తవరుఁడు. 121

మ॥ అతిలావణ్య విలాససుందర ప్రభా • వాలంకృతున్ జలదా
శ్రిత సద్వర్ణుని తప్తకాంచనసదృశ • గీర్వాణసంకోవిహా
జిత సావాసుని బాలకృష్ణ సుతుడున • శ్రీరాధికానాథునిన్
గుణశోభాంగునిగా ధ్యానదృష్టిగని బహు • కాంతి స్ఫురదాకారమున.
గీ॥ కాంచి విభ్రమాశ్చర్యమగ్నం • నెటులు దగుచు
బరవశుండయి కనులబా • ష్పములు వారి
శోకభరమునఁ బరమాత్మ • జూచు తేజ
గోదనంబొనర్చును కడు • వేదనమున. 123
ఆ॥ వె॥ ఇటులఁ జేష్టదక్కి • యొలుగత్తి యేడ్చెడి
నారదునకు గగన • భారతి యొక
వాక్యమును వచించె • పరమధర్మాగ్రణి !
వంతమాని నాదు • పలుకువినుము. 124
ఉ॥ నారద ! నీదుభక్తికి మ • నంబున సంతసమంది నాశుభా
కారము నీదుభావమునఁ • గన్పడఁజేసితి నీభవంబున
న్వేరుగ నాస్వరూపమును • నీవికఁ జూడవు భావిజన్మమం
దారయ బ్రహ్మనందనుఁడ • వై నను గాంతువు భక్తరత్నమా! 125
కం॥ మానసమున ననుదలఁచుచు
ధ్యానంబొనరించు పరమ • ధన్యుల వాంఛన
మానకతీర్తును గావున
నోనారద! కానబడితి • నుల్లములోనన్. 126
గీ॥ కాన నీవింక మరియొక • కల్పమందు
బ్రహ్మ దేహభాగమునుండి • బయలువెడలి
దేవమునివై మహాభక్తిఁ • దేజరిల్లి
సర్వ లోకోపకారంబు • సలుపఁగలవు. 127
గీ॥ ఇంకమీఁద నీవీగతి • నీపవిత్ర
మందె నివసించి నిశ్చల • ధ్యాననిష్ఠ
దేహమోహము న్విడనాడి • తీవ్రతపము
సలిపి తనువుఁ ద్యజింపఁగ • వలయు పుత్ర! 128

వ॥ పరబ్రహ్మమూర్తియగు నా శ్రీకృష్ణపరమాత్మునకు [illegible] వాణి
రూపంబునఁ [illegible] భవిష్య
త్తును బోధించి యంతర్ధానమ్మునొందెను. 129

కం॥ భగవానుఁ డప్పుడు తనపై
నగుపఱచిన కరుణకుం ♦ హర్షాన్వితుఁడై
జగదీశుఁ బాడుచును బ
న్నగశయనుం గూర్చి తపము ♦ సల్పెను భక్తిన్. 130

గీ॥ కొంతకాల మీరీతి మ ♦ కుందుఁ గూర్చి
పావనస్వాంతుఁడగుచుఁ ద ♦ పంబొనర్చి
త్యక్తదేహాభిమానుఁడై ♦ తనువుఁదొఱఁగ
కుసుమవృష్టిని దేవత ♦ లుర్వి గురియఁ జేయ. 131

ఆశ్వాసాంతము

మాలినీవృత్తము.
శతముఖనుతనామా! ♦ సర్వలోకాభిరామా!
అతులితగుణధామా! ♦ అంజనాపుత్త్రకామా!
శ్రితజనపరిపాలా! ♦ శిష్టసంత్రాణశీలా!
శతమఖరిపుకాలా! ♦ శాతకుంభాభిచేలా!. 132

గద్య॥ ఇది శ్రీరామచంద్ర వరప్రసాద లబ్ధకవితాభాగధేయ
కేతవరపువంశ పయఃపారావార రాకాసుధాకర
లక్ష్మీనృసింహ గురుపుత్త్ర రామకృష్ణ
నామధేయ ప్రణీతంబైన "భక్త
నారదీయ"మను గద్యపద్యాత్మక
కావ్యమునందుఁ
దృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ రామచంద్రాయ నమః.

భక్తనారదీయము

చతుర్థాశ్వాసము

కం॥ శ్రీమ దయోధ్యాపురవర
ధామా ! లోకాభిరామ ! ♦ దానవభీమా !
కామారివినుత ! రవికుల
సోమా ! సద్భక్తవరద ! ♦ సుందరరామా ! 1

వ॥ దేవా ! అవధరింపుము. 2

గీ॥ శౌనకాది మహర్షులు ♦ సౌతిఁ గాంచి
నారదుండట్లు వృషలీ కు ♦ మారుఁడగుచుఁ
బుట్టి బ్రాహ్మణానుగ్రహా ♦ మునఁ దపస్వి
యై హరిం గాంచి ! మరణించె ♦ నంటివి కద. 3

కం॥ తదుపరివృత్తాంతంబును
ముదమలరఁగఁ దెలుపుమయ్య ♦ బుధజనవినుతా !
సదమలమతి విననెంతుము
సదయాత్మా ! పలుకుమయ్య ♦ స్వాంతం బలరన్. 4

ఆ॥ వె॥ అనుచుఁ బ్రశ్నసేయు ♦ నా శౌనకాదులఁ
గాంచి సంతసమ్ము ♦ గదుర సౌతి
సారవంతమైన ♦ నారదుఁ దదుపరి
చరితమును వచింప ♦ సాగెనిటుల, 5

—• నారదుండు తిరిగి బ్రహ్మకు సంకల్పమున జనించుట •—

గీ॥ కల్పములు మూఁడు క్రమముగాఁ • గడచినంత
సంగిగస భృగు పంచశి • ఖాది మునికు
మారులంగూడి ముక్తుఁడౌ • నారదుండు
బ్రహ్మ కంఠదేశము నుండి • బయలు వెడలె. 6

గీ॥ నరద మను పేర నొప్పెడి • నలువ కంఠ
సీమనుండి జన్మించుట • చే నతండు
నారదుండను సన్వర్థ • నామమంది
లోకపూజ్యుఁడై నిలిచె సు • శ్లోకుఁడగుచు 7

వ॥ తదనంతరంబు చేతస్సునుండి ప్రచేతసుఁడును దక్షిణపార్శ్వము
నుండి దక్షుండును ఛాయవలనఁ గర్దముండును నీవిధంబుగ మరీచి,
క్రతువు, అంగిరసుఁడు, పులహుఁడు, పులస్త్యుఁడు, భృగువు,
అరుణి, వసిష్ఠుఁడు, అత్రి, రుచి, సనకుఁడు, సనందనుఁడు,
సనత్కుమారుఁడు, సనాతనుఁడు మొదలగు బాలకులు చతురాన
నుని యవయవంబులనుండియు నంతఃకరణ చక్షుష్టయము
నుండియు బయలు వెడలి సమగ్ర వేదవిద్యా పారగులై యుండ 8

గీ॥ సకల వేద వేదాంగ వి • శారదులగు
తన కుమారులఁ గాంచి పి • తామహుండు
పరమ సంతోషపూరిత • స్వాంతుఁడగుచు
సృష్టి కార్యక్రమము మొద • లిడఁదలంచె. 9

గీ॥ నారదుని వేద వేదాంగ • పారగతుని
సృష్టికార్యము కొఱకుఁ బ్రే • రేపణంబు
సలుప మదినెంచి దరిఁ జేరఁ • బిలిచి వేద
సారవంతమైనట్టి వా • క్సరణి ననియె. 10

గీ॥ వందనీయు లందఱిలోనఁ • బరమగురుఁడు
తండ్రియనియును మంత్రవి • ద్యాప్రదాత
లతనికి సమానులగుట వి • ద్యాప్రదుండ
నైన జనకుఁడనో నాగు వా • క్యముల వినుము. 11

— బ్రహ్మ నారదుని సృష్టికార్యమునకై ప్రోత్సహించుట —

కం॥ జనకాజ్ఞా పాలనమే
తనయుని కర్తవ్యముగుటఁ • దడయక నా యా
జ్ఞను నీవు దారపరిగ్రహ
మును నెఱవేర్పంగవలయు • మునికులతిలకా. 12

చ॥ పితృగురు శాసనంబులను • ప్రీతిమెయి న్శిరమందుఁ దాల్చి స
న్మతి నెఱవేర్చువాఁడె కడు • మాన్యుఁడు శిష్యుఁడు పుత్రకుండు పం
డితుఁ డతిపుణ్యవంతుఁడు వి • నిర్మలుఁ డట్లొనరింప లేనివాఁ
డతి దురితాత్ముఁ డాతని కి • హంబు పరంబును లేదు చూడఁగన్.

కం॥ గురువాక్యంబులఁ జేసిన
పురుషునకు లభించు సకల • పుణ్యములు ధరన్
వరియింపుమా మదాజ్ఞను
వరవర్ణిని నొకతె నీవు • భార్యామణిగా. 14

గీ॥ ఆశ్రమంబులలో గృహ • స్థాశ్రమంబె
పుణ్యధర్మమూలమ్ము స్త్రీ • పుత్రపౌత్ర
వర్ధమానమై భాసిల్లు • భవనపంక్తి
యరయ పూర్వతపఃఫలం • బగును కాదె. 15

గీ॥ కామ్య నిత్య నైమిత్తిక • కర్మము లతి
భక్తితో గేస్తు సల్పుచుఁ • బావనులగు
దేవతలఁ దన పితరులఁ • దృప్తిఁ జేసి
యైహికాముష్మికంబుల • నందుచుండు. 16

గీ॥ పృథ్వి నెవ్వఁడు లేస ధర్మ ♦ విధుల నెల్లఁ
బరమనిష్ఠాత్ముఁడై సరి ♦ పాలనంబు
సలుపు నాగృహమేధి యు ♦ శస్వి కీర్తి
ధనుఁ డతండె జీవన్ముక్తుఁ ♦ డనఁగఁబరగు. 17

గీ॥ పుణ్యపాప విమర్శన ♦ బుద్ధిఁ బొడి
స్వీయ ధర్మాచరణమును ♦ వీడ నెవఁడు
వాఁడు జీవితుండైన జీ ♦ వన్మృతుండని
యెన్నఁగొనఁ బడుచుండు టీ ♦ వెఱుఁగవె కొడుక. 18

ఆ॥ వె॥ కాన నేనొసంగెడి ♦ యానతిం గైకొని
తరుణి నొకతె నిపుడె ♦ ధర్మపత్ని
గా గ్రహించి సృష్టి ♦ కార్యంబునకు నీవు
మొదలిడంగవలయుఁ ♦ బుత్త్రవర్య!. 19

వ॥ అని పల్కిన యా శతానందుని వాక్యములకు వ్యథితాంతః
కరణుఁడై భీతచేతస్కుండై నారదుండు వినయంబుగ మధు
మృదూక్తులఁ దండ్రి కిట్లు ప్రత్యుత్తరమిచ్చెను. 20

—♦ నారదుఁడు విధివాక్యమునకుఁ బ్రత్యుత్తర మిచ్చుట ♦—

ఆ॥ వె॥ జనక సుతులమైన ♦ మనకిర్వురకు మున్ను
ఘోర వాగ్విరోధ ♦ కారణమున
హాని సంభవించె ♦ నపకీర్తికరమైన
శాపఫలము మనకు ♦ సంభవించె. 21

ఉ॥ నీదగు శాపహేతువున ♦ నే సురయోనికులానఁ బుట్టి యా
మీఁదట శూద్రిపట్టినయి ♦ మేనుధరించి ధరన్ జరించితిన్
నాదగు శాపకారణము ♦ నన్ భువనావళిలోన నీవు వా
ణీదయితా! యపూజ్యత గ ♦ ణించుట విస్మృతిఁ జెందినాడవే. 22

గీ॥ నాఁటి మనిష్ఠులగలరె యిట్టి • నాటకీయము
నిట్టి ఘోరాంగనిష్ఠనయము • హేతువగుట
తెలియ నగిన ! యోగీశ • కులు వచింతు
నయ్య యిట్టి ఘనాగిథసంబు • సద్గిగర్భ !. 23

సీ॥ శ్రీకృష్ణ పదయుగ • సేవాధనంబును
తనయున కొసఁగెడి • తండ్రితండ్రి
కృష్ణనామధ్యాన • కీర్తనామృతముల నెల్లఁ
గురుతోడ నేర్పెడి • గురుఁడు గురుఁడు
శ్రీరాధికానాథ • చింతనామృతమును
బంచి పెట్టెడు వాఁడు • బాంధవుండు
తను వెంటనే యుండి • కృష్ణలీలల నెల్ల
వినిపింపఁగలవాఁడె • ప్రియహితుండు

గీ॥ శైశవమునుండి శ్రీహరి • చరణభక్తి
యనెడి దివ్యామృతమును స్త • న్యమునఁ గలిపి
తనయున కొసంగి కృష్ణపా • దపదాబ్జ
దాస్యమునఁ జేర్పఁగాఁగల్గు • తల్లి తల్లి. 24

గీ॥ ఆత్మజుని హరిదివ్యపా • దాబ్జభక్తి
యను పథమునుండి తొలఁగించు • జనకుఁ డెట్టి
దుష్కృతంబులకైనఁ గు • తూహలమునఁ
బ్రోత్సహింపఁగలఁడు తన • పుత్త్రినపుడు. 25

ఆ॥ వె॥ ముక్తికాముఁడైన • పురుషున కిల దార
పరిగ్రహంబు దుఃఖ • కరము కాని
సుఖముకొఱకు కాదు • సుదతులు నిజభర్త
భక్తిముక్తుల కిల • భంగకరులు. 26

గీ॥ సాధ్వీ కులటా భోగ్య లనఁగ ♦ జగతిఁ గల్గు
పడఁతుకలు మూఁడు తెఱఁగులు ♦ వారిలోన
స్వార్థతత్పర లేగాని ♦ భక్తికెపుడు
పరమ పురుషార్థ మీఁజాలు ♦ వారు గారు. 27

గీ॥ ఐహికంబగు సౌఖ్యమ్ము ♦ నందఁదలఁచి
సంతతాధర్మ శీలయై ♦ సాధ్వి యెపుడు
ప్రాణనాథుని సేవింపఁ ♦ బూను గాని
సేవ సలుపదు నిష్కామ ♦ చిత్తయగుచు. 28

చ॥ సలలిత వస్త్రభోగములఁ ♦ జారుమనోహర రత్నభూషలన్
ఫలరస భక్ష్యసంతతుల ♦ వాంఛయొనర్చుచు మోహచిత్తయై
కలిత సురూపసంపదలఁ ♦ గాంతుని జేరి యసంగ భోగసం
చలితమనస్కయై రతుల ♦ సంతసమందును భోగ్య సర్వదా. 29

ఆ॥ వె॥ తాను కోరుకొనిన ♦ ధనభోగ విభవము
లెంతవఱకు జీవి ♦ తేశువలన
నందఁగల్గి యుండు ♦ నంతకాలము భోగ్య
ప్రాణనాథుని వశ ♦ వర్తినియగు. 30

కం॥ కులగౌరవ నాశనులై
కలుషిత చారిత్రలగుచుఁ ♦ గపటపు వలపుల్
చెలువుల యెడఁ బ్రకటించుచుఁ
గులటలు చరియించుచుందురు ♦ కువలయమందున్. 31

మ॥ మదనావేశితచిత్తయై పురుషసం ♦ పర్కంబె వాంఛించుచు
న్మదమొప్పారఁగ జారశేఖరుని సం ♦ భోగార్థమై కోరఁగా
మదిలోనెంచుచుఁ బ్రాణనాయకునిఁగా ♦ మన్నించి ప్రార్థించుచున్
మదిరం ద్రావు కపిక్రియ న్గులట సం ♦ చారంబుసల్పున్సదా. 32

ఉ॥ జారునిప్రీతికై మగని ♦ జంపుటకైనను నిశ్చయించు నా
శ్చారిణియైన యువతులు ♦ సంగతిఁగోరి నటించు మర్త్యుఁడీ
ధారుణి నిష్ఫలంబుగ వ్య ♦ ర్థమ్ముగ జీవితము న్హరించునో
సారసగంధ! ధాత్రి స్త్రీ ♦ జాతిని నెన్నఁడు విశ్వసించెడిన్. 33

గీ॥ పలుకఁ బలుచుందు రీగతి ♦ వనితలెల్ల
రధమ మధ్యమ యుత్తమ ♦ లను తెఱఁగుల
వారి మదిని గ్రహింప దై ♦ వంబుగాక
విబుధులైనను జాల రీ ♦ పృథ్విలోన. 34

గీ॥ బాకుమొనవంటిమెద తీర ♦ త్పద్మతుల్య
వదన మమృతసమంబులై ♦ మృదుల మధుర
ములగు వాక్ప్రయోగంబులు ♦ వలపుతోలుకు
సైగలఁ దెలంగుచుందురు ♦ చానలెపుడు. 35

చ॥ అవినయభూమి దోషముల ♦ కాకర మజ్ఞతకాలయంబు మో
హావిపుల సాహసాన్విత మ ♦ హోకుహారంబు కృతఘ్నతాపురం
బు విషమసంశయంబులకు ♦ మూలమురూపముగొన్న మాయ యీ
భువి రమణీస్వరూప మతి ♦ మోహదమై విలసిల్లు సర్వదా. 36

గీ॥ అతినిగూఢము వారి కా ♦ ర్యక్రమమ్ము
పరమదుర్జ్ఞేయములగు భా ♦ వమ్ములట్టి
కోమలుల హృదయములను ♦ గురుతెఱుంగ
గరళధరుఁడైన శక్తుఁడు ♦ కాఁడు తండ్రి!. 37

గీ॥ తెఱవలకుఁ బురుషునికన్న ♦ ద్విగుణమైన
భోజనము నాల్గురెట్లగు ♦ బుద్ధిబలము
కోపగుణము సాహసము ష ♦ డ్గుణము లగయ
కామ మెన్మిదిగుణములు ♦ కలిగియుంద్రు. 38

గీ॥ అట్టి రక్తమాంస మలము • త్రోలయునైన
నాసఁగొని సదా క్రీడించు • నట్టివాని
కమిత దుఃఖమె కాని సౌ • ఖ్యంబు నాస్తి
నిరత కష్టాకరము కాదె • సిగలెఁబు. 39

గీ॥ రోగ దారిద్ర్య వార్ధక్య • రూపములగు
హేతువులచేతఁ గాంతుఁ డ • నిష్టుఁ డైన
లోకనిందకు భయపడి • సాకఁగాని
పడఁతి ప్రేమతోఁ జూడ దా • భర్తనెపుడు. 40

గీ॥ సతుల సంయోగమునను దే • హంబు శోషిల్లఁగు
యశము నష్టమౌ పవలు మా • ట్లాడినయెడ
మాన ధన దేహ పౌరుష • హానికలుగు
నట్టి స్త్రీభోగమువలన • నెట్టిసుఖము ?. 41

గీ॥ సృష్టికర్తవైనట్టి నీ • చిత్తమునకుఁ
దెలియరానట్టి మర్మము • లెన్నియుండ
సర్వ మెఱిఁగియు సంసృతి • చక్రమందు
నన్ను బడఁద్రోయఁ జూచెదే • నళినగర్భ. 42

గీ॥ పంచపాది.

స్వర్గవాసికి నరకము • వచ్చినట్లు
అమృతపాయికి విషము ల • భ్యమయినట్లు
చక్రవర్తి భిక్షాటన • సల్పినట్లు
సారతరమగు మోక్షము • న్గోరు నాకు
ఘోర సంసారబంధంబు • కూడనగునె. 43

సీ॥ జ్ఞాన కర్మేంద్రియ • సంఘంబు లనియెడి
వెరపుఁ గల్గించెడి • వృశ్చికములు
విషయంబు లనియెడు • విషసర్ప గణములు
క్రోధకామము లను • క్రూరమృగము

లరయఁగ సుమకాంత • మునఁగ నహంకార
మను భయంకర గజ • గణము లోకట
దురభిమాన పిశాచ • నుద్గణంబు లనెడు
వనమృగంబుల • పంక్తి వెలయు

గీ॥ వాంఛ లను సారసేయుము • ల్పరిఢవిల్లు
ఘోర కాననతుల్య సం • సారమందు
సుఖమనఁగ నామమాత్రమై • శూన్యమగుట
హరిపదంబులె • గతికాదె • యబ్జగర్భ! 44

గీ॥ అమృతపానముఁజేసి మ • ద్యమును గోరి
నట్లు పాలుండు సంకరుఁ • డైన రీతి
"నేనుగను దిగి గార్దభ • మెక్కినట్లు"
తపసి కేటికి? భార్యతోఁ • ద గులుపాటు? 45

గీ॥ భక్తజనకల్ప తరువయి • పఱఁగు నీదు
పదములంటి ప్రార్థించెదఁ • బావనమగు
ముక్తిదంబగు శ్రీకృష్ణ • భక్తి నొసఁగి
ధన్యుఁ గావింపఁగాఁ గోర • ద న్నమహాత్మ!. 46

కం॥ అనిపలికి నారదుఁడు తన
జనకునకును మ్రొక్కి తపము • సలుపంగ నను
జ్ఞనుగోరి కృతాంజలియై
తనశిరమును వంచి భక్తి • తత్పరుఁడగుచున్. 47

—• చతురాననుని విచారము •—

కం॥ గమనోన్ముఖుఁడై యుండిన
కొమరుని మానీంద్రుఁ గాంచి • కూరిమి వెలయన్
కమలభవుం డాత్మజు వ
ద్దమునకుఁ జేర్చుకొని యధిక • సంతాపమునన్. 48

చ॥ కరములఁ బట్టి గాఢముగఁ • గౌఁగిటఁ జేర్చియు మాటిమాటికిన్
శిరమును ముద్దులాడి తన • చెంగట వసింపఁగఁ జేసి ప్రస్తుని
న్నురుతర శోకభాగమునఁ • గుందుచు నజ్ఞానమాన్కి మోహియై
కరమనురాగ ముప్పతిలఁ • గా నిటువల్కె విచారమగ్నుఁడై. 49

ఆ. వె॥ తండ్రిమాట వినని • తనయులు కనువిచా
రము నొసంగుదురు ధ • రాతలమునఁ
గాన నట్టివారిఁ • గలసియుండుటకన్న
బుద్ధిమాంద్యమొండు • పుడమిలేదు. 50

గీ. నాడు నీవలె సనక స • నందనాది
సుతులు నల్వురు నాడు నా • నతి నెదిర్చి
తపము సల్పఁగఁ జనిన వృ • త్తాంతమెల్ల
విదితమే కద! నీదగు • హృదయమునకు. 51

గీ॥ మీర లీరీతి నాయాజ్ఞ • మీరి సృష్టి
కార్యమును విడనాడి ని • ష్కామబుద్ధి
తపమునలుప నేగిన నింత • విపులకార్య
భార మేనేల వహియింప • వలయు? చెప్పుమ. 52

ఆ. వె॥ చనుము నీవు తపము • సలుపఁగ గోలో
మునకుఁబోయి సర్వ • మును మహాత్ముఁ
డైన కృష్ణునెదుట • నంతయు వివరించి
తెలిసికొనెదఁ జేయఁ • గలిగినపని. 53

వ॥ మరీచి, భృగు, క్రతు, రుచిర, కర్దమాది పుత్త్రులందరును
నీమాత్రము తత్త్వవిజ్ఞానులు కాకుండుటంజేసియే దారసంగ్ర
హణంబొనర్చి సంసార ధర్మావలంబులై మదీయ సృష్టిక్రియా
కలాపంబునకుఁ దోడ్పడుచుండిరా? ఏల యీ యనాలోచనము!
చతుర్వర్గఫలప్రదమై పారంపర్యక్రమమై వేదోక్తమైన శుభ
వాక్యము నొకదానిం జెల్పెద నాలింపుము. 54

గీ॥ వేదవిహితమై మునిజనా • మోదితములగు
పరమధర్మాది పురుషార్థ • ఫలము నెల్లఁ
బండితులు తమమదిలోన • వాంఛగొందు
రవనిలో "ననుభోక్తవ్య" • మగుటవలన. 55

కం॥ ఆదిని నుపనీతుండై
భూదేవసుతుండు ధర్మ • మూలంబగునా
వేదాధ్యయన మొనర్చి ప్రి
మోదంబున గురుని దృప్తిఁ • బూజింపవలెన్. 56

చ॥ తదుపరి సత్కులోద్భవను • ధర్మవతి న్సుగుణానురాగసం
పదలఁ జెలంగు సాధ్విని స్వ • భావవిశుద్ధను భర్తృసేవఁ బెం
పొదవఁగ సల్పఁగల్గు సతి • నుత్సుకుఁడై సతిగాఁ గ్రహించి తా
సదమలమానసుం డగుచు • శ్రద్ధనుగర్మలఁ జేయుటొప్పగున్. 57

గీ॥ అరయ సత్కులమందుఁ బా • పాత్మురాలు
జననమందుటనఁ గడు న • సంభవంబు
కాదె "పద్మరాగమణుల • గాజురాయి
పుట్టు టేగతిఁ గల్గు"నో • పుత్త్రి! చెపుమ. 58

ఆ॥ వె॥ ధరణి నేనెలంత • తండ్రిదోషంబున
దుష్కులమునఁ బుట్టి • దుర్వినీత
యగునొ యామె దుష్ట • యై సర్వవిధముల
స్వైరవృత్తికలిగి • సంచరించు. 59

చ॥ పతి గుణహీనుఁడైనను స్వ • భావముచే పతిదుష్టుఁడైన నా
సతి కడు సాధ్వియైనఁ దన • స్వామిని గొల్చును దైవబుద్ధితో
పతి సుగుణాఢ్యుఁడై సుజన • వందితుఁడైనను వానిభార్య యీ
క్షితిఁ గులటాఖ్య నందు నెడ • సేవలొనర్పక తిట్టు సర్వదా. 60

శా॥ సద్వంశంబునఁ బుట్టినట్టి సతి నా ♦ త్స్వాహాప్రియున్నంబులన్
విద్వాంసుండగు సాధుసంగ్రహధన ♦ స్వామిత్వముఁ గావించి తా
నుద్వాహం బొనరించుకోవలయు నీ ♦ సద్బ్రాహ్మణ్యముఁ గావించి పు
ణ్యద్వారంబునఁ జేర్పఁగావలయు నీ ♦ త్యాగస్మార్త పూర్వులన్॥ 6

గీ॥ నీకు వేదాధ్యయనమును ♦ నేర్పియున్న
గురుఁడ నగుట సన్నిధియై నేఁ ♦ గోరుచుంటిఁ
గావునఁ ద్వదీయ దారసం ♦ గ్రహణ మనెడి
యుక్త గురుదక్షిణ నొసంగు ♦ మా కుమార! 62

ఆ॥ వె॥ నీదుపూర్వపత్ని ♦ నిర్మలచారిత్రి
మానవతి గుణాఢ్య ♦ మంగళాంగి
శీలవంతురాలు ♦ మాలావతిని నీదు
పత్నిగా గ్రహింప ♦ వలయుఁ బుత్ర! 63

మ॥ మనువంశోద్భవుఁడైన సృంజయుని ధా ♦ మంబందు జన్మించి యా
వనితారత్నము రత్నమాల యనఁగా ♦ వర్తిల్లుచున్నమ్మదిన్
నినుఁ బెండ్లాడఁగ నిశ్చయించి తపము ♦ న్దీవ్రంబుగాఁ జేయుచుం
డినవృత్తాంతము జ్ఞానదృక్కులను గంటి న్గాన నీవిప్పుడే, 64

గీ॥ నీకొఱకుగా జనించిన ♦ నీరజాక్షి
స్వాత్మపత్నిగ గ్రహియించి ♦ యఖిలధర్మ
నిష్ఠ జరుపుచు సంతాన ♦ నియతిఁగాంచి
నాకుఁ దోడ్పాటుసల్పుట ♦ నీకు శుభము. 65

చ॥ తొలుత గృహస్థధర్మములఁ ♦ దోరపుభక్తి నొనర్చి మీఁదటన్
గలికినిగూడి కానఁజని ♦ కామముఁజంపి జితేంద్రియత్వము
న్గలిగి తపస్వియై హరిని ♦ గానముసల్పుచు బ్రహ్మవేత్తయై
తొలఁగుట ముక్తమార్గము సుమీ యని చాటుచునుండె వేదముల్.

గీ॥ ఉర్వి వానప్రస్థము స్నిష్ణ ♦ వర్త్తములకుఁ
బరమతపమున నిగమము ♦ లెప్పలుకుచుంట
నీవు గృహమేధివై యుట ♦ నిల్చి భక్తిఁ
కృష్ణపాదాబ్జసేవను సల్పు ♦ మిచ్ఛతీరు. 67

కం॥ వెలుపల లోపల నంతట
నలినాక్షునిజూచు మునిగి ♦ రంబుల కేలా
నిలలోఁదపమునొనర్పఁగ
ఫలరూపుఁడు కృష్ణుఁడెదుట ♦ భాసిలుచుండన్, 68

కం॥ హరిబాహ్యాభ్యంతరముల
నరసి కనఁగ శక్తిలేని ♦ యంధున కేలా
ధరలోఁ దపము నొనర్పఁగ
హరిహర తాదాత్మ్యము మది ♦ నమరగ యున్నన్ ॥ 69

గీ॥ శ్రీరమానాథ పదయుగ ♦ సేవయొకటి
పరమతపమాట వత్స! య ♦ ద్వచనమునను
శ్రీఘ్రమే వివాహితుఁడవై ♦ చిత్తమలర
సరసిజాక్షుని భజనంబు ♦ సల్పుమయ్య ॥ 70

గీ॥ పూర్ణచంద్రాస్యతోడ సం ♦ భోగమునఁగ
స్వర్గభోగతుల్యంబని ♦ పల్కుచుంద్రు
కాన గృహివయి సకలసౌ ♦ ఖ్యములఁదేలి
పరమ పురుషార్థఫలమును ♦ బడయుమింక ॥ 71

ఆ॥ వె॥ పరమసాధ్వియైన ♦ భార్య నాథునకిల
సకలసౌఖ్యముల నొ♦సంగుఁగాన
ముక్తికాము లెపుడు ♦ ముగుదలవరియింప
నాత్మఁగోరుచుందు ♦ రనవరతము॥ 72

గీ॥ భర్తచేఁ దాను ప్రేమింపఁ • బడనుగాక
భార్య ప్రియురాలగుచునుగాదఁ • బతికి నెపుడు
సత్సుతులఁ గనుటయె ప్రియమా • జనముకిలను
యగుట సతికన్న తనయుఁడే • యధిక ప్రియుఁడు ॥ 73

కం॥ తనయునిబోలిన బంధువు
తనయునికన్నను ప్రియుండు • ధరణిని గలఁడే
తనయా! వినుమా! యీసుతుఁ
గని యీఁగల తన్వి సతి • గాఁ గావలదే! 74

కం॥ సతియే యిహపరములకును
గతియగుఁ బురుషులకు సకల • కాలములందున్
క్షితిలోనఁ బతివ్రతలగు
సతులకు ముమ్మూర్తులైనఁ • జాలరుతనయా!. 75

కం॥ జనకునిస్వర్గసుఖమునకుఁ
దనయుఁడె కారణుఁడు మరియుఁ • దండ్రిజగానన్
మనమున వాంఛించుచుఁ బు
త్త్రినివలనఁ బరాజయమును • తుష్టినిబొందున్. 76

గీ॥ అట్టి తనయు నీఁజాలు భార్యనుగ్రహించి
గేస్తువై హరినామసం • కీర్తనంబు
ననయ మొనరించుచునుమదీ • యమగు సృష్టి
కీవు తోడ్పాటుఁగావింప • నెంచుమయ్య. 77

గీ॥ తనయునకు ద్వితీయాశ్రమ • ఘనతనెల్ల
నీవిధంబున బోధింప • హృదయమందు
వ్యాకులంబు జనింప జ్ఞా • నాధికుఁగగు
నారదుఁడు ధాతతో ననె • ధీరుఁడగుచు. 78

—♦ నారదుఁడు బ్రహ్మను సమాధాన పరచుట ♦—

మ॥ నిగమార్గంబు లెఱింగియుండియుఁగటా ♦ నీవీ యసన్మార్గమున్
దగునా చూపఁగ నీకుమారకునకు ♦ స్వర్మస్వరూపుండవై
జగముల్ సృష్టిగొనగ్చు తండ్రివి త్వదా ♦ జ్ఞస్మరుపాపంబిటు
ల్నగతుల్యంబుగ నా శిరాన నిడదే? ♦ న్యాయంబుగాఁదోఁచనే॥ 79

మ॥ నళినీపత్త్రి జలంబుభాతిఁ గడుచాం ♦ చల్యంబుతో నెప్పుడు
న్విలసిల్లున్నద! జీవితంబిలను భా ♦ వింపంగ ముల్లోకము
జలరేఖావళిరీతి మిథ్యగద ని ♦ స్సారంబు సంసార మా
జలజాతోద్భవ! నీ వెఱింగియును న ♦ న్యాసింపఁగాఁజూచెదే॥ 80

గీ॥ అతిభయంకరమైన భ ♦ వార్ణవమున
నెవరుతండ్రి మఱి పుత్త్రుఁడో ♦ యెఱుఁగపడదు
ఎవనికర్మమె వానికి ♦ హితసుతగతిఁ
బరగుచుండుట సత్యంబు ♦ ధరణిలోన॥ 81

కం॥ తనధనము గృహమునను, హిత
జనములు బాంధవగణము శ్మ ♦ శానమువఱకే,
తనసుకృత దుష్కృతంబులు
తనవెంటనె వచ్చుననుట ♦ తథ్యము కాదే॥ 82

గీ॥ తాన శిష్యునిచేత సు ♦ కర్మములను
గోరి చేయించువాఁడె స ♦ ద్గురువరుండు
తనకుమారునిచేత స ♦ త్కార్యములను
బూని చేయించు తండ్రియే ♦ పుణ్యతముఁడు॥ 83

వ॥ నారదుండిట్లు వినయంబుగదుర నాత్మసంకల్పంబును బితామహు
నకు నివేదించినవాఁడై శాంతవాక్యంబుల నతని నంగీకరింపఁ
జేయు తలంపున విధిచరణద్వయంబునకుఁ బ్రణామంబొనరించి
భక్తితత్పరుఁడై మధురవచనంబుల నిట్లనియె. 84

గీ॥ తండ్రి! కోపగింపకుమా నా ♦ తప్పుసైచి
తెలియఁబల్కితిఁ గాని నే ♦ నిక్కముగను
నమ్మును జపదానము భావము ♦ నాకు లేదు
నిశ్చయించితిఁ గర్తవ్య ♦ నిర్ణయమును ॥

గీ॥ కలదు తుదివిన్నపంబొకం ♦ డనఘ బ్రహ్మ!
ఆలకింపుము లోకులెల్ల ♦ నామహాత్ముఁ
డైన నారాయణమహర్షి ♦ యాశ్రమమును
జేరి యానందమయమూర్తి ద ♦ ర్శింపఁ దలఁతు ॥

ఆ॥ పిదప నతనివలన ♦ వినఁదలంచితిని గన్న
విమల ధర్మములను ♦ వీనులలర
తత్కథామృతమును ♦ దనివితీరఁగఁ గ్రోలి
చెలియనొత్తఁ బండ్లఁ ♦ జేసికొనెద.

కం॥ అనిపల్కు నారదునిపై
యనిమిషకోటులు విరాన ♦ నలఁగుల వాన
సన్మనమలరఁగఁ గురిపించిరి
జనకుఁడు పరమేష్ఠి మిగుల ♦ సంతసమందెన్.

గీ॥ నారదుఁడు వేదవిద్యావి ♦ శారదుండు
బ్రహ్మ వదనపద్మముఁ గాంచి ♦ పలికెనిటులు
హృదయవాంఛితమైన శ్రీ ♦ కృష్ణమంత్ర
ము నుపదేశం బొసంగుమా ♦ యనఘ! నాకు.

గీ॥ పరమశుభదంబు తద్గుణ ♦ వర్ణనంబు
మోక్షసామ్రాజ్య సంధాన ♦ మూలకంబు
కృష్ణపావననామసం ♦ కీర్తనంబు
తండ్రి! నాకట్టి కృష్ణమం ♦ త్రమునొసఁగుము.

కం॥ నారాయణముని బ్రోల్చిన
సారము విని పిదప నీదు ♦ సంతసమునకై
దారపరిగ్రహణంబును
సారసభవ! చేయు నెపుడు ♦ సంశయ మేలా? 91

ఆ॥ వె॥ ఎట్టికార్యమైన ♦ నహ్నిదయంబు స్వచ్ఛమై
సంశయంబులన్ని ♦ సమసినపుడె
పూర్ణయత్నమూని ♦ పురుషుండు కార్యముల్
జితమనస్కుఁడై ♦ చేయఁగలుగు. 92

—♦ బ్రహ్మదేవుఁడు నారదుని కైలాసమునకుఁ బొమ్మనుట ♦—

మత్తకోకిల.

నారదుం డిప్పుడన్న సద్వచ ♦ నంబులన్విని సంతసం
బారఁగాఁ బరమేష్ఠి పుత్త్రుని ♦ యాస్యము న్వరికించుచున్
సారవంతములైన పల్కులు ♦ స్వాంతముల్లసిలంగ సో
దారుఁడై వచియించె నిగతి ♦ ధర్మపద్ధతిఁ జూపుచున్. 93

ఆ॥ వె॥ తగినభర్త తగిన ♦ ధర్మపత్ని తగిన
గురుఁడు దొరుకుటరిది ♦ ధరణిలోన
పూర్వజన్మసుకృత ♦ పుణ్యమున లభించుఁ
గాని, కోరినంతఁ గలుగఁబోదు॥ 94

ఆ॥ వె॥ కన్నతండ్రికన్నఁ ♦ గాచు విభునికన్న
యతులకన్న భిన్నుఁ ♦ డైనపుణ్య
ధ్యాననిష్ఠు నొకని ♦ యాచార్యునిఁగ నెంచి
పరమమంత్రములను ♦ బడయవలయు॥ 95

చ॥ పరముఁడు పాత్రిక్తనుంకు సుర ♦ వంద్యుఁడు లోకగురుండు శ్రీమహే
శ్వరుఁడు మహానుభావుఁడు శి ♦ తపద్రుఁడు ఆద్యుఁడు భక్తలోకశం
కరుఁడు గిరీశుఁడే గురుఁడు ♦ కాదగువాఁడనినిశ్చయించి నీ
వరుగుము మంత్రదీక్షఁ గొన ♦ నారజతాచలవాసుచెంతకున్॥ 96

ఆ॥ వె॥ శివుఁడు శివకరుండు ♦ శ్రితపాపజాలంబు
శాంతమూర్తి యచల ♦ బాధపుండు
జ్ఞానులకు గురుండు ♦ శంకరస్వామి గా
నిచ్చుఁగాక నీక ♦ భీష్టములను ॥ 97

ఆ॥ వె॥ శివునివలన మంత్ర ♦ సిద్ధినిబొంది నా
రాయణాశ్రమమున ♦ కరిగి సకల
విషయముల నెఱింగి ♦ వేగమే నాలోక
మునకుఁ జేరరమ్ము ♦ పుత్త్రవర్య ! 98

గీ॥ అనిపలికి విధి విరమించి ♦ నంత మౌని
వర్యుఁడౌ నారదుఁడు కడు ♦ భక్తితోడఁ
దండ్రి పదయుగమునకు వం ♦ దనము సల్పి
చనియె శివలోకమునకు ను ♦ త్సాహ మెసఁగ 99

ఆశ్వాసాంతము

సుగంధివృత్తము.
శ్రీమహీసుతా కరాబ్జ ♦ సేవితాంఘ్రిపంకజా !
కామకోటి సుందరాంగ ! ♦ కాలకంఠపూజితా !
కామవైరి భీమచాప ♦ ఖండనా ! రఘూత్తమా !
రామచంద్ర ! శ్రీప్రసన్న ♦ రాఘవా ! పరాత్పరా ! 100

గద్య॥ ఇది శ్రీరామచంద్ర వరప్రసాద లబ్ధకవితాభాగధేయ
కేతవరపువంశ పయఃపారావార రాకాసుధాకర
శ్రీ లక్ష్మీనృసింహ గురుపుత్త్ర రామకృష్ణ
నామధేయ ప్రణీతంబైన
"భక్త నారదీయ"
మను గద్యపద్యాత్మక
కావ్యమునందుఁ
జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ సీతావల్లభాయ నమః.

భక్తనారదీయము

పంచమాశ్వాసము

కం॥ శ్రీకంఠార్చితరూపా!
శోకాపహా! రత్నహార ♦ శోభితదేహా!
పాకారివినుత పదయుగ!
శ్రీకర! లోకాభిరామ! ♦ శ్రీరఘురామా! 1

వ॥ దేవా! అవధరింపుము. 2

గీ॥ శౌనకాదులతోడ నా ♦ సౌతి భక్త
వర్యుఁడైన నారదుని యూ ♦ వలిచరిత్రఁ
బరమసంతోష పూరిత ♦ స్వాంతుఁడగుచుఁ
బలుకఁదొడఁగెను భక్తిభా ♦ వంబుగదుర. 3

♦ నారదుండు తండ్రియాజ్ఞచే శ్రీకృష్ణ మంత్రోపదేశమునకై శివుని కడ కేగుట ♦

కం॥ క్షణకాలములో నారద
మునివరుఁ డేగెను బిరాన ♦ భూతేశగృహం
బున కతిమోదాన్వితుఁడై
మనసారఁగఁ గృష్ణ దివ్య ♦ మంత్రము నడుగన్. 4

సీ॥ ధ్రువమండలముకన్న ♦ దూరంబు నూర్ధ్వంబు
రత్నౌఘ నిర్మాణ ♦ రాజితంబు
వివిధమందిర సమ ♦ న్విత మతిపూజ్యంబు
మునియోగిగణపరి ♦ పూరితంబు

గరుడ గంధర్వ కి • న్నర సాధ్య సిద్ధతా
సంసేవ్యమాన స • ంబంధితంబు
మాంగల్య నైర్మల్య • సిద్ధక్షేత్రగిరి వ
సోపాన సాధనం • సోపాంగలితము

గీ॥ ప్రమథభూతగణాది సి • ద్ధాశ్రితంబు
కల్ప పున్నాగ వట దేవ • కాంచనాగ
తరుసమేతంబు కైలాస • గిరివరస్థ
శంకరాగార మున్నప్ప • సౌఖ్యదంబు

గీ॥ ఆర్తిరోగభయాది సం • హారకమయి
కల్పతరు కామధేను సం • కలితమగుచు
నెన్న భువనత్రయముకన్న • మిన్నయైన
శంభులోకంబుఁజేరి పి • న్నయముఁజెందు ॥

సీ॥ శివుని శాంతు ననంతు • శివదాయకుని భూత
నాథు నక్షయునిఁ బి • నాకహస్తు
సిద్ధేశ్వరుని చంద్ర • శేఖరు నీశాను
భవరోగనాశను • భక్తవరదు
భుజగేంద్రహారాది • భూషిత దేహుని
భస్మలిప్తాంగుని • భవవిహీతుని
సిద్ధయోగాసనా • సీనుని శ్రీకృష్ణ
నామజపంబు నొ • నర్చువాని

గీ॥ కాలకాలు మృత్యుంజయు • నీలకంఠు
నచలజాధీశుఁగని పుల • కాంకితుఁడయి
ఫాలమును నేలఁగీలించి • భక్తిముక్తి
నిటలమున నంజలిని గూర్చి • నిలువనపుడు ॥

సీ॥ ప్రవిమల కాషాయ • వస్త్రయుగ్మ ధృతి
మా కోమలాంగము గదే • యంబువాని
మెఱపు తీగెలఁ గేరు • నుంచి కానిల్లిడి
జటలనూత్న నెత్తి జటా • పటలివాని
ఘనసుశోభాస్పద • ... జూపి తనర్చుచు
సహజామృతభక్తి రసం • బంబువాని
చంద్రకాంతుల్యమౌ • సాంద్రమౌ మేల్పిల్లు
భస్మాంగరాగ శ్రీ • పంబువాని

గీ॥ కరయుగంబున వల్లకి • గలుగువాని
నోటఁ గృష్ణనామంబును • నుడువువాని
తులసిమాలలు గల యురః • స్థలమువాని
సతతబ్రహ్మవిచారణ • సలుపువాని ॥ 8

ఆ॥వె॥ వేదవిద్వరిష్ఠు • విమల గానవినోదుఁ
దాపసేంద్రు నార • దమునివరుని
సాంబశివుఁడు భవుఁడు • సకలలోకగురుండు
శంకరుండు సంత • సమునఁ గాంచి. 9

చ॥ ప్రముదిత మానసుండగుచు • భక్తవరేణ్యుని మౌనిచంద్రు సం
భ్రమమునఁ గౌఁగలించి తన • పాణి శిరంబుననుంచి చెంత నా
విమలతపోధనాగ్రణిని • వేడుకమీఱ వసింపఁజేసి యా
గమన ప్రయోజనం బడుగఁ • గామవిరోధునిగాంచి నమ్రుఁడై. 10

గీ॥ నిలువఁబడి నమస్కృతిఁజేసి • నీలకంఠు
సదయహృదయాంతరంగుని • మదనదమను
శ్రుతివిహితములౌ శ్రీరుద్ర • సూక్తములను
ప్రస్తుతులఁజేసి వాఙ్మహా • ర్ఘ్యమునఁజేరి. 11

కం॥ హృదయగత నాదాంఘ్రితంబును
విదితంబొనరించి పల్క • వృషవాహనుతో
సదయాత్మ ! కృష్ణమంత్రము
ముదమున నాకొసఁగుమయ్య • భర్గా గ్నేందుదృగా !. 12

గీ॥ ధ్యాన మాలా కవచయుక్త • మైనకృష్ణ
మంత్రము నుపదేశింపవే యు • మా మహేశ !
నీవలన నేను కృష్ణపూ • జానిధాన
మెఱుఁగఁగోరితిఁ దెల్పవే • కరుణతోడ. 13

వ॥ అనివిన్నవింపఁ బరమశివుండు సంతోషాంతరంగుండై. 14

ఉ॥ నారదు కోర్కెలన్నియుఁ బి • నాకధరుండు ప్రియంబున న్ద్రి సం
సారలతాలవిత్రమును • శాంతిసుఖాస్పదతత్త్వసారమున్
భూరి మహాతపోబల వి • భూషిత తాపస చింతనీయ ని
స్సార త్రివర్గయుక్తపరి • వర్గముఁ దెల్పెను జ్ఞానసాధ్యమున్. 15

—• నారదునకు శివుఁడు శ్రీకృష్ణమంత్రము నుపదేశించుట •—

వ॥ పరమేశ్వరుఁడారీతిగ నారదుని మొదట నిరుపాసింపఁగోరిన శ్రీ
కృష్ణుఁడు ప్రణవస్వరూపుఁడే సుమాయని తెల్పుటకై యనఁదిమా
త్రాపరివృతంబును, త్రిమూర్త్యాత్మకంబును, అద్వయంబును,
యోగీశ్వరధ్యేయంబునగు నోంకారము నుచ్చరించి 16

కం॥ ఇరువదిరెండక్షరముల
హరిమంత్రము నొసఁగెనపుడు • న్యాసయుతముగాఁ
బరమానుగ్రహమున ముని
వరునకు శంకరుఁడు పరమ • వాత్సల్యమునన్ 17

గీ॥ ధ్యానమును కవచమును మం • త్రమును తెల్పి
స్తోత్రపూజావిధులను సం • తుష్టమతిని
బోధనముఁజేసె నావేళ • మునివరునకు
శంకరుఁడు భక్తలోకవ • శంకరుండు ॥ 18

వ॥ పరమేశ్వరుఁడావిధంబున నారదునకు "ఓమ్‌నమోభగవతే రాస మండలేశ్వరాయ గోపాలకృష్ణాయ స్వాహా" అను శ్రీకృష్ణద్వా వింశత్యక్షరమహామంత్రమును బ్రణవయుక్తంబుగ సాంప్ర దాయసిద్ధముగ నుపదేశించెను 19

ఆ॥ వె॥ భవునివలన మౌని ♦ పరమగోప్యములైన
కృష్ణమంత్రనామ ♦ కీర్తనాది
సంగతులనెఱింగి ♦ సంపూర్ణకాముఁడై
వందనములసల్పి ♦ పలికె నిటుల ॥ 20

గీ॥ భక్తియనునేమి? దాని ప్ర ♦ భావమేమి?
యెట్టివాని నాచార్యుఁగా ♦ నెన్నవలెనొ?
గురువుకడ మంత్రదీక్షను ♦ గొనుటవలనఁ
గలుగులాభంబుఁదెల్పవే? ♦ గరళకంఠ! 21

కం॥ అని తన్నడిగిన నారద
మునివరునకు సాంబశివుఁడు ♦ మోక్షదమగు భ
క్తినిగూర్చిపల్కె జగముల
కును కల్యాణంబుకలుగు ♦ కోరికతోడన్ ॥ 22

—♦ శివుఁడు మునికి భక్తిస్వరూపమును బోధించుట ♦—

గీ॥ మహిని మోక్షేచ్ఛకల మహా ♦ మహులకెల్ల
భక్తిభావనఁబొందుచే ♦ బలకరమగు
సాధనము కాన నెల్లరీ ♦ శ్వరునియందు
చిత్తమును సదా లగ్నంబుఁ ♦ జేయుటొప్పు ॥ 23

గీ॥ స్వస్వరూపానుసంధాన ♦ సాధనంబె
భక్తికినిదోవ యనుచును ♦ బల్కుచుండ్రు
ప్రాజ్ఞు లట్టినిర్వచనముల్ ♦ శ్రద్ధతోడ
నాలకింపుము మౌనిక ♦ లాగ్రగణ్య! 24

సీ॥ పూజ్యుల ననురాగ • బుద్ధిఁగాంచుట "భక్తి"
యని నిర్వచించెను • వ్యాసమౌని
హరికథలందు మ • హాసక్తియే "భక్తి"
యని పలికెను గర్గ • మునివరుండు
స్వాత్మస్వరూపము • దాసక్తియే "భక్తి"
యనుచును శాండిల్య • ముని వచించె
మత్ప్రీతిగా స్వధ • ర్మములఁ జేయుట "భక్తి"
యని కృష్ణపథుఁడు తా • నని యమున్న.

గీ॥ వేయియేటికి? యొక మాట • వినఁగదయ్య!
అన్యసంపర్క శూన్యమై • యమలమైన
చిత్తవృత్తితో హరిసేవఁ • జేయుఁగాక
ముక్తిసాధనమైన "స • ద్భక్తిధనము." 25

కం॥ హరియం దనన్యమమతయు
పరమప్రేమాస్పదముగు • భక్తియటంచున్
స్థిర నిర్వచనమొనర్చిరి
కరుణామయులైన మౌని • గణములు ఘనతన్. 26

—• భక్తలక్షణము •—

సీ॥ నిగమచోదిత ధర్మ • నిష్ఠాగరిష్ఠుఁడై
కులనియమంబులఁ • గోలుపోక
పెద్దలయెడ శ్రద్ధ • పిన్నలయెడఁ బ్రేమ
పేదలయెడ జాలి • విడువకుండ
అతిథి పూజలయెడ • నలసుఁడు కాకుండ
సర్వసమత్వమున్ • జారనీక
సర్వపదార్థము • లసర్వభూతంబులు
దైవరూపములను • దలఁపుకలిగి

గీ॥ కృష్ణలీలావిలాస సం • కీర్తనమునఁ
దన్మయతఁ గాంచి సర్వాత్మ • గనబుద్ధి
కలిగి శ్రీకృష్ణసన్నిధా • కాంక్షియగుచు
భజన సల్పుచునుండును • భక్తుఁడెపుడు. 27

గీ॥ పాటఁ బాడినఁ గృష్ణుని • పాటఁ బాడు
నాటలాడిన శ్రీహరి • యాటలాడు
వినినచోఁ గృష్ణకథలనే • వినుచునుండు
నడిగినను గృష్ణనామమే • నుడువుచుండు. 28

సీ॥ స్నాన సంధ్యాద్యనుష్ఠానాది కర్మముల్
శౌర్యర్పణముగఁ జేయుచు • సలుపుచుండు
హరిదివ్యమంత్ర జ • పానందచిత్తుఁడై
వేదశాస్త్రముల మదిఁ • దలఁపఁడెపుడు
వీలున్నయపుడెల్ల • విషయంబులను వీడి
నామసంకీర్తనా • నందుఁడగును
ప్రాణికోటుల నెల్లఁ • బరమేశ్వరస్వరూ
పములంచుఁ దలఁచి ద్వే • షములు విడుచు

గీ॥ కమలలోచన సుందరా • కారదివ్య
దర్శనాపేక్షఁ జిత్తసం • తాపమందు
భక్తవర్యుఁడు కృష్ణసే • వలకుఁ జిక్కి
ముక్తినైన వాంఛింపఁడు • పుడమినలేఁడు ॥ 29

గీ॥ దేవదేవుని ప్రేమను • భావమందు
వాంఛఁ జేసిన భక్తుఁడీ • వసుధలోన
వివిధ విషయంబులకుఁ గడు • విసిగికొనుచు
హేయములనుచు మదినెంచి • రోయుచుండు ॥ 30

సీ॥ కన్నతండ్రి యటంచు ♦ గౌరవించుచునుండు
గురుమూర్తి యంచును ♦ గరిమ నొప్పు
అన్నగారని యెంచి ♦ మన్నించి సేవించు
కులవృద్ధుఁడనుచు నే ♦ వేళను గొలుచు
కొమరుఁడటంచును ♦ గారవిమఁ బోషించుఁ
పాలించు రాజని ♦ భయము నొందు
ఆత్మబంధువనుచు ♦ నాదరమ్మును జూపుఁ
బూజ్యదైవంబని ♦ పూజసల్పు

గీ॥ నివ్విధమ్మున సద్భక్తుఁ ♦ డెల్లగతులఁ
దనకుఁగల సర్వభావంబు ♦ లను రమేశు
పాదపద్మార్చనమున క ♦ ర్పణ మొనర్చి
తనదు ప్రేమైకనిధి యని ♦ తలఁచుచుండు ॥ 31

—♦ భక్తియనఁ బరమప్రేమ యని చెప్పుచు నిరూపించుట ♦—

కం॥ తనయులు బంధులు జననీ
జనకులు సోదరులు మిత్ర ♦ సంఘమును సదా
తనయిష్టదైవమనుచును
మనమునఁ దలపోసి భక్తి ♦ మయుఁడై కొల్చున్. 32

వ॥ దానం జేసియే "భక్తి" యనఁ బరమేశ్వరునియందుఁ గలఁ పరమ ప్రేమ, యని నిశ్చయింప వలయును. ఆ ప్రేమయే యవిచ్ఛిన్నమైన, సర్వరససర్వభావాతీతమైన, పరబ్రహ్మనిర్భూతయగు దివ్యకళ యనియుఁ బ్రకృతియనియు నానందరూపిణియనియుఁ జెప్పఁబడుచున్నది. మరియు నాప్రేమ స్థితప్రజ్ఞులగు సాధకుల నాశ్రయించి వారికిఁ బరమేశ్వరైక్యానుసంధానముఁ గల్గించుచున్నది. 33

సీ॥ ప్రాణివర్గములు నీ ♦ త్యాగసన్నిధిని జేర్చు
గాలక్ష్మాన స్తోత్ర ♦ సంపత్తి "ప్రేమ"
నరుల చిత్తంబుల ♦ నగ మేళవించగల్గు
ఘనతరమగు రసాయనము "ప్రేమ"
ఈశ్వరమాహాత్మ్య ♦ మెల్లజూపించి మను
ష్యుల దయంత్రిన ధర ♦ వెలయు "ప్రేమ"
సద్భక్తులకు దైవ ♦ సందేశ మిచ్చు దూ
రత్రివర్ణకయంత్రింబు "ప్రేమ"

గీ॥ దైవ లీలాస్వరూపమై ♦ తనరు "ప్రేమ"
అట్టి ప్రేమమయుండు పర♦మాత్ముడగుట
జగతిలో "ప్రేమభక్తియే" ♦ సాధనునకు
దైవసాన్నిధ్యమొసగుద ♦ ధ్యంబుసుమ్మ. 34

గీ॥ తనయులను గాంచజాలని ♦ తరుణిభవము
దేవతాపిగ్రహములేని ♦ దేవగృహము
భక్తిశూన్యమౌ జన్మంబు ♦ వసుధలోన
వ్యర్థమగుగాని సార్థక్య ♦ మందదెపుడు. 35

గీ॥ ఆస్యమీశ్వరనామస ♦ హస్రపఠన
మాత్రమునఁ బవిత్రంబగు ♦ మానవులకు
తనువు భాగీరథీ స్నాన♦మునను, భవము
దైవభక్తివలన ధన్య♦తనువహించు 36

ఉ॥ వేదపురాణ శాస్త్రముల ♦ విప్రజనంబుల భక్తసంఘమున్
సాదరబుద్ధి గౌరవము ♦ సల్పక నిందనొనర్చు దుష్టుఁడీ
మేదిని గష్టజీవియయి ♦ మిక్కిలి దుఃఖమునంది చచ్చి వి
ష్టాదమొనర్చుచుండును భ♦యంకర రౌరవమందు సర్వదా॥ 37

గీ॥ జగతి నెవ్వఁడు తన మన ♦ స్సామజమును
భక్తిరూపాంకుశంబున ♦ వశముఁ జేసి
కొనఁగఁజాలునో యాతఁడే ♦ సుజనుఁడు మనుజుఁ
పాపరహితుఁడై ముక్తిని ♦ బడయఁగలఁడు ॥ 38

ఆ॥ వె॥ కపిలగోవు, గీత, ♦ గంగ, భక్తసంగము,
విష్ణుభజన మొకటి ♦ పృథ్వి నెన్న
నౌకలగుచు సకల ♦ నరులను సంసార
సాగరమ్మునుండి ♦ సాకుచుండు ॥ 39

ఆ॥ వె॥ భక్త హృదయములను ♦ భగవానుఁ డుండుట
భువిని భక్తులెపుడు ♦ పూజ్యతములు
వారి నిందసేయు ♦ వారలు జాగిణీ
పుత్రులై యఘంబుఁ ♦ బొందుచుంద్రు ॥ 40

గీ॥ వసుధ నీశ్వరానుగ్రహ ♦ పాత్రులగుట
భక్తజనములఁ బోలెడి ♦ వారు లేరు
వారలకు సములగువారు ♦ వారె కాక
నన్యులెవ్వరు పోల రీ ♦ యవనిలోన 41

గీ॥ "భక్తి"యననేమొ దానిప్ర ♦ భావమేమొ
భక్తుని గుణంబు లెట్టివో ♦ పల్కియుంటి
నింక నెవ్వాని గురువుగ ♦ నెన్నవలయు
నావిధంబును దెల్పెద ♦ నాలకింపు ॥ 42

—♦ సద్గురు లక్షణము ♦—

చ॥ నిరుపమశాస్త్రవేత్త, గురు ♦ నిష్ఠుఁడు, తత్త్వవిచారభావనా
పరుఁడు, జితస్పృహుండు, జన♦వంద్యుఁడు, వైదికధర్మవేత్తయై
పరఁగెడివాని యోగివరు ♦ బ్రహ్మవిదు న్నిగమార్థకోవిదున్
గురువుగనెంచి సాధకుఁడు ♦ కోరివరించి తరించఁగావలెన్. 43

సీ॥ సాంగ వేదంబులను ♦ శీఘ్రగతి మేధస్సు
యధ్యయనము చేసి ♦ నట్టివాని
శాస్త్రములను జదివి ♦ స్మృతిశీలయుగను
మిన్నగను సభలందు ♦ నెయున్న వాని
వర్ణాశ్రమాచారి ♦ సగుణధర్మంబులు
గనుసిస్ముశ్లోక శ్రేయం ♦ గెలుగువాని
బ్రహ్మనిష్ఠాపరగా ♦ వ్యాససంగమునందు తృప్తి
నిస్వార్థబుద్ధియుంచు ♦ నెలయువాని

గీ॥ విజితశత్రుసుడగ్రగుని ♦ విష్ణునామ
చింతనామృతపానమున ♦ జేయువాని
నఖిల మాత్మస్వరూపమం ♦ చరయువాని
గురువు గవరించి యాతని ♦ గొలువవలయు. 44

గీ॥ గురుండె పరమేష్ఠి, విష్ణువు ♦ గురుండె, శివుండు
గురువరుండె, పరబ్రహ్మంబు ♦ కువలయమున
పుడమిని "నగురోరధికం" బనెడి సుభాషి
తము నెఱుంగవె ! నారద ! ♦ ధన్యచరిత !. 45

గీ॥ శిష్యకోటులం గరుణార్ద్ర ♦ చిత్తుండగుచు
జ్ఞానబోధచే నపవర్గ ♦ సౌధమునకుం
బంపంగలవాండు సద్గురు ♦ స్వామియగుట
ముక్తికాముండు గురుదీక్షం ♦ బొందవలయు. 46

—♦ గురుమహిమ, గురుసేవాధిక్యము ♦—

చ॥ గురుపదసేవం జేయక ని ♦ గూఢపరార్థ విమర్శనంబులన్
సరగున శాస్త్రచింతనము ♦ న స్వమకూర్పంగ నెంచువాండిలన్
స్వరముల నభ్యసింపకయె ♦ సభ్యులకు న్దన గానశాస్త్ర వై
ఖరి వినుపింపనెంచి వడి ♦ గా నరుదెంచిన మూర్ఖుంబోలెడిన్ ॥ 47

సీ॥ అభిమానవనవహ్ని • యనురాగతిమిర సూర్యుఁ
డనఁదగు జ్ఞానసద్గురుం • గాంచుము సీని
ఆనందధాము సుజ్ఞానశేఖరుని
తెలియంబడు సద్గురుం • గాంచుము సీని
భవసాగరతరణి యగు • శ్రీగురుపాదము జేరి
సేవయున సాధకా • నమని సీని
పరమార్థుని శ్రేష్ఠ • జ్ఞానప్రదాయకుని
పావన దేశిక • స్వామి సీని

గీ॥ కామక్రోధాది శత్రుసమిత్యు-మునిపంచి
మోహకారణ భవబంధ • ముక్తినిగని
యాత్మవిజ్ఞాని యగుటకై • యువనిలోన
సద్గురూపదేశమె తగు • సాధనంబు. 48

ఉ॥ వెన్నెలలేనిరాత్రి, పృథ్వీపతిరల్లనిరాజధాని, యా
పన్నులఁ గావలేని బలవంతునిశౌర్యము, సూర్యకాంతిసం
పన్నము కాని యాదినము, • పావన సద్గురుమంత్రదీక్షచే
మన్నన నందలేని నరు • మన్గడ, ధాత్రిని వ్యర్థమే కదా. 49

కం॥ గురుశాసనముల భక్తిని
నెఱవేఱుచుశిష్యనరుఁడు • నిత్యశుభములన్
స్థిరతరశాంతిని గాంచుచుఁ
బరమేశుని దయను పరమ • పదవిని బొందున్. 50

గీ॥ ఎవఁడు సద్గురు వాక్తిర • స్కృతినొనర్చి
శాసనోల్లంఘనమొనర్ప • సాహసించు
నాఁడు రాత్రులందు సూర్యచంద్రాదులుండు
వఱకు ఘోరనారకవహ్నిఁ • బొరలుచుండు. 51

గీ॥ వేయియేటికి ? నాగనాగా ♦ వినుము వత్స !
గురునిఁ గృపఁ గాంచలేని యట్టి ♦ సగుణభజనము
వ్యర్థ మాతఁడే సర్వ ♦ ధర్మప్రమాణము
సార్థకతఁ గాంచెదనన్నటి ♦ కైన నిజము. 52

ఆ॥ వె॥ గురుఁడు సంతసింప ♦ సిరులు లభ్యంబగు
సర్వమంత్రసిద్ధి ♦ చతురముక్తులుగు
గురువు కోపగింప ♦ ఘోరకష్టంబులు
సర్వనాశనంబు ♦ సంభవించు॥ 53

గీ॥ తన యభీష్టదేవతకుఁ గ్రోధము కలిగిన
సద్గురుండు రక్షించును ♦ జగమునందు
గురువు కోపమునకుఁ దాను ♦ గురియగు నెడఁ
గావఁజాలరు నిర్జర ♦ గణములైన॥ 54

గీ॥ కావున నభీష్టదైవము కన్న ♦ గురుఁడె
వందనీయుఁడు పూజ్యుండు ♦ పావనుఁడని
సామవేదమున న్వారి ♦ చాటియుంట
గురుని పాదపద్మంబులఁ ♦ గొల్చుటొప్పు॥ 55

వ॥ అని వచియించిన మహేశ్వరునిగాంచి నారదుం డమందానంద కందళిత హృదయారవిందుఁడై సదాశివునకుఁ బునఃప్రణామంబు లాచరించి మహాదేవా ! నీయనుగ్రహమునఁ గృష్ణమంత్రలాభ మేకాక, భక్తితత్త్వమును పరమప్రేమయొక్క స్వరూపంబును ప్రేమభక్తుల యభిన్నభావంబును ప్రేమయందలి యనన్యతయును తల్లక్షణములును సోదాహరణములుగాఁ దెలిసికొనఁగలిగితిని. భక్తిసాధనంబును పరాభక్తి గౌణభక్తుల భేదంబును సత్సాంగత్య మహిమంబును గురుసేవా మాహాత్మ్యంబును మొదలగు గూఢవిషయంబులను నీవలనఁ దెలిసికొనంజాలితిని. సర్వయోగములకును సర్వసాధనములకును సర్వధర్మములకును బ్రధానాధా

ర్యుఁడవగు నినుఁబోలు సన్మునిపుంగవు లీవింతమట్టు వలసి కృతార్థుఁ
డనైతిని. ఇంక నిత్యకర్మానుష్ఠానము భక్తిస్వరూపము భక్తిపదార్థ
నిర్ణయము మొదలుగాఁగల విషయములఁ గూర్చి యెఱుఁగఁ జెప్పవే
యనవుడు గిరిజాపతి మందస్మితవదనుఁడై యిట్లనియె. 56

—♦ నిత్యకర్మానుష్ఠాన నియమనిరూపణము ♦—

ఆ॥ వె॥ జాతివిహితములగు ♦ శ్రౌతస్మార్తకర్మ
విధులఁ జేయవలయు ♦ విప్రసంఘము
కానినాఁడు ముక్తి ♦ కలుగకుండుటె గాక
ఘోరనరకవహ్నిఁ ♦ గూలఁగలఁడు. 57

గీ॥ వేగుజామున మేల్కాంచి ♦ విమలమతిని
సద్గురుధ్యానమును జేసి ♦ సంస్మరణముఁ
బూర్తిగావించి జలపాత్రమును ధరించి
శౌచకార్యముఁదీర్పఁగఁ ♦ జనఁగవలయు. 58

సీ॥ శాస్త్రోక్తవిధమున ♦ శౌచకార్యమునర్చి
ముఖదంతధావనములఁ నొనర్చి
వేదచోదితముగా ♦ విధుల ననుసరించి
నది కేగి స్నానసంధ్యలను జేసి
ధౌతవస్త్రంబుల ♦ ధరియించి యిలు సేరి
బ్రహ్మయజ్ఞాది కార్యములఁ జేసి
శ్రౌతాగ్నికార్యము ♦ సంపూర్తిఁగావించి
మౌనియై జపమాలఁ ♦ బూని యిష్ట

గీ॥ దైవతోపాసనముఁ జేసి ♦ భావమలర
పంచపూజావిధానము ♦ భక్తిఁ జేసి
పక్వమైనట్టి మధురాన్న ♦ భక్ష్యములను
స్వామికి నివేదన మొనర్ప ♦ వలయునపుడు. [illegible]

గీ॥ దివ్య పంచ సాలిగ్రామ ◆ తీర్థములను
శంఖమునఁబట్టి శిరమునఁ ◆ జల్లుకొనుచుఁ
దీర్థపానము సల్పి య◆తిథులతోడఁ
దత్ప్రసాదము స్వీకరింపఁ ◆ దగును గేస్తు. 60

గీ॥ తనదు వర్ణాశ్రమాచార ◆ ధర్మములను
వేదశాస్త్ర చోదితములౌ ◆ విధుల నెఱిఁగి
యాచరించుచు విష్ణుసే◆వానురక్తిఁ
గల్గియుండవలయు ముక్తి ◆ కాముఁడెపుడు. 61

చ॥ మదమును గామక్రోధముల ◆ మచ్చరము న్గలిగించువాని ని
న్వదలి ప్రశాంతసత్వగుణ ◆ వర్ధకమైన పదార్థమే భుజిం
పఁదగును లేనిచో మనసు ◆ వానరమై విషయాదివాసన
ల్వదలక చంచలంబగుచు ◆ భగ్నమొనర్చును సుస్థిరత్వమున్. 62

గీ॥ కాన సాత్వికాహార భ◆క్షణమొనర్చి
స్నానపానాది నియమవి◆జ్ఞానియగుచు
ననవరతము మనోనిగ్ర◆హంబుకలిగి
సంచరింపఁగ వలయును ◆ సాధకుండు. 63

గీ॥ దేహమే యాత్మ బోధుని ◆ తేరు, దాని
నెల్లపుడు నింద్రియాశ్వంబు ◆ లీడ్చుచుండుఁ
గాన జ్ఞానకర్మేంద్రియ ◆ గణము నెపుడు
లాగియుంచినఁ బెడత్రోవ ◆ నేగకుండు. 64

సీ॥ పథికుఁ డాత్ముండను ◆ వాఁడు దేహంబను
తేరుననుండు, నా ◆ తేరునకును
చక్రము ల్దుష్కర్మ ◆ సత్కర్మ లనునవి,
యశ్వరాజము లింద్రి ◆ యములు, మఱియు
స్వాంతమే యొక పెద్ద ◆ పగ్గమై విలసిల్లు,
బుద్ధి సారథియయి ◆ సిద్ధపడును,
ప్రారబ్ధ కర్మాను◆భవ మను రాజమా
ర్గంబు వైశాల్యము ◆ కలిగియుండు,

గీ॥ నట్టి పథమునఁ బోయెడి • యాత్మనిష్ఠు
స్వాంతమను ఖడ్గము న్బూని • పట్టియుంచి
బుద్ధిసారథితోడఁ దా • బోధ సేయు
నింద్రియాశ్వముల్ క్రమగతి • నేగుచుండు. 65

కం॥ కాన విజితేంద్రియుండై
మానస నిగ్రహముకలిగి • మంత్రజపంబుం
బూనిక నొనరింపవలయు
లేనియెడల సిద్ధిలేదు • లేశంబైనన్. 66

వ॥ కావున సద్గురునికడ మంత్రోపదేశంబునుబొంది స్వధర్మానుష్ఠానతత్పరుండై జితేంద్రియుండై చిత్తశుద్ధిని సంగ్రహించుకొని మంత్రజపముసలుపవలయును. బాహ్యాభ్యంతరములయందట్టి సంస్కారములేక మంత్రానుష్ఠానమొనర్చ నెంచువాని క్రియాకలాపమంతయుఁ గేవలము నటన యగుట వ్యర్థమని గ్రహింపుము. 67

సీ॥ వైరాగ్యహీనుని • బ్రహ్మవిచారణ
జ్ఞానహీనుని విమ•ర్శనవిధంబు
పిఱికివాని బలంబు • విధవయౌవనమును
సదుపయోగములేని • జన్మము తవ
మున కలంకారంబు • పుంశ్చలియొక్క యా
చారంబు పరమచం•చలునిజపము
పరమేశ్వరుని భజింపని శరీరంబును
భక్తిహీనునిపూజ • వసుధలోన

గీ॥ వైదికాచారహీనుని • వేదపఠన
మఖిలభూతసమత్వభా • వానుభూతి
లేక మెఱుగని ధర్మోప • దేశములును
తలఁచిచూడఁగ మిగుల వ్య • ర్థములు కావె. 68

— • నారదుఁడు సదాశివుని స్తుతించుట • —

క॥ అని యిట్లుపదేశం బి
చ్చిన శంకరుఁగాంచి ముదిత • చేతస్కుండై

మునికరయుగ్మము ఫాలం
బున మోపి సుతించి పల్కె • మోదాత్ముండై. 69

శా॥ దేవా! నీ యుపదేశవాగ్యరచనా • దివ్యామృతాస్వాదనా
శ్రీవైపుల్యముచేత, భావనలఁగాం•చె న్నాదుచిత్తంబు నే
భావింతు న్భవదీయగాథల సదా • న్యాపాటవీభాస్కరా!
భావాతీత! గుణత్రయాదిరహితా! • భద్రింకరా! శంకరా! 70

సీ॥ చూచినాఁడను నీదు • శుద్ధస్ఫటికతుల్య
గాత్రము కన్నుల • కఱవు తీఱ
పొందినాఁడను మహా • నందంబుగాఁ గృష్ణ
మంత్రోపదేశము • మనసుతీర
వినియుంటి నీదగు • విమలోపదేశము
వీనులవిందుగా • వేడ్కమీఱ
అందినవాఁడ బ్ర • హ్మానందభాగ్యంబు
హృదయంబువిపులసం•తృప్తినంద

గీ॥ దివ్యతరమైన భక్త్యుప•దేశ మొసఁగి
విమలమౌ ధర్మతత్త్వము • న్వెల్లడించి
నన్ను దరిఁజేర్చినాఁడ వా • పన్నరక్ష!
విశ్వనాథ! జగద్గురూ! • వేదవేద్య!

గీ॥ భయకరంబైన సంసార • వార్ధి దాట
వలయునన్న నీయుపదేశ • వాక్యసరణి
గొప్పసాధనమగుఁగాదె • గురువరేణ్య!
పరమసుజ్ఞానసంధాన! • పాలనయన! 72

కం॥ వచ్చిన పనియయ్యెను నీ
విచ్చిన భవ్యోపదేశ • మెంతయుఁదోడై
నిచ్చలునాహృదిఁగాయక
చెచ్చెరవర్ధిల్లుఁగాక • శ్రీగౌరీశా! 73

గీ॥ నాదు కోరిక తీరెను • నామనంబు
పరమ ప్రేమపూరితమయ్యె • భక్తవరున!
ఆజ్ఞయిచ్చిన నారాయణాశ్రమమున
కరిగి దర్శించునాఁడ నే • నామహాత్మ. 74

కం॥ ఈరీతిఁబల్కి యాముని
గౌరీశునివలన నాజ్ఞఁ • గైకొని చనియెన్
నారాయణాశ్రమమునకు
సారతరములైన కృష్ణ • చరితములు వినఁగ. 75

పంచపాద గీతి॥ చాలకాల మాయాశ్రమ • స్థలి వసించి
బ్రహ్మమయుఁడైన హరిచరిత్రముల నెల్ల
నామహాత్మునివలన దా • నాలకించి
ముదితహృదయుఁడై విధిలోక • మునకుఁ జేరి
యమితసంతోష సంభరిత • స్వాంతుఁడగుచు. 76

కం॥ గిరిజేశుఁడు బోధించిన
పరమప్రేమను స్వధర్మ • భక్తివిధములన్
ధరలో వ్యాప్తముగుటకై
సురముని రచియించె భక్తి • సూత్రము లనఁగా. 77

ఆశ్వాసాంతము

మదనవిలసిత వృత్తము
మునిజనవినుతా! – ఇనకులతిలకా!
దనుజహార! విభీ – షణనుతచరణా॥ 78

గద్య.

ఇది శ్రీరామచంద్ర వరప్రసాద లబ్ధకవితా భాగధేయ కేతవరపువంశ
పయఃపారావార రాకాసుధాకర శ్రీ లక్ష్మీనృసింహ గురుపుత్త్ర
రామకృష్ణ నామధేయ ప్రణీతంబైన 'భక్తనారదీయ'
మను గద్య పద్యాత్మక కావ్యమునందుఁ
బంచమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ రామచంద్రాయ నమః.

భక్తనారదీయము

షష్ఠాశ్వాసము

క॥ శ్రీకల్యాణగుణాన్విత !
లోకార్చిత ! సకలదైత్య • లోకవిదారా !
కౌస్తుభనంశభూషణ !
రాకాశశివదన ! రామ ! రాజలలామా !, 1

వ॥ దేవా ! అవధరింపుము. 2

—• శౌనకాదులు సూతిని బ్రశ్నించుట •—

గీ॥ అఖిలశాస్త్రపురాణేతిహాస వేత్త
యైన సూతినిగని శౌన • కాదులెల్ల
రోమహర్షనుభాన ! మహాత్మ ! • ప్రీమతోడఁ
దెల్పితివి నారదమునీంద్ర • దివ్యకథను. 3

క॥ నారాయణాశ్రమంబున
సారాంశములన్ గ్రహించి • సరగునఁ దండ్రిన్
జేరెనని పల్కియుంటివి
సారయశోధ్గామ ! మీవుల • సంతసమయ్యెన్. 4

క॥ హరిగుణ గానామృతమునఁ
బరవశుఁడై లోకహితవు • వాంఛించుచు నా
వరముని చేసిన పనులను
కరమనురాగమునఁదెల్పఁ • గదవే మాకున్. 5

చ॥ అనవిని సౌతియిట్లనియె ♦ సాదరబుద్ధిని వారిఁగాంచియో
మునివరులార ! భాగవతముల సత్కథఁ గోరినను నారదముని ధా
త్రిని బోధించినట్టి కథ ♦ నవ్యతమంబగు భాగ్యవంతుల
వినుఁడిదె కొంత తెల్పెదను ♦ వీనులఁ గ్రోలుఁడు భక్తకథాసుధన్. 6

— ♦ ప్రహ్లాద చరిత్ర ♦ —

గీ॥ అసురనాథుని సుతుఁడు ప్ర ♦ హ్లాదుఁ డనఁగ
బరమ భాగవతోత్తమ ♦ ఘనవిభుండు
పేరుగాంచెఁగ మునుల మీ ♦ నారదముని
బోధయే కాదె ! యీసిద్ధ ♦ మ్మెఱుఁగ వినుఁడు. 7

సీ॥ సనకాది మునిచయం ♦ బ్రహ్మయే కనాఁడు వై
కుంఠము జేరి ముకుందుఁ గాంచ
జనుచుండఁ దద్ద్వార ♦ మందు నున్న జయవిజ
యులు వారిఁగాంచి పో ♦ వలదు స్వామి
యాజ్ఞ లేకుండ మే ♦ మన్యుల లోనికిఁ
బంపరా దిదిమాకుఁ ♦ బ్రభునియాజ్ఞ
యని వచియింప వా ♦ రమిత కోపారుణా
నయనులై యాభట ♦ ద్వయముఁ గాంచి

ఆ॥ వె॥ పరమ పురుషుఁడైన ♦ హరినాశ్రయించియు
బుద్ధి లేదె! మీకు ♦ మూఢులార !
“క్రోధతాపములతోడఁ ♦ గూడునా! చెల్లాట”
తాపసు లను మాటఁ ♦ దలఁపవలదె ! 8

గీ॥ పదవి యబ్బెనుగా యను ♦ మదముకనుల
కెక్కి నీగతిని వివేక ♦ హీనులగుచు
బ్రహ్మమానససుతులఁ దా ♦ పసుల నిటుల
నడ్డగించిన ఫలమిదే ♦ యందికొనుఁడు.

ఆ॥ వె॥ సత్త్వగుణము వీడి ♦ సాధుల మానుల
హరినిఁ జేరఁగూడ ♦ దనుచుఁ బలుకు
మీర లసురులగుచు ♦ మేదినిజన్మింపుఁ
డనుచుఁ బలికి వార ♦ లరిగి రంత. 10

♦ శాపదగ్ధులైన జయవిజయులు శ్రీహరిని శరణఁజొచ్చుట ♦

ఆ॥ వె॥ శాపదగ్ధులైన ♦ జయవిజయులు కడు
దుఃఖితాత్ము లగుచుఁ ♦ దోయజాక్షు
చరణయుగ్మమునకు ♦ సాగిలఁబడి మ్రొక్కి
వ్యాకులమ్ము గదుర ♦ పలికి రిట్టుల. 11

మ॥ అపరాధంబులు లేవు మానలస నో ♦ యబ్జాక్ష! న్యాయంబె యా
కుపితాత్ము ల్సనకాదు లీగతిని మా ♦ కున్ శాపమీయంగ నీ
విపదంభోధిని దాఁటు సాధనమహో ♦ విశ్వాత్మ! బోధింపవే
కృపతో శాపవిమోచనంబునకు యు ♦ క్తిం దెల్పి కాపాడవే. 12

చ॥ పరమ శుభప్రదంబగు భ ♦ వత్పద సన్నిధిఁ బాసి నిల్వ మా
తరమగునే! రమారమణ! ♦ దైత్యులమై మరణంబుఁగాంచిన
త్వరముగ నిన్నుఁజేరెడి వి ♦ ధానముఁ దెల్పి యనుగ్రహింపు మో
సరసిజనాభ! లేనియెడ ♦ సైపఁగఁజాలము నీవియోగమున్. 13

క॥ అనుచు మొఱఁబెట్టుచుండిన
తనభక్తుల జయవిజయుల ♦ దయఁగని యపుడా
వనరుహదళలోచనుఁ డి
ట్లని చింతనుదక్కి నాదు ♦ నానతి వినుఁడీ.

ఉ॥ తాపసులన్న వాక్యములు ♦ తప్పవు వాని నతిక్రమించి యా
శాపముఁ ద్రిప్పివేయఁగ న ♦ శక్యము కావున నాలకింపుఁడీ
నాపలుకొండు మీరసుర ♦ నాయకులై జనియించి చచ్చియే
శ్రీపరిపూర్ణ మోక్షఫల ♦ సిద్ధినిగాంచుడు మూఁడుజన్మలన్. 15

వ॥ వీరింకఁ బోలిభవంబున దితికి హిరణ్యాక్షహిరణ్యకశిపులను పేర్లతోఁ గొడుకులై జన్మించి, రెండవజన్మంబున రావణకుంభకర్ణు లను నామములతోఁ బుట్టి విశ్రవసునకు సుతులై జనించి తదుపరి జన్మంబున శిశుపాలదంతవక్త్రులై పుట్టి మద్విరోధులై మదీయంబులగు వరాహ, నారసింహ, రఘురామ, కృష్ణావతారములలో నాచేఁ జచ్చి యుగ్రారూపములు ధరించి మత్సాన్నిధ్యముం జేరుదురు. ఇట్టుల వీరికింక జన్మములు లేవని యూరడించి పంపె. 16

— హిరణ్యాక్ష హిరణ్యకశిపుల జననము —

గీ॥ హరి వచించినవాక్యంబు ♦ లాలకించి
వారు తమ దివ్యతనువుల ♦ వదలి యసుర
మూర్తులైన యదితికిఁ గుమారు లైరి
కనకలోచనుండు కనక ♦ కశిపుఁ డనఁగ. 17

ఉ॥ వారలలోఁ గనిష్ఠుఁ డతి ♦ బాహుబలోద్ధతుఁడు హేమనేత్రుఁ డా
వీరుఁడు ధాత్రిఁజుట్టి తన ♦ వీపునఁ జేర్చి రసాతలంబున
జేరిన నద్దురాత్మకుని ♦ శ్రీరమణుండు వరాహమూర్తియై
పోరి వధించి ధారుణిని ♦ బూర్వపురీతి నొనర్చె నంతయున్. 18

ఉ॥ భూరియశుండు స్వర్ణకశి ♦ పుండు మహాబలశాలి తమ్మునిన్
న్నారసలోచనుండు హరి ♦ చంపినవార్త నెఱింగి క్రోధియై
మారమణు న్వధింతునని ♦ మానసమందుఁ దలంచి పోయి నా
నీరజగర్భుఁ గూర్చి కడు ♦ నిశ్చలమైన తపంబొనర్పఁగా. 19

గీ॥ రాజ్యభారంబు మంత్రిప ♦ రమ్మునర్చి
తనదు కులకాంత గర్భిణి ♦ ధర్మశీల
యా కయాధువు న్లాలించి ♦ యరిగెఁ దపము
సేయ నాతఁడు మందర ♦ శిఖరమునకు. 20

—♦ కామాంధుఁడు నిగ్రహుఁడు చేకొని పోవుచుండ నారదుఁడు సడలించుట ♦

ఉ॥ దానవపత్ని గర్భమును ♦ దాల్చి చెలంగి మహేంద్రుఁ డా సరో
జాననఁబట్టి గర్భగతుఁ ♦ డై చెలువొందుచునున్న దైత్యరా
ట్సూనునిఁ జంపి యీ దనుజ ♦ సుందరిఁ బంపుద నంచు నెంచి యా
మానినిఁ దోడ్కొని దివిజ ♦ మార్గమున జనుచుండ నొక్కచోన్. 21

చ॥ సురమునియైన నారదుఁడు ♦ చూచి పురందర కార్యమై ఖరిన్
సరగున నాతనిన్గదిసి ♦ చల్లగనిట్లను నో మహేంద్ర! యీ
పరమపతివ్రతామణిని ♦ బట్టఁగఁ గారణమేమి? యీగతిన్
జెఱఁగొని పోవుచుంటి వటఁ ♦ జేగ్బదవో? తెలియంగఁ బల్కుమా. 22

గీ॥ పరమసాధ్విని నబల నీ♦వరయ నకట!
బంధుగణముల కడఁ బాపి, పాపమనక
వెంటఁ గొనిపోవుటనఁగ నీ♦వంటివాఁడు
చేయఁదగినట్టి కార్యమే? ♦ చెప్పుమయ్య! 23

కం॥ పరమ యశోభరితుండవు
సురలకునధిపతివి పరమ ♦ శూరాగ్రణి వీ
వరయఁగ ద్రిలోకవిభుఁడవు
పురుహూతా! తగునె? నీకుఁ బోలఁగఁ బట్టన్. 24

చ॥ అనివచియించు వాక్యముల ♦ నా సురనాథుఁడు పల్కెనిట్టు లో
మునివర! యీ సతీమణిని ♦ మోహమునన్ జెఱఁబట్టలేదు నా
మనము పవిత్రమైన దొక ♦ మాటవదించెద నాలకింపుఁడీ
వనితకసంగు గర్భమును ♦ భగ్నముఁ జేయఁదలంచి పట్టితిన్. 25

గీ॥ కనకకశిపుని భార్య యీ ♦ కమలనయన
దానవేశ్వరు తేజ మీ ♦ తరుణిగర్భ
మందు వర్ధిల్లుచుండుట ♦ యనిమిషులకు
సతత భయకరమగుట నిజంబు కాదె. 26

గీ॥ కనకకశిపుఁడు కడు లోక • కంటకుండయి
సాధుపీడాకరుండున • జగతిఁ బరఁగె
నింక వానికుమారకుం • డెంతవాఁడు
కాఁగలండో? యనెడి భీతి • కలఁచె మదిని. 27

గీ॥ సంభవింపఁగనున్న కష్టంబున కిపుడె
తగు ప్రతీకారమును జేయ • నగును గాన
వనితగర్భము న్దునుమాడి • సంపునాఁడ
ననివచింపఁగ శివశివా! • యనుచు మాని. 28

—• నారదుఁడు దేవేంద్రునకు బుద్ధిఁగఱపి కయాధువును వదలించుట •—

చ॥ హరిహరి! యెంతిమాట విన • నాయెను నేఁటికి నీమనోఁటకి? దాం
దరపడి దానవేశ్వరుని • ధర్మకళత్రము న్సతీమణిన్
జెఱఁగొని యామెగర్భమును • ఛేదమొనర్పఁ దలంచునట్టి దు
శ్చరితుఁడవైతివే! యపయ•శంబునకు న్దలయొగ్గినాఁడవే? 29

మ॥ వరచారిత్రుఁడవై సురేశ్వరుఁడవై • ప్రఖ్యాతకార్యుండవై
పరిపాలించుచు లోకజాలముల నా•పన్నాత్ములన్గాచు నీ
చరితంబందుఁ గళంకమేర్పడదె? యీ•చానన్మహాసాధ్వినిన్
పరిభావంబు నొనర్పనెంచితివొకో • పాపంబటంచెంచకే. 30

గీ॥ భువనరక్షణ సల్పుటో • సవనమందు
హవ్యమును గొననేగుటో • యసురవరులఁ
బోఁడఁద్రోలుటయో కాక • వనితఁబట్టు
పాపము న్జేయ నీవంటివాఁడు తగునె? 31

సీ॥ క్షాత్రవపంక్తిని • సాధింపఁ దగినట్టి
కోపమాసతిపైనఁ • జూపఁదగునె?
సన్మార్గమును ధరఁ • జాటువాఁడవు నీవు
కాంతాజనంబుపై • కనలనగునె?

దుర్మార్గుల సహగము • నోర్చఁబలుండవు నీదు
బలమునీకాంతపైఁ • బంపఁదగునె?
దర్పంబుతోఁ జనుదెంచి శిలోచ్చయముల నేలు
సామర్థ్యమింతిపైఁ • జాటఁదగునె!

గీ॥ తెలిగొని సుస్వభావ య•హీనధర్మ
నిరత పరమపతివ్రత • స్వర్గనగరి
కఠినబుద్ధిని జెఱఁబట్టఁ•గాఁదలఁచుట
పరమపాతకమౌఁ గాదె • స్వర్గనాథ! ౩౨

గీ॥ గర్భహత్యనొనర్చుట•కన్న జగతి
పేరుపాతకమున్నదే? • వీరుల కిది
కడు కళంకహేతువుకాదె • జడునివోలె
ఇట్టి మతిలేని పనిఁజేసి • తేల? చెప్పుము. ౩౩

గీ॥ తపము సలుపఁగఁ జనినయా • దనుజవిభుఁడు
బ్రహ్మవలన నభీప్సిత • వరములంది
వచ్చు నీవార్త వినిన నా • వైరివలనఁ
గలుగనున్న విపత్తును • దలఁచినావె! ౩౪

గీ॥ పాకశాసన! వినుము యీ • పడఁతిచాలు
నీకభేద్యంబు కావున • నెమ్మదిఁగల
పాపసంకల్పము నిపుడె • పాఱఁద్రోలి
సాగుమింక సత్వరముగ • స్వర్గమునకు. ౩౫

కం॥ పురుహూత! నిన్నుమించిన
యరితో బలవద్విరోధ • మార్జించితివి
వెఱుఁగు మిఁకనైన నీకిది
“కొఱవినిగొని తలను గోకు • కొనుటయటంచున్.” ౩౬

కం॥ ఈ లలన గర్భమునం గల
బాలుండు పావనుండు పరమ • భక్తుండు సుగుణా
శీలుండు హరిపదసేవా
లోలుండు ధార్మికుండును వినుమీ • లోకంబున వింటే. 37

చ॥ వినుమొకమాటఁ జెప్పెదను • వీనులవిందుగ నీ కుమారుఁడే
దనుజకులేశ్వరుండైన తన • తండ్రికి మారుగనుండు జనించు నీ
తని హరినామ చింతనము • తప్పక మిత్రి నొసంగుఁ గాన నీ
వనితనువీడి పొమ్మిఁకను • శుభంబు లభించుత నీకు సర్వదా 38

—• నారదుఁడు కయాధువునకు భక్తిజ్ఞానములు బోధించుట •—

కం॥ మునియాడిన హితవాక్యము
లను విని దేవేంద్రుఁ డపుడు • లావణ్యవతీ
మణియగు దానవపత్నిని
మునిసన్నిధి డించి స్వర్గ•మునకేగె నరిగెన్. 39

ఉ॥ నారదమౌని యా దనుజ • నాథకుటుంబినియౌ కయాధువున్
సారసపత్త్రలోచనను • సాంత్వనవాక్యముల న్వచించుచు
న్నారవమొప్పఁగా గమన • కష్టముఁబాప నిజాశ్రమంబునన్
జేరిచి దివ్యబోధల వ•చింపఁగ నామె ప్రశాంతచిత్తయై. 40

గీ॥ శాంతియుతమైన తాపసా•శ్రమమునందు
రాక్షసేశ్వరపత్ని వి•శ్రాంతిఁగొనుచు
సంభవించిన చిత్త వి•చారమెల్ల
మరచి కొన్నాళ్ళు కడపె నా• మందగమన. 41

చ॥ అనుదిన మాకయాధువున • కామునినాథుఁడు పావనుండు పా
వనమగు జ్ఞానవైఖరిని • పంకజలోచనుభక్తిమార్గమున్
మనమున కెక్కునట్లు శ్రవ•ణస్మరణాది విధంబులం బ్రబో
ధన మొనరించుచుండ హరి•తత్త్వము తేటపడంగ నామెకున్. 42

వ॥ మనస్సునకు శాంతికల్గుటకు గొంగగనవలసిన సాధనో విట్లనియె. 43

గీ॥ శ్రద్ధతో నినుమునమ్మి సం♦సారమునఁబడి
వృత్తిమునఁ గర్మఫలములు ♦ నొందుచుండు
నవియె సుఖదుఃఖములు గాని ♦ నాశ్రయించు
వారలా గర్మఫలములఁ ♦ బడయుచుంద్రు. 44

గీ॥ అరయ దేహాత్మునకెగాని ♦ యాఫలాను
భవము జీవాత్మునకు నసం♦భవము దేహ
భిన్నమై యాత్మతత్త్వంబు ♦ వెలయుచుంట
తనువికారంబు లెన్నఁ డా♦త్మకును లేవు. 45

గీ॥ నిత్యుఁ డక్షయుఁ డాత్మయందు ♦ నిర్మలుండు
స్వప్రకాశుండు, దేహ మ♦శాశ్వతంబు
మాంస మూత్ర మలాదిస♦మన్వితంబు
కాన ధీమంతు లాత్మవి♦జ్ఞానులగుచు. 46

గీ॥ స్వీయ పరకీయ భేదంబు ♦ విడిచి సర్వ
మీశ్వరాత్మక మని మది♦నెంచుచుంద్రు
అతివ ! వేయేల ? తత్త్వజ్ఞు♦లైనవారు
వదలుచుందురు తమ తను♦భ్రాంతి నిలను. 47

గీ॥ భువిని నిర్ద్వంద్వభావంబుఁ ♦ బొందినయెడ
జయ పరాజయ సుఖ దుఃఖ ♦ జనితమైన
చింతకలుగదు. వారల ♦ చిత్తమెపుడు
పరమశాంతికి నిలయమై ♦ పరఁగుచుండు. 48

వ॥ తనుధారులకు దేహతాదాత్మ్యమున్నంతవఱకు జయ పరాజయ శీతోష్ణ సుఖదుఃఖాది భావములన్నియు ననుభూతము లగుచుండును. ఏనాఁడు "దేహి నేను దేహభిన్నుఁడనగు ప్రత్యగాత్మ"నను నిశ్చయముకలిగి యాత్మానుభవజ్ఞాన సంపన్నుఁ

డగునో యాక్షణమునఁ బైనఁ జెప్పిన ద్వంద్వములనుండి ముక్తుఁ
డగును. కావున నీవు నట్టి జ్ఞానము నలవరచుకొనినచో చిత్తము
వ్యాకులశూన్యమై శాంతినిలయమగును. ప్రాణికోటు లనుభ
వించు సుఖదుఃఖాద్యనుభవము లన్నియుఁ బ్రాపంచిక సంబంధ
వాసనావిశేష జన్యాజ్ఞానయుక్త మనోవేదనాన్వితము లనియే
తలంచి వీనికి దూరముగ నుండవలయును. సచ్చిదానందమూర్తి
యైన నిరుపాధిక పరబ్రహ్మమే ప్రత్యగాత్మయై మాయావికా
రమైన దేహధారణమువలన జీవనామమును ధరించి సమస్తగుణము
లను దనయం దారోపించుకొని వ్యవహరించుచున్నాఁడు.
అంతియే కాని జీవేశ్వరుల కంతమాత్రము భేదములేదు. అట్టి
జీవబ్రహ్మైక్యానుసంధానమే నిర్వికల్పానందమునకు మూలము.

కావునఁ గుమారీ! బ్రహ్మానంద బోధకమైన యీ దివ్యోప
దేశమును నీహృదయమున ధారణ మొనర్పఁ దలంతువేని తొలుత
లక్ష్యసిద్ధి కావలయును. అయ్యది పరాభక్తి సాధనమునఁగాని
లభ్యముకాదు. జ్ఞానియై కృతార్థుఁడు కాఁదలఁచినవాఁడు నిశ్చల
భక్తినే యుపాసించవలయును. అందువలన నీవును భక్త్యుపాస
న మొనరింపుము. అయ్యది సగుణ నిర్గుణము లని రెండు విధ
ములు. పరబ్రహ్మమూర్తియొక్క సగుణ స్వరూపమైన శ్రీహరి
యొక్క కల్యాణగుణ దివ్యలీలామయ రూపమును హృదయ
మం దనుసంధాన మొనర్చి నిష్కామవృత్తితో శ్రవణ కీర్తనాది
సాధనములతో సేవించుచుండిన నమ్మహాత్ముని యనుగ్రహము
లభించును. దానివలన లక్ష్యసిద్ధియు నద్వైతజ్ఞానమును గలుగును.
'ఈశ్వరానుగ్రహమునఁగాని యద్వైతసిద్ధి కలుగ'దను నార్యోక్తిని
దెలిసికొనుము. నేటినుండియు జనార్దన చరణయుగళ సరసీ
రుహ మరందపాన పరవశవై నిత్యానంద సుఖానుభవము
నందుము. మోక్షసాధనము నెక్కుటకుఁ బ్రథమసోపానము కర్మ,
ద్వితీయ మీశ్వరీయ విజ్ఞానము, తృతీయ మనన్యభక్తి. సాధ్య

సాధనస్వరూపిణి యగు నా సద్భక్తియే నిత్యముక్తిఫలదాయిని యగుట నా హరిభక్తి నుపాసించుచుఁ బరమాత్మతత్త్వజ్ఞానము నార్జించి కృతార్థురాల వగుము. నా యుపదేశము ననుసరించితి వేని నీవు తప్పక జీవన్ముక్తిని జేరఁగలవు.

అని యాదేవమునీంద్రుఁడు ప్రతిదిన మామెకుఁ గరుణార్ద్ర హృదయుఁడై 49

శా॥ ఆ దైత్యేశుని కాంత కావిధిని ధ•న్యాత్ముండు మౌనీంద్రుఁ డా
మోదం బొప్పఁగ బోధసేయు నెడ నా•బోధాంశ సారంబు నా
స్వాదింపన్ గడఁగె న్సతీవిమల గ•ర్భస్థుండు పుత్రోత్తముం
డా దివ్యస్థితి స్వాత్మ నెంచి ముని బ్ర•హ్మానందము న్బొందుచున్. 50

శా॥ ఔరా! యెంతవిచిత్రసంఘటన మో•హో!! యెంతయాశ్చర్య!!! మీ
నారీగర్భములోఁ జెలంగు సుతుఁడే•న్నన్విష్ణుసద్భక్తిలోఁ
బారంబంటెడి లక్షణంబు లిపుడే•భాసిల్లె మేలౌనె వ
హ్వారే! కాఁగల కార్యమీగతి ఫలిం•పన్ లోకకల్యాణమౌ. 51

గీ॥ విశదమాయె నీగర్భస్థ • శిశువె జగతిఁ
బరమపురుషుఁడౌ హరికి స•ద్భక్తుఁడగుచు
జనకునకు ముక్తినీయంగఁ • జాలుననుట
దైవసంకల్ప మతివిచి•త్రంబుగాదె. 52

గీ॥ అనుచుఁదలపోసి నారదుఁ • డహరహంబు
పరమపదసాధనంబగు • భక్తితత్త్వ
మార్గమంతయు ధర్మస•మ్మతముగాఁగ
బోధనముసల్పుచుండె నా • ముదిత కతఁడు 53

కం॥ స్మరణము, కీర్తన, శ్రవణము,
చరణములకు సేవ, పూజ, • సఖ్యము, దాస్యం,
బరయఁగ నాత్మనివేదన,
హరివందన, మనెడి సాధ•నాదులు దెలిపెన్. 54

గీ॥ కొంతకాలంబు జరిగిన • యంత హరిని
కనకకశిపుఁడు బ్రహ్మచేఁ • గాంచి వరముల
నంది తనపురిఁ జేరుట • నాత్మ నెఱిఁగి
పయనమయ్యెను దనుజేశు • సతిని గొనఁగ. 55

గీ॥ దానవేంద్రుని పురిఁ జేరి • హరి సతిని
పతిసమీపమునకుఁ జేర్చి • గతివిధమును
సంగ్రహంబుగఁ దెల్పియా • సాధ్వి సాధ్వి
హరిని బాడుచుఁ దన త్రోవ • నరిగె నతఁడు. 56

—• హిరణ్యకశిపుఁడు స్వర్గముపై దండెత్తుట •—

క॥ తనసతిని శచీశుఁడు చెఱఁ
గొనిపోయిన వార్త నాంచి • కోపాత్ముండై
తన సైన్యమ్మునుగొని చని
యనిమిషలోకమును జుట్టి • యసిఁ జేసె నొగిన్. 57

గీ॥ సాగఁదోలెను నిర్జర • సైన్యములను
పట్టిబంధించె నచ్చర • పడఁతుకలను
బలిమిని గ్రహించె త్రైలోక్య • వైభవమును
బ్రహ్మ యొసఁగిన వరముల • బలమువలన. 58

వ॥ అనంతరము దిక్పాలకులను బంధించి సురలోకసామ్రాజ్యము నాక్రమించినవాఁడై తనసోదరునిఁ జంపిన హరినివధింప సంకల్పించి దానవవీరులం బిలిచి యిట్లనియె.

సీ॥ యజ్ఞశాలలకేగి • యవనీసురులు చేయు
జన్నంబులకుఁ గీడు • సలుపవలయు
మాంసఖండంబుల • మద్యఘటంబుల
శాలలలో విరఁ • జల్లవలయు

స్వర్లోకమునఁ గల • సకల దేవతలను
నేలఁ బాఱ మట్టుపెట్టఁగా • వడలవలయు
కంటఁబడిన సురాంగనాంబులను రూపు
మాపి సత్వరముగ • మరలవలయు

గీ॥ దేవతాప్రియు లున్నట్టి • గృహములందు
సవనములఁ దపములఁ జేయు • స్థలములందు
వారి వసించును గాన మీ • రచటకేగి
వాని నాశన మొనగింప • వలయు నిపుడు. 59

క॥ వారి నెయ్యెడ నుతియింతురో
వారి నెయ్యెడఁ గొలుచుచుండ్రో • యాయా స్థలముల్
వెరవుగ మెలకువ కలిగియు
యరయుచు బాధింపవలయు • నతిరభసమునన్. 60

గీ॥ అనుచుఁ దనసైనికుల కెల్ల • నాజ్ఞ నొసగి
నిజపురంబున నేలఁతతో • నిఖిల వైభ
వములఁ దేలియాడుచునుండఁ • బడఁతి కపుడు
సన్నిహితమయ్యెఁ బ్రసవించు • సమయ మంత 61

చ॥ కొమరునిఁ గాంచె నా కుసుమ • కోమలి మారసమానసుందరున్
విమలుని శాంతమూర్తిని వివేకసమన్వితు దాంతు సర్వభూ
తముల సమానబుద్ధి నెదఁ • దాలుచువాని గుణాలవాలు శ్రీ
రమణపదాబ్జగాన మను • రక్తిని సల్పఁగలట్టిపుత్త్రినిన్. 62

గీ॥ తనను గనవచ్చువారి కందరకు సంత
సమ్ము నింజాలియుండుట • జనకుఁ డపుడు
తనయు నామంబు ప్రహ్లాదుఁడని లిఖించె
బంధుగులు కడు సంతోష • మందుచుండ 63

గీ॥ తల్లి గర్భమునందున్న ♦ తరుణమందు
బ్రహ్మనందనుఁడైన నా♦రదునివలన
భక్తి తత్త్వోపదేశము ♦ స్పష్టయుక్తిగాన
శైశవంబాది విష్ణు సం♦స్మరణమబ్బె. 64

వ॥ అవ్విధంబునఁ బ్రహ్లాదుండు శైశవముదాఁటి క్రమక్రమముగ నెన్మిది
వత్సరముల ప్రాయమువాఁడై. 65

ఉ॥ పాడెడివేళ స్నేహితుల ♦ వాక్యములన్వినుచుండు వేళఁ దా
నాడుచునున్న బంధువుల ♦ నందరిని న్గని పల్కువేళల
న్గూడు భుజించుకాలమునఁ ♦ గూడ రమేశ్వరు దివ్యనామముల్
బాడునుగాని కాలమును ♦ వ్యర్థముఁ జేయఁడెట్టి పుణ్యుఁడో. 66

గీ॥ పారసాధునకును గర్భ♦శత్రువైన
కనకకశిపుండు తనసుతుఁ ♦ డనుదినంబు
సలుపు హరిభక్తిఁ దిలకించి ♦ కులవిరుద్ధ
మగుటచే సహింపఁగ లేక ♦ ననియె నిటుల. 67

—♦ హిరణ్యకశిపుండు హరిభక్తుఁడగు ప్రహ్లాదుని దండించుట ♦—

మ॥ తనయా! నావచియించుమాటవినుమా! ♦ దైత్యాన్వయారాతియౌ
వనజాక్షు న్దలపోయ నెంచకుము నీ♦భావంబున న్పుత్త్ర! నీ
పినతండ్రి న్వధియించె వానికొఱకై ♦ న్వేషించుచున్నాఁడ నా
యనుజు న్జంపిన వైరమార్పుకొన నో♦యన్నా! హరి న్వీడుమా. 68

వ॥ అనియిట్లు పెక్కుతెఱంగులఁ దనయునకు బోధించిన న
బ్బాలుండు తాను గర్భస్థుఁడై యున్నకాలముననే నారదప్రబోధి
తుండైన కారణమున జనకుని కెదురాడి హరిధ్యానంబొనర్చు
చుండ దైత్యవిభుండు సహింపఁజాలక సుతుని పెక్కుగతుల
శిక్షించియు బాధించియుఁ బ్రాణాంతకములగు దండనములకుఁ
బాల్పడఁజేసియును వానిచిత్తమును మరల్పఁజాలక సభామధ్య
మునకుఁ బ్రహ్లాదుంబిలిపించి యిట్లుప్రశ్నించెను. 69

కం॥ హరిహరియని యడుగఁగ నా
హరియెచ్చటనుండెఁ? జూపి♦నగుపడఁడేలా?
హరియింతకు వానిఁజూపల
నెఱిఁగింపుము పోయిరాని ♦ నిపుడె వధింతున్. 70

మ॥ అనుచు న్నుగ్రుఁడైన తండ్రిమాటవిని ప్ర♦హ్లాదుండ నిట్లనియెఁ దా
జనకా! శ్రీహరి సర్వవ్యాపకుఁడై ♦ సర్వాత్మభావంబునన్
గనవచ్చున్ భువి నెల్లచోటులను ని♦క్కంబిద్ది నీవిందుఁ గో
రిన నందే విలసిల్లుచుండుహరి తం♦డ్రీ! కాంచఁగారాదొకో! 71

గీ॥ అనివచించిన సుతునివా♦క్యములను విని
ఔర! యీసభాస్తంభ మ♦ధ్యమున నిపుడు
హరినిఁ జూపుమా యన్నఁ బ్ర♦హ్లాదుఁడేల
సంశయింతువు? శౌరియి♦చ్చటనె కలఁడు. 72

వ॥ సర్వాంతర్యామియైన శ్రీహరి యీసభాస్తంభ మధ్యమున
నేలకానరాకుండును! చూచుశక్తి కలదేని చూడుమా! యను తన
యుని పల్కులువిని దానవేంద్రుండు పండ్లుపటపటకొఱుకుచుఁ జేత
గదాదండమునుధరించి నేలకురికి,

మ॥ గద కేలన్గొని దానవేశ్వరుఁడు హుం♦కారంబుల న్సల్పుచున్
"మద మాతంగము పద్మనాళమును ద్రుం♦పంగావురీతి"న్సభా
సదు లాశ్చర్యమునందిచూడఁగ సభా♦స్తంభంబును న్మోదఁగా
సదయుండౌహరి భక్తవాక్యపరిర♦క్షాదక్షుఁడై యత్తఱిన్. 74

—♦ హరి నృసింహరూపమున హిరణ్యకశిపుని వధించుట ♦—

చ॥ నరహరియై భయంకర ని♦నాదము నింగినిముట్ట లోకభీ
కరముగ దానవేశుని న♦ఖంబులఁజీరి తదీయరక్త ము
త్తరి సభనున్న దానవులు ♦ దద్దరిల న్వెదచల్లి ప్రేవు లం
దరు కనఁ దాల్చికంఠమున ♦ దాసజనావనుఁడై జగంబునన్, 75

గీ॥ కనకకశిపుని నృహరి యా • గతి వధించి
భక్తుఁడైన ప్రహ్లాదుని • వాంఛితముల
నొసఁగి తాఁ దిరోహితుఁడయ్యె • "స్వామి" హరి
దాసులకు నసాధ్యముగు కృ • త్యంబు కలదె!" 76

గీ॥ అరయఁ బ్రహ్లాదుఁడిటుల శ్రీ • హరిపదాబ్జ
గానరతుఁడయి హరిభక్త • గణమునందు
నగ్రగణ్యుఁడగుటకు మ • హాత్ముఁడైన
నారదునిబోధయె కారణంబుగాదె. 77

గీ॥ బ్రహ్మనందనుఁడైన నా • రదునివలన
భక్తవర్యులై శాశ్వత • ముక్తిఁగన్న
వారిలో ధ్రువుఁడను బాలు • మానుఁడొకఁడు
వినుఁడి వచియింతు నాతని • ఘనచరితము. 78

—• ధ్రువోపాఖ్యానము •—

సీ॥ ధరణీశుఁ డొక్కఁ డుత్తానపాదుండు ధ
ర్మాత్ముండు విమలుండు • మాన్యతముఁడు
వానికి నిర్వురు • భార్యలుకలరు సు
నీతియు సురుచి నా • నెగడువారు
వారిలోన సునీతి • పట్టమహిషి సాధ్వి
పతిపదార్చనరత • వరచరిత్ర
ఆ పుణ్యవతి కొక్క • డాత్మజుండు ధ్రువుండ
నెడువాఁడు సద్గుణా • న్వితుఁడు హితుఁడు
ఆ॥ వె॥ సుందరాంగియైన • సురుచికొక్కతనూజుఁ
డుత్తముఁ డను పేర • నొప్పుచుండు
నిటుల నా క్షితీశుఁ • డిర్వురు భార్యలు
పుత్రియుగము వెలయ • భూమినేలు. 79

గీ॥ పరమలావణ్యవతి చిన్న • భార్య [illegible]
[illegible] సతిశేఖరుల్ల ము [illegible] • [illegible]
పట్టమహిషి సునీతిని • వదలి [illegible]
సహితముగ సంతోషపడుచుండె • సాగసు [illegible]. 80

గీ॥ పట్టణంబున కావల • భవనమొకటి
దారసుతులకై కట్టించి • వారినందు
నిలిపి "స్త్రీరూప లావణ్య • జలధి మునిఁగి
వెలికి వచ్చిననారి లే • పృథ్విఁగలరె?". 81

కం॥ తనపతి బహిష్కరింపఁగఁ
దనయుని వదనారవింద • దర్శనమున నా
జనని విచారమును మరచి
దినముల వెడలించుచుండె • దీనాననయై. 82

వ॥ ధ్రువకుమారుండు తల్లిచేఁ బెనుపఁబడి దశవత్సరప్రాయుండై జననివలన జనకుని వృత్తాంతమును దెలిసికొని తదవలోకన కుతూహలుండై. 83

—• ధ్రువుండు తండ్రినిఁజూడఁ గొల్వునకువచ్చుట •—

చ॥ జనకుని గాంచఁగోరి రభసంబునఁ గొల్వున కేగి యుత్తము
న్దన యొడిలోనఁ జేర్చుకొని • తద్దయు ముద్దిడుచున్న తండ్రిని
న్గని దరిఁజేరి యంకమునఁ • గాలిడ మాటిటతల్లి యుత్తలం
బున కరుదెంచి యాధ్రువుని • ముందుకుఁద్రోసి వచించె నీగతిన్.

ఉ॥ అందని మ్రానుపండ్ల కిటు • లఱ్ఱును సాచఁ దలంచెదేల?" యో
మందమతీ! సునీతికిఁ గుమారుఁడ వౌటయె కారణంబుగా
నందుకొనంగలేవు జన•కాంకము కానఁ దపంబొనర్చి నీ
వందుము మత్సుతత్వమును • యత్నము సిద్ధియగున్ కుమారకా!

గీ॥ శీఘ్రమే పోయి వనిఁజేరి ♦ శ్రీరమేశుఁ
దలఁచి తపమునుజేసి మద్గర్భమందు
జననమందినఁ దండ్రియుఁ ♦ దెన్నఁగ భాగ్య
మబ్బునన విని ధ్రువుఁడతి ♦ వ్యాకులుఁడగు. 86

కం॥ జనకుని యౌదాసీన్యం
బును మాఱుటతల్లి క్రౌర్య♦మునుగని ధ్రువుఁ డా
త్మను గడుదురపిల్లుచుఁ దన
జనని సునీతి నివసించు ♦ సదనముఁ జేరెన్. 87

గీ॥ సవతితల్లి మూలంబున ♦ సంభవమగు
పరిభవము చిత్తమునుగాల్పఁ ♦ బరమశోక
భరము సైపఁగలేక యా♦ బాలకుండు
జనని యొడిఁజేరి విలపింప ♦ సాగెనపుడు. 88

కం॥ విలపించు తనూజునిఁ గర
ములఁ గౌఁగిటఁజేర్చి శిరము ♦ మూర్కొని తనయా!
కలఁతం జెందఁగ నేటికి?
పలుకుము కారణమటన్న ♦ బాలకుఁ డనియెన్. 89

చ॥ జనకుని కొల్వుకూటమున ♦ సంభవమైన పరాభవంబును
జ్జననికిఁదెల్ప నాసుతు వి♦చారముతోఁ దగఁ జేర్చి పల్కె నో
తనయ! నిజంబు నీసవతి♦తల్లి వచించినమాట "మందభా
గ్యన కెటులబ్బుఁ దండ్రియొడి" ♦ యటంచుఁ జెందుమిఁకన్ గుమారకా!

—సవతితల్లి చేఁ బరాభవింపఁబడి విలపించు ధ్రువునిఁ దల్లి యూరడించుట—

గీ॥ పరమనిర్భాగ్యనగు నాదు ♦ పట్టివైన
కారణంబునఁ దండ్రియం♦కమునఁ జేరు
భాగ్యమును గోలుపోతివి ♦ "వసుధను దుర
దృష్టవంతులఁ గాచువా♦రెవరు? తండ్రి!." 91

సీ॥ రార నాసుకుమార ! ◆ రారా ! యను చుఁబల్కి
కౌఁగిటఁగదియించు ◆ గారవంబు
వాత్సల్యమున ప్రేమ◆పాత్రిలోఁ దనప్రక్కఁ
గుమువఁగఁ జేసెడు ◆ గొప్పతనము
రార ! తండ్రీయని ◆ రత్నాభరణములఁ
జేతులార ధరింపఁ ◆ జేయు ముద్దు
నింపోలగింబున ◆ నిన్నొడిలోఁ జేర్చి
వ్రాలఁగఁ బ్రేమించు ◆ లాలనంబు
గీ॥ తండ్రివలనఁ దీరకపోయెఁ ◆ దనయ ! నీకు
భువనమోహినియైన నీ◆సవతితల్లి
యుంచుఁగల ప్రేమ, నాపట్ల◆నతిశయిల్లు
కోపమే నీదు దురవస్థ◆కును గతంబు, 92

చ॥ వలపులభార్యయౌ సురుచి ◆ పక్షముఁబూని సుతుండవైన ని
న్నలఁపక పల్కరింపక స◆దస్యులుచూడఁ బరాభవించెఁగా !
పలికెద నొక్కయుక్తి నిదె ◆ భావమునన్దలపోసి యాగతిన్
సలిపిన నీదువాంఛితము ◆ సత్వరమే సమకూరుఁ బుత్రకా!, 93

గీ॥ పతిపరిత్యక్తనైన నా◆పట్టి వగుచు
జనన మందుటవలన నీ◆జనకునంతి
కమ్మనుండి బహిష్కర◆ణమ్మునంది
నాఁడ వోపుత్రరత్నమా ! ◆ నేఁడు నీవు. 94

గీ॥ కాన జనకు నాశ్లేష సౌ◆ఖ్యంబు నీవు
కోరియున్న నే నాడు సూ◆క్తుల గ్రహించి
యటుల నొనరించితేని నీ◆యభిమతంబు
సఫలమగుఁ గాన నారీతి ◆ సలుపుమయ్య! 95

శా॥ ఏకాంతస్థలవాసివై స్థిరుఁడవై యుండీపని శ్యామునిన్
శ్రీకాంతాహృదయేశు నాథు నెదలోఁ జింతించుచున్ భక్తి నా
లోకారాధ్యునిఁ గొల్చితేని కమలాలోలుండు సంతృప్తుఁడై
నీకాంక్షల్ నెఱవేర్చునం చెఱుఁగుమా నీ చిత్తమం దాత్మజా!। 96

గీ॥ ఇదియె తగుమార్గ మిల నీ యభీప్సితంబు
తీరుటకుఁ గానఁ బుత్త్ర! యా శ్రీరమేశు
కరుణఁ బడయుయత్నింపు సత్త్వమున తపము
సేయఁబొమ్ము మాధవుఁడు రక్షించు ననఘ. 97

చ॥ జననివచించు సూక్తుల నిజాంతరఁగంబున నెట్టనిల్పి యా
మనమున నెంచి మాధవుని మానుగఁ దల్లికి మ్రొక్కి యామె దీ
వనల గడించి కానకుఁ దపంబొనరింపఁ బ్రయాణమయ్యె నా
యనఘుఁడు బాలకుండు మది నాత్మపరాధనమున్ దలంచుచున్.

చ॥ చనిచని కాంచె నాధ్రువుఁడు సాల రసాల కపిత్థ దేవదాం
చన పిచుమంద వంశ వట చందన భూరుహ సంయుతంబు, భీ
షణ మృగరావసంకులము, సారసపూగ సహోయుతంబు, పా
వన మునివాటికా గణ విభాసితమైన వనాంతరస్థలిన్. 99

కం॥ ఒక్కఁడుఁ డదరక బెదరక
యొక్కఁడు పయనములఁ గడచి మృగసంకులమై
మిక్కిలి భయమును గొల్పెడి
యక్కానం జేరి నిశ్చితాత్ముండగుచున్. 100

—: తపముఁ జేయ వనమునఁ జేరిన ధ్రువునకు నారదుఁడు కర్తవ్యము నుపదేశించుట :—

గీ॥ అచటఁ గల దీర్ఘశాఖా సమావృతమగు
వట తరుచ్ఛాయఁ గూర్చుండి భక్తవరదుఁ
డైన హరిఁ గూర్చి తపముఁ జేయఁగ దలంచు
చుండ నేతెంచె నారదుఁ డొక్కనాఁడు. 101

చ॥ మునివరుఁ గాంచి బాలకుఁడు ♦ మోదముతోడ స్వకీయమస్తకం
బును బదయుగ్మమం దునిచి ♦ మ్రొక్కి కరంబులు మోడ్చి యిట్లు ప
ల్కెను దమ రెవ్వరీగతి నిరీక్షించ నుండ్రన్ననుగావ నెంచి నా
మనమునఁ గల్గు చింతలను ♦ మాన్పఁగ వచ్చిన దేవరాజవా! 102

గీ॥ అనుచుఁ దన్నుఁ బ్రశ్నించు నా ♦ యర్భకుఁ గని
మందహాసం బొనర్చుచు ♦ నిట్టు లనియె
రాజనందన! నేను నా ♦ రదుఁడను సుకు
మారబాలుఁడ వీవు ♦ చేర నేల! 103

చ॥ కడుఁ బసివాఁడ వీవిటులఁ ♦ గానన భూమికిఁ జేర నేల? రో
బుదులే! పథంబు దుర్గమము ♦ మోమున వన్నె తొలంగెఁ, బాదము
ల్గడుఁ బడుచుండె నీవిటులఁ ♦ దల్లినిజంబు డిసివీడి యొంటి నీ
యడవిని జేరినాఁడవిది ♦ యద్భుతమౌఁగద బాలకోత్తమా!. 104

గీ॥ నీదు ముఖవైఖరిని గమ ♦ నించి చూడ
నొక పుడమిఱేని పట్టివై ♦ యుందువనెడి
తలఁపుగలిగెను నీదు వృ ♦ త్తాంతమెల్ల
నాకు దాచక నెఱిఁగింపు ♦ మా! కుమార!. 105

వ॥ అని ప్రశ్నించు నారదునకు ధ్రువుండు పునఃపునః ప్రణామంబు
లాచరించి భక్తిపూర్వకముగ నిట్లనె.

గీ॥ ధారుణీశ్వరుఁడైన యు ♦ త్తానపాదు
తనయుఁడను ధ్రువుఁడను పేరఁ ♦ దనరువాఁడ
సవతితల్లి మూలకముగ ♦ సంభవమగు
పరిభవమె కారణంబు నా ♦ పయనమునకు. 107

కం॥ జనకుఁడు నిండోలగమునఁ
దనయుని ననుఁ బరిభవింపఁ ♦ దల్లి యొనర్చ
వనిలో హరిఁ గూర్చి తపం
బును సల్ప ననుజ్ఞనొసఁగె ♦ మునికులనాథా!. 108

గీ॥ రాజపుత్త్రుఁడ వగుచుఁ బ•రాభవమున
కవనిఁ బ్రతిసేయకుంట మ•ర్యాదయా? యెట్టియు
క్షత్త్రియకులంబునకుఁ గళం•కంబు గాదె?
సూర్యవంశగౌరవమైనఁ • జూడవలదె? 109

వ॥ అనిపల్కుచుఁ దండ్రికొలువుకూటమున జరిగిన యావద్వృత్తాంతమును దల్లియొసంగిన యుపదేశమును వినిపింప నారదుఁడు బాలకుని హృదయస్థైర్యంబునకును ఔత్సుక్యమునకును క్షాత్త్రోచితమైన పట్టుదలకును మదిలో సంతసించి, యిట్లనియె. 110

ఉ॥ బాలుఁడవైన నీవిటులఁ • బట్టుదలన్ వహియింపఁ బాడియే!
చాలవు నీవు కానలఁ బ్ర•శాంతతపోనియతిన్ వహింపఁగాఁ
జాలు పురంబుఁ జేరుము వి•చారముఁ దక్కి నృపాగ్రహాసనీ
లీల భరింపనేల? మర•లింపుము పూన్కి రాజపుత్త్రకా!, 111

గీ॥ బాలకుండవీ శైశవ • ప్రాయమందు
నాటపాటల విహరించు•నట్టి నీకుఁ
దగునె? యవమానజనిత చిం•తాభరంబు
కన విచిత్రము కాదె? ఔ•గానఁ బుత్త్ర!. 112

గీ॥ తల్లిదండ్రులు పల్కు క్రో•ధవచనముల
కిటుల నిలువీడి ప్రతిసేయ • నెంచునట్టి
తనయు లెటనైన నుందురే? • ధరణిలోన
బాలకుల కేల? యవమాన • వాక్యసరణి. 113

కం॥ అను ముని వాక్యముల న్విని
మనమున రోసంబెసంగ • మౌనీంద్రునితో
జననాథపుత్త్రుఁడన నో
యనఘా! క్షాత్త్రస్వభావ • మతిచిత్రంబా. 114

కం॥ పుట్టితి రాజకులంబునఁ
బట్టినపత్నినను ద్యజింప ♦ భావ్యమె నాకీ
ప్పట్టున ? నగరే నన్నఁగని ?
పట్టుదలన్ వీడువ తాత్రి ♦ భావంబగునే ?. 115

చ॥ జనని వచించినట్టి విధి ♦ స్వాంతమునందిడి యట్లొనర్పఁగా
మనమున నిశ్చయించితిని ♦ మారుతలంపులు లేవు నాకు ని
ర్జనమగు నీయరణ్యమున ♦ శౌరినిగూర్చి తపంబొనర్చి యా
యనఘు కృపావిశేషమున ♦ నందెద నాథునకామ్యభాగ్యమున్ 116

గీ॥ నామనోధైర్యమును దీప్ప♦ నో మహాత్మ !
హరి యనుగ్రహపాత్రుఁడ ♦ నగుటకుఁ దగు
సాధనములఁ దెల్పుము నీవె ♦ శరణమిటను
సదయ ! సద్గుణసాంద్ర ! నా♦రదమునీంద్ర ! 117

వ॥ మహానుభావుఁడగు స్వాయంభువమనువుయొక్క పౌత్రుఁడనగు నాకుఁ బూనినపూనికఁ బరిత్యజించుట తగనిపని యని తామెఱుంగరా ? సాపత్న్యమాతృతిరస్కృతి మదీయ హృదయభేద మొనర్చుటంజేసి చిత్తశాంతి లభింపకున్నది. నన్ను విరక్తునిగాఁ జేయక కర్తవ్యవిముఖునిఁగావింపక యనన్యాధిష్ఠితంబైన పదవి నందఁదలఁచిన నాకు మార్గదర్శకుఁడవై కర్తవ్యము నుపదేశింపు మని పాదములఁబడిన 118

గీ॥ పౌరుషోక్తులవచియించు ♦ బాలుఁగాంచి
కరములనుజేర్చి కౌఁగిటఁ ♦ గదియఁదీసి
పలికె సంతసమయ్యె నీ♦పట్టుదలకు
లచ్చిమగని కరుణ నీకు ♦ లభ్యమగును. 119

గీ॥ నీమనోనిశ్చయము మెచ్చుగ ♦ నీవచించి
యుంటి నీరీతి నిదె ధ్యాన ♦ యుక్తుఁడవయి
యాలకింపుము తెలిపెద ♦ హరినిఁ గూర్చి
తపముసల్పు విధానంబు ♦ ధను గమాని ! 120

—♦ నారదుఁడు ధ్రువునకు తపోవిధిని బోధించుట ♦—

వ॥ కుమారా ! ధర్మార్థకామమోక్షములను పురుషార్థ చతుష్టయ ప్రాప్తికి హరిభక్తియే ప్రధానసాధనము. నీవిప్పుడు యమునా తీరమునఁగల మధువనంబునకేగి స్నానమొనర్చి శ్రీమన్నారాయణ నమస్కారపూర్వకముగ యమ, నియమాదులు నలవరచుకొని తపంబును ప్రారంభింపుము. నీవు బాలుండవు. నిగమాధ్యయనాది కర్మానభిజ్ఞుండవు. కాన నీకుఁదగినట్లు నేనుపదేశంబు నొసంగు మంత్రంబును కుశాజినకృతంబులైన యాసనంబుల నాసీనుఁడవై చంచలత్వంబును మనోమాలిన్యంబును నశింపఁజేసి స్థిరచిత్తంబున జపించుచు. 121

సీ॥ ఆశ్రిత భక్తజ♦నాధారుఁ డమలుఁడు
సురుచిరరూపుండు ♦ సుందరుండు
కమలాశ్రయుండైన ♦కమనీయ వక్షంబు
కలవాఁడు సకలమం♦గళకరుండు
కరుణాపయోనిధి ♦ పరమార్థసంధాత
ప్రణుతార్తిహరుఁడు లా♦వణ్యమూర్తి
కమనీయ వనమాలి ♦ కాధరుఁ డభయప్ర
దాత సర్వాభీష్ట ♦ దాయకుండు

గీ॥ అనుపమానందమూర్తి పీ♦తాంబరుండు
యోగిజన చిత్తధాముండు ♦ భోగిశయనుఁ
డఖిలభూతాంతరాత్ముండు ♦ శ్యామలుండగు
హరిని మదినిల్పి తపము సే♦యంగవలయు. 12[illegible]

వ॥ నారయొసంగిన ద్వాదశాక్షరకలితంబగు వాసుదేవ మంత్రంబును జపించుచు దాని నృచ్ఛిలాదిరూపములలో నేదైననొకదాని యందు సర్వేశ్వరుని యాకారమును ధారణఁజేసి పూజించు చుండుము. అట్లొనర్చునయెడల నాదేవాదిదేవుండు నీకభిమతార్థంబు నిచ్చును. తపమొనర్చుకాలమున సంభవించుచుండెడి తాత్కాలికాంతరాయములకు మనస్సును చలింపనీయక దృఢపటిమఁగొనుము. నీకోర్కె నెఱవేరును. అనిపల్కి వాసుదేవ మంత్రమును ప్రణవసహితముగ నుపదేశించి వెండియు నిట్లనియె. 123

గీ॥ నేను తెలిపిన విషయము • లెన్నమ్మనమున
ధారణ మొనర్చి ప్రేమంబ • తప మొనర్ప
విమల యమునాతటంబున • వెలయుచున్న
మధువనముఁజేరుము ధ్రువకు • మార! ఇపుడ. 124

గీ॥ అనుచుబోధించి యాతని • ననిచి శీఘ్ర
గతిని నుత్తానపాదుని • కడకుఁబోయి
యానృపునిచేతఁ బూజితుం • డై శుభాస
నముననుండి యిట్లని జన • నాథుఁగాంచి. 125

ఉ. వన్నెఁ దొలంగియుండెను భ • వన్ముఖబింబము పార్థివేంద్ర! నీ
కున్న విచారకారణము • నోడక తెల్పుమటన్న వెంటనే
యన్నరనాథుఁడిట్లనియె • హా! మునినాయక! ఏమనందు నా
కన్న వివేకహీనుఁడిలఁ • గల్గునె? ఘోరకిరాతుఁడక్కటా! 126

గీ॥ అంతికంబున కరుదెంచి • యంకతలముఁ
జేరఁగోరినయట్టి నా • చిన్నితనయు
సురుచి మాటలువిని దయా • శూన్యుఁడనయి
వెడలనడచితి నాయట్టి • వెడఁగుకలఁడె!. 127

చ॥ జనకుఁడనైన నావలన ♦ సంభవమైన తిరస్కృతిన్ మనం
బునఁదలపోసి కానలకుఁ ♦ బోయె సుతుండుపాపు సిన్నవాఁడు నో
మునివర ! క్రూరసత్త్వగణ ♦ ము గ్రసి నాసుతుఁ డెంతవాఁ డకెనో
యని తలపోయుచుంటివిస "స్వ♦యంకృత కర్మఫలంబిదే కదా. 128

కం॥ ఈవిధముగ దురపిల్లెడి
భూవిభు వదనమును గాంచి ♦ మునియిట్లనె సీ
వేవిధమునఁ జింతిలకుము
మానవుఁడే కాదు నీ కు♦మారుని వనిలో. 129

చ॥ వరగుణధాముఁ డాధ్రువుఁడతి ♦ పావనుఁడైన భవత్కుమారుఁ డా
సరసిజనాభునిం దలఁచి ♦ చాలఁ దపంబొనరించి శ్రీరమా
వరుని యనుగ్రహంబున శు♦భప్రద నవ్యపదాధికారియై
వరములనంది రాఁగలఁడు ♦ వ్యాకులము న్విడు మింక భూవరా! 130

గీ॥ వంశదీపకుఁడైన నీ♦బాలకుండు
పరమ భక్తావతంసుఁడై ♦ సురలకైన
నందఁజాలనిస్థానంబు ♦ నందఁగలఁడు
చింతవిడువుము ♦ పోయివ♦చ్చెద నృపాల !. 131

వ॥ నారదుఁడీగతిని నుత్తానపాదునకు ధ్రువుని భవిష్యద్వృత్తాంతం
బెఱింగించి తనత్రోవనేగె. అటబాలుఁడగు ధ్రువుండు నారద
బోధను స్మరించుచు హరింబాడుచు యమునాతీరస్థమగు మధు
వనంబుఁజేరి. 132

మ॥ యమునాతోయములందుఁ గ్రుంకులిడి యా♦హ్లాదంబుసంధిల్ల నా
విమలస్వాంతుఁడు ధీరచిత్తుఁడు వనో♦ర్వి న్బిల్వమూలంబునం
దు మహానందముతో వసించి పరమా♦త్ముండైన శ్రీవిష్ణురూ
పముఁ జిత్తంబున నిల్పి సుస్థిరమతిన్ ♦ బద్మాసనాసీనుఁడై. 133

గీ॥ తపముఁ జేయ మొదలిడె నా♦ధన్యతముఁడు
పరిభవాగ్నికిఁ గోడు సా♦పత్న్యమాతృ
వాక్శరమ్ము లింధనమ్ము లై♦ భావమునకు
తూత్రరోషాభివృద్ధిని ♦ గలుగఁజేయు. 184

గీ॥ ఆదిఁ గందమూలాదుల ♦ నాహరించి
పిదప పర్ణాంబుభక్షుఁడై ♦ తదుపరి విమ
లానిలాశనుఁడై నిరా♦హారియగుచు
ఘోరతపమాచరించెఁగు♦మారుఁడపుడు. 185

—♦ ధ్రువునకు శ్రీహరి సాక్షాత్కరించుట ♦—

ఉ॥ ఆతఁడు సేయు ఘోరతప ♦ మాత్మకుఁ దృప్తినిడన్ గృపాబ్ధియా
మాతరుణీమనోధవుఁడు ♦ మంగళమూర్తి సరోజనేత్రుఁడా
భూతలనాథ నందనుని ♦ ముంగలనిల్చి వచించె నోకుమా
రా! తపమింకనిల్పుము వ♦రంబులఁగోరు మిదే యొసంగెదన్. 186

గీ॥ అనివచించినయాహరి ♦ యాకృతిఁగని
పరమవిభ్రమసంతోష ♦ భరితుఁడగుచు
మాట తడబడఁబాదయు♦గ్మమున వ్రాలి
వేడి కన్నీటిబాష్పము ♦ ల్విడువఁదొడఁగె. 187

వ॥ భగవానుఁడైన నారాయణుని దర్శనంబువలన బ్రహ్మానందపర
వశుఁడై పలుకలేక కన్నీరుగార్చు బాలభక్తునిగాంచి శ్రీహరి
తన శంఖముచే నతని కంఠకపోలప్రదేశంబులు స్పృశించినంత
మాత్రమున ధ్రువుఁడు సకలవిద్యావిశారదుఁడై యాధ్యాత్మిక
జ్ఞానసంపన్నుఁడై భక్తినిష్ఠుఁడై యంజలిఘటించి వేదార్థసమ్మి
తంబులగు వాక్యములతో హరి నిట్లు ప్రస్తుతించె. 188

—◆ ధ్రువుని హరిస్తవము ◆—

సీ॥ దేవ! నీవేకాకృతి నొల్లుచును భవ
నాఖ్యమాఖ్యమైన యాత్మయశక్తి
చేత విశ్వంబును సృష్టించి తత్పదా
ర్థాంతరంబులఁ జేరి సంతతంబు
ధాతువులందున్న జాతివేదసురీతి
నానాగణముల భాసమానుఁడవయి
విశ్వభిన్నుఁడవయ్యు విశ్వాత్మసంస్థిత
విశ్వరూపుఁడవౌచు వెలుఁగుచుండి

గీ॥ కార్యములకుఁ గారణుఁడవై కర్తనగుచు
నిఖలశక్తియుతుండవై నెగడునట్టి
యాదినారాయణాఖ్యుండ వైన నిన్ను
నభినుతించెన సర్వలోకైకనాథ! 139

మ॥ అరవిందాసన! త్వత్పదాబ్జయుగళధ్యానానురక్తిన్ భవ
చ్చరితాకర్ణన భాగ్యమున్నని సదా సంతృప్తులై నిర్జరుల్
పరమానందమునంది నిన్వదలి పోవన్జాలరే! శ్రీరమే
శ్వర! యీమానవులెంతవారు నిను సంచింతన చింతామణీ! 140

మ॥ పరమానందకరంబులై తనరు నో పద్మాక్షా! నీ సత్కథల్
సుర విద్యాధర సిద్ధ సాధ్య విబుధ స్తోమంబు వాంఛించు నీ
కరుణాపూరిత దృక్ప్రసారము సదా కాంక్షించుచున్నాఁడ శ్రీ
పరమేశా! భవనాశకా! గరుడగా! పద్మాలయానాయకా! 141

మ॥ పరుల న్వేడఁగఁబోను నెమ్మదిని నీపైనుంచి త్వన్నామము
న్పరమార్థంబని యెంచి పాడెదను శ్రీవత్సాంక! నారాయణా!
తరమే నీదుమహాప్రభావగుణము న్వాక్రిన్దలంప న్భవ
చ్చరణాబ్జంబుల నమ్మినాఁడ భువనేశా! దీనచింతామణీ! 142

మ॥ ఒకదీపంబె ప్రదేశభేదముల నెం◆తో పెక్కురూపంబులై
యకలంకస్థితిఁ గాంతినిచ్చు గతి నో ◆ యబ్జాక్ష ! నీ రూప మీ
సకలాజాండములందు భిన్నగతి దృ◆శ్యంబై విరాజిల్లుచున్
బ్రకటంబౌఁ గద పాపసంహరణ ! దే◆వా ! దీనచింతామణీ !. 143

దండకము

శ్రీ దేవదేవా ! కృపాపూర్ణభావా ! పరబ్రహ్మరూపా !
హరీ ! సచ్చిదానందమూర్తీ ! జగద్వ్యాప ! నారాయణా ! సర్వ
శక్త్యాత్మకా ! దీనచింతామణీ ! సర్వలోకావనా ! దివ్యతేజో
మయా ! భక్తమందార ! వైకుంఠవాసా ! రమాసుందరీ మాన
సాంతర్విహారా ! గుణాతీత ! కళ్యాణమూర్తీ ! మహాయోగి
హృద్ధ్యానగమ్యా ! శుభాంగా ! సమస్తంబు నీవే యటంచు
న్మదిన్నమ్మియున్నట్టి భక్తుండ నో లోకపాలా ! భుజంగేంద్ర
శాయీ ! ప్రభూ ! అల్ల క్షీరాబ్ధిన న్ద్రిచ్చువేళ న్సుధ న్దానవ
దైత్యావళుల్గోర నా మోహినీరూపముం దాల్చి దేవాళి
కందించవా ! యాసుధ న్నీవు వేదంబులం గొంచు వారాశినిం
జేరియున్నట్టి దైత్యున్ హయగ్రీవుని న్మీనరూపుండవై చంపఁ
గాలేదె ! కూర్మంబవై మందరం బెత్తఁగాలేదె ! క్రోడంబవై
యాహిరణ్యాక్షు మ్రందింపలేదే ! నృసింహంబవై భక్తప్రహ్లాదు
రక్షింపఁగాలేదె ! శ్రీవామనాకార ! శ్రీరేణుకానందనా ! రామ
చంద్రా ! యశోదాసుతా ! బౌద్ధకల్క్యాదిరూపా ! శుభాకార!
లోకాళికి న్నేతవై త్రాతవై యున్న నీశక్తిని న్సన్నుతింజేయ
నే నెంతవాఁడన్ భవత్పాద దాసానుదాసుండ నజ్ఞుండ బాలుండ
నో దివ్యరూపా ! రమానాథ ! యోభక్తమందార ! విష్ణూ !
నమస్తే నమస్తే నమస్తే నమః. 144

కం॥ అనియిటు నుతినొనరుచు భ
క్తునిరాజకుమారుఁ గాంచి ◆ తోయజనేత్రుం
డనె నో రాజాత్మజ ! నీ
మనమునఁగలవాంఛితంబు ◆ మాకెఱుకపడెన్. 145

వ॥ నీవుకోరిన సర్వోన్నతపదవి యేగతికిసందరానిదైనను నీయందలి కృపచేసి యిచ్చుచుంటిని. అదెట్టిదనిన వినుము. గ్రహ నక్షత్రగణ మండితంబైన జ్యోతిశ్చక్రంబునంగల మండలము లన్నిటికంటె మహోన్నతంబై ప్రళయకాలంబునందైన నశింపక శాశ్వతప్రకాశవంతంబైన ధ్రువక్షితి యను పదమును నీకిచ్చు చుంటిని. నేటికిరువదియాఱు వేల వర్షంబులు గతించినపిదప నీకా పదవిలభించును. అంతదనుక నీవురాజ్యభోగంబుల ననుభవించుచు మత్ప్రీతిగ ననేకక్రతువుల నాచరించి సర్వసుఖములనందుము. అంత్య కాలమున నన్నుస్మరించుచు సద్యోముక్తి సంప్రాప్తియుపానంబును పునరావృత్తిరహితంబును సర్వమండలోన్నతంబునునగు పదవి నంది కృతార్థుండవయ్యెదవని వరంబిచ్చి నారాయణుం డంతర్ధా నుండయ్యె. 146

—• ధ్రువుఁడు హరివలన వరములందీ పురమునకు వచ్చుట •—

క॥ తదనంతరంబు ధ్రువుఁడతి
ముదమునఁ దనపురముఁ జేరఁ • బోవఁగ జనకుం
డెదురై కడుసంతోషము
గదురఁగఁ దోడ్కొని సునీతి • కడకేఁగె నహా. 147

గీ॥ తల్లిదండ్రుల పాదప • ద్మముల కెఱఁగి
పూఁటితల్లి సురుచి చర • ణారవింద
ములకు వందనఁజేసి యా • పుణ్యమూర్తి
సోదరునిపైనఁ దనప్రేమఁ • జూపె ధ్రువుఁడు. 148

క॥ ముద్దులు కొమరుఁడు ధ్రువుఁ డల
పెద్దల యాశీస్సులందు • పిన్నలఁ బ్రేమన్
ముద్దుఁగొని గౌరవించెను
అద్దిర! యని పొగడ సుజను • లానందమునన్. 149

గీ॥ అంతట నుత్తానపాదుండు ♦ సంతసమున
జ్యేష్ఠపుత్రుని రాజ్యాభిషి క్తుఁ జేసి
పరమసంతృప్తుఁడై తపో♦వనముఁ జేరె
శాంతియుత జీవితంబును ♦ జరుపసెంచి. 150

గీ॥ తనప్రజావళి ముదమంద ♦ ధర్మసరణిఁ
జాలకాలము ధ్రువుఁడు రా♦జ్యమ్ము నేలి
ధరణినిన్వీడి శ్రీహరి ♦ కరుణవలన
నచలపదవిని జేరె నా♦ యనఘుఁడంత. 151

గీ॥ కాన మునులార! ధ్రువుఁడట్లు ♦ కమలనయను
భ క్తుఁడై దివ్యపదవిని ♦ బడయుట కల
నారదోప దేశముకాదె ♦ కారణంబు ?
అట్టి పరమోపకారి యీ♦యవనిఁ గలఁడె ? 152

కం॥ వినిపించెద మరియొకకథ
మునులార ! మృకండమౌని ♦ పుత్త్రుండగు స
జ్జననుతు మార్కండేయుని
ఘనచరితము నారదముని ♦ కార్యఫలంబున్. 153

—♦ మార్కండేయోపాఖ్యానము ♦—

చ॥ మునివరుఁడొక్కరుండు కడు ♦ పూజ్యతముండు మృకండనామకుం
డనఘుఁడు పుణ్యమూర్తి కలఁ♦డాతనిభార్య పతివ్రతాశిరో
మణి లలనావతంసము ర♦మాసమ భర్తృపదార్చనంబె కో
రును దనమానసంబున మ♦రుద్వతినామమున న్జెలంగుచున్. 154

గీ॥ ఆతఁడొకదినమునఁ గమ♦లాసనసభఁ
గాంచఁగ నిరుపమోత్సాహ ♦ కలితుఁడగుచుఁ
బోవఁదద్ద్వారపాలకు ♦ లమ్మునివరేణ్యుఁ
గాంచి సంతానహీనుని♦గా నెఱింగి. 155

—• మృకండుఁడు బ్రహ్మసభలో ద్వారపాలకు తిరస్కృతుఁడై తిరిగి వచ్చుట •—

కం॥ చతురాస్యసభ కనఘ! సం
తతి లేని మునీశ్వరులకుఁ • దగిదు చనంగా
సుతులున్నలోకము లేదా
యతిరయమున మగలుఁడయ్యె • గూశ్రమముకకున్. 156

గీ॥ ద్వారపాలురు పల్కిన • వాక్యములను
విని మృకండుఁడు నిట్టూర్పు • విడిచి శోక
తప్తహృదయుఁడై పరిభవ•దానవహ్ని
మది దహించుచుండఁగ నాశ్ర•మమ్ముఁ జేరె. 157

క॥ నడచిన వృత్తాంతము తన
పడఁతికిఁ దెల్పంగ నామె • పతినిఁగని తా
నుడివెను మతిదిమికసంగతి
విడుచుచుఁ గన్నీటి నమిత • విహ్వలమతియై. 158

గీ॥ స్వామి! మీయాశ్రమము వీడి • చనినపిదపఁ
బరమసాధ్వీమణులు ముని • పత్నులు మన
యాశ్రమముఁ జేర నే సప•ర్యలనొనర్చి
పీఠములపై నఁగూర్చుండ • వేడుకొంటి. 159

గీ॥ వార లాసీనలై తావ • నీరమడుగఁ
దెచ్చియిచ్చిన నన్నసం•తృప్తిఁ గోడఁ
గాంచి సంతానశూన్యను•గా నెఱింగి
వలదు మాకింక నీచేతి • జలములనుచు. 160

క॥ చనుచుండు తరిని నాదగు
కనులను బొమ్మలు గ్రమ్మంగాఁ గనియనిరో
వనితా ! విచారమేటికి ?
మనమున నీశ్వరుని నమ్ముమా ! ధర్మవతీ ! . 161

గీ॥ అనుచు నామునీశ్వరకాంత • లరుగ దైవ
వంచనంబున నెంతయు • వగచుచు మది
ఘోరచింతాభరంబునఁ • గూలిపోవ
వ్యాకులము నందుచుంటిని • ప్రాణనాథ ! 162

కం॥ నడచినవృత్తాంతమిటులఁ
బడఁతి మరుద్వతి వచింప • వ్యాకులమతియై
జడభావంబున నిశ్చే
ష్టుఁడగుచుఁ గూర్చుండె వృత్తి • శూన్యుండగుచున్. 163

—• మృకండాశ్రమమునకు నారదాగమనము •—

చ॥ ఇటులు విచారభారమున • నెంతయు వారలు పొక్కుచుండ న
చ్చటికరుదెంచె దేవముని • చంద్రుడు తామరసాక్షపాదసం
ఘటిత పవిత్రమానసుఁడు • గానవిలాసుఁడు నారదుండు సం
కటహరణుండు వేగను మృకండమునీశ్వరుఁగాంచు వాంఛచే. 164

ఉ॥ వచ్చిన మౌనిఁ గాంచి కడు • భక్తిని సాగిలి మ్రొక్కి శ్రద్ధ పెం
పచ్చపడన్ మృకండుఁడు నిజాంగనఁగూడి మహాదరంబుతో
నచ్చతురాస్యనందను గృహాంగణమందు వసింపఁజేసి యా
సచ్చరితు న్మునీశ్వరుని • సన్నిధినిల్చి నుతించి రీగతిన్. 165

సీ॥ తత్కాలమందుఁ బాతకములు హరియింపఁ
దగుసాధనంబు నీదర్శనంబు
కలుగఁబోయెడి శుభములకు సంపదలకుఁ
దగుసాధనంబు నీదర్శనంబు

పూర్వజన్మార్జిత • పుణ్యము ఫలియింపఁ
దగుసాధనంబు నీదర్శనంబు
పరమేశ్వరకరుణా • ప్రాప్తిఁగల్గుట కెల్ల
దగుసాధనంబు నీదర్శనంబు

గీ॥ వసుధలోన నీదర్శన • భాగ్య మఖిల
నరుల జన్మత్రితయపుఁ బుణ్యములఁ దెల్పి
ధన్యులనుజేయుఁగాదె యో • తాపసేంద్ర!
ప్రకట సద్గుణసాంద్ర! నారదమునీంద్ర! 16

గీ॥ అఖిలశాస్త్ర పురాణేతిహాసములకు
నీవె కారణుఁడవుగాదె? • నీదుశక్తి
సాధురక్షణ దుష్టశి • క్షణములఁ గ్రాల
విమల భక్తాన్వయాధార! • విధికుమార! 167

గీ॥ పలువిధంబులఁ దన్నిటు • ప్రస్తుతించు
పుణ్య జాయాపతులఁ గాంచి • మునివరుండు
మౌని దంపతులార! మీ మదిఁ గలంచు
వెతనశించుటకొక మంచి • వెరవుఁ దెలుతు. 168

—• నారదుఁడు మునిదంపతులకుఁ దపముఁ జేయుమని బోధించుట •—

వ॥ అదెట్టిదో వచించెదను సావధానముగ నాలింపుఁడు. 169

కం॥ శర్వుని యనుగ్రహంబున
సర్వాభీష్టములుతీరు • సంశయమేలా!
సర్వేశ్వరుఁడగుమన్మథ
గర్వాహరుఁ గూర్చి తపముఁ • గావింపుఁ డొగిన్. 170

చ॥ వెలయుఁగదా మహేశునకుఁ • బ్రీతికరంబగువారణాశి మీ
రలచటకేగి గంగను గరమ్మనురక్తిని స్నానమంది ని
శ్చలమతి విశ్వనాథపద • సారసముల్భజియించి మాధవా
దుల వినుతించి కాశిని • తోరపుభక్తిఁ దపంబొనర్పుఁడీ. 171

కం॥ కరుణామయుఁడగు విశ్వే
శ్వరుఁడు భవద్వాంఛలెల్ల ♦ సమకూర్చు మునీ
శ్వరదంపతులారా! మీ
రరుగుఁడిఁక స్వపముసర్ప ♦ నటవీస్థలికిన్. 172

గీ॥ అని ప్రబోధించి నారదుఁ ♦ డరిగె నంత
నామృకండుఁడు వైశంబ ♦ భామతోడ
శుభముహూర్తంబునఁ బరమే♦శునిఁదలఁచుచు
వారణాసీపురమునకుఁ ♦ బయనమయ్యె. 173

కం॥ కొలదిదినంబులకును వా
రలు కాశీనగర పరిస ♦ రమునకుఁజని ముం
గలను బ్రవహించు గంగా
జలఘోషము విని యతంఁ ♦ సతితో ననియెన్, 174

చ॥ హరిచరణాబ్జ సంజనిత ♦ నోట మదీయ జలానఁగ్రుంకిన
న్దురుతర పాతకంబులను ♦ గూల్చెద రండని పల్కెనాఁ గ బం
ధురమలయానిలోచ్చలిత ♦ తుంగతరంగజమంగళార్భటిన్
వరసురనిమ్నగాజనిత ♦ పావనఘోషము నాలకింపుమీ. 175

గీ॥ అనివచించుచు నుత్సాహ ♦ మతిశయిల్ల
ధర్మపత్నితో జాహ్నవీ ♦ తటముఁజేరి
కరయుగంబును జోడించి ♦ గంగనిటులఁ
బ్రార్థనముఁజేసి రత్యంత ♦ భక్తిగదుర. 176

మ॥ అమితామోదము నీదుదర్శనము న♦వ్యానందసంధాయకం
బు మహీ న్నీజలపానశక్తి సురసం♦పూజ్యా! సదాపుణ్యలో
కముల న్జేర్తువు నీదుభక్తుల నహో ♦ గంగాభవానీ! మహా
త్తమవాఁగాదె భవత్ప్రభావమిలమా♦తా! విష్ణుపాదోద్భవీ!. 177

మ॥ వ్రతము శ్రీవగురూత్తమాగ్రిజాల సేన ఋష్యాదానంబుల
స్రుతతంబున్నొఆవేర్చియు స్వగిరీగో • సాగసంగానీని శ్వా
శ్వేతము క్తి న్భవనీయుఘ వ్యసనీ • స్నానసంబున గ్రాంచి రో
నతభక్తాన్వయపోషిణీ! సుగంధిని! • నానాజనోద్ధారిణీ! 178

గీ॥ ఇటులు నుతియించి వారలు • తృప్తిదీర
సంతసంబున జాహ్నవి • జలములందు
స్నానమొంది యనుష్ఠాన • సరణిదీర్చి
విశ్వనాథుని దర్శింప • వెడలిరపుడు. 179

వ॥ సత్వరగమనంబున విశ్వేశ్వరాలయంబుఁ జేరి యమ్మహాదేవుని
జ్యోతిర్మయలింగస్వరూపు నిట్లు ధ్యానించిరి. 180

సీ॥ వేదాంతవేద్యాయ • నాదానుమోదాయ
పురత్రాత్మకాయ నమః స్వయాయ
కళ్యాణరూపాయ • గౌరీ సనాథాయ
మునివినుతాయ నమో హరాయ
భక్తకామితదాయ • పాపసంహారాయ
మోహవినాశాయ నమో భవాయ
దేవాదిదేవాయ • పావనాయ శివాయ
సచ్చిదానందాయ • శంకరాయ

గీ॥ నీలకంఠాయ నిత్యాయ • నిర్గుణాయ
లోకపాలాది వినుతాయ • శ్రీకరాయ
శాంతరూపాయ ధ్యేయాయ • స్మరహరాయ
ఈశ్వరాయ నమోఽస్తు తే • హితకరాయ. 181

గీ॥ సద్దయుండౌ విశ్వేశు • వినుతిఁజేసి
శ్రీవిశాలాక్షిఁ గొనియాడి • చిత్తమలర
నన్నపూర్ణామహాదేవి • యడుగులకును
మ్రొక్కిరా పుణ్యదంపతుల్ • ముదమునంగ. 182

వ॥ తదనంతరంబ మృకండుఁడు భార్యాద్వితీయుఁడై కాలభైరవ
దండపాణి ఢుంఢిగణేశాది దేవతాలమందిరములకేగి వారలకు నమ
స్కృతులు గావించి నిత్యయాత్ర పంచగంగాయాత్రల నొనర్చి
కాశీపురంబును నిర్గమించి యచటికిఁ గొలఁదిక్రోసుల దూరంబునఁ
గల వనంబున వటతరుచ్ఛాయను పర్ణకుటీరంబు నిర్మించుకొనిన
వాఁడై 183

చ॥ నిరుపమభక్తి నీశ్వరుని • నిల్పి మనంబున దేవబృంద మ
బ్బురపడఁ గందమూలఫల • భోజనుఁడై యనిలాదుఁడై భయం
కర పవనాతపంబుల వి • ఘాతము లెన్నక సుస్థిరాత్ముఁడై
పురహరుఁ గూర్చి ఘోరతప • మ్ము న్సలిపె న్మునివర్యుఁ డావనిన్. 184

— • తపముఁ జేయు మృకండునకు శివుఁడు ప్రత్యక్షమగుట • —

ఉ॥ ఆతఁడు సేయు ఘోరతప • మాత్మకుఁ దృప్తి నిడ న్మహేశుఁడా
శీతనగాత్మజాధవుఁడు • శ్రీరజతాచలవాసుఁ డెంతయో
ప్రీతిని నందివాహుఁడయి • తృప్తియొసంగ భవాని వెంటరాఁ
నా తరుణేందుమౌళి గర • శాదుఁడు దర్శనమిచ్చి యిట్లనెన్. 185

గీ॥ చాలుచాలు మృకండ! నిన్ • బోలువార
లీజగంబున లేరు సం • తృప్తి నొసఁగ
నిశ్చలంబైన నీ తపో • నిష్ఠ మాకు
నుర్వి నీ వంటి సద్భక్తు • లుండ రరయ. 186

గీ॥ నీ మనంబునఁగల కోర్కె • యేమొ తెలియఁ
బలుకు మొసఁగెద నీదగు • వాంఛితమును
పరమభక్తి నన్గొల్చు మ • ద్భక్తవరుల
వాంఛఁ దీర్చుటయే నాదు • ప్రతిన కాదె? 187

చ॥ అనవిని యా మహామౌని యంతయుఁ [illegible] మూ
ర్తిని గని మ్రొక్కి [illegible] నుతించి [illegible] యిట్లనెన్
దినకర తేజ [illegible] ◆ [illegible]
తనయు నొసంగుమా! [illegible] ◆ [illegible]. 188

గీ॥ అచలజాపతివల్కె నీ ◆ వడిగినట్టి
వాంఛితము నిశ్చిఁగాని నా ◆ పలుకు వినుము
పరమసుగుణాఢ్యు [illegible] ◆ [illegible] వాని
నైన దుర్గుణుఁ జిరంజీవి ◆ నైన "నిశ్చి". 189

ఆ॥ వె॥ తెలుపు మిప్పుడనిన ◆ దేవ! దుర్గుణుఁడైన
తనయుఁడేల? నాకు ◆ ధర్మనిరతు
సుగుణవంతుఁడైన ◆ సుసుమాగు నొసఁగు ము
ల్పాయువుగల కొమరుఁ ◆ డైన నేమి? 190

గీ॥ నావుఁడట్లుగాక యనుచు ◆ నాగధరుఁడు
పలుకఁగ మరుద్వతీ దేవి ◆ పార్వతీ ము
ఖారవిందముఁ గాంచి పాదాబ్జములను
వందనమొనర్చి యిట్లని ◆ ప్రస్తుతించె. 191

శా॥ శ్రీసంధానములై మహామహిమచే ◆ శేగీయమానంబులై
దాసశ్రేణి కభీష్టదాయకములై ◆ త్రైలోక్య పూజ్యంబులై
వాసింగన్న భవత్పదంబుల నెడ ◆ స్వర్ణించెద న్భక్తితో
నోసంతాపనివారిణీ! భగవతీ! ◆ యోతల్లి! దుర్గాంబికా! 192

ఉ॥ నీదుతలంపుచేత జననీ! భువనావలి బుట్టె త్వత్కృపా
మేదురదృక్పరంపరల ◆ మించి మహోన్నతిఁగాంచిసర్వదా
నీదువిలాసమై ఖరిని ◆ నీమహిమాదులఁ జాటుచుండె నో
వేదమయీ! భవత్కృతిక ◆ వేరుజనించునె? సర్వమంగళా! 193

ఉ॥ ఓపరమేశ్వరీ ! పంచమ ♦ యోగిహృదంతరవాసి ! నీ ! భవ
త్పాద్రిఘనుగోరుభక్తులఁ గృపన్గనుమా మముఁబుత్రమృత్యుసం
తాపదవానలంబునను ♦ దగ్ధముఁజేయఁ దలంపకమ్మ! గౌ
రీ ! పరదేవి ! మాయెడలఁ ♦ బ్రీతివహింపవె ! శంభుగేహినీ ! 194

గీ॥ చేతికిచ్చియొఫలము భుంజింపనీక
లాగికొనురీతిఁ బుత్రఫ ♦ లంబొసంగి
తత్ఫలానుభవము వేళ ♦ దయనువీడి
యమితదుఃఖాబ్ధిఁ ద్రోయఁగ ♦ న్యాయమగునె ? 195

గీ॥ కష్టములలోనఁ బుత్రశో♦కంబె గొప్ప
కష్టతరమాట దాని నే♦గతి సహింతు ?
గర్భశోకము రాకుండఁ ♦ గరుణఁగనుము
భక్తజనకల్పవల్లి ! శి♦వామతల్లి. 196

వ॥ ఇట్లు పదంబులంబడి దురపిల్లు మరుద్వతి నమ్మించుకొండపట్టి
కరమ్మ్రల తేవసత్తి యిట్లనియె. 197

గీ॥ తెఱవ ! దేవరహస్యంబుఁ ♦ దెలుపరాదు
నీదు పరమపాతివ్రత్య ♦ నిష్ఠయొకటె
సకలశుభముల నొసఁగఁగఁ ♦ జాలుఁగాన
నీకు శుభమగునని పల్కె ♦ లోకమాత. 198

కం॥ ఆముని దంపతు లడిగిన
కామితము నొసంగి గరళ♦కంఠుఁడు గిరిజా
రామామణితోఁ సితగిరి
ధామమ్మున కరిగె మౌని ♦ దంపతులంతన్. 199

—• మార్కండేయుని జననము •—

గీ॥ ఆశ్రమమును జేరి శాంతి కాంత్యాదుల దీర్చి
ధర్మబద్ధులై దాంపత్య • ధర్మసరణి
గడుపుచుండుటనుం గాలము • గడచునంత
నియమగుణముచే నెలతప్పె • నింతి కపుడు. 200

కం॥ నవమాసమ్ములు గడచి ప
దవమాసము జరుగుచుండ • దనయునిం గనె నా
యువిద శివానుగ్రహమున
"శివతేజము పుడమిలోన • శిశువయ్యె" ననన్. 201

కం॥ ఆముని వాటికం గల ముని
కామినులందరును మోద • గ్రావ్యమానసుల్
సామోదహృదయులై చని
కామారి వరప్రసాదుం • గాంచిరి ప్రేమన్. 202

కం॥ దినములు పదిగడువంగ నా
ముని తన తనయునకు నామ•మును వ్రాసి ముదం
బున మార్కండేయుండనుచు
మనసారంగ దీవనములు • మాన్యులొసంగన్. 203

గీ॥ బాలచంద్రుడువోలె నా • బాలకుండు
తల్లిదండ్రుల కానంద • దాయకుడయి
యాశ్రమస్థిత సర్వజ•నావళు లతి
సంతసంబంద దాఁటెను • శైశవమును. 204

గీ॥ పంచమాబ్దంబురాఁగ న•బ్బాలకునకు
చౌలమున్ బూర్తిఁగావించి • సరసఁ జేర్చి
'ఓమ్నమశ్శివాయ' యనుచు • నుచ్చరింపఁ
జేసి వ్రాయించె నక్షరా•భ్యాస విధిని. 205

వ॥ బాల్యము గడచుచున్నకొలఁది సద్గుణవంతుఁడైన యాబాలుఁడు. 206

—♦ మార్కండేయుని విద్యాభ్యాసము ♦—

చ॥ గురుకులమందు బాలకుఁడు ♦ గోర్కెమెయి న్నకలాగమంబులన్
నిరుపమ భక్తితో చదివి ♦ నేర్పుగడించుచు శేషకాలము
న్హరశివ నామకీర్తనలఁ ♦ బాడుచుఁ దన్మహిమాదిగాథలన్
దరచుగ నాలకించుచు ముదంబునఁ బుచ్చుచునుండుఁ గాలమున్.

క॥ తనయు జీవితపరిమితిఁ ♦ దలఁచి తల్లి
దండ్రు లాతని మునుల పాదయుగములకుఁ
మ్రొక్కఁజేయఁ "జిరంజీవ ♦ పుత్ర!" యనుచు
వారు దీవనలిత్తు రా♦బాలకునకు. 208

గీ॥ బాలకున కష్టమాబ్దంబు ♦ వచ్చినంత
నుపనయనమొనరించి బ్రహ్మోపదేశ
మొసఁగె జనకుండు పిదప వే♦దోప దేష్ట
యైన యాచార్యసన్నిధి ♦ నప్పగించె. 209

వ॥ గురువులసన్నిధి నమ్మార్కండేయుఁడు వేద వేదాంగ శాస్త్రాదు
లధ్యయనమును జేయుచుండఁ బదుమూఁడు వత్సరంబుల ప్రాయము
నిండుటగమనించి మృకండ మరుద్వతులు వాని యాయుః పరి
మితిని దలంచినవారై పెల్లుగ దుఃఖించుచుండ. 210

ఉ॥ వారిమనోగతంబయిన ♦ వ్యాకులపాటును గుర్తెఱింగియా
నారదదేవమౌని కరు♦ణాళుఁడు వారలయాశ్రితిఁ జేరఁగాఁ
జేరె మహాతపోధను వ♦సిష్ఠమునీంద్రునియాశ్రమంబు గా
రీరమణీమనోహరునిఁ ♦ బ్రీతినిఁ బాడుచుఁ గౌతుకంబునన్. 211

గీ॥ చేరి యామహామునిని సంస్తుతించి యడిగె
నాతఁడిష్టంబు నారదు • నమితభక్తి
తోడఁ ద్వాదశి నతఁ డేగి • తోడి తెచ్చి
పూజలను సమభక్తితో మునియు నలరె. 212

గీ॥ సముచితాలాప సంభాషణములతోడ
గొంతకాలంబు గడచిన • యంత నార
దుండు బ్రహ్మఁ గాంచఁగఁజని • తోడితెచ్చె
నొక్కసంగతి యుత్సాహ • మెక్కఁ దగుదు. 213

కం॥ అనఘ ! మృకండమహాముని
తనయుని విద్యావిభూషు • తపస్సహితుఁ
జనసుతు మార్కండేయుం
గను బాలకుని గనంగ • నగుచు నుండెన్. 214

ఉ॥ ఏమనిపల్కుదు న్మునికి • లేశ్వర మానిదివ్యవృత్తమున
భూమిని నట్టిబాలకు న•పూర్వగుణాఢ్యుని సంతతీపతు
న్నామసమానసుందరుని • గానము గానముసేల్పసర్వదా
హైమవతీమనోహర మ•హత్త్వము నెంచుచు మానసంబునన్. 215

సీ॥ తెల్లవారఁగ లేచి • తల్లిదండ్రులపాద
పద్మంబులకుఁ జేయు • వందనంబు
పరమభక్తియొసంగఁ • గరములఁ దట్టుచు
గానమొనర్చు శంకరుని మహిమ
శ్రద్ధాసమేతుఁడై • శాంతచిత్తంబునఁ
జేయును బెద్దల • సేవ నెపుడు
స్నానసంధ్యాద్యనుష్ఠానముల్ దీర్చి స
కాలంబునకు వహ్ని • కార్యవిధిని

గీ॥ భక్తితో నటు సేయఁగ నాసక్తుఁడగుచు
శంకరవరప్రసాద సంజనితుఁడైన
యీకుమారు సుగుణసమూ • హముల నెన్న
నవనిశక్యమె? నాకు బ్రహ్మర్షిచంద్ర!. 216

గీ॥ వినుము మునినాథ! నాదొక • మనవి కలదు
అతిరయంబున నావెంట • నామృకండు
నాశ్రమంబున కరుదెంచి • యీ కుమారు
వందనముఁగొని దీవింపవలయు నిపుడె. 217

వ॥ శ్రమయని తలంపక నా యీ ప్రార్థనమును మన్నింపవలయునని వేఁడు నారదునిమాటలఁ ద్రోసివేయఁజాలక వసిష్ఠుఁ డాతనితోఁ బయనమై మృకండు నాశ్రమముఁజేర నమ్మునిభార్యయగు మరుద్వతిం గూడి వసిష్ఠ నారదుల కెదురేగి యర్ఘ్యపాద్యాదు లిచ్చి యుచితాసనంబులఁ గూర్చుండఁబెట్టి వసిష్ఠునిఁ బెక్కుగతుల వినుతించి. 218

గీ॥ బ్రహ్మతేజో విరాజిత! • వందనంబు
వందితాఖిల సురగణ! • వందనమని
పదములకు మ్రొక్క నా ముని • ప్రవరుఁడపుడు
పరమవాత్సల్యమునను దీవన లొసంగె. 219

కం॥ మునినాథుని పాదంబులఁ
దనయుని బడవేయ మాని • తల్లజుఁ డాగా
బునిఁగని సంభ్రమము మదిని
పెనఁగొనఁగ వసిష్ఠుఁ డమిత • విస్మితుఁడగుచున్. 220

— వసిష్ఠమహాముని మార్కండేయుని దీవించుట —

సీ॥ ప్రతిసమయంబును • బరమేశ్వరధ్యాన
పరవశత్వంబునఁ • దిరుగువాని
సకలపదార్థ సంచయమందుఁ బరశివు
న్వీక్షించి కన్నీరు • విడుచువాని

పంచాక్షరీమంత్ర • పఠనంబునను సదా
లగ్నచిత్తుఁ డయితి • [illegible]
సర్వకాలములందు • సద్భావగాంభీర్య
సంధ[illegible] • [illegible]

గీ॥ దైవతములందుఁ బితరులఁ • దలఁచి యజ్ఞ
కాలములఁ గొల్చినావు బ్ర • హ్మణులను
సకల సుగుణాలవాలుఁ బ్ర • జ్ఞానమేరుఁ
గని వసిష్ఠుండు దీవించెఁ • గను[illegible] 221

ఉ॥ శ్రీకరుఁ డాట దేవుఁడు ప్రి • యోక్తి విలాసగుణాభిరాముఁ డా
ర్యాకమలాననా హృదయ • రంజనుఁ డంగజసన్నిభుండు నిత్య
భాకరుఁ డాత్మమూర్తి గగ • [illegible]నానాగ్రహంబులను
నీకు లభించు భాగ్యములు • నిల్వనము [illegible] దీర్ఘజీవివై. 222

మ॥ అని దీవింపఁగ నారదుండనియె నో • యార్యా! మహాత్ముండు తా
నని నీ బాలుఁడు భోగభాగ్యములనాఁ • డంచు స్మరించెన్ [illegible]
శిను దద్భిన్నము కాదె నీదు మనువు • బ్రహ్మర్షివర్యా! వసి
ష్ఠుని వాగ్జాలమసత్యమైన భువన • స్తోమంబు కంపింపదే? 223

ఉ॥ నారదుఁడన్నయట్టి వచ • నంబులఁ జింతిలుచుండె వసిష్ఠుఁ డా
కారముఁగొన్న విగ్రహము • కైవడి నిశ్చలుఁడై తలంచె ని
ట్లారక తెచ్చుకొంటి నెటు • లో గద యాడినమాటనిల్పు టా
ర్యారమణుం డొసంగిన, ని • యాయుకముజ్జపడాఁట శక్యమా? 224

గీ॥ ఏమి కర్తవ్యమో తోఁచ • దిపుడు మనకు
నారదా! యన్న నాతండు • నగుచుఁ బల్కె
నింత యల్పవిషయమున • కిటుల వంతఁ
జెందఁగా నేలనయ్య? వ • సిష్ఠమౌని! 225

గీ॥ పరమపావనుఁ డనఁగు నీ ◆ వాక్య మిపుడు
సార్థకమె గాని యేరీతి ◆ వ్యర్థమగును?
కలవ రొందిన తెరవ యందు ◆ పలుకుచుంటి
దాని నాలింపు మది యొక ◆ కర్తవ్య మిపుడు. 226

కం॥ మనమీ బాలునిఁ గొనియా
వనజభవపదయుగమునఁ ◆ బడవేయుటయే
ఘనకర్తవ్యము తదుపరి
కనఁగలమటుపై నిజరుగు ◆ కార్యంబేమో. 227

వ॥ అనిపల్కి వసిష్ఠు నంగీకరింపఁజేసినవాఁడై తల్లిదండ్రుల యనుమతి పై మార్కండేయుని వెంటఁగొని మువ్వురును సత్యలోకముం జేరి చతుర్ముఖసభాస్థలంబునకేగి తన్మధ్యమున వామభాగాసీనయైన పలుకులచెలువయొనర్చు వీణాగానమునకుఁ దలయూఁచుచున్న తమ్మిచూలిం గాంచి సమీపించి నమోవాకంబులు సమర్పించి వెంటనున్న మార్కండేయుని వందనంబొనరింపుమనుటయు నాయర్భకుండు పరమేష్ఠిపాదద్వయమునకు సాష్టాంగప్రణామంబులాచరించి ముకుళిత కరాంజలియై యిట్లు ప్రస్తుతించె. 228

సీ॥ భువననిర్మాణ సం◆భూతయశోన్విత
పరమస్వరూపాయ ◆ పావనాయ
పరమపూత స్వయం ◆ భాసమానాగమ
శబ్దిత సుముఖాయ ◆ శాంతిదాయ
మధురసంగీత సం◆మ్యక్సాహితీకుచ
నవ్యభాషాసతీ ◆ నాయకాయ
నిజకృపారక్షిత ◆ నిఖిలభక్తగణాయ
లోకపాలనుతాయ ◆ శ్రీకరాయ

గీ॥ నిరతవేదాంత మార్గసం • చరణపరుడ
నిర్మలతపోధనాన్విత • నిఖిలదివ్య
మానిజనన కారణభూత • మానసాయ
వందితాయ నమోస్తు తే • భవ్యగేయ! 229

గీ॥ అని నుతించుచు ధాతపా • దాబ్జములకు
వందనముసల్పి యంజలి • బద్ధుఁడగుచు
నిలువఁబడియున్న మునిబాలు • నలువ కాంచి
సంభ్రమాశ్చర్య పూరిత • స్వాంతుఁడగుచు. 230

— • బ్రహ్మదేవుఁడు మార్కండేయుని దీవించుట • —

చ॥ వికసితపద్మలోచను వి • వేక సమన్వితు లోకసన్నుతున్
సకలగుణాభిరాముని వి • శిష్టచరిత్రు మృకండపుత్రుఁ గాం
చి కరము బాలకోత్తము ని • శీర్షము పైనిడి పల్కె నిట్టుల
ర్భక! శశిమౌళి నీ కొసఁగు • భద్రచిరాయు సుదారసంపదల్. 231

గీ॥ అల యుమాశంకరానుగ్ర • హమునుబొంది
వసుధలోఁ జిరంజీవివై • పరశివపద
భక్తమణివై మహర్షివై • బ్రదుకుమయ్య
భావిబాలుర కాదర్శ • భావుఁడవయి. 232

కం॥ వాణీపతి దీవనలను
మౌనీశ్వరు లాలకించి • మందస్మితులై
యా నలువఁగాంచి యని రీ
శానుం డీబాలు షోడ • శాబ్దుండనియెన్. 233

కం॥ ప్రాయము పదునారబ్దము
లే యని శంకరుఁడు నిర్ణ • యించెను మును దం
డ్రీ! యేతీఱఁగున నీ నుడి
యా యవసరమునను జరుగు • నించుక చెపుమా. 234

ఉ॥ నాపలుకు ఫాలి యిట్టనియె ♦ నా పలు కెన్నఁడు రిత్తకాదు గౌ
రీవరు పాదికేగి వినతించి సమస్తము నాజ్ఞ నందెదన్
నా వచనంబు సిగ్గు మని ♦ నాయకులార! భయంబు వీడుఁడీ
భావజ శత్రు భక్తిగణ ♦ పాలుఁడు నా సుతు లాలకింపఁడే. 235

గీ॥ మీరలీ బాలుఁగొని గౌతమీతటస్థ
తాపసాశ్రమమునఁ జేర్చి ♦ పాపహరుఁడు
దైవ మని మీకు తత్వమున్ ♦ ధ్యానవిధిని
దెలియఁబలుకుఁడు తదుపరి ♦ కలఁడు శివుఁడు. 236

కం॥ అని యానతిచ్చి చతురా
ననుఁడు మునీశ్వరులఁబంపె ♦ నారదుఁడు నసి
ష్ఠునివీడ్కొని మార్కండే
యునితో గమ్యస్థలంబు ♦ నొయ్యనఁ జేరెన్. 237

—♦ నారదుఁడు మార్కండేయునకు శివభక్తి బోధించుట ♦—

గీ॥ విమలమగు నొక తాపసా ♦ శ్రమమునందు
బాలుఁ గూర్చుండఁబెట్టి యీలీలమౌని
వత్స! సావధానుండవై ♦ పరమశివుని
భక్తి బోధింతు వినుమని ♦ పల్కె నపుడు. 238

వ॥ కుమారా! శ్రద్ధతో నాలకింపుము. కుమారాత్మీయుండును
సచ్చిదానందమూర్తియు సకలలోకశుభప్రదాతయు మృత్యుం
జయుండగు పరమేశ్వరుని మించిన దైవము వేరొండు లేదు. పరా
త్పరుండును నాదిమధ్యాంతశూన్యుం డగు నమ్మహానుభావుం
బరిశుద్ధహృదయముతో సేవించినవారి కెందును కొదువలు లేవు.
సకలాపన్నివారకుఁడైన యాపరశివుని లింగరూపంబునఁ బ్రతి
ష్ఠించి యందా యుమాపతి నావాహనంబొనర్చి ధ్యానాదిషోడ
శోపచారంబులఁ ద్రికాలములయందును బూజసల్పుచు నచం
చలమనస్కుండవై ధ్యాననిష్ఠుండవై తపంబొనర్చితివేని నీకు

సర్వారిష్టంబులును దొలఁగిపోవును. అమ్మహానుభావుని మహిమ
లవాఙ్మానసగోచరంబులు. 239

సీ॥ సంసార బంధము • లూడెలు నే? గౌరీశ
చరణాబ్జములఁ జేర • వలయు ననిన
దురిత సంఘంబులు • తొలఁగు నే? భక్తితో
శ్రీశివార్చనమును • జేయుమన్న
అఖిల కల్యాణము • లబ్బు నే? కైలాస
వాస సంకీర్తనం • బాడుమన్న
శాశ్వత దివ్యమో • క్షఫలంబు దొరకు నే?
దేవాది దేవుఁ జిం • తింపుమన్న

గీ॥ ప్రథమ లౌకిక విషయ వి • మోచనంబు
నందివాహను సచ్చిదా • నంద మయుని
స్వస్వరూపానుసంధాన • భాగ్యగరిమ
గలుగు నే? చంద్రశేఖరు • కరుణ లేక. 240

సీ॥ శ్రీకంఠ పాదరా • జీవపూజకు గాఁగ
హస్తముల్గల్గిన • యట్టి ఫలము
సాంబసదాశివ • సంకీర్తనంబు సే
వాగ్మిము లభియించి • నట్టి ఫలము
గౌరీశ్వరాలయ • గమనం బొనర్చుటే
పాదయుగంబున్న • వరఫలంబు
పరమేశు దివ్యరూ • పమును దర్శించుటే
కన్నులున్నందుకు • ఘనఫలమ్ము

గీ॥ నిరత పరమేశ్వరధ్యాన • నిష్ఠ గలిగి
ప్రణవ పంచాక్షరీమంత్ర • పఠనమందుఁ
దత్పరతఁ గాంచి నిశ్చల • తపముఁ జేయు
టొకటె జన్మకు ఫలితార్థ • ముర్విలోన. 241

ఆ॥వె॥ ఇటులు నారదముని ♦ యిందుధరుని భక్తి
తత్త్వమును వచించి ♦ తపముఁజేయఁ
బాలఁబ్రోత్సహించి ♦ శైవపంచాక్షరీ
దివ్యమంత్రము నుప ♦ దేశమొసఁగె. 242

వ॥ నారదుండు మార్కండేయున కవ్విధంబునఁ దపముఁజేయు విధానముఁ దెల్పి పంచాక్షరీమంత్రోపదేశంబు నొనర్చి యమునకీవార్త నెఱింగింపఁ బరేతలోకంబున కేగె. ఇట మార్కండేయ కుమారుండును నారదుం డుపదేశించిన శ్రీ శివపంచాక్షరీ మహామంత్రమును భక్తిశ్రద్ధలతోఁ బురశ్చరణంబొనర్చుచు నొక్క శివలింగంబును నిర్మించుకొని యభిముఖుండై షోడశోపచార విధులఁబూజించుచు నహోరాత్రములు చంద్రశేఖర దివ్యనామ భజనానందమగ్నుండై యన్యంబు మరచి తపము సల్పుచుండ. 243

గీ॥ వరుసనీరీతిఁ బదునారు ♦ వత్సరములు
పూర్తియగుటయు నారదు ♦ ముఖమునుండి
సకలవృత్తాంతమెఱింగిన ♦ శమనుఁడపుడె
పయనమయ్యె బాలకుని జీ♦వములఁగొనఁగ. 244

—♦ యముఁడు మార్కండేయుని జీవమును గ్రహింపవచ్చుట ♦—

వ॥ మార్కండేయుని ప్రాణవాయువును బంధింపఁదలంచి పాశహస్తుఁడై మహిషవాహనారూఢుండై యాపరేతనాయకుఁడు 245

చ॥ చనిచని కాంచె నాయముఁడు ♦ శంభుపదాంబుజ లగ్నచిత్తునిన్
జనసుతసచ్చరిత్రునిఁ బ్ర♦శాంతగుణాఢ్యుని లోకవందితు
న్మనసిజసుందరాంగుని నుమాధవపావన దివ్యనామకీ
ర్తనమునఁజిత్తమున్నిలిపి ♦ తన్మయుఁడైన మృకండపుత్రునిన్. 246

గీ॥ కాంచి విభ్రమస్వాంతుఁడై ♦ గరళకంఠు
పూజలో మగ్నుఁడైన యా ♦ మునికుమారు
దివ్యసుందరాకృతిఁగాంచి ♦ తృప్తుఁడగుచు
నిటుల వర్ణింపఁదొడఁగె నా ♦ వటుని యముఁడు. 247

సీ॥ శివభక్తి బోధింపఁ • జిత్తమందుఁ దలంచి
పుట్టిన పార్వతీ • పుత్రుఁ డనఁగ
శుద్ధసాత్త్విక గుణ • మ్మూర్తిగాఁ గైకొని
జన్మించిన హరి పే • ర్జంబనంగ
ఆకృతిధరియించి • యవతరించినయట్టి
మారసుతుండైన మ • న్మథుఁ డనంగ
సకలజనాహ్లాద • జనకుండై జగమున
జననమందిన యట్టి • శశియనంగ
గీ॥ విమలగుణముల నెల్లను • గమనఁగఁ గూర్చి
యొక్కచోటికిఁ జేర్చి తా • నొక్కపోఁడ
బాలరూపంబుగాఁ జేసి • పంపినఁ గ
వెలయుచున్నాఁడు చూడ నీ • విప్రసుతుఁడు. 248
గీ॥ వినవేమాయె నా విధి • సరయవలదె!
యింతఁ జెట్టివాఁడైన నా • కేమిచింత?
చెల్లె నీతని కాలంబు • జీవములను
పాశములఁబట్టి బంధింప • వలయు నిపుడె. 249
మ॥ అని యారీతిఁదలంచి కాలుఁడు మహా•హంకారగ్రస్తుఁడై పాశమున్
గొని శంకరాంహితాత్ముఁడై తపమునన్ • గూర్చున్న యా బాలకు
న్గని పల్కె న్మునిబాలకా! వినుము నీ • కాలంబు సంపూర్ణమా
యెను నీ జీవముల న్గ్రహింప నిదె నే • నేతెంచితి న్గాలుఁడన్. 250
గీ॥ యముఁడుపల్కినవాక్యము • నాలకించి
కడు భయాకులుఁడగుచు మృకండసుతుఁడు
హా మహాదేవ! మృత్యుంజయా! యటంచు
కరములనుజాచి లింగము • న్గౌగలించి. 251

కం॥ హర! శంకర! శర్వేశా!
కరుణామయ! భుజగభూష! ◆ గౌరీనాథా!
శరణార్థిని నన్నుఁగావుము
పరమేశ్వర! యనియెంతు ◆ ప్రార్థనఁ జేసెన్. 252

శా॥ కాలుండప్పుడు కాలపాశమున మా◆ర్కండేయు లింగంబుతోఁ
గూలంద్రోసి తదీయజీవముల వేఁ◆గొంపోవఁగా నెంచి తా
కేలన్బాశముఁదీసి చేతులఁబినా◆కి న్బట్టియున్నట్టి యా
బాలుండైన మృకండపుత్రకుఁడపై ◆ వైచెన్ మహోద్రేకుఁడై. 253

—◆ లింగములోనుండి శివుఁడు ప్రత్యక్షమై యముని శిక్షించుట ◆—

వ॥ అయ్యవసరంబున భక్తావనతత్పరుండగు శంకరుఁడును 254

గీ॥ కన్నుగానక యధికార ◆ గర్వియగుచు
బలిమిమైఁ దన్ను తనభక్తుఁ ◆ బట్టఁదలఁచి
పాశమునుదగిల్చిన సమ◆వర్తిఁగాంచి
భువనభీకర ప్రళయోగ్ర ◆ మూర్తియగుచు. 255

ఉ॥ పొంగినక్రోధమాత్మున శి◆వుండొనరించిన గర్జనంబునన్
నింగిప్రతిధ్వనింపఁగ త్రి◆నేత్రుఁడు హుంకృతిసల్పుచు న్మహా
లింగమునందుఁ గన్పడి ని◆లింపులు గుంపులుగూడి చూడఁగా
నంగజవైరి శూలమున ◆ నాయముని న్బడవైచె భూమిపై. 256

గీ॥ భవుని భక్తవాత్సల్యభా◆వమునకపుడు
సురవరులు కురిపించిరి ◆ విరులవాన
దేవదుందుభుల్ మ్రోసెను ◆ దివిజులెల్ల
"జయమహాదేవ!" యనిపల్క ◆ సాగిరంత. 257

గీ॥ అటుల సాక్షాత్కరించిన ◆ యభవుఁగాంచి
భక్తరత్నమైన మృకండ ◆ బాలకుండు
పరవశుండయి కనుల బా◆ష్పములుగ్రమ్మ
నడుగుఁ దమ్ములవ్రాలి యి◆ట్లని నుతించె. 258

సీ॥ విశ్వేశ ! విశ్వాత్మ ! వేదాంతవేద్య ! తే
జోమయ ! దివిజసంస్తుత పదాబ్జ !
సకలభక్తాధార ! శాంతిస్వరూప ! శ్రీ
నిత్యనిరంజన ! నిర్వికల్ప !
అజ్ఞానతిమిర సంహార ! గంగాధర !
యాశ్రితపోష ! విశ్వాధివాస !
స్ఫటికసంకాశ ! భస్మవిలిప్త సర్వాంగ !
భావజహనన ! గౌరీవిలాస !

గీ॥ కాలకాల ! మృత్యుంజయ ! నీలకంఠ !
భక్తమానస సంచార ! పరమపురుష !
నీకు వందనమొనరింతు లోకనాథ !
నగనివాస ! మహేశ ! పన్నగ విభూష ! 259

చ॥ సకలపదార్థ సంచయము సర్వజరాయుజకోటులున్ మహే
శ ! కనఁగ నాకు నీ విమల సాత్వికరూపమె కానుపించునో
యకలుష ! మానిమానస విహార ! శుభంకర ! నీవు ప్రోవు వాం
దకమె జగాన జీవులెటు ధన్యతనందఁగలారు ! శంకరా ! 260

—నారద వసిష్ఠ చతుర్ముఖుల యాగమనము—

చ॥ అని వినుతించుచుండఁగ మహాత్ముఁడు నారదుఁ డేగుదెంచె నా
తని తలిదండ్రులన్గొని విధాత వసిష్ఠునిఁగూడివచ్చి యా
యిన శశివహ్నిలోచను మహేశునిఁగాంచి నమస్కరించి యి
ట్లనియె మహానుభావ ! గిరిజార్ధశరీర ! యమున్ క్షమింపుమా. 261

గీ॥ యముఁడు లేకున్న దుష్టశిక్షణము సున్న
ధర్మలోపంబు కల్గును ధరణిలోన
పాపమార్గాభిముఖమగు ప్రాణికోటి
కాన యముని మేల్కొల్పవే గరళకంఠ !, 262

గీ॥ నిటలనేత్రుండు నల్కొత్తా ◆ నిటుల వినుమి
యజ్ఞసంభవ ! యిమ్ముఁ దా గ◆ర్వాంధుఁ డగుచుఁ
గాలపాశము నాఁడు లిం◆గమున వైచి
గ్రుచ్చి యముఁ డట కోపుల శి◆క్షింపఁబడియె. 263

గీ॥ అనుచుఁ గుడిచేత శంకరుఁ ◆ డాకృతాంతు
స్పర్శనమొనర్చె వెంటనే ◆ ప్రజ్ఞ గలిగి
నిలువఁబడి యంజలి ఘటించి ◆ నీలగళుని
కన్గొనుటఁ బల్కె నొక్క వా◆క్యము వతంసు. 264

చ॥ హర! హర! పార్వతీశ్వర! ద◆యాకర! దీనజనావనా! రమా
వర! సరసీరుహాక్ష! యని పల్కుచు గానముఁ జేయువారలన్
దరియరు నాదు సేవకులు ◆ తథ్యము నావచనంబు భక్తపా
ద రజము నాశిరంబున స◆దా ధరియింతు నిజ సదాశివా!. 265

గీ॥ నారదునిగూడి, తక్కిన ◆ వారలెల్ల
పరమపావనమూర్తి శం◆కరుని గాంచి
కనుయుగమునుండి బాష్పోద◆కములుఁ జార
సన్నుతించిరి తన్మయ ◆ స్వాంతులగుచు. 266

కవిరాజవిరాజితము

పరశివ! శంకర! ◆ భక్తజనావన! ◆ భావజసంహర! ◆ పాపహరా!
సురగణసన్నుత! ◆ సూరిజనప్రియ! ◆ సుందరవిగ్రహ! ◆ శోకహరా!
నిరుపమభక్తిని, నీదు చరిత్రము ◆ నీదు ప్రభావము ◆ నీలగళా!
హర! భవ! నీదుమ◆హత్త్వము నెన్న ద◆యాకర మా తర◆మా! వరదా!.

చ॥ శరణు మహేశ ! భక్తజన ♦ సన్నుతనిన్నుతనాగభూషణ ! శం
కర ! కరుణాలవాల ! యురగప్రియభూషణా ! పార్వతీశ్వరా !
శరణు పవిత్రపాదయుగ ! ♦ చంద్రకళాన్వితా ! వేదవేద్య ! నీ
చరణయుగంబు నమ్మితిమి ♦ సాధుజనప్రియ ! లోకపావనా !. 268

శా॥ దేవా ! సర్వజగన్నియామక మహా ♦ దీక్షా మహోత్కంఠ
శ్రీవాణీశపురందరాది సురసం ♦ సేవ్యుండవై యుండ్పు నిన్
భావింపన్ క్రమమొప్పనట్టి మహిమ ♦ న్నెవ్వాడు వాక్రుచ్చు ! భక్తాళికిన్
నీవే మోక్షఫలంబిడంగగలవా ♦ నిత్యానుకంపానిధీ !. 269

గీ॥ విధియు మునివరు లీరీతి ♦ వినుతిసేయ
దృష్టుఁడై తనకు నమస్క ♦ రించు యామునకు
గరుణతోఁ జూచి భక్తమృ ♦ కండుసుతునిఁ
బ్రేమతోఁ జేరఁబిల్చి దీ ♦ వించె నిట్టుల. 270

—: శివుఁడు మార్కండేయుని దీవించుట :—

గీ॥ తరణి చంద్రాదు లున్నంత ♦ నజుని షోడ
శాబ్దజీవితుఁడవగుచు ♦ నవనిలోన
బ్రహ్మకల్పపర్యంతము ♦ బ్రదుకుమయ్య !
తపస్వి బాలకులకు నా♦దర్శుఁడవయి. 271

కం॥ తల్లులు ధాత్రి న్దమతమ
పిల్లలతల నీరుపోయు ♦ వేళల నీపే
రుల్లసమున వచియింపుచుఁ
జల్లఁగ దీవించుచుందు ♦ స్వాంతం బలరన్. 272

గీ॥ అనుచు వరమిచ్చి శంకరుం ♦ డరిగెనంత
బ్రహ్మయును వసిష్ఠాదులును ముని ♦ బాలకునకు
దీవనలొసంగి చనిరి సం♦తృప్తితోడఁ
గాంచెను సుతుని గాని యా మృ♦కండుఁ డరిగె. 273

గీ॥ నారదుం డీవిధమున నా♦నర్చియున్న
కార్యము లనంతములు వాని ♦ గణన సేయఁ
జాలను వరుసిజేసితి ♦ కాల్పమైన
సమ్మహాత్మ్యసిరిల లం♦త్యన్నుతిములు. 742

గీ॥ అఖిలమానవ నిత్యసౌ♦ఖ్యమును గోరి
పార్వతీశుండు తెలిపిన ♦ పరమ భక్తి
తత్త్వమంతయు నా నార♦ద మునివరుండు
వ్రాసి యొసఁగెను భక్తిసూ♦త్రంబు లనఁగ. 275

కం॥ ఎనుబది నాలుగు సూత్రము
లను నారదనామ్ని భక్తి ♦ లక్షణ మెల్లన్
మనమునకు బోధపడు రీ
తిని రచియించెను బుధులకుఁ ♦ దృప్తియొసంగన్. 276

ఉ॥ నారదభక్తిసూత్రములు ♦ నారదనామ్ని కథావిధానమున్
గోరి పఠించువారలకు ♦ గోభువనేశుఁడు రాధికామన
స్సారస భాస్కరుండు జల♦జాయతనేత్రుఁడు కృష్ణదేవ మీ
ధారుణి భక్తియోగమునఁ♦దన్పుచు ముక్తులఁజేయు సర్వదా. 278

ఆశ్వాసాంతము.

మాలినీవృత్తము

మునిజననుతనామా! ♦ భూమిజాచిత్తకామా!
దనుజగణవిరామా! ♦ తాపసోద్ధార! రామా!
వనజరుచిరనేత్రా! ♦ వాయుజస్తోత్రపాత్రా!
మనసిజసమగాత్రా! ♦ మాన్యసుగ్రీవమిత్రా!. 278

భాస్కర విలసితవృత్తము.

సారసదళసమలోచన ! రామా ! ♦ సాధుజనపోషిత ! నిరుపమసోమా !

మారహరసఖ ! జగన్నుతనామా ! ♦ మారజనకహృదయ నిలుప ధామా !

ఘోరదనుజహారి ! రాజలలామా ! ♦ కోమలతరగుణగ ! రఘు రామా !

నారదనుత ! నతశరణవిరామా ! ♦ నగధీరగుణ ! దశరథరామా !

— ♦ మంగళము ♦ —

కం. మంగళమిదె కొను రామా !
మంగళ మో జానకీశ ! ♦ మంగళనామా !
మంగళము దశరథాత్మజ !
మంగళమిదియే గ్రహింపు ♦ మా ! రఘురామా ! ॥

గద్య॥

ఇది శ్రీరామచంద్రవర ప్రసాద లబ్ధకవితా భాగధేయ యోగినరపు
వంశపయఃపారావార రాకాసుధాకర కాశ్యపసగోత్రోద్భవ
శ్రీలక్ష్మీనరసింహ గురుపుత్త్ర రామకృష్ణ నామ
ధేయప్రణీతంబైన "భక్తనారదీయ" మను
గద్య పద్యాత్మక కావ్యమునందు
షష్ఠాశ్వాసము (సర్వము)
సంపూర్ణము.

" హరిః ఓమ్ తత్సత్ "

తప్పొప్పుల పట్టిక

తొలిపలుకు మొదలు 24 వ పేజీవరకు

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
7	11	శాసితం	శాసనం
12	2	పంచసనాది	పంచాననాది
,,	24	చాగుదిత్యః	చాగునత్యాః
14	4	రామకృష్ణ • సుకవి	రామ • కృష్ణ సుకవి
18	11	పాత్త్రిమై పాత్త్రిమగు	పాత్రిమై పాత్రిమగు
,,	25	పత్త్రులైరి	పాత్రులైరి
19	1	మిత్త్రి	మిత్రి
,,	3	నిశ్వనాథ	విశ్వనాథ
24 (ర)	15	లేమి నీ	లేమి యీ

విషయసూచికలో

1	5	పవ్యంత	మత్స్యంత
3	6	యా జ్ఞచే	యాజ్ఞచే
4	16	శిఫుడు	శివుడు

కావ్యారంభమునుండి

6	16	లీల్యాస	లీలాస్య
7	1	వఃబ్దా	శబ్దాన
,,	19	మునిఠి	మునివి
8	12	తాకృతిన్॥	తాకృతికన్॥
9	14	గండకీ	గండక
12	4	దాలుత	దోలుత
,,	,,	బేమ	బ్రేమ
16	14	కిటకం	కీటకం
20	8	దుష్పధ	దుష్పథ

24	24	చెయు	చేయు
26	18	తాంఖల	తాంఖల
27	24	చుగమ్రి	చుగమ్రి
33	24	ప్రాప్తినం	ప్రాప్తిపం
35	3	నచింప్రుచు	నచింపుచు
42	11	తేలిన	తేలిన
64	15	ఘ్రాణ్రిసిన	ఘ్రాణ్రిగన
67	15	జనములు	జనములు
75	14	పిలుపు	పిలుపు
77	2	చేబోయు	చేబూయు
82	2	సర్వంగా	సగ్గా
83	13	శాపప్త్రి	శాపపాత్రి
,,	17	చూంచిత	చూంచిత
,,	20	దంతాగ్రము	దంతాగ్రము
84	8	ముఖించయు	ముఖము
,,	9	గృహాంత	గృహాంతి
85	2	నడిచిన	నడచిన
86	2	తిపతెవ్వ	తిపతెవ్వ
88	1	శ్రీకృష	శ్రీకృష్ణ
91	11	ఫలత్రిసం	ఫలత్రిసం
99	23	గుణాడ్య	గుణాఢ్య
103	6	పత్త్రి	పత్రి
106	1	పారుజాతం	పారిజాతం
114	15	మిత్త్రి	మిత్రి
118	18	వేఱుచు	వేర్పుచు
128	7	మహాసనిధ్య	మహాసన్నిధ్య
,,	12	యదితికి	యాదితికి
132	15	పత్త్రి	పత్రి
137	10	చుండ్రా	చుండ్రా

137	19	దాఃఖము	దాక్షిన
151	8	శింఫసమ్యక్తె	శింశపమునై
152	2	స్వాల్యనును	స్వాల్యమును
153	25	నోనగునను	నిశ్చినుడి
160	7	సాన్నిపాతముగావయును	సాన్నిపాతముగు మ నను
162	21	బుర్రి	ఫుర్రి
163	1,2	హాసి! సీ! భవగ్రాహి ఘనగోపు	హాసిసి! భగ- దాన్వ్యపిసి! సిమ
168	15	శిను జట్టు	శిను తిట్టు
170	23	మును దం	మును తం
173	9	ఫురశ్చ	పురశ్చ
177	2	గర్వాంధు	గర్వాంధు
,,	4	యుగాడుట	యుగమట
179	19	జాయతినేత్రుడు	జాతిదశాక్షుడు
180	8	నిరుప	నిరుపము

మరి:—— ఇవిగాక గంధర్వశబ్దము చాలచోట్ల 'గంధర్వ' అని ముద్రింపబడెను. దీనిని పాఠకులు సవరించుకొనఁ బ్రార్థితులు. కొన్ని చోట్ల అరసున్నలు అనవసరముగ నున్నవి. ఉండవలసినచోట్ల లేవు. శకటరేఫల ప్రమాదములుకూడ నున్నవి. వానిని ద్వితీయ ముద్రణమున సవరించుకొనగలవని విన్నవించుకొనుచుంటిని.

20 వ పేజిలో ముద్రింపఁబడిన పేర్లలో 5 వ పేరు డాక్టరు యస్. యస్. రాజులుగారు అనుటకు బదులు పొఱపాటున వి. వి. రాజులుగారు అని ముద్రింపఁబడినది. పాఠకులు సవరించుకొనఁ బ్రార్థితులు.

ప్రథమ ముద్రణము 1000 ప్రతులు

ఇట్లు విధేయుఁడు,

గ్రంథకర్త.

[illegible]

[illegible]

[illegible] భక్తి [illegible] సూత్రములు [illegible] తెలుగు వ్యాఖ్యానము. [illegible] ప్రకరణము. 1 భక్తి స్వరూపము, 2 భక్తియందలి [illegible], 3 [illegible], 4 భక్తి [illegible] ఫలదాయకము, 5 తత్సాధనములు [illegible], 6 [illegible] గలుగు [illegible], 7 [illegible], 8 [illegible], 9 భక్తి [illegible], 10 భక్తి సాధనములు [illegible], 11 [illegible], 12 [illegible], 13 భక్తి [illegible], 14 భక్తి [illegible]

అను 14 ప్రకరణములు, 84 సూత్రములుగల [illegible] గ్రంథము, శ్రద్ధతో [illegible].